
శ్రీ విచిత్ర నవలా గ్రంథమాల,
పంచమ పుష్పము.

మాయామయి.

(ఐదవ భాగము.)

కోసూరి రంగయ్యచే,
రచియింపఁబడినది.



మొదటి కూర్పు.

ప్రకాశకులు,
కోసూరి రంగయ్య అండ్ సన్సు,
శ్రీ విచిత్ర నవలా గ్రంథమండలి.
నరసాపురం.
1930.

పోస్టేజీ గాక,

[చందాదారులకు రు 1—0—0.] [ఇతరులకు రు 1—8—0


సంపాదకుడు,

కోసూరి రంగయ్య,

నర్సాపురం, పశ్చిమ గోదావరిజిల్లా.

సీతారామా ప్రెస్, నర్సాపురం.

పోషకులు.



మ. రా. రా. శ్రీ శ్రీరాజా శ్రీనివాస అప్పారావు బహద్దర్ వారు,
కపిలేశ్వరపురం జమీందారువారు, నూజివీడు.

" శ్రీరాజా వెల్లంకి సీతారామారావు బహద్దర్ వారు,
పోలిశెట్టిపాడు జమీందారువారు, తిరువూరు.

" శ్రీరాజా వెంకటాద్రి అప్పారావు బహద్దర్ వారు,
ఉయ్యూరు యస్టేటు జమీందారువారు, నూజివీడు.

" రావుసాహేబు గుత్తా వెంకయ్య చౌదరిగారు,
భూస్వాములు, పాండురంగ సినిమా ప్రొప్రయిటరు, యేలూరు.

" యరగ్రిమిల్లి నారాయణమూర్తిగారు. బి.ఏ.,బి.యల్.
అడ్వొకేటు, నర్సాపురం.

" వల్లూరి వెంకటార్రావుగారు, బి. ఏ., బి. యల్.
అడ్వొకేటు, నర్సాపురం.

" శ్రీపాద రామమూర్తిగారు, బి ఏ,
అడ్వొకేటు, నర్సాపురం.

" గ్రంథి వెంకటరెడ్డిగారు, బి. ఏ., బి. యల్.
వకీలు, నర్సాపురం.

" తులసి సుబ్బారావుగారు, ఎక్సైజు సబుయినస్పెక్టరు,
నర్సాపురం రేంజీ, నర్సాపురం.

" ఆర్. గోపాలరావుగారు, ఎక్సైజు సబుయినస్పెక్టరు.
మొగలితుర్రు రేంజీ, మొగలితుర్రు

" గుడిమెట్ల తిరువెంగళాచార్యులుగారు, భూస్వాములు
మచ్చిపురి, నర్సాపురం.

" కొప్పర్తి రామచంద్రరావుగారు, భూస్వాములు,
శీతారాంపురం.

,, పెన్మెత్స సోమరాజు, దాట్ల రామరాజుగార్లు,
డిస్ట్రిక్టుబోర్డు కంట్రాక్టర్సు, మిల్లు ఓనర్సు,
భూస్వాములు, నర్సాపురం.

,, కాకర్ల సత్యబ్రహ్మానందంగారు, భూస్వాములు,
యూనియన్ బోర్డు ప్రెసిడెంటు, నర్సాపురం.

,, యాతం వెంకన్నగారు, తాలూకాబోర్డు మెంబరు,
భూస్వాములు, వర్తకులు, నర్సాపురం

,, కోసూరి వెంకటరెడ్డిగారు, నేటీవుడాక్టరు,
నర్సాపురం.

,, కోసూరి వెంకటలింగంగారు, ఎల్. యఫ్.
డాక్టర్సుమెక్, తాడేపల్లిగూడెం.

,, వస్తాదు వెంకటస్వామిగారు, భూస్వాములు,
నేటీవ్ డాక్టరు, నర్సాపురం

,, బెజవాడ కోటిలింగంగారు, భూస్వాములు,
యేలూరు.

,, బోళ్ళ సుబ్బారావుగారు, తాలూకాబోర్డు మెంబరు,
టెంపిల్ కమిటీ ప్రెసిడెంటు,
భూస్వాములు, పాలకొల్లు.

,, నున్న నారాయణస్వామి చౌదరిగారు,
భూస్వాములు, రాజోలు

,, శింగంశెట్టి సుందరంగారు, భూస్వాములు,
నర్సాపురం.

,, బెజవాడ పెదరత్తయ్యగారు, భూస్వాములు.
యేలూరు.

సహాయులు.

మ. రా. రా. శ్రీ ఫ్రియాగ సూర్యవరప్రసాదరావుగారు,
భూస్వాములు, నర్సాపురం.

„ డాక్టరు, కోసూరి శ్రీరామమూర్తిగారు,
ఎల్. యం.పి, తిరుప్పూరు.

„ డాక్టరు. కోసూరి వనమరాజుగారు, ఎల్. యం. పి.
బాటుమిల్లి, బందరు తాలూకా.

„ డాక్టరు, కోసూరి ఆదినారాయణగారు,
ఎల్. యం. పి, నర్సాపురం.

„ మానెం వెంకటరత్నంగారు, భూస్వాములు,
నర్సాపురం.

„ మానెం శేషయ్యగారు, సబుమేజస్ట్రీటు,
రాజోలు.

„ అంబటి వెంకటస్వామిగారు, భూస్వాములు,
నర్సాపురం.

„ మానెం సాంబయ్యగారు, డిస్ట్రిక్టుబోర్డు మెంబరు,
భూస్వాములు, నర్సాపురం.

„ అతికారి చ్చి వెంకటస్వామిగారు, భూస్వాములు,
నర్సాపురం.

„ జక్కం వెంకటస్వామిగారు, భూస్వాములు,
వర్తకులు, రుస్తుంబాదా.

„ మానెం కృష్ణమూర్తిగారు, భూస్వాములు,
వర్తకులు, పెనుగొండ.

„ బుడ్డిగ వెంకన్నగారు, భూస్వాములు,
వర్తకులు, నర్సాపురం.

„ రవుతుల చ్చి కొండలరావుగారు, నేటీవు డాక్టరు,
నర్సాపురం.

డయబెటో౯ బిళ్లలవలన

మూఁడు ధినములలో, అతిమూత్ర మధుమూత్రములు తగ్గుచున్నవి. పదునైదు దినములు వాని సేవించుటవలన శరీరమందలి యాలసత్వమును తగ్గించి గాయములన, వ్రణములను మాన్పి, ఆరోగ్యమును, దార్ఢ్యమును బ్రసాదించుచున్నవి.

100 బిళ్లలుగల బుడ్డి 1కి రు. 12—4—0

మూఁడు దినములలోఁ దగినంతగుణమును జూపనియెడల మిగత మందు కరీదు, కోరినతక్షణము వాపసుచేయఁబడును.

గేరంటీడ్ (SOLD)

మారుతీ మెడికల్ హాల్
నరసాపురం.

పశ్చిమ గోదావరిజిల్లా.

సమస్తరోగములకు గంటలలో గుణమునిచ్చు గేరంటీ ఔషధములు మావద్ద లభించఁగలవు. ధరలవివరములకు నేఁడేవ్రాయుఁడు.

శ్రీరామసహాయం.

మాయామయి.

ఐదవ భాగము.

మొదటి ప్రకరణము.



అర్ధరాత్రిము గడచియుండెను. కుమారిచంద్రికళ రోహిణీగడ దుర్గమందలి తనశయనాగారమున నొంటిగఁ గూర్చుండియుండెను. ఆ సుకుమారి వదనమండలము గాఢతరనీలమేఘాచ్ఛాదిత సుధాకరబింబమువగిది కాంతివిహీనమై చూపట్టుచుండుటచే నామె యేదురంతవిచారసాగరముననో మునిఁగియుండినటులఁ దోఁచుచుండెను. అంతనామె కెవరిపాదముల సవ్వడియో వినిపించుటచే శిరముపైకెత్తి ద్వారమువైపునకుఁ జూడఁదొడంగెను. కొంతవడికి దరహాసచంద్రికలు మోమునఁదొలుకాడుచుండ లలిత, యల్లనల్లన కుమారిచంద్రికళను సమీపించి, "రాకుమారీ! నీయనుజ్ఞను బడయకయే యీమందిరమునఁ బ్రవేశించిన నాసాహసమును మన్నించెదవుగాక" యని సవినయముగఁ బలికెను. కుమారిచంద్రికళ స్నేహపూర్వకంబుగ నామె కర

మును దనచేతc బట్టుకొని "లలితా! ఈమందిరములోని కెవరిని రానీ యావలదనియు లలిత యరుదెంచిన నెట్టి యాటంకము గలుగcగూడద నియుc బరిచారికల కాజ్ఞాపించియుంటి"నని బదులువలికెను. లలిత కుమారిచంద్రికతో:—

"నీకు నాయెడల నధికప్రీతి గలదనుట కెట్టి సందియములేదు."

"కాని, నీకు నాయందేల దయగలుగకుండెనో యూహింపcజా లకుంటిని. రమ్ము! కూర్చుండుము".

"(కూర్చుండి) నీవటులcబలుకవలదు. నీకగత్యమగునెడలc బ్రాణములనైన నర్పించుటకు సంసిద్ధురాలను."

"నీపలుకులు కల్పితములు. నమ్మజాలను. కానిచో, మీరహ స్యముల నాకుc దెలుపుటకేల సంకోచించెదవు? నారంగఫల రహస్యమెఱుంగుటకై తొలుతనుండియు నధికకుతూహలాయ త్తచిత్తనగుచుంటిని. మఱియు మనోరమవచియించిన పలుకుల వలన నీకుcగలిగినదురంతదురవస్థను దిలకించిననాcటినుండియుc దద్రహస్యములను దెలిసికొనుటకు ద్విగుణీకృతసంక్షోభితవ్య థోద్దీపితనగుచుంటిని."

"నిక్కువము. నీమానసము మిగుల సంక్షుభితమైయుండునను ట కెట్టిసందియమును లేదు. ఆనాcడు మనోరమవచియించిన వ లుకులవలన నేనధికముగ భీతిల్లితిని. ఆ విషయములంబెటcబూ ర్వమామె యెఱింగియుండదు. ఆమె యావృత్తాంతములను మొదటనుండియు నెఱింగియుండిన నేను నారింజపండును జూపి భీతిగొల్పిననాcడే తనవాగ్జాలము నాపైc బఱపియుండును. అందువలన నీమందిరములోనికి వెలుపలి మనిషి యెవరోవచ్చి పోవుచుండెనని సహజముగ నూహింపవచ్చును. అటcడే నా రహస్యములను మనోరమకుc దెలిపియుండవలెను. ఆశ్చ

మొదటి ప్రకరణము.

ము! ఇపుడు నాప్రాణసంరక్షణోపాయమెద్దియుఁ బొడకట్టకున్నది. మనోరమ మిగుల దుష్టురాలు. నిర్దయస్వాంత.”

“లలితా! నీపలుకులు నాకలవరపాటు నినుమడింపఁజేయుచున్నవి. దయాన్వితహృదయవై యారహస్యములెట్టివో సాంగోపాంగముగ వివరించి మదీయ హృదయావేగము నుపశమింపఁజేయుము.”

“నేనంతయు సవిస్తరముగ వివరించి నీచింతను బాఱఁదోలెదను. కాని, నేటిరాత్రికి మాత్రము నన్ను క్షమింపుము. ఇపుడు నీవు నాకొక కార్యమందుఁ దోడ్పడవలసియున్నది.”

“ఆకార్యమెట్టిది?”

“ఇపుడు నాప్రాణములు దక్కఁజాలవని తోఁచుచున్నది. ప్రతి మానవునకుఁ దన ప్రాణసంరక్షణార్థమై తగు ప్రయత్నములొనరించుట సహజముగదా! అటులనే నేనును ప్రాణములను గాపాడుకొనుటకుఁ బ్రయత్నింపవలసియున్నది. ఆశ్చర్యము! నేను మనోరమ నీప్రపంచమునుండి వెడలింపఁజాలియుండియుఁ గొండొక కారణంబున నటులొనరించుటకు సాహసింపఁజాలకుంటిని. మఱియు మనోరమ నిజవృత్తాంతము నెఱుంగుట నాకు ముఖ్యావశ్యకము. ఇంతియగాక, నేమందిరద్వారము నిరంతరము బంధింపఁబడియుండునో, దేనియెదుట నహోరాత్రములు విచ్చుకత్తులను జేతధరించి పెక్కుఱు స్త్రీలు కావలికాయుచుందురో యామందిరములోఁ బ్రవేశించుటకును గోరుచుంటిని. రాకుమారీ! నీవీకార్యములయందు నాకుఁ దోడ్పడవలసియున్నది.”

“ఆమందిరమందేమికలదో నీవెఱుంగుదువా?”

“ఔను. నాకుకొంచెము గొప్ప తెలియును. నేనామందిర సం

పూర్ణరహస్యముల నెఱుగఁ గోరుచుంటిని. ఇదియుఁగాక నీవు నావెంట మందిరములోనికేతెంచిన మనమేయుపాయాంతరము ననైన నీబందిగమునుండి విముక్తులము కాఁగలము. కాని, మనమాఘమందిరమున బ్రవేశించుటయు నెవరికంటఁబడకుండఁ దప్పించుకొని పారిపోవుటయుఁ గష్టతరముగఁ దోఁచుచున్నది."

"లలితా! నీవచనములు నాకమితాశ్చర్యమును గలిగించుచున్నవి. కానిమ్ము! ఇట్టి బంధనావస్థయందుఁ జిక్కియుండుటకంటె మరణించుటయే శ్రేయోదాయకము. నీయిష్టముచొప్పన గావింపుము. నాకు సాధ్యమగు విధంబున నీకుఁ దోడ్పడుటకు సంసిద్ధురాలనై యుంటిని."

"(ఒకచిత్రపటమును తనమొలనుంచి వెడలించి) రాకుమారీ! నియమానుసరణి కొంతసేపటికి మనోరమ యిచటికరుదేరఁగలదు. నీవేమియు నెఱుంగనిదానివలె నీపటమామెకుఁజూపి యామెముఖభావములెటుల మాఱునో యేమి వచియించునో వానినినాకుఁ దెలుపుము. నీవునాకుఁ దోడ్పడవలసిన కార్యములలో నిదియొకటి!"

"నేనీకార్యమందుఁ దప్పక తోడ్పడెద"ననిపలుకుచు లలితచేతినుండి యాపటమును దీసికొని దాని నవలోకింపసాగెను. దానియందొక కొండగుహావృత్తాంతము చిత్రింపబడియుండెను.ఆగుహయందొక మనుష్యుఁడు తలక్రిందుగ వ్రేలాడుచుండెను. ఒకయువతిచేతఁ గైదువునఁబూని దానితో వానివీఁపును జీల్చుచుండెను. ఆమె సమీపమున నొక సుందరబాలిక నిలచియుండెను. ఆగుహయందొకమూల నొక బానిసీఁడు గోయి త్రవ్వుచుండెను.

పాఠకమహాశయులారా! మేమాకొండగుహా వృత్తాంతమాతయు మూఁడవభాగమందిరువదిమూఁడవ ప్రకరణమందు వివరించియుం

టేమి. ఆగుహావృత్తాంతము కుమారిచంద్రికళ కిసుమంతయు గ్రాహ్యముకాదయ్యెను. ఆమె యాపటమును గాంచినంతనే సంక్షుభితమస్కయగుచు నావృత్తాంత మెఱుంగగోరి మిక్కిలి యాతురతతో శిరముపైకెత్తి లలిత వైపునకు వీక్షించెను. గాని లలిత యచటఁజూపట్టదయ్యెను. లలిత యాపటమును గుమారిచంద్రికళకొసంగిన పిదప నొక క్షణకాలమైన నచట నిలువక వెడలియుండెను.

లలిత వెడలిన యనతికాలములోనే మనోరమ యచటికివచ్చి చేరెను. కాని, కుమారిచంద్రికళ చిత్రపటవిలోకనంబున నిమగ్నచిత్తయై యుండుటచే "సోదరీ! నీవేమి పరికించుచుంటి"వని యామె ప్రశ్నించుదనుక మనోరమ తనచెంతనిలచియుండిన సమాచారము కుమారిచంద్రికళ యెఱుంగదు.

చంద్రికళ:-(తుల్లిపడి) నీవిచటి కెప్పుడరుదెంచితివి?

మనోరమ:- నేనిప్పుడే యిటకరుదెంచితిని. నీవు చాలసేపటినుండి యీచిత్రపటమును దదేకదృష్టి వీక్షించుచున్నావు. దీనియం దట్టి యద్భుతవిషయమేమికలదు?"

చంద్రికళ:-నీవీ చిత్రపటమును బరికించియుంటివా? (పటమునుజూపును)

మనోరమ:-ఒక్కసారియేకాదు. కొన్నివందల మాఱులు. ఈపటమును ముఖ్యముగ నాకుఁ జూపించుటకే లలిత నీకొసంగియుండును. నేనీచిత్రపటమును గాంచి యించుకైన జలింపనైతినని లలిత కెఱింగింపుము. కానిమ్ము! నాకామెపైఁగల పగను దీర్చుకొనక యేవిధంబునను మిన్నకుండఁజాలను. నేనేనాఁడు తొలుత నిన్ను గలసికొంటినో యానాఁడిచటినుండి పారిపోవుట కన్ని విధంబుల ననుకూల మేర్పడియున్నది. కాని, యాదుష్టురాలు లలితయే నాప్రయత్నములన్నింటిని వ్యర్థపఱచెను. మఱియు నాసహాయునిబట్టియిచ్చెను. మంచిది. చూచెదనుగాక! నీస

మావేశమువలన నధికప్రమోదభరితనై యుంటినికాని, ఆశ్చర్యము! లలిత నాపై లేనిపోని యపోహములను గల్పించి నీ మానసమును నావైపునుండి ద్రిప్పియున్నది. అయినను, నేను నీశుభమును గోరుదానననని విశ్వసింపుము. మఱియు నామె యిచ్చకపుమాటలకు మదిమెచ్చి మోసపోవలదనియు హెచ్చరించుచున్నాను. ఇఁక నాపలుకులను విశ్వసించుటయు, మానుటయు నీ యిచ్ఛపై నాధారపడియున్నది."

"కడువింతగనున్నది. నేనేమిసేయుదును! నాకేమియు బోధపడకున్నది. హా! పరమేశ్వరా! నేనేమి యపరాధమొనరించితిని? ఇచట నాకు హితులెవరో విరోధులెవరో యెఱుఁగజాలక తబ్బిబ్బు పడుచుంటి"నని పలుకుచు కుమారిచంద్రికళ విలపింపసాగెను. ఆమె యెవ్విధంబునను దనకు నూరటఁగూర్చుకొనఁజాలక వెక్కివెక్కి యేడ్వనారంభించెను. మనోరమ కుమారిచంద్రికళ సమీపమునఁ గూర్చుండియుండెను. ఆమె యటుల దురపిల్లుటఁగని మనోరమ కుమారిచంద్రికళ కరములనుఁ దన చేతఁబట్టుకొని, "సోదరీ! ఇచటనీకు హితులెవరోవిరోధులెవరో తెలిసికొనుట కష్టసాధ్యము. నాలుగు తియ్యని పలుకులను బలికి స్నేహభావమును వెల్లడించిన మాత్రముననే యెవరిని నమ్మరాదు. కాని, లలిత నిన్ను వంచించుటకు దలంచుచున్నదని నేను నిర్ణయింపఁజాలుదును. నేను నీవలె నీరాకుమారునకుఁ బరిణయముగావింపఁబడుటకుఁ గొనితేబడితిననువిషయ మసత్యము. వేయేల! నేను లలితనుగాని లలితనన్నుగాని యెఱుంగను. కాని, లలిత కార్యాచరణములవలన నామె నీపై వైరభావము బూనియున్నదని విశ్వసించుచుంటిని. ఏమందిరద్వారము నిరంతరము బంధింపఁబడియుండునో, దేనిద్వారమునొద్ద విచ్చుకత్తు

లను జేతధరించి యహోరాత్రములు పెక్కుస్త్రీలు కావలికాయుచుందురో యామందిరములోనికి నిన్ను బుత్తెంచును. ఆమె యచటఁగావలియందు నియుక్తులయియుండిన స్త్రీలతో నధిక స్నేహమును సంపాదించుకొని వారిని దనవశముచేసికొని యున్నది. మఱియు నామందిరద్వారమును దెఱచుటకై యొక తాళపుఁజెవినికూడనిర్మించియున్నది. ఒకనాఁడునిన్నామందిరము లోనికి బుత్తెంచి తనవైరమును దీర్చుకొనుటకుఁ దలంచుచున్నది. ఆమె యటులొనరింపఁబూనుట కేవలము నీయందుగల పగచేతనేకాదు. ఈరాజ్యముపట్లను నీరాజుతోడ నామెయధిక వైరము బూనియున్నది. లలిత తన మాయోపాయంబుల నిన్ను వంచించి యామందిరములోనికి బుత్తెంచును. తానుమాత్రమామందిరములో పాదమిడకుండును."

"ఆమందిరములో నేమికలదు?"

"అదినేనెఱుంగను."

"ఇచటివారెవ్వరైన నామర్మము నెఱుంగుదురా?"

"ఆరహస్యమెవరునెఱుంగరు. ఇంతయేల? తుదకీభూపాలునకైన నీమందిర రహస్యము తెలియదని నాయభిప్రాయము."

"ఏమి! ఆమందిరమెప్పుడు బంధింపఁబడియే యుండునా?"

"ఔను! ఆమందిరము దెఱచియుండుట నేనెన్నఁడు గాంచి యుండలేదు."

"ఆగుచో, దానియందుఁ జొచ్చినవారు తమప్రాణముల నెవ్విధంబునను సంరక్షించుకొనఁజాలరని నీవెటుల బలుకుచుంటివి?"

"అదియొక గొప్పవిషయముగాదు. నీవొకవిషయమును యోచించుము. ఆమందిరమందెద్దియో గొప్ప రహస్యములేకుండిన యటుల నిరంతరము బంధించియుంచవలసిన పనిలేదు. మఱి

యు నీమందిరములోని కెవ్వరేనియు బ్రవేశించిన, వారిశిరము తనంతటతాను తెగి క్రిందఁగూలునని ద్వారముపై వ్రాసియుడిన పత్రికటనవలన, నెవ్వరేనియు దొంగతనమున నామందిఁ జొచ్చినను ప్రాణములు దక్కించుకొని బయటపడుటయు కష్టసాధ్యమని తోఁచుచున్నది. ఏది యెటులుండినను లలిత నిన్నామందిరములోనికిఁ దప్పక బుత్తెంచును."

"మంచిది! నీవాచిత్రపటవృత్తాంత మెఱింగియుండిన దానిని వివరింపుము!"

"మంచిది. ఆలింపుము. మున్ను వసంతసేన కుమారమహేంద్రసింహుని తన మాయావాగురఁ జిక్కించుకొనిపోయిన పిదప వాని యనుఁగు సోదరుఁడు నరేశసింహుఁడు తన సోదరునిపోఁబడి నారయుచు నాయరణ్యమునుండి బయలుదేరెను. అప్పుడొక తురుష్కాంగన వానిని వంచించి బంధించి, తన్ను వివాహమాడవలెనని నిర్బంధించెను. అతఁడా తురుష్కాంగన యెంత సౌందర్యశాలినియైనను దనమనస్సును జలింపనీయక యన్యమతస్థురాలగు యామె ప్రార్థనను మన్నింపఁజాలఁడయ్యెను. తదుపరి వారియైయారుఁడగు మోహనసింహునివలన నాతఁడు బందీవిముక్తుఁడాయెను. కాని మోహనసింహుఁడు తన్నాచెర నుండి విడిపించెనను విషయమింతదనుకఁ గుమారనరేశసింహునకిసుమంతయు దెలియదు. మఱియుఁ గుమారనరేశసింహుఁడటుల బందీవిముక్తుఁడయిన పిదప మోహనసింహుని వెంటనొక కొండగుహయందుఁజేరి యచట నేయేయద్భుతవిషయములను బరికించియుండెనో వానినన్నింటి నాద్యంతముగ జెప్పి వినిపించెను. అంతఁ గుమారిచంద్రికళ మనోరమతో, "నీవీసమాచారములన్నింటి నెటులదెలిసికొనగలిగితి"వని ప్ర

శ్నించెను. దానికిఁ బ్రత్యుత్తరముగ లలిత యామెతో:—

"మోహనసింహుని వలన"

"నీకును మోహనసింహునకునుగల సంబంధ బాంధవ్యము లెట్టివి?"

"పరిచయము మాత్రమే? లలిత యీచిత్రపట విషయమున నేమైనను వివరించి యున్నదా?"

"లేదు."

"సరియే! ఆమె యీచిత్రపట విషయమున నేమి వివరించునో తెలిసికొన వలసియున్నది. మంచిది. పోయివచ్చెదను.

"కొంచెము నిలువుము."

"నేనిచట నొక నిమిషమైనను తడయఁజాలను. తరుణము దాఁటిపోవుచున్నది. నేను మరల శీఘ్రముగ నేతెంచెద" నని పలుకుచు మనోరమ యచటినుండి వెడలెను.

తదనంతరము కుమారిచంద్రికళ వివిధాలోచన నిమగ్నమానసయై తల్లడిల్లసాగెను. ఒకప్పుడామె మానసము లలిత వైపున కాకర్షితమగును. లలితయే తన శుభమును గోరునదియనియు నిష్కాపట్యచిత్తయనియుఁ దలంచును. మఱియొకతఱి మనోరమయే నిష్కాంపుఁ జెలియలనియు, దన శ్రేయస్సును గోరునదియనియు విశ్వాసపాత్రురాలనియు విశ్వసించును. ఇట్టివిధంబుగు ద్వివిధాలోచనలయందు జిక్కి పరితపింపసాగెను. లలితామనోరమ లిరువురిలో నొకరును దమ నిజవృత్తాంతముల నామెకుఁ దెలుపకుండుటచే నిరుపాయయై యేమియు నిశ్చయించుకొనలేక వ్యథనొందుచుండెను.

ఆదినముననే లలిత మరలఁ గుమారిచంద్రికళ సమీపమున కరుదెంచి, "రాకుమారీ! మనోరమ కాచిత్రపటమును జూపించితివా? ఆమె యేమి పచియించియున్నది? ఎట్టిస్థితి యొదవిన" దని ప్రశ్నిం

చెను. "మనోరమ యాచిత్రపటముపై ధ్యానమిడదయ్యెను. మఱియు నెట్టి వికారములు నామె మోమునందుఁ జూపట్టలేదు. నేనామెను బ్రశ్నించిన మీఁదట "తానీ చిత్రపటమెన్నఁడు చూచియుండలేదనియు దాని వృత్తాంతమెద్దియుఁ దనకుఁ దెలియదనియు నుడివియున్నది."

ఇప్పలుకుల నాలించినంతనే లలిత మోము వైవర్ణ్యమునొందెను. ఆమె మిగుల నుదాసీనతతో నచటినుండి వెడలుటకు సిద్ధపడెను. అంతఁ గుమారీచంద్రికళ యామెతోఁ "లలితా! నీవే యీచిత్రపట రహస్యము గొంత తెలిపిపొమ్మని" బతిమాలుచున్నను యామె పలుకుల కెట్టి ప్రత్యుత్తర మిడకయే లలిత యచటినుండి వెడలెను.

తదుపరి కొన్ని దినములు గతించిన పిదపఁ గుమారమహేంద్రసింహుఁను స్కంధావారమునుండి యదృశ్యుఁడయిన సమాచారము క్రమముగా నలుదెసల వ్యాపించుచుఁ దుదకుఁ గుమారిచంద్రికళ కర్ణకుహరమందును జొచ్చెను. పిడుగువంటి యావార్త నాలించినంతనే కుమారిచంద్రికళ మూర్ఛాగతయై కొంతవడికి తెప్పిఱిల్లి దురంత మనోవ్యధకుఁ జిక్కి తల్లడిల్ల నారంభించెను.

ఒకనాఁటిరాత్రి కుమారిచంద్రికళ పర్యంకముపైఁ బరుండి వివిధాలోచన నిమగ్నమానసయై యుండెను. మఱియు లలితా మనోరమల విషయమున దీర్ఘాలోచన జేయుచున్నంత నామె మానసమున కేదియో తట్టుటచే దటాలున బర్యంకముపైనుండి లేచి కూర్చుండెను. "నేనిట్టివిధంబున బడియుండుట యుక్తిసంగతముగాదు. నేనును గొంత ప్రయత్నించి చూచుటావశ్యకము. అకటా! నాయొద్ద నొక కైదువైనను లేదుకదా?" యని కుమారిచంద్రికళ తనలో దాననుకొనుచుఁ బర్యంకముడిగ్గి యామందిరమున నిటునటుఁ బచారుసేయుచు, నెద్దియో యోజించుకొని తుదకా మందిరము వెలుపలకు వెడలెను. మఱియు నచటఁ గావలియందు నియుక్తులయి యుండిన స్త్రీలందఱు గాఢనిద్ర

యందుఁ జొక్కియుంటుటఁ గనుగొనెను. అర్ధరాత్రము గడచియుండె ను. నలుగడల ఘోరాంధకారము వ్యాపించియుండెను. కుమారిచం ద్రికళ భీతియొకింతయులేక నెమ్మది నెమ్మదిగా నడుగులిడుచు నట్టి నిశీ థభయంకర సమయంబున మనోరమ నివసించు మందిరము వైపునకు బయలుదేరెను. అటులామె కొంత దవ్వరుగుసరికి నసిత వస్త్రముల దేహాచ్ఛాదన మొనరించుకొని యొక పురుషుఁడు మనోరమ మం దిరము వైపునకుఁ బోవుచుండుటఁ గనుగొనెను. ఆపురుషుఁడు మగిడి పోయిన పిదపఁ దాను ముందున కేగనగునను తలంపుతోఁ గుమారి చంద్రికళ యొక వృక్షముమాటున డాఁగియుండెను.

కొంతసేపటికి మనోరమ యాపురుషుని వెంట వెలుపల కరుదెం చి నెమ్మది నెమ్మదిగా యడుగులిడుచు వానితో సంభాషించుచు నా యుద్యానవనమందు దట్టముగ గూడియుండిన వృక్షముల వైపునకు దా రిపట్టెను. వారిరువురు గ్రమముగాఁ గుమారిచంద్రికళ దాఁగియుండిన వృక్షసమీపమున కరుదెంచిన పిదప వారి సంభాషణమందలి యీదిగు వ కొలఁది పలుకులను మాత్రము కుమారిచంద్రికళ వినగలిగెను.

"మనోరమా! ఇఁక నీవు వెడలుము. నన్నధికదూరము సాగ నంపఁ బనిలేదు.

"మంచిది! అయిదారు దినములవఱకు నారంగఫల మావశ్య కములేదని మరల దెలుపుచున్నాను."

"కుమారిచంద్రికళపై దయగలిగి యుండవలయుఁజుమా!"

"ఆవిషయమున వేఱుగఁ జెప్పనగత్యములేదు."

ఇవ్విధంబున వారలు ప్రసంగించిన పిదప నాపురుషుఁడు చెట్ల చాటుననుఁ బొదలమాటునను దాఁగుచు నొక వైపునకు దారిపట్టెను. మనోరమయుఁ దన మందిరములోనికిఁ బోయి చేరెను. కుమారిచం ద్రికళ మనోరమ మందిరములోనికి బోవక నచటనుండి మరలి తన శ

యనాగారము లోనికేగి పర్యంకముపయిఁ బరుండెను. మనోరమ యా పురుషునితో సంభాషించిన విషయములనామె బాగుగ వినియుండుట చేఁగలవరపాటునొందుచు వివిధాలోచన నిమగ్నమానసయయ్యెను. ఆ మె తన మనోవ్యధను వ్యక్తీకరించి కొంతస్వస్థతను బడయుటకుఁ దగిన వారెవరు నచట లేకైరి.

మనోరమకంటె లలితయే యోగ్యురాలనియు సత్యసంధయని యుఁ గుమారిచంద్రికళ తలంచుచుండెడిది. కాని యిపుడా విశ్వాస మామె హృదయాంతరాళమునుండి తొలఁగిపోయెను. కుమారిచంద్రి కళపై దయగలిగి యుండవలెనను యాపురుషుని పలుకులు మాటిమా టి కామెకు జ్ఞప్తికి వచ్చుచుండెను.

ఆపురుషుఁ డెవరు? ఈయుద్యానమం దితరులు ప్రవేశించుటకు సాధ్యముకాదుగదా? ఆతఁ డిచటి కెటుల రాఁగలిగెను. వాని కంఠ స్వరము నే నెచటనో వినియుండినటుల దోఁచుచున్నది. కాని యెచట వానితో నేమి సంభాషించియుంటినో రవ్వంతయు జ్ఞప్తికి రాకున్నది. పోనిమ్ము! వానిస్వరూపమైనను నామానసవీథిని గోచరింపకున్నది. ఐదా రుదినములవఱకు నారంగఫల మగత్యములేదని మనోరమ వానితో వ చియించి యున్నదికదా? తత్కారణంబున నారంగఫలవిషయమున వానికిఁ గొంత సంబంధము గలిగియుండవలెను. ఈవిషయము లన్నింటి ని యోచించి చూడ మనోరమయే నాశుభమును గోరునదిగాఁ బొడ కట్టుచున్నది. కాని, లలిత నాపై వైరభావము గలిగియున్నదనియు విశ్వ సింపఁజాలను. నేను సాహసముబూని మందిరముపీడి వెడలుటవలన గొన్ని రహస్యములను దెలిసికొనఁగలిగితిని. కాని, మరల నవియే జ టిలరూపములను దాల్చుచున్నవి. ప్రయత్నించినచో నింకను గొన్ని ర హస్యముల దెలిసికొననగును. మంచిది. కానిమ్ము! ఇపుడు లలిత వృ త్తాంతముగూడ గొంత నరసివచ్చెదనుగాక!

ఇట్టివిధంబున తర్కవితర్కములకు లోనై కుమారిచంద్రికళ మరల తన పర్యంకము డిగ్గి మందిరము వెలుపలకు వెడలెను. అచటఁ గావలికాయుచుండిన పరిచారిక లట్టివిధంబుననే గాఢనిద్రాపరవశలై యుంట గనుగొని నెమ్మది నెమ్మదిగా లలిత మందిరము వైపునకు దారిపట్టెను. ఆమె వృక్షములమాటున డాఁగుచు మాటిమాటికి నిలది నలువైపుల నద్దును జాడకట్టుచు ముందున కేగుచుండెను. అటులామె లలిత మందిరము సమీపమునకుఁ జేరునంత యచట నెవరో యిరువురు మనుష్యులు నెమ్మది నెమ్మదిగా సంభాషించుచుండిన యలికిడి నాలించి యొక పొదచాటున దాఁగి వారి సంభాషణము కుతూహలముతో నాలింపసాగెను. "నీవు నిశ్చింతురాలవై యుండుము. నేను జీవించియుండగ మనోరమ కుమారిచంద్రికళ కెట్టిహానియుఁ గలిగింపఁ జాలదు. మఱియు నామె నితరు లెవరును గొనిపోఁజాలరు. ఆమె కుమారమహేంద్రసింహుని సొత్తై యున్న" దను పలుకులను మాత్రము కుమారిచంద్రికళ వినగలిగెను.

అచట సంభాషించుచుండిన వారిరువురిలో నొకతె లలితయని యామె కంఠస్వరమునుబట్టి గుర్తింపఁ గలిగెను. కాని యామెతో సంభాషించుచుండిన పురుషుఁ డెవరో కుమారిచంద్రికళ తెలిసికొనజాలదయ్యెను. వారలటుల సంభాషించిన పిదప లలిత సత్వరముగ మెట్లపై నెక్కి తన మందిరములోనికి బోయెను. ఆపురుషుఁ డచటి వృక్షముల చాటున దాఁగుచు నాయుద్యానవనమునకు వెనుకతట్టున నెచట బంధింపఁబడియుండు మందిరముగలదో యావైపునకు వెడలెను. అంత నాకస్మికముగ, "దొంగ దొంగ" యని కేకలు వినిపించెను. ఇపుడు లలితతో సంభాషించి పోయిన పురుషుని పట్టియిచ్చుటకై మనోరమ యఱచుచున్నదని గ్రహించి కుమారిచంద్రికళ సత్వరముగ తన మందిరము లోనికి వెడలిపోయెను. క్రమముగ "దొంగదొంగ" యను శ

గ్గము పఱుగడలఁ బ్రతిధ్వనింపసాగెను.

కుమారిచంద్రికళ పర్యంకముపై మేనువాల్చి రెండు మూఁడు
గంటలకాలములోఁ దాను కనివినిన విషయములనుగూర్చి పర్యాలో
చింపఁ దొడఁగెను. ఆమె లలితా మనోరమల మందిరముల వైపులకు
రహస్యముగ వెడలియుండుటచే వారిరువురు నొకొక పురుషునితో
గాఢపరిచయమును గలిగియుండుటయు, వారలీ మందిరములలోనికి ర
హస్యముగ వచ్చిపోవుచుండుటయుఁ గుమారిచంద్రికళ తెలిసికొనఁ గ
లిగెను. "అహో! ఇది యెట్టి విచిత్రము! మనోరమతోఁ గలిసికొను
ట కరుదెంచిన పురుషుని సంభాషణమువలన మనోరమకు నాపై నెట్టి
వైరభావము లేదనియు నామె నాహితైషిని యనియుఁ దేలుచున్నది.
అటులనే లలిత మందిరమునొద్ద జరిగిన సంభాషణమువలన లలిత నిర్మ
ల మానసముతో నాశుభమును గోరుచుండెనని బోధపడుచుండెను.
బహుశః మనోరమయే నాకుఁ బగతురాలై యుండవలెను. ఔను! ని
జము! తెలిసినది! తప్పక యామెయే నన్ను వంచించుటకుఁ దలంచుచుం
డును. మనోరమ పలుకులను విశ్వసింపరాదు. మంచిది. చూచెదను
గాక! ఆడురాత్పురాలు సమయము మారసి "దొంగదొంగ" యని బొ
బ్బలిడుచున్నది. పాపమా లలితపై నెట్టియాపద రానైయుండెనో కదా
యని దుర్భరవిషాదానలతప్తచిత్తయై యారేయియంతయుఁ గడపెను.
తెల్లవాఱిన వెంటనే యామె తన మందిరమునుండి వెలుపలకు వెడలివ
చ్చి గతరాత్రి విషయముల నెఱుంగుటకై మిక్కిలి కలఁత నొంద
సాగెను.

కుమారిచంద్రికళ తన గది వెలుపలి వసారాలోనికి వచ్చి చే
రినంతనే మనోరమ తనవైపున కరుదెంచుచుండుట నామె కనుఁగొనెను.
కొంతవడికి మనోరమ కుమారిచంద్రికళను సమీపించి,"సోదరీ! గతరా
త్రి గడచిన వృత్తాంతము నీకేమైనను దెల్లమాయెనా?" యని ప్రశ్నిం

చెను. అంత కుమారిచంద్రికళ యామెతో:—

"కొంచెము గొప్ప తెలిసినది. నీవు "దొంగ దొంగ" యని యఱచితివికదా?"

"(ఆశ్చర్యముతో) నేనే యఱచితినని నీవెటులఁ బలుకుచుంటివి?"

"నీ కంఠస్వరమునుబట్టి"

"కాదు కాదు. "దొంగదొంగ" యను యఱుపుల నాలించి మందిరము వెలుపలకు వెడలివచ్చి యుండఁటివలె నేనును బొబ్బలిడితిని."

"(నవ్వి) అటులనే కావచ్చును."

"ఏమి! నీకు నాపలుకులయెడ సందేహముగలదా?

"తప్పక! అటు చూడుము! లలితయు నిటులనే వచ్చుచున్నది!"

"(కొంచెము తొట్రుపడి) ఆసంక్షోభమున కంఠము నామెయే కారణభూతురాలు."

అంత లలిత కుమారిచంద్రికళా మనోరమలను సమీపించి మనోరమ వైపున కుపలక్షించుచు, "నీవేమియు తప్పిపోయిన" దని హేళనముగ బలికెను.

మనోరమ:—(తొట్రుపాటుతో) నేనేమి ... ..."

లలిత:—చాలును. ఇఁక చాలింపుము. రెండు గంటలకుఁ బూర్వము నీకార్యాచరణము లన్నింటిని దిలకించియుంటిని.

మనోరమ:—(దద్దరిల్లుచు) ఏమి! నీవు శపథపూర్వకముగ ... ..."

లలిత:—తప్పక! నేను బాగుగఁ బరికించియుంటిని. నేనెన్నఁ డావిషయమును మఱువఁజాలను.

చంద్రికళ:—ఏదియెటులుండినను, నా కైదారు దినములవఱకు నారంగఫల మావశ్యకము లేదు.

కుమారిచంద్రికళ వచియించిన యిప్పలుకుల వలన లలితామనోరమ లిరువురు చకితలైరి. లలిత ముఖమండలమున వికాసము జూపట్టెను. మనోరమ మోముదమ్మి మ్రైవర్ణ్యమునొందెను. ఆమె భయాకులితచిత్తయై ప్రస్వేదకణముక్తావల విరాజితవదనయై ధైర్యముడిగి మిన్నక యచటనుండి వడివడి తన మందిరము వైపునకు వెడలిపోయెను.

తదనంతరము లలితా చంద్రికళ లిరువు రివ్విధంబున సంభాషింపదొడంగిరి,

లలిత:—నీవును గతరాత్రి కొంత మైయారితనమును గావించియుంటి వటులఁ దోఁచుచున్నది.

చంద్రికళ:—ఔను. నేను గతరాత్రి నిశీథసమయమున దాఁగుచు మనోరమ మందిరము వైపునకు వెడలియుంటిని.

మనోరమ:—అటులయిన మనోరమ నిన్ను వంచించుటకుఁ దలంచుచుండెనని బాగుగఁ దెలిసికొనియుందువు.

చంద్రికళ:—తొలుత నాకయ్యది స్పష్టరూపమున దెలియదాయెను. కాని నేనెపుడు నీమందిరము వైపునకు వెడలివచ్చితినో యపుడు మీ సంభాషణమువలన నీవొక్కతెవే నాశుభమును గోరుదానవని నిశ్చయించుకొంటిని.

లలిత:—నిక్కమము. మనోరమ సంభాషణమంతయు నీవు వినియుండలేదు. ఏమి! నాతోడను (కొంచెము నిలిపి) మంచిది. పోమ్ము! మన మిరువుర మిచటినుండి పారిపోవుటకుఁ దరుణము సమీపించియున్నది. నీవు నన్ను విశ్వసించుచుంటివా?

చంద్రికళ:—తప్పక! నీయందు నాకు సంపూర్ణవిశ్వాసము గలదు. కాని, మనోరమ కోపోద్దీపితమానసయై యుండెనటులఁ దోఁచుచున్నది.

లలిత:—ఆమె మనల నేమియుఁ జేయఁజాలదు.

చంద్రికళ:—నీరహస్యముల నెవరికైన వెల్లడించిన!

లలిత:—అటులెన్నటికిఁ గాఁజాలదు. కారణంబేమన, నేనెటుల నామె చేతియందుఁ జిక్కియుంటినో యటులనే యామెయు నాహస్తగతమునగలదు.

చంద్రికళ:—ఆశ్చర్యము! నీవు నాపై నింతదయగలిగియుండినను నాకారహస్యములను వెల్లడింపకుంటివి!

లలిత:—వేగిరింపకుము! సర్వము దెలుపఁగలదు.

రెండవ ప్రకరణము.

కుమారిచంద్రికళ నివసించు ప్రౌఢోటయాదొక తట్టున నొక మందిరముగలదనియు దానిద్వారము నిరంతరము పెక్కురు స్త్రీల కావలియందు బంధింపఁబడి యుండుననియుఁ బలుమాఱులు లిఖించుచువచ్చితిమి. కావున నిఁక దానిని విచిత్రమందిరమను పేరుతో వ్యవహరించెదము.

నిశాసమయము. నలుగడల ఘోరాంధకారము వ్యాపించియుండెను. ప్రచండవాయు ప్రచారమునలన పెద్దపెద్ద మాఁకుల రాయిడి శబ్దమును వృక్షపత్త్రంబుల మురమురనినాదములును నిస్తబ్ధతను భంగపఱచుచుండెను. అట్టి భయంకరసమయంబున లలిత చేతనొక వితంసమును ధరించి తన్నన్ని వైపుల మఱుగుపఱచుకొనుచు నలువైపుల బాగుగఁ బరికించుచు, సద్దుజాడకట్టుచు, నావిచిత్రమందిరము వెనుకతట్టునకుఁబోయి చేరెను. మఱియు నామందిరము సమీపమున నిలిచి వితంసమును దాని మిద్దెపైకి విసరివైచెను. ఆమందిరపు మిద్దెకు నలు

వైపుల మూఁడు మూరలెత్తుగల ప్రాకారములు గలవు. లలిత యా వితంస సహాయ్యమున మిద్దెపైనెక్కి లోనికొక మనుష్యుఁడు సుళువుగా దిగిపోవుట కనువగునటుల నొక పెద్దరంధ్రమును జేసెను. పిదప నారంధ్రములోనుండి వితంసమును క్రిందికి జారవిడిచి యామె వాని యవలంబమున నా మిద్దెపయినుండి మందిరములోనికి దిగెను.

రెండుగంటలకాలము గతించిన పిదప లలిత యొక చిన్నమందసమును దీసికొని యావితంససాహాయ్యంబున మరల నామందిరము వెలుపలకు దిగి యొక వైపునకుఁ దారిపట్టి, తూర్పుదెసనుండిన యొకకట్టడములోఁ బ్రవేశించెను. అచటినుండియే మహాలులోనికేగు మార్గము గలదు. ఆమార్గమున లలిత యామహాలులోనికిఁ బోయిచేరెను. ఆశుద్ధాంతమందిరము మిగుల మనోజ్ఞమైనది. దానియందు రెండువందల పరిచారికలతోడను ననేక సఖులతోడను రోహిణీగడ మహారాణి నివసించుచుండెను. పెద్దపెద్ద వసారాలను కక్ష్యంతరములను దాఁటుచు లలిత యొక గదిసమీపమున కేగి నెమ్మదినెమ్మదిగా గొండ్లెము నాడించెను.

ఆశబ్దము నాలించినంతనే యొక జరఠాంగన యాద్వారమును దెఱచి లలితను లోనఁ బ్రవేశపెట్టుకొని మరల నాద్వారమును బంధించివైచెను. ఆవృద్ధురాలి వయస్సు దాదా ఎనుబది వత్సరములుండును. సౌజన్య మామె మోమునందుఁదొనుకాడుచుండెను. అదియొక చిన్న గది. దానియందుగల నిత్యోపకరములగు పరికరములను ఖట్వమున్నగు యితర పదార్థములను గాంచుటవలన నామె మిగుల దీనతతో దన జీవితమును గడపుచుండెనని దోఁచకమానదు. లలిత యధిక భక్తిపూర్వకముగ నామె పదద్వయమును దాఁగి నమస్కరించెను. ఆవృద్ధురాలు యధికప్రీతి నామె వెన్నుపయిఁ జేయిఁదిప్పుచు, "బిడ్డా! కూర్చుండు" మని పలికెను.

తదనంతరము లలిత తానుగొనితెచ్చిన మందసము నామె ముం దిడి, "అవ్వా! ఇదియేకదా! నీవు వివరించియుండిన మందస" మని అడిగెను.

"ఔను. ఇయ్యదియే. ఇఁకముందుఁ గావింపవలసిన కార్యక్రమమును గడు జాగరూకతతో నిర్వహించి యీ ముదిమియందు నాకెట్టి కలంకమును గలుగకుండఁ బ్రవర్తింపుము."

"సాధ్యమగు విధంబున నతిజాగరూకతతోఁ బ్రవర్తించెదను. అవ్వా! నాకార్యమందు విఘ్నము గలుగకుండునటులను నేను సఫలీకృత మనోరథనగునటుల నాశీర్వదింపుము."

"భగవంతుఁడు నీసత్ప్రవర్తనకుఁ దగుఫల మొసంగుగాత! బిడ్డా! నీకా మందిరమున నెట్టిభీతియుఁగలుగదుకదా?"

"ఎటులనో హృదయము రాయిచేసికొని నేనీ మందసమును గొనితెచ్చితిని. నేనచటఁ గాంచియుండిన యద్భుతవిషయములు నాజీవితాంతము దనుక మఱపునకు రాకుండును. ఇపుడింకను నొకమారా మందిరములోని కేగవలసియున్నది. అహో! నాహృదయ మింతదనుక నెటులకంపించుచున్నదో చూడుము!"

"(నవ్వుచు) నిక్కువము. అచట నత్యద్భుతములగు పెక్కు సామానులు కలవు. భగవంతుఁడు నీకుఁ దోడ్పడఁగలఁడు. భీతిల్లకుము."

తదనంతరము లలిత యావృద్ధురాలి యనుజ్ఞను బడసి యామంజూషమును దీసికొని నెమ్మదినెమ్మదిగాఁ దన గదిలోనికిఁ బోయి దాని నొక రహస్యస్థానమున భద్రపఱచి పర్యంకముపై బరుండెను. ప్రాతఃకాలమయినపిదప నామెశయ్యనుండిలేచి తిన్నగాఁ గుమారిచంద్రికళ మందిరములోనికిఁ బోయిచేరెను. కుమారిచంద్రికళ యామెను గాంచినంతనే యధికప్రమోద భరితయగుచు, "లలితా! నీకుఁ గుశలమే

కదా? రాత్రియంతయు నీచింతయే నన్ను వేధించుచున్నదిసుమా! మా టిమాటికి వెలుపలకేగి యెచటనైనను నన్నువినిపించుట లేదుగదా యని పరికించుచువచ్చితిని."

"పరాత్పరుని కృపావిశేషమున నాకార్యమునందెట్టి విఘ్నమును గలుగలేదు."

"రమ్మా! నాచెంతను గూర్చుండుము! లలితా! నాప్రాణములు సంరక్షింపబడుననియు నేనీ బందిగమునుండి విముక్తిలాభమును బడయఁగలుగుదుననియు నీకు విశ్వాసము జనించుచున్నదా?"

"ఇపుడు నాకు సంపూర్ణవిశ్వాసము గలిగియున్నది."

"ఆమంజూషము చేజిక్కెనా?"

"ఔను. పగటివేళ తదుణము చేజిక్కుట కష్టసాధ్యమని తలంచి నేనపుడే యాయవ్వ చెంతకుఁబోయి దాని నామెకుఁ జూపించి వచ్చితిని. ఆమె యామంజూషమును గుర్తించి యదియే తాను జెప్పిన మందసమని వచియించియున్నది. ఆయవ్వ వివరించినగుఱుతులనుబట్టి నేను దానిని మాత్రమే వెదలించి తెచ్చితిని."

"నాకా మందసమును జూపింతువా?"

"మంచిది! నిన్ను నామందిరమునకు వెంటఁగొనిపోయి యచట దానిని జూపింపఁ జాలుదును. కాని, దానిని గాంచుటవలన నీ కెట్టి ప్రయోజనమును గలుగదు. ఇంతియగాక నీవు నామందిరములోని కేతెంచిన మనోరమకు మనస్సై శంకజనించి నీవచటి కరుదెంచిన కారణమును దెలిసికొనుటకుఁ బ్రయత్నించును. మఱియు నీవు చూడదగినంత విశేషమెట్టియు నామందసమునందు లేదు. అదియొక సామాన్యమైన మంజూషమని తలంపవచ్చును. దానియందు డెచటను బీగమువైచుటకుగాని తెఱచుటకుగాని స్థా

నములేదు. మఱియు దానిని వ్రక్కలించుటకైనను సాధ్యము గానటుల మిక్కిలి దృఢమైనది."

"అగుచో, నదియెటుల దెఱవఁబడును. మన కావశ్యకముగలిగి నపుడు దానియందలి తాళపుఁజెవి మనకెటుల లభింపఁగలదు? వ్రలితో బెజ్జముకొట్టి దానిని వెడలింపనగునా?"

"అటులొనరించుటకు చాలకాలము పట్టును. రెండు దినముల లో నాకార్యము కొనసాగింపవచ్చును. రాత్రికాలమందేకాని పగటివేళ తరుణము లభింపదుగదా?"

"నాకు గడియయొక యుగముగ దోఁచుచున్నది."

"ఇన్ని దినములు గడపితివికదా? ఇఁక రెండు దినములు తాళి మిగలిగి యుండుము."

కొంతసేపటివఱకు వారలటుల సంభాషించుచుండిరి. తదనంతరము లలిత యచటినుండి లేచి తన మందిరములోనికి బోయి నిత్యనియమానుష్టానములందు దవిలియుండెను.

ఈసంభవము గతించిన మూఁడవ నాఁడర్ధరాత్రి సమయంబున లలిత తన మందిరమునుండి వెలువడి కుమారిచంద్రికళ నికేతనమునకు బోయి చేరెను. కుమారిచంద్రికళ మందిరమున గావలియుండు నియుక్తులయియుండిన పరిచారికలందఱు గాఢనిద్రయందుఁ జొక్కి తమతమ దేహములను మఱచియుండిరి. కాని కుమారిచంద్రికళకుఁ జేసునకైన నిద్రపట్టకుండెను. ఆసుకుమారి పర్యంకముపైఁ బరుండి ద్వారము వైపునకు వీక్షించుచుండెను. కొంతవడికి లలిత చేతియందొక మూటను దీసికొని తన మందిరమునఁ బ్రవేశించుటనుగాంచి తటాలున పర్యంకము డిగ్గి యామె కరమును బట్టుకొని తన సమీపమునఁ గూర్చుండఁ బెట్టుకొని యిటుల సంభాషింపసాగెను.

"అహో! లలితా! ఈ రెండు దినము లధిక కష్టముమీఁద గ

డచినవి. రేయింబవళ్ళు భీతిల్లుచునేయుంటిని."

"ఎందు నిమిత్తము?"

"ఎవ్వరేనియు నామందిరపు మిద్దెపైకిఁబోయి యచట నీవు త్రవ్వియుంచిన కన్నమును గాంతురేమో యని."


"ఇంతియేకదా! ఆమిద్దెపయి కెవరు బోయెదరు? నడువుము. ఇఁక నాలసించుట యుచితముకాదు."

"నేను సంసిద్ధముగనేయుంటిని. మన వెంట నేమైనను గొని పోవలసియుండదుకదా?"

"లేదు. అగత్యములగు సామానులన్నియు నాయొద్ద కలవు. నీకా చింతవలదు. నడువుము."

లలితా చంద్రికల లిరువు రచటినుండి బయలుదేరిరి. మఱియు వృక్షములచాటున డాగుచు నావిచిత్ర మందిరము వెనుకకుఁబోయి చేరిరి. తదనంతరము లలిత యామందిరపుమిద్దెపైకి వితంసమును విసరిన పిదప నాయిరువురు దాని సాహాయ్యమున మిద్దెపై నెక్కి మరల నావితంసమును బైకిలాగుకొని దాని తోడ్పాటున నిరువురు నామందిరము లోనికి దిగిరి. యచటి అద్భుత విషయములను దిలకించిన తోడనే కుమారిచంద్రికల కొక యాశ్చర్యకరమగు స్థితియొదవెను. కాని, వెంటనే యామె దృష్టి మఱియొక వైపునకు మఱలెను. లలితామనోరమ లావిచిత్రమందిరములోనికి దిగినతోడనే యామందిరము వెలుపల జనుల కలకలము వారికి వినిపించెను. మఱియుఁ బదిబదునైదుగురు మనుష్యులు వితంసము దోడ్పాటున నామిద్దెపై నెక్కి "బంధింపుడు. పోనీయకుఁడు. బోనీయకు" డని కేకలిడసాగిరి.

మూఁడవ ప్రకరణము.



కుమారమహేంద్రసింహుఁ డాసరోవరతీరమున నిలచి యాయద్భుతమందిరము వైపునకును నాసుందరాంగి దెసకు నున్మాదునివలె జూచుచుండెను. అతఁడా సరోవరమందు దిగి యీదులాడుచు నామందిరములోని కేగుటకుఁ దలంచెను. కాని యొక సౌందర్యవతియగు యువతి హస్తసంజ్ఞాపూర్వకంబుగ నటులొనరింప వలదనియు నచటినుండి వెడలిపోవలయుననియు హెచ్చరించుటచే నతఁ డట్టె నిలచిపోయెను. తదనంతర మతఁడు కొంతతడవు యోజించి యెవ్విధంబునను వాని మానసము సమ్మతింపకుండుటచే నామె సంజ్ఞను సరగుచేయక నాసరోవరమందు దిగ నారంభించెను.

కుమారమహేంద్రసింహుని ధైర్యసాహసములఁ గని యాతఁ డేవిధమునను మరలిపోవువాఁడు కాఁడని యాసుందరాంగి నిశ్చయించుకొని, "తాళుఁడు. తాళుఁడు. నావను దీసికొని వచ్చుచుంటి" నని సంజ్ఞాపూర్వకముగఁ దెలిపి నావను స్తంభమునుండి విప్పి దానిపై నధిరోహించి విచిత్రగతుల మెలికలు మెలికలుగా నీటియందు నడపుచు సరోవరమునకు వెనుకతట్టున నొకమూలకుఁ దీసికొనిపోయెను. మఱియు నావైపున కరుదెంచుమని వానికి సంజ్ఞచేసెను. కుమారమహేంద్రసింహుఁ డతిముదంబుతో నాదెసకు వెడలి యానావపై నెక్కి కూర్చుండెను. ఆసుందరాంగి యానావ నటులనే త్రిప్పుచు మందిర సమీపమునకు దీసికొని వెళ్లెను. తదనంతరము కుమారమహేంద్రసింహుఁడును సుందరాంగియు నానావనుండి దిగి మందిరములోని కేగిరి.

ఆమందిర నిర్మాణమును గాంచినంతనే కుమారమహేంద్రసింహుఁడు మిగులఁ బ్రమోదభరితుఁడయ్యెను. అచట నగత్యమగు సకల పదార్థములు గలవు. ఆమందిరమునకు మధ్య నొకగది సర్వవిధాలంకా

రములతోఁ జెన్నెలరారుచుండెను. మిద్దెపయి నపూల్యములగు కాచ గోళములు వ్రేలాడుచుండెను. పలువిధములగు పత్త్రపుష్పములను జిత్రింపఁబడిన కాశ్మీరదేశపు రత్నకంబళ మొకటి నేలపైఁ బఱుపఁబడి యుండెను. చిన్నచిన్న యెత్తైన చంద్రకాంత శిలావేదికలపైఁ బలువిధంబులగు సాలభంజికలు పుష్పపాత్రలు నలంకరింపఁ బడియుండెను. మఱియు వీణెమురళీ మున్నగు వివిధ వాద్యజంత్రము లచటచటఁబడి యుండెను. ఆగదికి జేరి మఱియొక చిన్నగది సకల శృంగారోపకరణములతో నలంకరింపఁ బడియుండెను. దానియందొక యమూల్య మణిమయ హంసతూలికాతల్పమును, దిండులు, మేజాలు, మున్నగునవి కలవు. ఆగదిదాపున నొక స్నానాగారము కాలురాళ్లతోడను, జలువరాళ్లతోడను నమర్పఁబడియుండెను. ఆస్నానాగారమున నొక కుండియుఁ గలదు. దానిలోని కొకనైపునుండి యాసరోవర పరిశుద్ధ శీతలానిలము బ్రవహించుచు కొండవ తట్టునకు వెడలిపోవుచుండెను. ఇవియుఁ గాక నింకను మూఁడు నాల్గుగదు లగత్యములగు సామానులతో నిండి యుండెను. „ఈమందిరము నూడ్చుటకును నిండలి సామగ్రులను శుభ్రపఱుచుటకును కనీస మైదుగురు పరిచారికలైన గావలసియుండును గదా? ఈసుందరాంగి యొక్క తెయే యిందుఁ జూపట్టుచున్నది. పరిచారిక యొక్కతేనియుఁ గాన్పించకుండుటకుఁ గారణమేమైయుండునా?" యని కుమారమహేంద్రసింహుఁ డధికాశ్చర్య నిమగ్నమానసుఁ డైయుండెను.

దినకరుని ప్రచండాతపమువలన బరిశ్రాంతుఁ డయియుండిన మారమహేంద్రసింహుఁ డాశీతలభవనమున బ్రవేశించి యధికప్రమోదభరితుఁ డయ్యెను. మఱియు నాకుసుమకోమలి యందొప్పుచుండిన యలౌకిక రూపప్రభనుగాంచి విభ్రాంతమనస్కుఁడై తన పూర్వవృత్తాంతమును మఱచియుండెను. వినయ లజ్జాతిశయము లుట్టిపడ నా సుందరాంగి కుమారమహేంద్రసింహు నధిక సన్మాన పురస్కృతి నా

మందిరములోనికిఁ గొనిపోయి యొక యమూల్య సింహాసనముపై నాసీనునిగ నొనరించి, తానును వాని సమీపమున నొక యాసనముపైఁ గూర్చుండెను. కుమారమహేంద్రసింహుఁ డామెలనాఁగతో:—

"సుందరాంగీ! నీవు నాకొనరించిన మహోపకారమునకుఁ బ్రత్యుపకృతి నెటులఁ జేయఁజాలుదునో తెలియకుంటిని."

"మహాభాగా! నాకపయశము వాటిల్లకుండ జేయుటయే ప్రత్యుపకారముగఁ దలంతును."

"కాదు. కాదు. అట్టి విశ్వాసము నాపై నెన్నఁడు నుంపవలదు. నీవిటులఁ బలుకుటకుఁ గారణమేమి?

"నేనొంటిగ నివసించుచుండిన యీ మందిరములోనికి మిమ్ముఁ బోలు నవయౌవనప్రతిభా విభాసితుఁడగు నొక పురుషుఁ డరుదెంచుటయు నిచట నధికకాలము తడయుటయు నాయపయశమునకుఁ గారణమే యగును."

"(కొంత యోజించి) అమందశోభాయుతమై, వర్ణనీయమై, దర్శనీయమై యొప్పారు సురుచిరాకృతి నీకా దైవమేల ప్రసాదింపవలెను? సంధ్యారాగ భాసురమై యలరారు నీసుందరవదన మండలము—ఇందీవరదళ సన్నిభమగు నయనయుగ్మము—కెంబెదవులపయిఁ జెంగలించుచుండిన భావగర్భితమగు చిరునగవు—నాహృదయమును దమవైపున కాకర్షించుకొనుచున్నవి. (కొంచెము నిలచి) నేనిచట నిలువఁగూడనిచో నావలె నన్నిచటి కేల కొనితేవలయును?"

"ఇచటినుండి వెడలవలయునని తొలుతనే సంజ్ఞచేసియుంటిని. కాని మీరు నాసంజ్ఞను బాటింపక నీసరోవరమందు దిగుట కుద్యమించుటచే నిరుపాయనై నేనటులొనరింపవలసి వచ్చెను. నేనెవరి ప్రాణములను దుష్టుఁడగు నొక యవనుని హస్తగతము

నుండితప్పించియుంటినో యట్టివారిప్రాణములకు మరలముప్పువా టిల్లనున్న నెటులోర్వఁగలను? ఈసరోవర జలమందు నలువైపుల నుక్కుచిక్కములు వ్యాపించియున్నవి. ఏమనుజుఁ డేనియు స రోవర జలమం దీదులాడుచు నిచటికి రాఁదలంచిన యాతఁడు తప్పక యాజాలములయందుఁ జిక్కుకొని ప్రాణములను గో ల్పోవును. తత్కారణంబున నిరుపాయుఁనై నొకనుదీరమునకుఁ గొనిపోవలసి వచ్చెను."

"నీవు నాపైఁ జూపిన యవ్యాజకరుణను దలంచి నీకనేక ధన్య వాదములను గావించుచుంటిని. మానినీమణీ! నాయాగమనము వలన నీకుఁ గొంతకష్టము గలుగునని తలంపనైతిని! మంచిది! వెడలుచున్నాను. దయాన్వితహృదయవై నీనామాక్షరముల ను దెలిపిన పలాని సుందరి యొకానొక కుటిలసమయమందు నాకుఁ దోడ్పడె గదాయని జ్ఞప్తియందిడుట కనువుగలిగి యుందును."

"(నవ్వి) నా నామమును దెలుపఁగోరను. మఱియు నిట్టివేళ మీరిచటినుండి వెడలుటకును సమ్మతింపను. మీరు మిక్కిలి పరిశ్రాంతులైయుంటిరి. కావున నేఁటికి నాయాతిథ్యమును స్వీ కరించెదరని నమ్ముచుంటిని,"

"ఏమి? యీపలుకులు? ఇప్పుడేకదా, నన్నిచటినుండి వెడలిపో మ్మని యాజ్ఞాపించియుంటివి! మఱియు నింతలోనే యతిథి మ్మని పలుకుచుంటివి. వహ్వా! ముద్దియ లెంతకైనను దగియు దురుకదా?"

"ఆమాట లటుండనిండు. మీరింతదనుక నేమియు భుజించియుం డలేదు. కావున గొంత యారగించి విశ్రాంతిని బడయుఁడు."

"స్నానసంధ్యాదులను దీర్చుకొనవలసియున్నది, ఇచట నొక

పరిచారికనైన జూపట్టకుండుట కడుశోచనీయము."

"మీరా విషయమునఁ జింతింపఁ బనిలేదు. దాసినగు నేను మీచెంత సంసిద్ధముగనుంటిని. ఇచటఁ గొంతసేపు విశ్రమింపుఁడు. నేనిపుడే వలయుపదార్థములన్నింటి సేకరించి తెచ్చెదను."

ఆసుందరాంగి యివ్విధంబున బలుకుచుఁ గుమారమహేంద్రసింహుఁడు తన యనుమోదమును వెల్లడించుటకుఁ బూర్వమే యచటినుండి లేచి యొక గదిలోనికేగెను. తదనంతరము కుమారమహేంద్రసింహుఁ డాసింహాసనమునుండి లేచి యాగదియం దిటునటుఁ బచారుసేయుచు నచటి ప్రతివస్తువును బాగుగఁ బరిశీలింపసాగెను. అంత వాని దృష్టి యొక పుష్పపాత్రి క్రిందనుండి కొంతభాగము వెలుపలకు వెడలి యుండిన యొక కాగితముపైఁ బడెను. అతఁడు మొదట నాకాగితమును వెడలించి చదువుట యసభ్యతగఁ దలంచెను గాని యాకాగితముపయిఁ లిఖింపఁబడియుండిన కొన్ని యక్షరములు దానిని వెడలించి చదువుటకు వాని కుద్బోధించెను. ఆయక్షరము లివి:—"చంద్రికళ."

నిరుపాయుఁడై కుమారమహేంద్రసింహుఁ డాకాగితమును వెడలించి చదువుకొనెను. దానియందీ దిగువను వివరించిన విధంబున లిఖింపఁబడియుండెను.

"మీ యాజ్ఞానుసార మన్నికార్యము లతిజాగరూకతతో నిర్వహింపఁ బడుచున్నవి. లలితా మనోరమ లిరువు రొండొరులను వంచింపఁ కొనుటకుఁ బ్రయత్నించుచుండిరి. చంద్రికళయుఁ బూర్తిగ మోసగింపబడినది. ఆమె ప్రియుఁడు నిచటనే కలఁడు. వానికిఁ జంద్రికళపై నధికానురాగము గలదు, లలిత యిపు డొక యద్భుత మాయానాటకమును బ్రదర్శించుటకుఁ దలంచుచున్నది. గొప్ప పారితోషికమునకు బడయదగిన యొక ఘనకార్యమును నేను గావించియుంటిని. రెండు మూఁడుదినములలో సకలవృత్తాంతములను సవిస్తరముగ వ్రాయుదును.

ఇట్లు,

మీ సేవకురాలు,

నీ ర జ.

కుమారమహేంద్రసింహుఁ డాలేఖ నతిశీఘ్రముగఁ జదివి యె ప్పటియటుల నాపుష్పపాత్రిక క్రింద నునిచివైచెను. మఱియు నతఁడొక యాసనముపైఁ గూర్చుండి యబ్బురపాటు నొందసాగెను. పలువిధంబు లగు యోజనలు శంకలు నలువైపులనుండి వానిని ముట్టడించెను. ఆలేఖ క్షణకాలములో వాని హృదయభావములను మార్చివైచెను. వాని రూపము యున్మత్తునను కరించెను. ఇపుడు వాని స్వరూపమునుగని వాని ప్రాణమిత్రుఁడైనను గుర్తింపఁజాలఁడు. కుమారమహేంద్రసింహుఁ డటుల దన్ను దామఱచి కొంతతడవునకు దిటవు తెచ్చుకొని, యొకవేఁడి నిట్టూర్పుఁ బుచ్చి, "మంచిది. ఈదురాత్మురా లెచటి కేఁగగలదు? చూచెదనుగాక" యని తనలో దాననుకొనెను.

అంత నాసుందరాంగి కుమారమహేంద్రసింహుని సమీపమున కరుదెంచి, "మహాభాగా! దయసేయుఁడు. సర్వము సిద్ధముగ నున్న" వని పలికెను. కుమారమహేంద్రసింహుఁ డాయిందుముఖ వెంట స్నా నాగారములోని కేగి స్నానసంధ్యాది నిత్యకృత్యములను దీర్చుకొనెను. తదనంతర మాహేమగాత్రి సకల భోజనపదార్థముల నొక వెండి పళ్లె రమందు నింపి వాని సమ్ముఖమున నిడి యచటినుండి వెడలెను. కుమారమహేంద్రసింహుఁ డాభోజనపదార్థములను మెసవుచుఁ బ్రక్క గదియందు దిరువురు స్త్రీలు సంభాషించుచుండిన ధ్వని నాలించి, యాఁ డవ స్త్రీ యెచటినుండి యరుదెంచెనా యని యోజింపసాగెను. కుమా రమహేంద్రసింహుఁడు సత్వరముగ భోజనమును బరిసమాప్తి పఱచి కరపాదప్రక్షాళన మొనరించుకొని యాగదినుండి వెడలుటకు సన్నద్ధుఁ డాయెను. అంత నెదుటి ద్వారము తెఱువఁబడి యిరువురు స్త్రీలు వా

ని దృష్టిపథమునఁ జిక్కిరి. వారిని గాంచినంతనే కుమారమహేంద్ర సింహుఁడు చకితుఁడై, "బాపురే! ఈస్త్రీ లిరువు రెచటినుండి యరు దెంచిరని" యబ్బురపడఁ దొడంగెను.

నాల్గవ ప్రకరణము.

నిశాసమయము. ఒక నిర్జన మైదానమం దిరువురు సుందరీమ ణులు పరస్పరము సంభాషించుకొనుచు వెడలుచుండిరి. వారికి మార్గ మం దడ్డగులుచుండిన కాలువల నతికష్టంబున దాఁటుచు నాయాస ము దోఁచినపుడు కొంతతడవు నిలచుచు మరల నడచుచుండుట వలన వారిరువు రొక ముఖ్యస్థానమునకుఁ జేరుటకుగాని యెవరితోడనో కల సికొనుటకుగాని యధికావశ్యముగ దలంచుచుండినటులఁ దోఁచుచుండె ను. మాపాఠకమహాశయుల కాసుందరీమణు లిరువురు నపరిచితలుకా రు. తత్కారణంబున వారి రూపురేఖావిలాసములను వర్ణింప నగత్య ము గలుగదు. ఆయిరువురిలో నొక సుందరి యక్షకన్యక. రెండవ యువతి మాధవి. యక్షకన్యక మాధవితో:—

"మాధవీ! చూడుము! దురదృష్టమన వేఱుకలదా? మనమొక విధముగా విజయగడమందలి కార్యములయందు సఫలీకృత మ నోరథులమైతిమి. కాని, యాశ్చర్యము!"

"నీకు సాధ్యమగు విధంబున ప్రాణమనోధనంబుల కుమారిచం ద్రికళకుఁ దోడ్పడియుంటివి. నీవొనరించిన మహోపకృతి నామె యెన్నఁడు మఱువఁజాలదు. మఱియు జీవితాంతము ద నుక నామె నీకు ఋణపడియున్నది. నిన్ను నిజ సహోదరినిగ భావించి తప్పక మన్నించును. మంచిది! చింతయేమి కలదు?

మనము మాత్రము ధైర్యమును గోల్పోవరాదు. మఱియు నప్పుండరీకాక్షుని మఱవరాదు. నాకు మాటిమాటికి కుమార నరేశసింహుని జ్ఞప్తి కలుగుచుండును. నీపై వానికి నిక్కముగఁ బ్రేమగలదు. కాని, నీజన్మవృత్తాంతము వాని కిసుమంతయుఁ దెలియకుండుటచే వాని మానసమం దేయేచింతలు వేదించుచుండెనో మన మెఱుంగఁ జాలము. తాను వరించియుండిన సుందరాంగి పలానివాని కన్యకయని తెలిసినతోడనే యతఁడు సంతుష్టచిత్తుఁడు కాఁగలఁడు.

"(వేడి నిట్టూర్పుఁ బుచ్చి) ఆపరాత్పరుని కృపయెటులుండెనో"

"అటు చూడుము! అపురాతన గృహప్రాకారము జూపట్టుచున్నది."

"మన గమ్యస్థానమునకు వచ్చి చేరితిమి."

ఆసుందరీమణు లిరువు రివ్విధంబున సంభాషించుకొనుచు నొక శిథిల గృహముచెంతకుఁ బోయి చేరిరి. ఆనిపాత గృహ విస్తీర్ణమును యెత్తైన ప్రాకారములను సుదృఢములగు పెద్దపెద్ద ద్వారములను గాంచుటవలన నామందిర మేసమయముననో మిక్కిలి ప్రఖ్యాతిఁ బడసి యుండెనని తోఁచకమానదు. ఈసమయమందా మందిరమెట్టి జీర్ణావస్థయందుండినను దానియం దిప్పటివఱకునిలచియున్న గదులును వసారాలునుఁ జెక్కుచెదరక నివాసయోగ్యములై యుండెను.

మాధవీ యక్షకన్యక లిరువురా మందిరములోఁ బ్రవేశించి యిటికలగుట్టలను సున్నపు దిబ్బలనుఁ జుట్టిపోవుచు నొక వసారాలోనికిఁ బోయి చేరిరి. ఆవసారా యందొక వైపున నొక గదికలదు. మాధవీ యక్షకన్యక లిరువురా గదియందుఁ బ్రవేశించిన పిదప మాధవి యొక మైనపువత్తిని వెలిగించి యాప్రకాశమం దాగదికి నలువైపుల దిరిగిచూడఁ దొడంగెను. ఆగదియందలి గోడయందొక యలమారు

తాపింపఁబడియుండెను. మాధవి తన చేతియందలి మైనపువత్తిని య క్షకన్యక కొసంగి రెండు చేతులతో నాయలమారు గుబ్బను బట్టుకొని బలపూర్వకముగ మూఁడు నాల్గుమారులు గిరగిరఁద్రిప్పెను. వెంట నే యాయలమారు తలుపులు తెఱవఁబడి లోన నొకగది చూపట్టెను. మాధవీ యక్షకన్యక లిరువురా గదియందుఁ బ్రవేశించి మరల నాద్వా రమును బంధించినైచిరి. ఆగదిలోపల వెలుపలవలెనే యాయలమారు తలుపులు తెఱచుటకును బంధించుటకును రెండు గుబ్బలు కలవు.

ఆ గదియందొక యంతర్భవనము గలదు. దాని లోనికి దిగి పోవుటకుఁ దందియలు నిర్మింపఁబడియుండెను. మాధవి యక్షకన్యక లిరువురా యంతర్భవనము లోనికి దిగిపోయిరి. అచట నొక వృద్ధుఁడు కూర్చుండియుండి మైనపువత్తి వెలుతురున నొక కాగితముపై నేమియో వ్రాయుచుండెను.

ఆవృద్ధుని వయస్సు దాదాపు డెబ్బది వత్సరములుండును. శిరో జములు శ్మశ్రువు లర్ధభాగమునకుఁ బైగా నెరసియుండెను. కాని య తఁడు మిగుల దృఢకాయుఁడు. వాని విశాల వక్షస్థలమతఁడు మిగులఁ బరాక్రమశాలియని చాటుచుండెను. అతఁడు చామనచాయ దేహము గలవాఁడయినను వాని ముఖమండలము మిక్కిలి యందముగను దేజః పరిపూర్ణమై యొప్పారుచుండెను. వాని విశాల నేత్రముల యందింతవ నుక యౌవనప్రభ స్థిరపడియుండెను. ఎఱ్ఱనిదొక్కాయి వాని దేహ మందు మిగుల బాగుగఁ దోచుచుండెను. శిరము వస్త్రవిహీనముగ నుండెను గాని వాని సమీపమున నొక తివాసీపయి తెల్లనిపాగా యొక టికలదు. దానిని గాంచుటవలన నతఁడుష్ణము తోఁచుటచే శిరముపై నుండి తీసి దానిని క్రింద నునిచినటులఁ దోఁచుచుండెను. వాని యెడ మ చేతియందొక వీవనయుఁ గలదు. అతఁడా వీవనను విసరుకొనుచు నుష్ణము నుపశమింపఁ జేసికొనుచుండెను. కాని, వాని దేహమింకను

శ్రమబిందువులచే నార్ద్రమైయుండెను.

ఒకవైపున నొకపాత్రయందు నిప్పు రగులుచుండెను. దానినుండి యొకవిధమగు సుగంధము వెడలుచు నాయంతర్భవనమం దంతటను వ్యాపించుచుండెను. మాధవీ. యక్షకన్యకల యడుగుల సవ్వడి నాలించి యతఁడు మెట్లవైపునకుఁ జూడఁదొడంగెను. మఱియు మాధవీ యక్షకన్యకలను గాంచిన తోడనే, "మీరిరువురు వచ్చి చేరితిరా?" యని పలికెను.

మాధవి:—చిత్తము.

వృద్ధుఁడు:— (యక్షకన్యక దెస సంకేతించి) మదాలస యీామెయే కదా?

మాధవి:—ఔను.

వృద్ధుఁడు:—రమ్మ బిడ్డా! మదాలసా! నీవు నాసమీపమున గూర్చుండుము. నే నేవిధంబున మాధవిని తలంచుచుందునో యటులనే నిన్నును గోరుచుందును.

మదాలస:—మాధవీ విధంబుననే నేనును మిమ్ముఁ నాధర్మపితరునిగఁ భావించి భక్తివిశ్వాసములతో మెలంగుచుందును.

వృద్ధుఁడు:—బిడ్డా! నీచింత నుడుగుము. నాకు సాధ్యమగు విధంబున నీకుఁ దోడ్పడియెదను. (మాధవి వైపునకుఁ గాంచి) రోహిణీగడవృత్తాంతమేమైనను నీకుఁ దెలియునా?

మాధవి:—నిన్నటి దినమున నేనచటి కేగియుంటిని కాని, యచటి విశేష వృత్తాంతమెద్దియుఁ దెలిసికొనఁ జాలనైతిని. కారణంబేమన, నేఁడిచట మిమ్ము సందర్శించెదనని దెలిపియుండుటచే శీఘ్రముగ మగిడిరావలసి వచ్చెను.

వృద్ధుఁడు:—నేనిపుడే రోహిణీగడమునుండి యరుదెంచియుంటిని. ఇంక నొకజాము కాలమైనను గతించియుండదు.

మాధవి:—అగుచో, మీకచటి సంపూర్ణ వృత్తాంతములు తెలిసియుండును.

వృద్ధుఁడు:—నాకంటె నచటి వృత్తాంతముల నెవరును బాగుగఁ దెలిసికొనఁ జాలరు. నే నేబది వత్సరములు మిగుల విశ్వాసపాత్రముతో నాభూపాలుని గొలిచియుంటిని. ఇపుడు సృష్టి నారాయణసింహుఁడు నాపైఁ బగఁబూనియున్నాఁడు. నాపై నాతఁడెంత కుపితుఁడైయున్నను నా రాజ్యమునకు కరిష్టకారకమగు కార్యమెద్దియుఁ జేయఁజాలను. కాని, నీయందలి వాత్సల్యముచేఁ గుమారిచంద్రికళకు మాత్రము తప్పక తోడ్పడియెదను.

మాధవి:—అటులయినను సృష్టినారాయణసింహుఁడు మీకెద్దియేనియు హాని గలిగించియుండును.

వృద్ధుఁడు:—లేదు. లేదు. ఆతఁడెట్టి యనర్థములను దలపెట్టియుండలేదు. ఆపుడమిఱేఁడు బలాత్కారపూర్వకము గుమారిచంద్రికళనుబట్టి తెచ్చి తన కుమారున కొసఁగి వివాహము గావించుటకుఁ దలంచుచుండెను. నాసహోదరుని పుత్రికవగు నీవు, కుమారిచంద్రికళ సేవయందు నియమింపఁబడి యుండుటయు, నీ వైయారితనమునం దధిక ప్రావీణ్యమును సంపాదించియుంటయు నాభూపాలుఁ డెఱింగియుండుటచే నీవేయుపాయమునో నన్ను వశపఱచుకొని నాతోడ్పాటున గుమారిచంద్రికళను విడిపించుకొని పోవుదువనుభీతి నతఁడు నన్ను బంధించుటకుఁ దలంచెను. నేనెంత విశ్వాసపాత్రుఁడనుగ నాభూపాలుని గొల్చుచున్ననుఁ బైకారణంబుల నాతఁడు నాయెడల విముఖుఁడై యుండుటయు ననుచిత విషయముగాదు. అహా! ఆనాఁటికాలమున రణవిజయసింహ (చంద్రికళ మాతామహుఁడు) సృష్టినారాయణసింహులం దధిక స్నేహభావముగలదు. నేను సృష్టినారాయణ

సింహుని నాసహోదరుఁడు (నీతఁడి?) రణవిజయసింహుని గొల్చుచుండెడివాఁగము. నేఁడెటుల బరివర్తనము నొందియుండె నో చూడుము! నేను నిరపరాధినై యుండినను బంధింపఁబడు దునను భీతి తద్రాజ్యమును విడచి పాఱిపోయివచ్చితిని. కాని, దిలేరుసింహుఁడు కపటచిత్తుఁడనియుఁ గృతఘ్నుఁడనియుఁ బ్రజలు దలంచుచుందురు.

మాధవి:— మీరు మనోవాక్కాయ కర్మంబుల రోహింగడరాజ్యమున కెట్టి చెఱుపును దలంపనపుడు జనప్రవాదముతోఁ బనియేమి? వారలు మీరాజద్రోహము నెవ్విధంబున స్థిరపఱుపఁ గలరు?

దిలేరు:—నిక్కువము. ఆవిషయ మట్లుంచుము. పాపమా మనోరమ ను లలిత బాగుగఁ జకిత మొనరించియున్నది. లలిత రహస్యములను నేనా మనోరమకు బోధింపకుండిన నీపాటికి లలిత యామెను దప్పక విధ్వంసము చేసియుండును. మనోరమ వలనను నొక ప్రమాదము తొడఁరియున్నది. ఆమె తన నిజవృత్తాంతము ను లలితకు వెల్లడించియున్న వారిరువురియందు స్నేహభావ ముదయించి యుండెడిది.

మాధవి:—కుమారమహేంద్రసింహుని సమాచార మేమైన మీ రెఱింగి యుంటిరా?

దిలేరు:— ఆఁ. ఎఱుంగుదును. ఆయద్భుతమందిరమున నివసించు పిశాచిని వానిని తన వలయందుఁ జిక్కించుకొనియున్నది.

మాధవి:—ఆయద్భుత మందిర మేది?

దిలేరు:—ఆసరోవరము మధ్యగల యద్భుత భవనము. దానిని గూఁకటివ్రేళ్లతోఁ బెల్లగింపఁ దలంచుచుంటిని. ఆసరోవర మిచటికి సమీపముననే కలదుగదా?

మాధవి:—ఔను. జ్ఞప్తికి వచ్చినది. ఆమందిర విషయమున బలు

పురు పలు తెఱంగులఁ జెప్పుకొనుచుండురు.

దిలేరు:—అచటి సంగతులన్నియు నధికాద్భుతములతోఁ గూడియున్నవి. ఆశ్చర్యము! సుందరాకారులగు నవయౌవనపురుషులెందరో యచటఁ జిత్రవధ గావింపఁబడుచుండిరను ప్రతీతియుఁగలదు.

అంత నాయంతర్భవనపు మిద్దెపై నెవరి పాదముల సవ్వడియో వారికి వినిపించెను.

మాధవి:—ఎవరో వచ్చుచుండినటుల దోఁచుచున్నది.

దిలేరు:—ఇచటి కరుదెంచు వారెవరును లేరు. అయినను మీరు కొంత జాగ్రత్త గలిగియుండుట మంచిది.

మాధవి:—జాగరూకత గలిగియుండెదను. చూడుఁడు! ఎవరో యిటు వచ్చుచున్నారు.

అంత నొక దీర్ఘకాయుఁడగు పురుషుఁడు మెట్లపయినుండి క్రింది కిదిగి దిలేరుఖానుని సమీపించి నిలచెను. వానికి ప్రాయ మెంతయుండిన ను దేహము బక్కపలచగానుండెను. వాని హృదయమున నెలకొనియు న్న దురంత విచారము వాని నేబదివత్సరములకంటె నధికవయస్సు గల వానినిగఁ దోపింపఁ జేయుచుండెను. వాని ముఖమండలమున నుదాసీ నతయు విచారచిహ్నములును బొడకట్టుచుండెను. విశాలనేత్రము ల శ్రుజలపూరితములై యుండెను. ఖేదపూరితేక్షణములు వాని హృద యభావమును వెల్లడించుచుండెను. 'దుఃఖభయశంకావిశ్వాసములు వాని దేహమందలి రక్తమాంసములను శుష్కింపఁజేసి కేవల మెముక లను మాత్రము విడచియుంచెను. అతఁడు ధరించియుండిన వస్త్రము లు చినిఁగి మలినభూయిష్టమై యుండెను.

ఆపురుషుని స్వరూపమందు సౌజన్య శాంతభావములు నీపించు చుండెను. అట్టి దైవోపహతుని గాంచినంతనే మన దిలేరుసింహుఁ డే లనో కంపింపఁ దొడంగెను. భయాశ్చర్యములు వాని ఔత్సుక నడచి

వైచెను. ఏసభ్య పురుషుండేనియు నొక దుష్టునిగాని హంతకునిగాని కాంచి దద్దరిల్లునటుల దిలేరుసింహుండును సంక్షుభిత మనస్కుండై యుండెనని వాని రూపము బోధించుచుండెను. దిలేరుసింహుం డాపురుషుని వైపునకుం గాంచినంతనే, "ఆహా! నీ—నీవు—ఇవా—వచ్చి—వా" యను తుది మొదలులేని కొన్ని శబ్దములు మిక్కిలి తొట్రుపాటుతో వాని నోట వెడలెను.

ఆపురుషుండు మాధవి వైపునకు సంకేతించి, "ఏమి! ఈబాలిక"

దిలేరు:— ఔను……నీవు (మాధవీమదాలసల వైపునకుంగాంచి) మీరిరువురు గొంతసేపటివఱకు వెలుపలకుంబొండు. ఇతండు మిగులయోగ్యుండు. నన్నుకలసికొనుట కరుదెంచినాండు! నేను వీని తోంగొంతసంభాషింపవలసి యున్నది!

మాధవీమదాలస లిరువు రాయంతర్భవనమునుండి పైకి వెడలిరి. ఆపురుషుం డరుదెంచుటచే దిలేరుసింహుని కొదవిన విచిత్రగతిని గాంచి మాధవి మిగులం దొట్రుపడుసాగెను. ఆమె మానసంబును శెక్కుశంకాకుశంకలు వేధింపదొడంగెను. అట్టి బలహీనుని-నిస్సహాయుని—నిరుపేదను గాంచి దిలేరుసింహుం డిటులేల భీతిల్లుచుండెనను యాలోచన యామెను కలతపెట్టసాగెను. పాపమా మదాలసయు నేమియుం దోచక భీతిల్లుచుండెను. ఒకగంటకాలము దపక నాయువతీమణు లిరువురు దిగ్భ్రమం జెందినవారలై వడి మాఱినువడి యొకరితో నొకరు సంభాషింపక నిలచియుండిరి. కొంతసేపటి కాపురుషుండు వెలుపలకు వెడలివచ్చి మాధవీమదాలసల వైపునకుం బరకించి, "ఇంక మీరు క్రిందికిం బోవచ్చును. నేను వెడలుచున్నా" నని పలుకుచు నేవిధమున మాధవి మదాలసను వెంటంగొని యామందిరములోని కరుదెంచెనో యటులనే యాపురుషుండును ద్వారమును దెఱచి వెలుపలకు వెడలెను.

తదనంతరము మాధవీమదాలస లంతర్భవనములోని కేగి దిలే

రుసింహుని సమీపమున నుపవిష్టులైరి. దిలేరుసింహుని మోమునం దిం తదనుక భయశంకాశ్చర్యములు ద్యోతించుచునే యుండెను. దిలేరుసింహుం డు కొంతవడికి దిటవు దెచ్చుకొని మాధవి వైపునకుం గని:—

"మంచిది. మనకిపుడు కర్తవ్యమేమి?"

"మహాచిత్రము. ఇపు డరుదెంచి పోయిన యాపురుషుం డెవరు? వానిని గాంచి మీరు ... ..."

"అతండొక సభ్యపురుషుండు. వాని వృత్తాంతమును దెలిసికొను టకుం బ్రయత్నింపకుము. మఱియు నీవు వాని విషయమును బూర్తి గా మఱచిపొమ్ము."

ఆపురుషుని వృత్తాంతమును దెలిసికొనుటకు మాధవి తొలుత నుండియు మిగుల నాతురముతో నుండెను. కాని, దిలేరుసింహుని యీపలుకుల నాలించి నిరుపాయయై మిన్నకుండెను.

దిలేరు:—మాధవీ! నీవు రోహిణీగడమున కేగి యచటి వృత్తాంతము లను రెండు మూండు దినములలో నరసివచ్చి నాకు వివరిం ము. మఱియు కుమారిచంద్రికళను గలిసికొని, భీతి దని యామెకు ధైర్యమునుగూర్పుము. నేను మార్గమున నిశ్శంకభావముతోం గుమారి బూందోంటలోనికిం బోంగలవు. ఆమార్గ యుదని నాయభిప్రాయము.

మాధవి:—చిత్తము. మదాలస విషయము చుంటిరి?

దిలేరు:—నేనీమెను వెంటంగొనిపోయి నా గించి వచ్చెదను.

అచట నీమె మిగుల శాంతితో నుం మంతయు సన్నగిల్లిన పిదప నీమెను గొనిరావచ్చు

యు దన మనోవాంఛితమును బడయఁ గలదు.

మాధవి:—మీచిత్తము.

తదనంతర మామువ్వురా యేకాంతర్భవనమునుండి వెడలి పైన లిఖించియుండిన విధంబున గదినుండియు వసారానుండియు వెడలుచు నా నిపాతగృహము వెలుపలకు వెడలిరి.

దిలేరు:—మాధవీ! ఇఁక నీవు పోయిరమ్ము. మదాలస విషయమున నిశ్చింతఁ గలిగియుండుము. దన్ను కలసికొనుట కియ్యదియే యుపయుక్తస్థానము.

మాధవి:—చిత్తము. వెడలుచున్నాను. ఇపుడు మిమ్ము సందర్శించి పోయిన పురుషుని మొదల నేనెంతవఱకు జాగ్రత్త గలిగి యుండ వలెనో వివరింపుఁడు.

దిలేరు:—(కోపపూరిత స్వరంబుతో) నీ వా విషయమును మఱచిపొమ్మని తొలుతనే చెప్పియుంటిని. వానిమొదల జాగ్రత్త గలిగి యుండుట క్కొంచెమును నవసరము లేదు. మఱియు నతఁడు నీకెన్నఁడు చూపట్టఁడు.

ఐదవ ప్రకరణము.

దుర్గమునకు నలువైపుల ఘనారణ్యము గలదని ...ంటిమి. అందు శేకు, మోదుగ, రావి, దీ... ముల చాయవలన నొకవిధముగ నంధకారము ...చటఁ బగటివేళను గూడ - రాజమార్గముగాని ...ఁ గలదో కనుగొనుట కష్టసాధ్యము. ఇఁక రా...మును గూర్చి వేఱుగఁ జెప్పఁ గత్యము లేదుకదా! దిన

కరుని స్వర్ణమయి కిరణము లావృక్షపత్రములమూఁకొని భూమిపైఁ బడుట కవకాశము లభించుటయును. ఆవిపినమందు దారి తప్పి నవారిని వెదకుటకై పలువిధములఁ బ్రయత్నించినను వారిజాడ కనుగొనుట యసంభవము. మేమిప్పుడు రాత్రికాలమందలి వృత్తాంతమును లిఖించుచుంటిమి. ఏవిపినమందు నెలకొనియుండిన యంధకారమును నిస్తబ్ధతయు దారితప్పిన పథికుల మృత్యువార్తను దెలుపఁదగియుండెనో యాస్థానమున నయావాక్యప్రార్థనలు రెండును సమానములేకదా!

రోహిణీగడ ముగ్గురుపదు దక్షిణ దిశయందలి [illegible] నక్షత్రరాత్రి సమయమున నసిరివస్త్రములను ధరించి నకాబులవలన మోములు మఱుఁగుపఱచుకొనిన ముగ్గురు మనుజులు మిక్కిలిఁ దొట్రుపాటు నిటునటు సంచరించుచుండిరి. వారెవరి నన్వేషించుచుండిరో యేమును వెదకుచుండిరో మనకుఁ దెలియదు. ఆముగ్గురు మనుజులెవరునుగారు. మనకుఁ బరిచితులగు రహస్యశోధక రజితసింహులే. ఆముగ్గురు చాలసేపటివఱకు కాలయాపనము చేసి యేదకుమఁ డువదు నలువైపుల ప్రాకారములతోఁ జుట్టఁబడియుండిన యొక స్థలము సమీపమునకుఁ బోయి చేరిరి. దాని గోడలు మూఁడు మూరలుకంటె నెత్తుగలిగి యుండెను. అచట వృక్షములు మిక్కిలిగనుండుటచే హిమకరుని ప్రకాశాంశము కొంచెము భూమిపై బ్రసరించెను.

—మనము వెదకుచుండిన స్థలమిదియే కాఁబోలు [illegible].

రజితే:—ఔను. ఇదియే! దీని ద్వారమునొద్ద యొకుకల గుట్టలున్నవి. చూడుఁడు!

అజిత:—లోనికి నడువుఁడు. బాఁపుగఁ బరీక్షింపవలెను.

రజితేం:—ఇదియేమి! ఇచటి యాకులపై నడుగుల చప్పుడు వినిపించు

చున్నది!

వరేశ:—(కొంచెము నిదానించి) నిక్కువము. మన మెచటనైన దాఁగి యాయాగంతుని సమాచారమేమియో తెలిసికొనవలయును.

కుమారనరేశాజితరజితేంద్రసింహులు ముప్వురు వృక్షములమాటున దాఁగి యా యాగంతుని కనిపెట్టుటకై సద్దువెడలిన వైపునకుఁ దదేకదృష్టిఁ జూడఁదొడంగిరి. కొంతసేపటికి తెలివలువలను ధరించినయొక పూఁవుఁబోఁడి యచటికరుదెంచుచుండుటను వారు కనుగొనిరి. ఆముద్దియ క్రమముగా నాస్థలముఁకే తెంచి ద్వారము డనిలచి చెవియొగ్గి నలువైపుల సద్దుకనిపెట్టి పిదప నాద్వారమందుఁ బ్రవేశించెను. తదుపరి తేంద్రసింహుఁడు నరేశాజితసింహులతో, "మీరిచటనే వేచియుండుఁడు. నేనా బిబ్బోకవతి వెంటనేగి యామె యెచటికి నెడలుచుండెనో చూచి వచ్చెద" నని పలికి యతఁడా స్త్రీని వెంబడించెను.

ఆ ఘనారణ్యమందుఁగల యాస్థలములో వృక్షములుగాని పొదలుగాని మిగులఁ బరిశుభ్రముగా నుండుట రజితేంద్రసింహుఁడు గాంచెను. దానియందచటచటఁ బడి యిరుచు చిన్నచిన్న మొక్కలుండెను. కాని యవి యెవరికి నెట్టి చెడుగును గలిగింపఁ జాలవు. అంతేమన, వానిమఱుగున నేమనుజుఁడును దాఁగియుండఁ జాలఁడు. ఆస్థలమంతయు మృతకళేబరములు, యెముకలు, పుర్రెలు మున్నగువానితో నిండియుండుటచే మిక్కిలి భయావహముగ జూపట్టుచుండెను. వానియందుఁ బెక్కు సమాధిమందిరములును గలవు. వానిలోఁ గొన్ని మంటితోడను, గొన్ని యిటికసున్నముతోడను మఱికొన్ని శిలలతోడను నిర్మింపఁబడియుండెను.

రజితేంద్రసింహుఁ డాద్వారములోపల సడుగిడిన తోడనే యాసమాధిమందిరముల మధ్య జలువగాళ్ళతో నిర్మింపఁబడిన నొకమందిరమునొద్ద నాస్త్రీ నిలచియుండుటఁ గనుగొనెను. కాని యామెను

చూచుచుండగనే రెప్పపాటులో నామె యదృశ్యమయ్యెను. రజితేంద్రసింహుఁ డాసమాధిమందిరము చెంతకేగి యామెను వెదకసాగెను. కాని, యామె జాడ యచటఁ జూపట్టదయ్యెను. అతఁడు మిగులఁ దొట్రుపడుచు నచటఁగల ప్రతిసమాధిమందిరమునొద్దకుఁ బోయి వెదకిచూచెనుగాని తుదకామె చాయయైన నంటఁ బొడకట్టదయ్యెను. నిరుపాయుఁడై రజితేంద్రసింహుఁడు నరేశాజితసింహులు నిలచియున్న తావునకుఁ బోయి వారితో నిట్లు సంభాషింపఁ దొడంగెను.

రజితేం:—మన మిచటి కేగు తలంపుతో నిచటి కరుదెంచియుంటిమో యచటికే యామెయు వెడలియుండును.

నరేశ:—అటులనా?

రజితేం:—తప్పక.

నరేశ:—ఇపు డుపాయాంతర మేమి?

రజితేం:— నడుపుఁడు. మన మామె వెనుక నేగుదము. మార్గమందామె మనలను గలసికొనినను నేమియుఁ జేయఁజాలదు కదా? ఒక స్త్రీ మన కెట్టి యనర్థమును గలిగింపఁ జాలదు.

తదనంతర మా మువ్వురా సమాధిమందిరము నొద్దకుఁ బోయి చేరిరి. రజితేంద్రసింహుఁ డాసమాధిమందిరపు నేలను బాగుగఁ దడిమి యొక మీటును నొక్కెను. అంతనొక రాతిపలక కొంతశబ్దముతోఁ దెఱువఁబడి భూమిపై నానుకొనెను. కుమారనరేశాజితరజితేంద్రసింహు లామార్గమున దానిచెంతఁ జొచ్చి యారాతిపలకను మరల మీటునొక్కి బంధించివైచి ముందునకు దారిపట్టిరి. ఆమార్గము మిగుల నిరుకటముగను బొడవుగా సొరంగమువలె నుండెను. రజితేంద్రసింహుఁడు తన కక్షపాలనుండి యొక మైనపువత్తిని వెడలించి ప్రకాశమును గలిగించెను. మఱియు నలువైపుల బాగుగ నిదానించి చూచి, తన యనుచరులతో ముందునకు బయలుదేరెను. కొంతసేపటికి వారలా

సారంగమును దాఁటి యొక పెద్ద వసారాయందుఁ బ్రవేశించిరి. ఆవసారా మిద్దె కొంచె మెత్తుమాత్రమే కలిగియుండెను. దానియందలి కడియములలోఁ గొన్ని గొలుసులు వ్రేలాడుచుండెను. ఆవసారాకు రెండవ వైపున ద్వారమొకటి కలదు. ఆమార్గమున కుమారనరేశాజితరజితేంద్రసింహు లొక గదియందుఁ బ్రవేశించిరి. ఆగదియందొక యంతర్భవనము గలదు. దానిలోనికి దిగిపోవుటకై చంద్రకాంతశిలలతో సోపానములు మిక్కిలియందముగ నిర్మింపఁబడియుండెను. ఆముఖ్వారా మెట్లపయినుండి యంతర్భవనములోనికి దిగిన తోడనే యొక ఘంటానినాదము వారి చెవులను జిల్లులు పఱచెను. అచటఁ గొంత తడవు నిలచి యాయంతర్భవనమునకుఁ జేరి మఱియొక గదికాని వసారాగాని యుండుననియు దానినుండియే యా ఘంటానినాదము నిర్గమించుచుండెననియు, నచట గొందఱు మనుష్యు లుండిరనియు వారు గ్రహింపఁ గలిగిరి.

ఆ యంతర్భవనమందు రెండవ వైపునకు వెడలుటకై యొక ద్వారము గలదు. కుమారనరేశాజితరజితేంద్రసింహు లాద్వారము సమీపమున కేగినతోడనే రజితేంద్రసింహుఁడు మైనపువత్తిని జల్లార్చివైచెను. మఱియు వారలు నెమ్మది నెమ్మదిగా ద్వారమును దెఱచి వెలుపలి వైపునకుఁ దొంగిచూచిరి. అచట నొక విశాల మండపము వారికి జూపట్టెను. ఆమండపమంతయుఁ గాజుతాళ్ళతోడను స్తంభములు చలువరాళ్ళతోడను నిర్మింపఁబడియుండెను, దానియెదుట రెండు కరదివ్వియలు వెలుఁగొందు చుండుటచే వాని ప్రకాశమం దచటఁ గల సకలపదార్థములు స్పష్టరూపంబునఁ జూపట్టుచుండెను. అచటఁబదు నైదుగురు మనుష్యులు తమతమ కార్యములందు నిమగ్నులయియుండిరి. అచటి వసారాయందు ముగ్గురు సుందరీమణులు రజ్జువులతోఁ గరములు వెనుక వైపునకు విఱచి బంధింపఁబడియుండిరి. ఆముువ్వురిలో నొక

సుందరీమణి కుమారిచంద్రికళయని రజితేంద్రసింహుఁడు గుర్తింపఁ గలిగెను. ఆసుకుమారి శిరమును వంచి కంటికి మంటికి నేకధారగా వాపోవుచు డెను. ఆమె సమీపమునున్న యువతు లిరువురట్టి స్థితియందే కలరు. వారిని కుమారనరేశాజితరజితేంద్రసింహులలో నొకరును గుర్తింపఁ జాలరైరి. ఆసుందరీమణులకు వెనుక నిశిత కరవాలములను జేతధరించి భయంకరాకారులగు కొందఱు మనుష్యులు నిలచియుండిరి. వారి రూపములను దుస్తులను గాంచుటవలన వారు ఘాతకులని తేటఁబడుచుండెను.

ఆమండపమునకు మధ్యనొక రౌప్యాసనముఁ గాఱుజాతితో నిర్మింపఁబడిన భయంకర విగ్రహమొకటి కూర్చుండియుండెను. దాని సమీపమున నొకఁడు నిలచి యాకూర్చుండియుండిన విగ్రహపు శిరముపైఁ జేయుచుండుటకు సాధ్యముగానటు లా విగ్రహమంత పెద్దదై యుండెను. దానిరూపమును గాంచుటవలన నదియొక శక్తిస్వరూపమువలెఁ దోఁచుచుండెను. ఎంతటి ధీరుఁడేనియు నావిగ్రహము వైపునకుఁ గాంచినంతనే భీతిల్లకమానఁడు.

కుమారనరేశాజితరజితేంద్రసింహు లచటనే నిలచి యాభయంకర దృశ్యములను బరికించుచుండిరి. ఇపుడా ఘంటానినాదము తీవ్రతరముగ వినిపింపసాగెను. కాని యది యెచట మ్రోగింపఁబడుచుండెనో తెలియకుండెను.

తదనంతర మాఘాతకు లానిస్సహాయులగు సుందరీమణుల ముగ్వురను వరుసవెంబడి నావిగ్రహము చెంతకు గొంపోయి బలాత్కారపూర్వకముగ దాని చరణములకు శిరములు దాఁకునటుల నమస్కృతులను జేయించి యావిగ్రహము యెదుటఁ గొంతదూరమున వారిని వరుసగ నిలువఁబెట్టిరి.

అటుపిమ్మట నిరువురు మనుజులొక సుందరీమణిని కొంత ముం

దునకుఁ గొనిపోయి యచట నిలపిరి. ఆసుందరి వెనుకఁ జేత గండ్రగొడ్డలిని ధరించి యొక ఘాతకుఁడు నేగెను. ఆమనుజు లిరువురా సుందరిని బలాత్కారపూర్వకముగ నావిగ్రహము ముందునకు నెట్టిరి. భయాతిశయమున జీవచ్ఛవమై యుండిన యాసుందరి కెవ్వున నఱచి మూర్ఛాగతయై భూమిపైఁబడెను. తోడనే యాఘాతకుఁ డొక్క వ్రేటుతో, దేహమునుండి శిరస్సు వేఱుపడునటు లాసుందరిని నఱికెను. ఆ హత్యాకాండమును దిలకించి తక్కిన సుందరీమణు లిరువురు భయవిహ్వలచిత్తలై స్మృతిదప్పి భూమిపైఁ గూలిరి.

ఆదారుణవధను గనులారఁ గాంచుచుండిన కుమారవరేశాజితరజితేంద్రసింహుల మది నరంత విస్మయసాగరమున ముంచివైచెను. ఝంఝామారుతావసరగంభీరజలరాశివలె వారి హృదయములు మిక్కిలి సంక్షుభితములయ్యెను. కొంతసేపటి కిరువురు మనుజులు కుమారిచంద్రికళను లేవనెత్తి యావిగ్రహము సమీపమునకుఁ గొనిపోవుచుండిరి. కుమారిచంద్రికళ కొంత తెలివిఁబొంది తనకు సంభవింపనున్న ఘోరవిపత్తును దలంచి, బాష్పధారి విమలముక్తాఫలములవలె సుస్నిగ్ధభాసురకపోలములపైఁ బ్రవహింప నవ్యక్తకలస్వనంబున నేడ్వఁదొడంగెను. ఒక ఘాతకుఁడు నామె వెనువెంట ముందున కేగెను. ఇప్పుడు నిరుపమానసాహసబలపరాక్రమోపేతులగు మన కుమారవరేశాజితరజితేంద్రసింహు లెట్టివిధంబునను నిలువఁజాలరైరి. అంతఁ గుమారవరేశసింహుఁడు భయంకర మృత్యువదన గహ్వరమునఁ జొరనుండిన సుకుమారి చంద్రికళను రక్షింపఁ దలంచి తన పలుకులవలన దన యొమూరుల నుత్తేజ మొనరించి, "ఆ దుష్టులను ఖండింపుఁడు. ఇన్నిక యేల చూచుచుంటి" రని పలికెను.

తదనంతరము మన యోధులు మువ్వురు తమ నడికట్లనుండి కైదువులను దూసి వారిపై లంఘించుటకుఁ దలఁచుచుండిరి. అంత

అనాకస్మికముగ వారివెనుకనుండి కొందఱు దుష్టులరుదెంచి వారిని బంధించి, "వీరలే! వీరలే! మొదట వీరినే మన దేవతకుఁ బలి యొసంగవలసియున్న" దని కూఁత విడసాగిరి.

ఆ ఱ వ ప్ర క ర ణ ము.

కుమారిచంద్రికళ లలితవెంట రోహిణీగడమందలి విచిత్రమందిరపు మిద్దెపైనుండి దానిలోఁ బ్రవేశించెను. లలితా చంద్రికళ లామందిరమందుఁ జొచ్చిన తోడనే కొందఱు మనుజు లామిద్దెపై నెక్కి "బంధింపుఁడు. పోనీయకుఁ" డని కేకలిడసాగిరి. ఆకూఁతలను విని కుమారిచంద్రికళ మిక్కిలి భీతిల్లెనుగాని, లలిత యామెతో, "రాకుమారీ! భీతిల్లఁ బనిలేదు. వారు మనల నేమియుఁ జేయఁజాల" రని ధైర్యవచనములను బలికి యామె భీతిని పాఱదోలెను.

అటులా లలితాచంద్రికళ లిరువురు మిద్దెపైని కన్నములోనుండి యామందిరములోనికి దిగిరి. ఆగది యందెట్టి సామానులులేక బోడిగనుండెను. దానికి మూఁడు వైపుల కుడ్యములయందు మూఁడు ద్వారములు కలవు. అందొకటి యామందిరమునుండి వెలుపలికేఁగు హద్వారము. దానియొద్దనే యహోరాత్రములు పెక్కుఱు స్త్రీ వలికాయుచుందురు. రెండవ ద్వారము తెఱవఁబడియుండెను. యొక గదిలోనికిగాని వసారాలోనికిగాని బోవు మార్గమని తోఁచుచున్నది. లలిత యధికాతురముతో, "రాకుమారీ! నేనా మంజూషమును గొనితెచ్చుట కీమార్గముననే దీనిలోనికి దిగితి" ననెను. మూఁడవ ద్వారము మిక్కిలి చిన్నది. దాని తలుపులయందే బీగమునుచ్చబడి యుండెను. లలిత మున్ను గదినుండి తీసికొనిపోయిన మందసపం

దుగల తాళపుఁజెవితో నాద్వారమును దెఱచెను. తదనంతరము లలితాచంద్రికలు లిరువురా గదియందుఁ బ్రవేశించి మరల నాతాళపుఁజెవితో లోపలినుండి యాద్వారమును బంధించివైచిరి. లోననుండియు వెలుపలినుండియు నొక తాళపుఁజెవి తోడనే బంధించుట కనువగు బీగము తలుపులయందుఁ నిర్మింపఁబడి యుండెను. వారలా గదిలోనికిఁ బ్రవేశించిన పిదప మిద్దెపైనెక్కి "బంధింపుఁడు. పోనీయకుఁ" డని యఱచుచుండిన మనుష్యు లాకక్ష్యములోనుండి యామందిరములోనికిఁ దిగిరి.

లలిత కుమారిచంద్రికతో, "మన మిపుడు నిశ్చింతలమైతిమి. వారీ మార్గమున మన గదిలోనికి రాఁజాలరు. కాని, మఱియేమార్గమునవైన నిచట కరుదెంచి మనలను బాధింతురేమోయను కొంత భీతిమాత్రము గలదు. నాకుఁ దెలిసియున్నంతవఱకు నీగదిలోని కేతెంచుటకు రెండవ మార్గము లేదనియే నాయభిప్రాయ"మనెను.

లలితా చంద్రికలచటినుండి * మఱియొక గదిలోనికిఁ బోయి చేరిరి. దానియందుఁ జీకటి దట్టముగ నావరించియుండెను. లలిత తన వెంటఁ గొనితెచ్చిన మూటనుండి యొక మైనపువత్తిని వెడలించి దానిని వెలిగించెను. వారలా ప్రకాశమందా గది గోడలు సుదృఢములగు శిలలతో నిర్మింపఁ బడియుండుటఁ గనుగొనిరి. ఆగదినుండి వెలుపల కేగు ద్వారమెచటనైనను గలదాయని లలిత యాగదియం దిటునటు దిరిగి వెదకసాగెను.

కొంతసేపటికి భూమియందొక ద్వారముండుట యామె కనఁబడెను. లలిత యాద్వారమును దెఱచి మైనపువత్తి వెలుతురునఁ గు

* లలిత యామందిరములోనే గల ద్వారములను దెఱచుచుండెనో వాటి నన్నింటిని తాను విచిత్రమందిరములోనుండి గొనితెచ్చిన మందసమందు లభించియున్న తాళపుఁజెవి తోడనే దెఱచుచు బంధించుచుండెను.

మారిచంద్రికళతో నాయంతర్భవనములోనికి దిగెను. దాదాపిరువది యిరువదియైదు మెట్లను దాటిన పిదప వారలొక దీర్ఘమగు సురంగ మందుఁ బ్రవేశించిరి. లలితా చంద్రికళ లిరువురా సొరంగమందు మూఁడువందల యడుగుల దూరము వెడలియుండిరి. అంత, "హా! నన్నొక్కమాఱుగ జంపివేయుఁడు. నన్నిటులేల బాధించెదరు" అను సన్నని యెలుంగు వారికి శ్రోత్రగోచరంబయ్యెను. ఇప్పలుకుల నాలించి నంతనే కుమారిచంద్రికళ భయవిహ్వలచిత్తయై పదమైన కదలకపోయెను. మఱియు నామె యచట దాఁగులుచ నిలిచి, "లలితా! ఆధ్వని యెట్టిది? అదియొక స్త్రీ యార్తనాదమువలె వినిపించుచున్నది" యనెను.

"ఆధ్వని యెట్టిదో నేనెఱుంగను. అన్నగారును నాతో నేమియు వివరించియుండలేదు."

"ఎవరో యొక స్త్రీని బాధించుచుండినటులఁ దోఁచుచున్నది. వారు మనలనుగూడ బాధింపరుకదా? మన యొద్ద నొక కైదువైనను లేదయ్యెను."

"కాదు. నావెంట రెండు కైదువులఁగూడ తెచ్చియుంటిని. దీనిని నీయొద్ద నుంచుకొ"మ్మని పలుకుచు లలిత తన మొలనుండి యొక కైదువును గ్రహించి కుమారి కొసంగెను. మఱియు నామెతో, "రాకుమారీ! నీవారోఁ జెప్పితి బంధనావస్థయందుఁ జిక్కియుండుటకంటె మరణమే శ్రేయోదాయకమని వచించియుంటివి. ఇటులేల భీతిల్లెదవు? చూడుము! నేను కూడ నీతోపాటు ప్రాణము లర్పించుటకు సంసిద్ధురాలనై యుంటిని" అనెను.


"ఔను! నేనటులనే పలికియుంటిని. ఇప్పుడును వచించుచుంటిని. నడువుము. ఇంత చింతయేటికి? మన యిరువురియొద్ద కైదువులు కలవుగదా? తరువాత భగవానుఁడే కలఁడు."

లలితామనోరమ లిరువురు మరల నాసురంగమార్గమున బోవ దొడంగిరి. ముప్పది ముప్పదియైదు యడుగులు ముందున కేగిన పిదప నాసురంగ మంతమయ్యెను. పిదప నా యిరువురొక వసారాలోనికిం బోయి చేరిరి.

అచట నొక దివ్వె వెలుగొందుచుండెను. ఆప్రమిదయందు దాదాపొక సేరుతైలము గలదు. దాని ప్రకాశము నలువైపుల వ్యాపించి యుండుటచే నచటి ప్రతిపదార్థము స్పష్టరూపమునం జూపట్టుచుండెను. ఆవసారా యందొక స్తంభమున కొక సుందరాంగి బంధింపఁబడి యుండెను. ఆమె వయస్సిరువది వత్సరములకుఁ బైబడియుండదు. ఆసమీపముననే యొక శిలాఫలకముపై జిలుగుపట్టు దుస్తులను ధరించిన యొక వృద్ధుఁడు కూర్చుండియుండి కత్తితో నేమియో కోయుచుండెను. లలితాచంద్రికల లెచట నిలచి యాదృశ్యమును దిలకించుచుండిరో యావైపునకే వాని ముఖము గాఁడు. ఆవృద్ధుని సమీపమున నొక దివ్వెయు గలదు. దాని ప్రకాశమందు నావృద్ధుని రూపము బాగుగఁ జూపట్టుచుండెను. వాని వయస్సు డెబ్బది వత్సరములకుఁ బైబడియుండును తెల్లని గడ్డము నాభిప్రదేశమువఱకు వ్రేలుచుండెను. శ్మశ్రువులు వాని ముఖమందలి యధికభాగమును గప్పియుంచెను.

అచటి యాబీభత్స పరిస్థితిఁ గాంచి, లలితా చంద్రికల లిరువురు నచటనుండి మగిడిపోవుటకుఁ దలంచిరి. కాని, యెచటి కేగవలనను విచారము వారి పాదములా స్థానమునుండి మరలింపఁ జాలను. ఆవృద్ధుఁడు లలితాచంద్రికల యడుగుల సద్దునాలించి పైకెత్తి వారి వైపునకుఁ జూచుచు "ఆహా! లలితా చంద్రికల లిరువురు కూడ నిచటికి వచ్చి చేరిరి. నేను చాలా సేపటినుండి వారి రాకకై ప్రతీక్షించుచుంటి" నని మెమ్మదిగా యనెను.

ఏడవ ప్రకరణము.



అమరసింహుఁడు వధింపఁ బడుటవలనను కుమారమహేంద్రసింహుఁడు తన పట్టణతీరమునుండి యదృశ్యుఁ డగుటవలనను, విజయేంద్రసింహమహీపాలుని స్వర్గారోహణమున మహాసంక్షోభము వ్యాపించియుండెను. ఆపహర్తకుని కనిపెట్టుటకై యత్యద్భుత హత్యాన్వేషణా నైపుణ్యములుగల గూఢచారులు పలుతావులకుఁ బుత్తెంపఁబడిరి. కుమారమహేంద్రసింహుని జాడఁ దెలియుటకై యనుపమాన శేముషీధురీణులగు మైమూతులు [illegible] దవిలియుండిరి. ఐనను రక్షకభటులు అమరసింహుని విజయేంద్రసింహ మహీపాలుని యనుజుఁడు గాదని హంతకుని స్వాధీనపఱచుకొని రోహణగడ దుర్గమునఁ బందీగాఁ బెట్టిరి. అనన్య ద్వారమున నొక్క దిట్టమగు కావలి నియమింపఁ బడియుండెను. కాని, యభయసింహుఁ డొక సన్యాసివేషమును ధరించియుండుటచే వానిమొదల నెవరును శంకింపరైరి.

అనుమానపరిస్థితులుగల అభయసింహుఁడు సన్యాసివేషముతోడనే యెవ్వరికిని తెలియకుండ రోహణగడపట్టణమున నివసించుచు, నా దుర్గమందలి రహస్యగృహములు, సభాగృహములు, దేవాలయములు, ధర్మశాలలు మున్నగు స్థానములందు సంచరించుచు, నచటి విశేషములను బాగుగ గ్రహించుచుండెను. మఱియుఁ గొన్నిమాఱులు పేరోలగమున కేగి మహారాజు సృష్టినారాయణసింహుఁడు, ప్రధానులు, దండనాయకులు మున్నగు వారి ప్రవర్తనము, ప్రసంగరీతిని బాగుగ గనిపెట్టియుండెను. ఇదియుఁగాక సృష్టినారాయణసింహుఁడు తన పరివారములో నెవరెవరి నధికముగ నమ్మియుండెనో యావిషయములను గూడ దెలిసికొనెను. ఆ కారణము దినములలో నభయసింహుఁడు కొన్నిమాఱులు పిచ్చివాని వేషమును మఱికొన్నిమాఱులు

స్త్రీరూపమును ధరింపవలసివచ్చెను. మఱియు నతఁడు గొప్పగొప్ప జమీాందారుల గృహములందుఁ జొచ్చి వారి రీతినీతులను గ్రహించి యుండెను.

అతఁ డొకనాఁడు పండితజగన్నాథరజితేంద్రసింహు లైయారి తనమును గావించి ప్రతాపనారాయణసింహుని వంచించియుండిన దేవళములోనికిఁ బోయియుండెను.

అభయసింహుఁ డాశివాలయమందలి జనులను బూజారులను వారి యద్భుతస్థితిని బరికించియుండెను. ప్రతాపనారాయణసింహుఁడు బంధింపఁబడిన నాఁటినుండియు వారి మానసంబుల నధికభీతి నెలకొని యుండెను. సామాన్య విషయములందును, నైయారితనమే యను శంక వారికి గలుగుచుండెను. చీమ చిటుక్కుమనిన, నాకులు చప్పుడైన, నేనైయారుఁడో యరుదెంచుచుండెనను యనుమానము వారికి గలుగుచుండెను. సాధుసన్యాసవిప్రవరుల యెడల వారుమిక్కిలి పేమభావమును బూనియుండిరి. మఱియు వారిలో నెవరేనియు కంటఁ బడినతోడనే, "అదుగో! ఐయారుఁడు వచ్చుచున్నా" డని బొబ్బలిడు చుందురు. ఏకూలివాఁడైన నామందిర మెదుట నిలచిన, వాని నైయారునిగ భావింతురు. మఱియు వాని మెడపైఁ జేయివైచి తమ సరిహద్దుల వెలుపలకు నెట్టివైచుదనుక వారి మానసములకు స్థిమితము గలుగకుండును. ఒకనాఁ డభయసింహుఁ డామార్గమున సంచరించుచు నాశివాలయములోని కాకస్మికముగఁ బోయి చేరెను. అచటఁగల పూజారులు వానిని గాంచినతోడనే, "అదుగో! ఏనైయారుఁడో యరుదెంచినాఁడు. వానిని పట్టుకొనుఁడు. బంధింపుఁడు. పారిపోనీయకుఁ" డని కేకలిడసాగిరి. వారిపలుకుల నాలించి సన్యాసిరూపధారియగు యభయసింహుఁడు మిగుల సంభ్రమచిత్తుఁడై "ఇదియేమి? వీరు నన్నెటుల గుర్తింప గలిగి" రని తొక్కటపడుచుండెనే కాని, యచటి

వారలు శునకశాబకములనుసైత మైయారులనుగ దలంతురని పాపమతఁ డేమెఱుంగును? అభయసింహుఁ డెంత సంభ్రమచిత్తుఁడైన నొక్కమాఱుగ పాఱిపోవక మొక్కపోని ధైర్యముతో నచటనిలచి వారితో:-

అభయ:—ఏమి! నేనైయారుఁడనా? మీ కెటులఁ దెలియును?

ఒకపూజారి:—ఈమాటలిఁక చాలింపుము. మేము బాగుగ నెఱింగి యున్నాము. ఐయారుఁడు దక్క తదితరు లెవరు మాయెదుటికి రాఁజాలరు. మా రాకుమారుని బంధించికొనిపోయినవారు మీరుగాక మఱియెవరు? చాలును. పొమ్ము పొమ్ము! కానిచో, జెవిపట్టుకొని వెలుపలకు నీడ్చివైచెదము.

ఆపలుకుల నాలించి యభయసింహుఁ డిటుల యోజింపసాగెను. "వీరు మిక్కిలి యవివేకులుగ దోఁచుచున్నారు. నేనొక వేషధారినగు మైయారుఁడనని వీరికి గట్టినమ్మకము తోఁచినపుడు నన్ను బంధింతురేకాని వెడలిపొమ్మని యెన్నఁడు బలికియుండరు. పాపము వీరలు పండితజగన్నాథరజితేంద్రసింహుల యద్భుతచర్యలవలన భీతిల్లియుందురు. కానిమ్ము! భయములేదు."

అంత నొక వృద్ధుఁడు చేతనొక పెంచికను నూఁతకోలను ధరించి యాపూజారులను సమీపించి వారిని బొగడుచు యాచింపసాగెను. వాని రూపమును గాంచినతోడనే యొకపూజారి తన యనుచరులతో, "మూఢుఁడు! మఱియొక మైయారుఁ డరుదెంచినాఁడు! మనము వీరిని ఎఱ్ఱింప లేమనుకొంటిరి కాఁబోలు. పొండు. పొండు. లేకుండిన, మీ శిరము లిపుడే త్రుళ్లగల" వని యఱవసాగెను.

"వీగలు బాగుగ బెదిరియుండి" రని అభయసింహున కిపుడు సంపూర్ణవిశ్వాసము జనించెను. తదనంతర మతఁ డచటినుండి వెడలుచు, నీరాజ్యమందలి మైయారులతోఁ గలసికొని వారలెంత ప్రజ్ఞావం

తులో తెలిసికొనవలసి యున్నదని యెంచియును * గవాక్షమార్గమున నడవిలోని కేగెను.

ఆదుర్గమునందుం బెక్కు గంజాయికొట్టములు గలవు. సాయంకాలమైన తోడనే యాయంగడివాండ్రు భంగుమున్నగు లాహిరీ పదార్థములను, బానీయములను సిద్ధపఱచి విక్రయించుచుందురు. అచటా దుర్గమందలి జనులు విస్తారముగగూడి యారాజ్యమందలి సకలవృత్తాంతములను నిజమునందుం గొంతయబద్ధమును గలిపి యెవరికిం దోంచినటుల వారలు చెప్పుకొనుచుందురు.

మన వైమారశేఖరుండగు అభయసింహుండు సంజవేళ కాకమున్నె యాయడవినుండి కట్టెలనమ్ముకాటివెంట వైరాగివేషముతో నాదుర్గములోనికి మగిడివచ్చి తిన్నంగా గంజాయికొట్టముల యొద్దకు బోయి చేరెను. అచట ప్రజలు చిలుములు పీల్చుచు, భంగుత్రాగుచు మోదకములను మెసవుచు పలుకథలను వృత్తాంతములను జెప్పుకొనుచుండిరి. వారి సంభాషణములవలన వృద్ధనారాయణసింహుని కొలువునందు దయానందకల్యాణసింహులకు నిరువురు వైరములు కలవనియు, వారిరువురిలోం గల్యాణసింహుండు కుమారవృద్ధనారాయణసింహుని బంధనావిముక్తుంగ నొనరించి కొనిపెచ్చుటయుం గుమారిగడమున కేగి యుండెననియు దయానందుండు మాత్రి ముచటం గలండనియుం దెలిసికొనెను. మఱునాం డభయసింహుండు వృద్ధనారాయ

* రోహితాంబ దుర్గప్రాకారములను నలుదిక్కులం జిన్నచిన్న లోహగవాక్షములు పెక్కుగలవు. ఆగవాక్షములయొక్క నిడుపు వెడల్పులను నిలువెత్తుగాను గావలి కాయుచుందురు. సన్యాసులు, వైరాగులు, కిరాతులు, నేత్రగాండ్రు మున్నగువారలా గవాక్షమార్గమున బహిర్గమనము చేసి, కట్టెలు, కాయలు, పండ్లు మున్నగు వస్తువులను దెచ్చుకొనుటకు నాయడవిలోనికి బోయి వచ్చుచుందురు. కాని దీపంబెట్టిన వేళయైన తోడనే యాగవాక్షములన్నియు మూయబడుచుండును.

ఏడవ ప్రకరణము

సింహుని కొలువుకూటమున కేఁగి దయానందుని బాగుగ వీక్షిం చి, "కానిమ్ము! నేఁటి రాత్రి వీనిపై నామాయాజాలమును విస్తరిం పఁ జేసెదనుగాక" యని నిశ్చయించుకొనెను. మఱియు దయానందు ని స్వరూపముతోఁ దన రూపముఁ గొంచెము గొప్ప పోలియుండుట యుఁ నాభూపాలుఁడు దయానందునే యధికముగ మన్నించుచుండుటని యు నభయసింహుఁడు తెలిసికొనెను.

అర్ధరాత్రి సమయంబున నభయసింహుఁడు దయానందుని సౌ ధమున కేఁగి యామందిరముపై వితానము విసరి దాని సహాయ్యమున నామందిరములోని కేఁగెను. చిత్రశాల యందొక గదియందు దయా నందుఁడు గాఢనిద్రయందుండఁ బరవశుఁడై యుండుటఁను గనుగొనెను. ఆగదిద్వారము తెఱవఁబడి యుని యొక జాలీవలన కప్పఁబడియుం డెను. ఆజాలకమునందు స్థానస్థానంబులఁ జిఱుగంటలు బంధింపఁబడి యుం డెను. మొదట నభయసింహుఁ డాజాలకొక మాయమారు తిరస్కరణి యని తలంచెను. కాని యతఁడు మిగుల యుక్తిమంతుఁడు జాత చక్య ము గలవాఁడనుగదా? రిక్తహస్తముగ నాజాలమున్నఁ జేయివైచుట యవివేకమని తలఁచి యతఁడు దానిని బాగుగ నిదానించి చూడసా గెను. ఆజాలకమునందుఁ జిఱుగంటలు విస్తారముగ బంధింపఁబడి యుండు టఁ గని, యాతఁడు మిగుల యవివేకి. ఈచిఱుగంటలు తన్ను కాపా డఁగలవని వీఁడు యభిప్రాయముతో యుండెను. ఈజాలకము దాఁటించి ఎవరేనియు నీగదిలోనికిఁ బ్రవేశించిన యాచిఱుగంటల ధ్వనివలనఁ దనకు మెలఁకువ గలుగును యని యాతఁడు తలంచుచుండవచ్చును. కాని, మాయావిద్యను నీవెఱుఁగవు కాఁబోలు.

ఇట్లనుకొని యతఁడు తనకు కావలసిన తైలము రక్షపాలనుండి యొక కత్తెర వెలుపలికి తీసి వేఁడిని నెమ్మదిగా నా చిఱుగంట లన్నింటిని యొకటి తర్వాత నొకటి మిగుల

జాగ్రూకతతో నునిచెను. తదనంతర మతఁడా జాలరును దొలఁగించి యాగదియందుఁ బ్రవేశించెను. దయానందుఁ డింతదనుక గాఢనిద్రయందుఁ జొక్కియుండెను. మన వైయారశేఖరుఁడగు అభయసింహుఁడు తనకక్షపాలనుండి మచ్చుమందును వెడలించి దానిని వానినాసికారంధ్రములయొద్ద నునిచెను. కొన్ని క్షణములలో దయానందుఁడు తుమ్ముటవలన, శ్వాసోచ్ఛ్వాసములవలన నామందుప్రభావము మెదడునందుఁ బ్రవేశించి వానికి గాఢమూర్ఛను గలిగించెనని యభయసింహుఁడు గ్రహింపఁగలిగెను.

తదనంతర మభయసింహుఁడు తనకక్షపాలనుండి మంగలకత్తిని వెడలించి దయానందుని గడ్డముమీసములను బాగుగగొఱిగి యావెంట్రుకల నతిజాగ్రత్తగా దనకక్షపాలయందుఁ బదిలపఱచెను. మఱియు నట్టి విధమగు మఱియొక శ్మశ్రువులను (వానిని పగటివేళ యడవిలోనికేగి నిర్మించి తెచ్చినవి) వాని ముఖమున నతికించెను. చాలును! ఇంకఁ గావలసిన దేమికలదు! అభయసింహుఁడు కేవల మీకార్యాచరణముకై యేదయానందుని మందిరమున కేతెంచెను. తదుపరి నతఁడా సౌధోపరిభాగమునుండి వితంసము తోడ్పాటున క్రిందిగి దిగి తాను నివసించుచుండిన * సత్త్రము వైపునకు దారిపట్టెను.

అభయసింహుఁడు సన్యాసిరూపమున రోహిణీగడదుర్గమందుఁ బ్రవేశించిన నాఁటినుండియు నాసత్త్రమందలి యొక చిన్నగదియందు నివసించుచు దన కార్యముల నిర్వహించుచుండెను. ఆగది ద్వారమొకటి రాజమార్గము వైపునకుఁ గలదు. అభయసింహుఁ డాగదికి వెలుపలి వైపున బీగమును వైచి దాని తాళపుఁజెవి తనయొద్ద నుంచుకొనుచుండెను. అందువలన నతఁడా గదిలోనికి వచ్చిపోవుటకు రేయింబవళ్ళు

* రోహిణీగడమందొక సత్త్రము మాత్రమే కలదు.

రెండును సమానములే.

అభయసింహుఁ డటుల దన కార్యమును దీర్చుకొని దయానందుని మందిరమునుండి మగిడి వచ్చుసరి కింక నొక జామురాత్రి కలదు. అతఁడు తన గదియందుఁ బ్రవేశించి తాను గొఱిగితెచ్చిన దయానందుని గడ్డము మీసములను బాగుచేసి తానతికించుకొని దయానందుని రూపమువలె తన రూపమును దిద్దుకొని యాగదినుండి వెలుపలకు వెడలెను. మరియు నానగరియందు గస్తుతిరుగుచు, రాజమహలు వైపునకు బయలుదేరెను. అచ్చట రాజమందిరమును సమీపించి తన యాగమన సమాచార మాభూపాలునకుఁ దెలియఁజేసి యనుజ్ఞను బడసి యామహారాజు సమీపమునకుఁ బోయి చేరెను.

రోహిణీగడమందు దయానందకల్యాణసింహులను నిరువురు సైయాధలు మాత్రమే కలరని మేము పైన లిఖించియుంటిమి. నాగపుపురిలోఁ గల్యాణసింహుఁ డైయారితనమునందు మిగులఁ బ్రఖ్యాతిను సంపాదించి యుండెనని వ్రాయుట యుచితముగ దలఁచుచుంటిమి. దయానందుఁ డైయారితనమునందుఁ గుశలుఁడై యుండినను, వానికిఁ దన శ్మశ్రువులయెడ నధికప్రీతి గలిగియుండుటచేఁ నతఁడు గడ్డము మీసములు తొలఁగింప నక్కఱలేని సైయారితనమునే కావించుచుండును. తత్కారణంబునను భూపాలునికి వానియందుఁ గల యనుగ్రహవిశేషంబునను వాని కమాత్యపదవి నొసంగియుండెను. దయానందుఁడును స్వామిభక్తి పరాయణుఁడు. బుద్ధిమంతుఁడు. పరిహాసకుఁడు. అతఁడు తన నేర్పుపెంపున నాభూపాలుని హృదయము నాకర్షించుకొని వానిని బాగుగఁ దన వశము జేసికొనియుండెను.

మన యభయసింహుఁడు దయానందుని రూపము ధరించి సృష్టినారాయణసింహుని సమీపమునకుఁ బోయి చేరెను. నియమిత కాలముకంటె పెందలకడ దయానందుఁడు తన్ను దర్శింప నేతెంచుటచే

నాతఁడేదియో యావశ్యకమగు సమాచారము గొనితెచ్చియుండునని యాభూపాలుఁడు దలంచి వానితో:—

"మంత్రిశేఖరా! నేఁడేలనో ప్రాతఃకాలముననే యరుదెంచితివి. నూతన సమాచారము లేమియుఁ గలుగవుకదా?"

"(దగ్గి) ప్రభూ! నిన్నటి దినమున నిచటికి మువ్వు రతిథు లరుదెంచియున్నారు."

"వా రెవరు?"

"నన్ను [illegible] మొదటి అతిథి. రెండవ అతిథి [illegible]. [illegible] యతీశ్వరుఁ, [illegible] లు శైవమహామునులు. వారు [illegible] దినములలోఁ జంద్రశేఖర [illegible] బ్రతిమాలించుచున్నారు.

"(నవ్వి) మంత్రిసత్తమా! అతిథులందఱు మిగుల శ్రేష్ఠులే. వారిని సత్కరించుటకుఁ దగు యేర్పాటులను గావించియుంటివా?"

"రాజాధిరాజా! అందు నిమిత్తమేకదా, మీ యాజ్ఞ ప్రకారము సంపాదింప నేతెంచితిని. నిన్నటి దినమందు వారిని శైవమహామునులకో కొఁ బరుగిడిచియుంచితిని. అప్పటినుండియు మునిపుంగవులందరు జాగ్రత్తపెట్టవలసియున్నది. లేనిచో మన మాత్రము లోపముగు గలిగింపరాదు."

"[illegible] విజయేంద్రసింహుని సైన్యములను [illegible] జయింపఁజాలరని నా మనస్సు చెప్పుచున్నది. కాని, సాధ్యమగునంత శీఘ్రముగ విజయేంద్రసింహుని సైన్యములను బంధింపవలెను."

"విజయేంద్రసింహుని సైన్యములు నా చేతినుండి యెటుల దాఁటిపోఁగలరు? నాకు సహాయములు మాత్రముకొని కొలువుకూట మునకు దప్పక నే వచ్చెదను. భగవంతుని కృపవలన నేఁ

డెవరినో యొకరి నవశ్యము బంధించెదను. కాని, వారు మిగుల ధూర్తులు. పెక్కు యుపద్రవములను గలిగించుటయేకాక కారాగృహమునుండియుఁ దప్పించుకొని పారిపోవు సామర్థ్యము ను గలిగియుందురు."

"ఏమి! యీపిచ్చిమాటలు! వారు మన తఖ్ఖానానుండి వెడలి పోయినపుడుకదా వారి సామర్థ్యమును జాకచక్యమును మెచ్చు కొనవలయును."

ఆభూపాలుని ప్రసంగమువలన నచట నొక తఖ్ఖానా గలదని యు దానియం దపరాధులు బంధింపఁబడు చుందురనియు మన నాయకశేఖరుఁ డభయసింహుఁడు తెలిసికొన్నటచే, నిపుడా తఖ్ఖానా వృత్తాంతము సాధ్యమగు విధంబున దెలిసికొనవలయునను చింత వానిని వేధింపసాగెను. ఆభూపాలుఁడు దర్బారునకుఁ బోవు నియమిత సమయముకంటె నొక గంటకాలము వ్యవధియగునటుల మన యభయ సింహుఁడు తన ప్రసంగధోరణియందు వానిని జిక్కించుకొనియుండెను. అటుల దర్బారువేళ యతిక్రమించుటచే దయానందుఁడు తప్పక భూపాలుని సందర్శింప నేతెంచుననియు, నతఁడు తన్నుఁ గాంచి చకితుఁడగు ననియు, తానేకార్యాచరణమునకై వాని గృహము మీాసముల ముండన మొనరించియుండెనో యది యిపుడు సఫలముగాఁగలదనియు నభయసిం హుని యభిప్రాయము. తుదకదియే నిక్కువమాయెను.

అభయసింహుఁడు దయానందుని రూపముతో నాభూపాలుని దర్శింపఁ బోయినపుడు పహారాయందు నియుక్తులయియుండిన కావలవాండ్రిపుడు మాఱి వారిస్థానమున మఱికొందఱు భటులు కావలికా యుచుండిరి. దయానందుఁడు మహారాజు సందర్శనమునకై మహాలు లోని కేగియుండిన సమాచారము వారలు బొత్తిగా నెఱుంగరు.

యథాసమయమున గొలువుకూటము దెఱవఁబడెను. గొప్ప

గొప్ప సర్దారులు, మంత్రులు, సేనానాయకులు మున్నగు రాజకర్మ చారులందఱు పేరోలగమున గూడియుండిరి. దయానందుఁడును దన గద్దియపై నాసీనుఁడై యుండెను. వానికిఁ దన శత్రువుల సమాచారము గొంచెమైనను దెలియకుండుటయే కాక అభయసింహుని వృత్తాంతమైన నెఱుంగఁడు. అతఁడు తన గదిద్వారమందలి జాలకునందు గల చిరుగంట లెవరు కత్తిరించియుండిరో తెలిసికొనఁజాలక మిగులఁ గలఁతనొందుచుండెను. తన గృహమందలి వారినెల్లర నతఁడు ప్రశ్నించి యుండెనుగాని లాభము కలుగదాయెను. అందువలనఁ దన మందిరమున కేమైయెవరుఁడో యరుదెంచి యుండెనను శంక వానికి బుట్టెను. కాని, యతఁ డరుదెంచి యేమి యొనరించి యుండెనను విషయమతఁ డెంత యోజించినను వానికిఁ దెలియదయ్యెను. "చిరుగంటలతో నిండియుండిన జాలకును దొలఁగించి లోని కెవరు రాఁజాలరను మూఢవిశ్వాసము కేవల మవివేకమని యాతఁడు నాకుఁ బోధించిపోయి నాఁడు కాఁబోలు. ఔనౌను. అది యిక్కలి ప్రమాదకరమగువిషయమే. నేనా జాలరుపై విశ్వాసముంచుట కేవలము నా తెలివిహీనతగాక మఱియేమి? ఈవిషయముల నాకుఁ దెలుపుటకే యాతఁ డీమెయూరితనమును గావించియుండు" నని మాత్ర మతఁడు తలంచు చుండెను.

ఇట్టివిధంబగు పెక్కుసంగతులను యోజించుకొని దయానందుఁడు తన నియమితకార్యములనుండి తీఱికఁగని దర్బారు దుస్తులను ధరించి కొలువుకూటము వైపునకు బయలుదేరెను. అతఁడు పైన వివరించి యాలోచనలయందుఁ జిక్కియుండుటచేఁ గొలువున కేగు నియమికాలముకంటె గొంత యాలస్యమాయెను. అతఁడు పేరోలగమున బ్రవేశించి భూపాలుని సింహాసన మాఱిడిగబడియుండుటఁగని యధికాశ్చర్య నిమగ్నమానసుఁ డగుచు నచటఁగల యొకకర్మచారితో భూపాలుని విలంబనమునకుఁ గారణమేమియని బ్రశ్నించెను. ఆతఁడు వానిప్ర

శ్నకుఁ బ్రత్యుత్తరముగ, "నింతదనుక నాభూపాలుని యాగమన సమాచారమే తెలియదయ్యెనని" బదులుపలికెను. దయానం దుఁడే కాక సభాసదులందఱు భూపాలుని రాకయందు నేఁడేల తడవాయెనా యని యబ్బురపడుచుండిరి.

ఆభూపాలుఁడు దయానందు నధికముగ మన్నించుచుండుటచే సభాసదులందఱు వానితో, "మంత్రివరా! మీరు రాజమహలులోని కేగి భూపాలుని విలంబనమునకుఁ గారణమెద్దియో తెలిసికొనిరం"డని వానిని ప్రోత్సహించిరి. దయానందుఁడును నావిషయ మెఱుంగుటకుఁ దొట్రుపడుచునే యుండెనుగదా? అతఁడొక గడియకాల మచట కూర్చుండి తదుపరి నగరిలోనికేఁగి తన యాగమన సమాచార మాభూపాలుని కెఱుక చేయించెను.

వేషధారియగు దయానందుఁడు (అభయసింహుఁడు) భూపాలుని చెంతఁగూర్చుండి వానితో ముచ్చటించుచుండెను. అంతనొక ద్వారికుఁడరుదెంచి కరములను జోడించి భూపాలుని సమీపించి నిలచెను. అచట నొండొకదయానందునిగాంచి యతఁడుతొట్రుపడుచు నేమియుఁబలుకఁ జాలక వెట్టిచూపుల జూచుచు మిన్నక నిలచియుండెను. అభయసింహుఁడు వాని పరిస్థితిఁ దిలకించి, "తరుణము సమీపించిన" దని యనుకొని యాద్వారికుని వైపునకుఁ గాంచి:—

అభయ:—ఏమి! నీవేమి కోరుచుంటివి?

ద్వారి:—నే సధకాశ్చర్యమునందుఁ జిక్కియుంటిని. ఏమి వచియించుటకు నానోట మాట వెడలకున్నది. అమాత్యశేఖరుఁడు ద్వారముకడ ప్రభువాజ్ఞకై వేచియున్నాఁడు.

మహారాజు:—ఎవరు? దయానందుఁడా?

ద్వారి:—చిత్తము.

మహారాజు:—(అభయసింహుని దెసకుఁబరికించి) ఇదియేమి విచిత్రము!

అభయ:—(నవ్వుచు) కానిమ్ము. ఇపుడు మనకార్యము దీరనున్నది. ఇపుడు తమతో నేమి విన్నవించుకొనియుంటినో యదియే యిపుడు తటస్థించినది. మిమ్ము వంచింపుటకై యెవ్వైయారుఁడో నారూపమును ధరించి వచ్చియుండును. ఆదురాత్ముని నేనెటుల వంచింతునో పరికింపుఁడు. వానికి లోనికరుదెంచుట కనుజ్ఞ నొసంగుఁడు. నేనిచటినుండి యూకలమునఁ దొలఁగి యొకఁ డరుదెంచి కూర్చుండిన పిదప మరల నేతెంచెదను.

మహారాజు:—నీపలుకులు యుక్తియుక్తములు. తప్పక యతఁడొక మైయారుఁడై యుండవలెను. మంచిది! నీవు తొలఁగిపొమ్ము. నేను వానినిటకు రావింతును.

అభయ:—చిత్తము. నేను కొంచెము తొలఁగిపోయెదను. కాని మీరు వానిగడ్డము మీసములవైపునకు దృష్టినిడుఁడు. నే నాకస్మికముగ నరుదెంచి వానిగడ్డముమీసముల నూడబెఱికెదను. ఎందుచేతనన, కృత్రిమములగు శ్మశ్రువులను కొంచెములాగినంత మాత్రముననే యూడి క్రిందఁబడును.

మహారాజు:—(నవ్వుచు) మంచిది! మంచిది! (సేవకుని వైపునకుఁ గాంచి) చూడుము! నీవు వానికేమియుఁ దెలుపవలదు. వెంటనే వానిని లోనికిఁ బుత్తెంపుము.

మన యభయసింహుఁ డొక తెరచాటున దాఁగియుండెను. దయానందుఁడు నెమ్మది నెమ్మదిగా నడుగు లిడుచు, నేఁడు భూపాలుఁడేల యాలసించెనాయను విషయమును యోజించుచు నాశ్చర్యపడుచుండుటచే వాని మోమునందు కొంత యుదాసీనత వ్యాపించియుండెను. వాని శ్మశ్రువులు కల్పితములుగదా! అభయసింహుఁ డెఱింగియుండియే వాని నిర్మాణమందుఁ గొంత వ్యత్యాసమును గలిగించియుండెను. ఆవిషయము దయానందుఁడు గుర్తించియుండలేదు. కాని యావ్య

ఏడవ ప్రకరణము.

త్యాసమా భూపాలునకు బాగుగఁ జూపట్టుచుండెను. ఆభూపాలుఁడు, తనతో నేమియుఁ బలుకక [illegible] తన [illegible] బరికించుచుండుటను గని దయానందుని హృదయమున నొకవిధమగు వేదన పుట్టుచుండుటచే వానిరూపము నుదాసీనత [illegible] ను. భయశంకాశ్చర్యముల కారణంబున దయానందుని ముఖము వెలవెల బాఱుచుండిన కొలఁది యాతని [illegible] భూపాలుని హృదయమునకు స్థిరమగుచుండెను. [illegible] దయానందుఁడు [illegible] యా భూపాలునితో నేమియుఁ బలుకఁజాలకుండెను. భూపాలుఁడును కూర్చుండుమని వానికాజ్ఞాపింపఁడయ్యెను. ఇయ్యదియే తన కార్యాచరణమునకుఁ దగినసమయమని తలంచి, యభయసింహుఁడు వెంటనే తెరచాటునుండి వెలివచ్చి దయానందునకు నమస్కరించెను. భయశంకాశ్చర్యములవలన దయానందుని మోము వైవర్ణ్యము నొందెను. అతఁడు రెప్పవాల్పక యభయసింహుని వైపునకుఁ దదేకదృష్టిఁజూడఁ దొడంగెను.

[illegible] మిగులఁ [illegible] కార్యము. [illegible] కంటె ధైర్యసాహసములు వాంఛనీయములు. భయశీలుఁడను దైయారుఁడు శీఘ్రముగఁ బట్టువడును. అభయసింహుఁ డెంత ధైర్యశాలియగు [illegible] చూడుఁడు. పగతుని యింటికొచ్చి యుండుకేనియు భీతిల్లుటలేదుకదా! మఱియు నతఁడు [illegible] నిజముబయ్యముగ నబద్ధమునిజముగఁ దన [illegible] మాఱ్చుచున్నాఁడు. అట్టి సమయంబున వాని మోమునందు [illegible] కాంచి [illegible] హ్నములు చూపట్టిన నతఁడు [illegible] కదా?

దయానందుఁడు [illegible] యభయసింహుఁడు [illegible] వాని [illegible] గని, "ఓరీ! దురాత్మా! [illegible] నారాయణసింహమహీపాలుని [illegible]

చుంటివి కాఁబోలు. నీవిచటఁజేరి నీమాయమఱాదితనంపు ప్రావీణ్యమునుబ్రద ర్శింప దలంచుచుంటివి కదా! ఇటనీమాటలు సాగిరావు. నీకండకా వర మెటులఁ గరగించెదనో చూడు" మని పలుకుచు నతివిదగ్ధతతో వానిముందున కుఱికి వాని గడ్డమునుబట్టి లాగెను. అతఁడా గడ్డమును బలపూర్వకముగ లాగియుండెను గాని మిక్కిలి తేలికగా లాగినటుల నటించెను. వెంటనే యాకృత్రిమ శ్మశ్రువులు వాని మోమునుండి వూడిపోయెను.

ఈయద్భుతచర్యలు దయానందునొక పిచ్చివానిగఁజేసివైచెను. వాని మానసంబున బెక్కు శంకానుశంకలు వేధింపసాగెను. ఆహా! ఏమి యీచాతుర్యము! ఈమాయమారుఁ డెవరో, నిజము నబద్ధము చేయఁబూనకొనుచున్నాఁడని తలంచినతోడనే వానికి క్రోధావేశము గలిగెను. తోడనే యతఁడు తన నడికట్టునుండి కైజారునూడబెఱికి యభయసింహునిపై నుఱికెను. యుద్ధకుశలుఁడగు యభయసింహుఁడు వాని ప్రహారమును సునాయాసముగ తప్పించుకొనఁగలిగెను. దయానందుని కార్యాచరణమువలన భూపాలునకు వానిపై నింకను శంకవృద్ధినొందుటచే నతుల బాహుబలపరాక్రమోపేతుఁడగు సృష్టినారాయణసింహ మహీపాలుఁడు వెంటనే తన స్థానమునుండి లేచి కైజారుతోఁ గూడిన దయానందుని హస్తమును దృఢముగఁ బట్టుకొని వాని మోముపై పిడికిలితో మోదెను. అతిబలాఢ్యుఁడగు భూపాలుని ప్రహారమువలన దయానందుని శిరముగిరగిరఁదిరుగుటచే దన్నేవిధమునను గాపాడుకొనజాలక భూమిపైఁ గూలెను. వెంటనే అభయసింహుఁడు తన జేబునుండి మచ్చుమందుసీసాను వెడలించి బలాత్కారముగ దయానందునకు వాసన జూపించెను.

మహారాజు:— వానికేల మూర్ఛ గొల్పుచుంటివి?

అభయ:— భూపాలాగ్రణీ! క్రోధావేశుఁడైయున్న యీతఁడు మనచే

జిక్కుటచే నేలినవారి యెదుట నెట్టి యనుచితములగు వచనములనైనను బలుకుదునను భీతి వీనికి మూర్ఛగొల్పితిని. కారాగృహమునకుఁ గొనిపోయిన పిదపఁ జూడనగును.

మహారాజు:—ఔను! మంచికార్య మొనరించితివి. నావలన తాళపుఁజెవి దీసికొని ఖజానాలోని కేగి వీని నధ్యక్షునకు స్వాధీనపఱచి రమ్ము.

మహారాజు వచనముల నాలించిన తోడనే యభయసింహుఁడు మిగులఁ గలఁతనొందెను. దారితప్పి వచ్చినది. నేనీ భూపాలుని వలన తాళపుఁజెవి తీసికొని యెచటికి బోవుదును? ఆ ఖజానా యెచటఁ గలదో నాకేమి తెలియును? ఆయధ్యక్షుఁ డెవరో నే నేమెఱుంగుదును? నేనిపుడు కొంచెమేనియుఁ జలించిన వెంటనే యురితాఁడు నామెడ యందుఁ బడగలదు.

ఇవ్విధంబున నభయసింహుఁడు యోజించుకొని, యాభూపాలునితో:—

"మహారాజా! తమరును వెంట నేతెంచుట సముచితము."

"ఎందులకు?"

"అధ్యక్షుఁడు మేమిరువుర మొక్కరూపమున నుండుటఁ గాంచి తొట్రుపడఁగలఁడు. మఱియు వానికెట్టి సంశయము గలుగునో యెవరెఱుంగుదురు? ఇదియునుగాక, నీదురాత్మునకుఁ దెలివిగలిగిన తప్పక యేదియో యొకటి కల్పించి పలుకును. తమను వెంటనుండిన యధ్యక్షున కెట్టి సంశయమును గలుగకుండును."

"(నవ్వి) అటులయిన,నడువుము. నేనును నీవెంట నేతెంచెదను."

"నావీఁపున వీనిమూటను వైచుకొని ద్వారము తెఱచుటకును బంధించుటకును గష్టతరముగ నుండును."

అంత సృష్టినారాయణసింహుఁ డొక చిన్న మందసమునుండి

తాళపుఁజెవిని దీసికొని, "లాంతరొకటి కొనితెమ్మని" ద్వారికున కాజ్ఞాపించెను. అభయసింహుఁడు దయానందుని యొకమూటగ విఱచికట్టి తన వీఁపున వైచుకొనెను. వానిని వెంటఁగొని యాభూపాలుఁడు తన శయనాగారములోని కేగెను. మఱియు నామందిరపు గోడయందుఁగల యొలవూరు తలుపుల నాతాళపుఁజెవితోఁ దెఱచెను. ఆ గోడ దృఢముగా లేక బోలుగనుండుట యభయసింహుఁడు తెలిసికొనెను. దానిలోన నొక క్రిందికి దిగిపోవుటకు సోపానములు నిర్మింపఁబడియుండెను. అప్పుడు సింహుఁడా దయానందునిమూటను దీసికొని యాభూపాలుని వెన్వెంట నాసోపానముల క్రిందికి దిగిపోయెను. వారచ్చోట వసారాయందుఁ బ్రవేశించిన పిదప నొక చిన్నగది ద్వారమును దెఱచుకొని లోనికేగి యొక విశాలమగు గృహములోనికిఁ బోయి చేరిరి. అచటి చావడిమధ్య నొక గద్దెపైని నొక వృద్ధుఁడు కూర్చుండి యేమియో వ్రాయుచుండుట నభయసింహుఁడు కనుగొనెను. అతఁడు భూపాలుని గాంచిన తోడనే తన గ్రంథమును విడిచి లేచి కరములను జోడించి యాభూపాలుని సమ్ముఖమునకు వచ్చి నిలచెను.

మహారాజు:— అమాత్యా! చూచితివా. నేఁడు మన దయానందుఁడు పగవారి సైనికులలో నొకనిని బంధించియున్నాఁడు. వానిని నీవు కారాగృహమునఁ జాగ్రత్తపెట్టుము!

అభయుఁడు:—(తన భుజముననున్న మూటను క్రిందికి దించి దానినివిప్పి) వీనిని జాగ్రత్తపెట్టుఁడు.

అమాత్యుఁడు:—(ఆశ్చర్యముతో) ఇతఁడు నిజాకారమును ధరించివచ్చెనా?

అభయు:—ఔను. ఇతఁడు నన్ను వ్యాఘ్రమునిగ దలంచియుండును.

మహారాజు:—(నవ్వి) మంచిది. సమ్మతము. ఇపు డమాత్యుఁడు వీనిని భద్రముగ నుంచఁగలఁడు.

అభయుఁడు:— నేను నా సహచరులతో నిపుడు గొంతతడవు నిలిచి యా

దురాత్మునకుఁ దెలుప గలిగించి మనకుఁ గావలసిన విషయము
లను దెలిసికొనుటకుఁ బ్రయత్నింతును. తమరును గొంత తడ
విచట నిలిచియుండుట శ్రేయము. కాని కొలువు తీర్చకుండు
టవలన పౌరులమానసంబుల బలువిధములగు శంకలు వొడ
మగలవు. ఇట్టి సందిగ్ధసమయమందుఁ గొలువు గూడకుండుటయు
సముచితముగాదు.

మహారాజు:—నిక్కువము. మంచిది! నేను దర్బారులోని కేగుచున్నా
ను. ఈతాళపుఁజెవినా వెంటఁగొని ద్వారములనుబంధించుచు నం
తఃపురములోని కేగెదను. నీవు మఱియొక మార్గమున నీయధ్య
క్షుని వెంట రావలయును. (అధ్యక్షుని నైపుణకుఁ గాంచి)
నీవును దినచర్య పుస్తకమును దీసికొని దర్బారునకు రావల
యు"నని పలికి సృష్టినారాయణసింహుఁ డచటినుండి వెడలెను.

తదనంతర మాయధ్యక్షుఁడు తన గద్దియపై నభయసింహునిఁ గూర్చుండబెట్టి తాను వాని సమీపమున మఱియొక యాసనముపైఁ గూర్చుండెను. అభయసింహుఁ డొక యరగంటకాల మచటఁ గూర్చుండి తన మధురోక్తులవలన యధ్యక్షుని బాగుగఁ దన వశపఱచుకొనెను. తదనంతర మతఁ డధ్యక్షునితో, "నిప్పుడీ మైమరుపునకుఁ దెలివి గలిగించి యీతఁడెవరో తెలిసికొనవలసి యున్న"దని పలుకుచు, తన స్థానమును విడిచి దయానందుని సమీపమున కేగెను. మఱియు నరకుసీసానిమిత్తము దనజేబునందు వెదకుచు, "అయ్యో! అరకుసీసానుదివానుఖానాలో విడచివచ్చితిని. ఇప్పుడేమిచేయవలయు" నని పలికెను.

అధ్యక్షుఁడు:—నాయొద్దను మూర్ఛను బారదోలు యరకు సీసాలు కల
వు. సెలవొసంగిన నొకదానిని గొనితెచ్చెదను.

అభయ:—మంచిది. తీసికొనిరండు. కాని, ఆయరకువలన నీతనికి తెలివి
గలుగఁజాలదు. కారణంబేమన, నేను వీనికి మూర్ఛగొల్పిన

మందు నూతనవిధంబుగ నిర్మింపబడినది. దాని మూర్ఛనుబోఁ
దోలుమందును వేఱువిధమైనది. అయినను, గైకొనిరండు.
దానివలన మన కార్యముదీరునేమో కనుగొందము.

"మంచి" దని పలికి అరకుసీసాను గొనితెచ్చుట కధ్యక్షుఁ డచటినుండి వెడలెను.

ఇట నేకాంతముం దభయసింహుఁడు తన జేబునుండి యొక మందుడబ్బాను వెడలించి, దానియందలి యర్రినిచూర్ణమును గొంతదీసి దయానందుని నాసికారంధ్రములయొద్ద శ్వాసతోపాటు దాని ప్రభావము వాని మెదడునందుఁ బ్రవేశించునటుల బెట్టియుంచెను. తదనంతర మతఁడు నిశ్చింతుఁడై తన స్థానమునకుఁ బోయి కూర్చుండెను. అభయసింహుఁ డటుల గావించుటకుఁ గారణము లేకపోలేదు. ఆమందు వలన మూర్ఛగలిగినవానికి యతఁడు నిర్మించియుండిన ప్రతిక్రియౌషధము వలనగాని తదితరౌషధములవలన తెలివి గలుగఁజాలదు.

వెంటనే యధ్యక్షుఁడొక యరకుసీసాను గొని యచటికి వచ్చి చేరెను. అంత నభయసింహుఁడు వానితో, "మహాశయా! మీరే దాని నాతనికి వాసనజూపుఁడు. ఈమందువలన మనకార్యము నెఱవేఱునో లేదో పరికింతము." అనెను.

తదనంతర మాయధ్యక్షుఁడు దయానందుని సమీపమున కేగి తాను గొనితెచ్చిన యరకుసీసా మూఁతను దెఱచి వానికి వాసన జూపించి మూర్ఛను బాఱదోలుటకై పెక్కుభంగుల ప్రయత్నించెను కాని, యిసుమంతయు లాభము గలుగదయ్యెను.

అభయ:—మీరు వ్యర్థముగ నేలశ్రమ నొందెదరు? ఇతరములగు మందులవలనఁ బ్రయోజనము గలుగదని తొలుతనే తెలిపియుంటినికదా! పోనిండు. వాని నిటులనే పడియుండనీయుఁడు. నాయరకుసీసాను గొనితెచ్చిన పిదప వీనికి దేఁకువ గలిగింపన

గును. నడుపుఁడు. మహారాజు చెంతకేగి వత్తము.

అధ్యక్షుఁడు:—మీచిత్తము. ఈమందువలనబ్రయోజనమేమియులేదు.

తదనంతర మధ్యక్షుఁడు దినచర్య పుస్తకమును చంకనిడి తాళపుఁజేగుత్తియు లాంతరును దీసికొని యభయసింహుని వెంటఁగొని బయలుదేరెను. అతఁడొక గదియందుః బ్రవేశించి రెండవవైపు ద్వారమును దెఱచెను. అచటినుండి పైభాగమునకు నెక్కి పోవుటకై మెట్లు నిర్మింపఁబడియుండెను. వారిరువురా మెట్లపయి నెక్కిపోవుచు రెండు మూఁడు గదులను దాఁటిన పిదప నొక సురంగమందుఁ బ్రవేశించిరి. వారలటుల ముందునకేగుచున్న కొలఁది దానిమిద్దెక్రిందిభాగమునకు వంగుచుఁ గ్రమముగా శిరములకు దాఁకుచుండెను. అధ్యక్షుఁడొక రంధ్రమునందుఁ దాళపుఁజెవిని జొనిపి యొకమీటును నొక్కెను. తోడనే యొకరాతిపలక కుడ్యమునుండి వేఱుపడి వారికి మార్గమొసంగెను. వారలా మార్గమున వెలుపలకుఁ బోయి చేరిరి. అభయసింహుఁడు తానొక సమాధిమందిరము వెలుపలకుఁ బోయిచేరుటఁ గనుగొనెను.

ఈభాగమందలి యైదవ ప్రకరణమం దీసమాధిమందిరముయొక్క కొలఁది వృత్తాంతమును లిఖించియుంటిమి. ఇపుడు మేము కుమారనరేశసింహుఁడు మున్నగువారలా తఖానాలోని కేగుటకుఁ బూర్వపు సమాచారమును లిఖించుచుంటిమి. కథాశృంఖలములను సముచితరీతి బంధించుటకు మేము మరల వెనుకవైపునకు మరలియున్నాము. ఆఖానాయందలి ప్రతిద్వారములకు మున్ను తాళములు బంధింపఁబడియుండెడివి. కాని అభయసింహుఁ డాయధ్యక్షుని వంచించిన నాఁటినుండియు (అవృత్తాంతము ముందు తెలియగలదు.) తాళములు బంధింపక గొలుసులు మాత్రము తగిలింపఁ బడుచుండెను.

అభయసింహుఁడు నలువైపుల దృష్టిసారించి యాయతణ్యామును గుర్తింపఁగలిగెను. అతఁడెన్నిమాఱులో యైయూరితనమును గావించు

చు నాయుడనిలోనికరుదెంచి యాసమాధిమందిరములనుగూడ జూచి యుండెనుగాని, యవి యెంతకాలము నిర్మింపఁబడియుండెనో యామందిరము లెట్టివో యాతఁడెఱుంగఁడు. అభయసింహుఁడు తన కష్టము కొంతవఱకు దీరినది కదాయని సంతసించుచు, నధ్యక్షుని నచటనే వంచించి బంధింప వలయునని నిశ్చయించుకొని వానితో:—

అభయ:—అధ్యక్షా! నీవు మిగుల దుర్మార్గుఁడవు. అతినీచుఁడవు.

అధ్యక్షుఁడు:—(ఆశ్చర్యముతో నభయసింహుని దెసఁగాంచి) మహాశయా! ఇదియేమి? నన్నిట్టుల దూలనాడుటకు నేనేమి యపరాధ మొనరించియుంటిని?

అభయ:—మరల నాయెదుట వదరుచుంటివా? చెవిపట్టుకొని వెలివైచెదను.

అధ్యక్షుఁడు:—నేఁటిదనుక మహారాజైనను నన్నిట్టుల నవమానించి యెఱుంగఁడు.

అభయసింహుఁడు మహోగ్రుఁడగుచు, "ఏమేమి? ఇంకను వదరుచుంటివిగా" యని వానినొక తాపుతన్నెను. పాపమా వృద్ధుఁడు వాని పదతాడనము నాపుకొనలేక గుబేలున క్రిందఁ గూలెను. తోడనే యభయసింహుఁడు వాని ఱొమ్ముపయి నధిష్ఠించి బలాత్కారముగ మత్తుమందును వానికి వాసనఁ జూపించి మూర్ఛితునిగ నొనరించెను. తదనంతర మొక దుప్పటియందు వానిని మూటగట్టి యందుఁ దాళపుఁ జేగుత్తియు దినచర్య పుస్తకము నునిచి, దానిని తన మూపున వైచుకొని తమ స్కంధావారము వైపునకు దారిపట్టెను. మఱియు నతఁడు రెండుజాముల వేళకు విజయేంద్రసింహమహీపాలుని శిబిరమునకుఁబోయి చేరెను.

విజయేంద్రసింహమహారాజు మొదట దయానందుని రూపము నుగాంచి నివ్వెఱపడెనుగాని, యభయసింహుఁడు తన నిజముఖ సం

ఎనిమిదవ ప్రకరణము.

జ్ఞలను వెల్లడించిన తోడనే యతఁ డధిక ప్రమోదభరితుఁ డయ్యెను."

ఎ ని మి ద వ ప్ర క ర ణ ము.

అభయసింహుని రాకవలన విజయేంద్రసింహమహారాజధిక సంతుష్టాంతరంగుఁ డయ్యెను. మఱియు వానివలన నతఁడు రోహిణీగడమునకు వెడలి కావించిన కార్యాచరణములను, దయారామసుని వచ్చి చిన విచిత్రగాథను నాలించి కడుపుబ్బ నవ్వదొడంగెను. కాని, వెం నే కుమారసమహేంద్రసింహుని జాడ రోహిణీగడమునందుఁ జూ య్యెనను వార్త నాలించినంతనే యాతఁడధిక యుదాసీనుఁ డయ

అభయసింహుఁ డాభూరమణునకుఁ బెక్కుభంగుల ధైర్యమును గూర్చెను. మఱియుఁ దాను గావింపదలంచిన లన్నింటిని జెప్పి వానికి వినిపించెను. విజయేంద్రసింహమహా యుక్తిచాతుర్యములకు మదిమెచ్చి వానితో:—

"నీకార్యములన్నియు సంస్తవనీయములే. నేనెంతద విశేషములను బొగడగలను? సరియే! ఇపుడు నీ యారుని గొనిపోపుదువు?"

"ఇపుడు నాకు గొంద ఱైయూపుల యగత్యము యిచట నలుగు రైయూపులు మాత్రమే కలర యూపులందఱుఁ గుమారసమహేంద్రసింహుని యుండిరికదా! మంచిది. కానిమ్ము. పండిత ధాహారమందు విడచిపోవుటయే సముచిత ని. కారణంబేమన, యతఁడు మిగుల జా వి.యూంచితనమునందు సాటిలేనివాఁడు.

రజితేంద్రాజితసింహులను నావెంటఁ గొనిపోయెదను."

"మంచిది. ఆయిద్దఱు ముఖ్యులు మువ్వురు నీకు బాగుగఁ దోడ్పడ గలరు."

"కాదు. వారు నాకుఁ దోడ్పడుదురను యభిప్రాయముతో నా వెంటఁ గొనిపోవుటలేదు. రజితేంద్రాజితసింహుల కచటి మా ర్గమును జూపి మరల వెనుకకుఁ బంపివైచెదను. తరువాత వారిరువురు గొంతసైన్యము నచటికి జేర్చి పిదప మిమ్ముగాని కుమారనరేశసింహునిగాని యచటికి దోడ్కొని రాగలరు. అటుపిమ్మటఁ దమతో విన్నవించియుండిన తెఱంగున సకల కా ర్యములు నిర్వహింపఁబడును."

"నీవు గొనితెచ్చిన యీయాధ్యక్షుని దినచర్య పుస్తకము నేమి సెదవు?"

దీని మరల నావెంటఁ గొనిపోవుదును. మఱియుఁ దరుణము ...క్కిన దాని నాద్యోపాంతముగ జదివి చూచెదను. ఇది ... యమూల్య పదార్థమని భావింపుఁడు."

...సము. అందెట్టి సంశయమును లేదు. (పుస్తకమభ ...హుని చేతినుండి లీసికొని) దీనిని జదువుటవలన రోహి ...ఖానాయొక్క సమస్తవృత్తాంతములు కరతలామలకము ...గలవు. ఇదియునుఁగాక నచటి కొన్ని రహస్య ...ములను దెలియఁగలవు. దీనియం దాయధ్యక్షుఁడు దిన ...ఖించియుండెను. మఱియు నీయధ్యక్షునికి బూర్వ ...లించియుంచిన దినచర్య పుస్తకములు నచట లభిం

...వానివలన నాతఖానాయందలి ధనాగారము ...ఁ గలదు. "కానిండు! ఆబొక్కసమంతయు

మనకు హస్తగతము కాఁగలదు. ఇఁక నేనచటికి శీఘ్రముగ జేరవలసియున్నది. సృష్టినారాయణసింహుఁ డధ్యక్షుని నన్ను శీఘ్రముగ దర్బారునకు రావలయునని తెలిపివెడలియున్నాఁడు. విలంబమగునెడ యతఁడు మరల నాతఖానాలోనికిఁ బోఁగల డు. అచట మమ్మెవరిని గాంచకుండుటచేఁ దెలివిఁగొంచె యతఁ డుజాగ్రత్త పడఁగలఁడు."

"నిక్కువము. ఇఁక నీవు వెడలుము. ఆలసింప వలదు!"

తదనంతర మభయసింహుఁడు యోగీంద్రనాథరజితేంద్రజిత్సింహు లను వెంటఁగొని రోహిణీగడము వైపునకు దారిపట్టెను. మఱియొక జాము పగలుండగనే యాతఖానాలోనికిఁ బోయిచేరెను. ఇంతదనుక నభయసింహుఁడు దయానందుని రూపముతోడనే యుండెను. ఆతఖా నామార్గమును రజితేంద్రజిత్సింహులకుఁ జూపి వారిరువురను స్కంధా వారమునకుఁ బంపివైచి యోగీంద్రనాథజ్యోతిష్కుని మాత్రము తన వెంట నిలుపుకొనెను. అప్పటినుండియు నాతఖానానుండి వెలుపలకు వెడలు ద్వారములను బీగములవలన బంధింపక గొండ్లెములను మాత్ర ము తగిలించి విడచుచుండిరి.

అధ్యక్షుని దినచర్య పుస్తకమును జదువుటవలన నభయసింహు నకుఁ బెక్కుసంగతులు బోధపడెను. వాని నిచట వివరించుట కెట్టియా వశ్యకమును లేదు. సమయసమయములయందవి వెల్లడికాఁగలవు. కాని, వానిలోనొకవిషయమిచటలిఖించుటయావశ్యకముగ దలంచుచుంటిమి. ఎవసారాయం దధ్యక్షుఁడు కూర్చుండియుండునో యచట యొక స్తంభ మున కొక యినుపతీగె బంధింపఁబడియుండెను. దాని రెండవ కొన మిద్దెరంధ్రములోనుండి పైకి వెడలియుండెను. ఆతీగెను గదల్చినగాని లాగినగాని సృష్టినారాయణసింహుని దివానాఖానాయందలి ఘంట మ్రో గును. కారణంబేమనఁ, నాతీగె రెండవకొన యాఘంటకు బంధింపఁబడి

యుండెను. ఎప్పుడేనియు నగత్యమగు సహాయము గావలసివచ్చినప్పుడధ్యక్షుఁ డాతీగెను లాగును. ఆవసారాకు ప్రక్కనొక గదియందు గూడ నొక పెద్ద ఘంట వ్రేలాడుచుండెను. దానికి బంధించియుంచిన తీగెయొక్క రెండవకొన యాభూపాలుని దివాణ్ఖానాలోనికిఁ గలదు. ఎప్పుడేనియుఁ దఖ్ఖానాలోని వారినిఁ బ్రబోధించవలసినగాని మఱియే యితర యవసరము గలిగినగాని పైనలిఖించినవిధముగా నదియు మ్రోగింపఁబడుచుండును. తఖ్ఖానాస్థితి మిగుల రహస్యమైనదగుటచే నీకార్యాచరణము కేవల మాభూపాలునకు దక్క నితరులెవరు నొనరింపరు. ఆ తఖ్ఖానా యెటులుండును? దానియందే యేకార్యములు నిర్వహింపబడుచున్నవను విషయములు మిగుల విశ్వాసపాత్రులగు యేడెనమండ్రు గురికిదక్క నితరులెవరికిఁ దెలియదు. ఆరహస్యము మంత్రము విధమున మిగుల గుప్తముగ నుంచబడుచుండెను.

లక్ష్మణుని బంధించి యభయసింహుఁడు స్కంధావారములోనికి గొనిపోవుటచే సృష్టినారాయణసింహుని ముదల నెరవేరదయ్యెను. మఱియు నధికకాలము వానికి పైనలిఖించినవిధంబున స్కంధావారమందే కడచిపోయెను. అభయసింహుఁడు తిరిగి యాతఖ్ఖానాయందుఁ బ్రవేశించినపిదప మోహింద్రనాథ జ్యోతిష్కునకుఁ బెక్కు విషయములను బోధించి వాని లక్ష్మణుని రూపమునుదిద్ది గద్దెపయిఁ గూర్చుండబెట్టెను. ఆసమయముననే ప్రక్కగదియందుఁ గొంతసద్దు వినిపించెను. అందువలన సృష్టినారాయణసింహుఁ డరుదెంచుచుండెనని యభయసింహుఁడు గ్రహించి వెంటనే జ్యోతిష్కుని క్రిందఁబరుండబెట్టి "నేనా భూపాలుతో సంభాషించుచుండెదను. నీవుమాత్రము అబ్బా! అబ్బా!! యని యనుచుండుము" అని వానికి ప్రబోధించెను.

కొంతసేపటికా భూపాలుఁడు యభయసింహుని వెంటఁగొనిపోయిన మార్గమున నాతఖ్ఖానాలోనికి వచ్చిచేరెను.

సృష్టినారా:—(అభయసింహుని దెసఁగాంచి) మిమ్మిరువురకు దర్బారులోని కరుదెంచుట కాజ్ఞాపించియుంటినికదా? మీరచటికేల రాకైతిరి? అధ్యక్షుఁ"డబ్బా'అబ్బా!!"యని బాధపడుచున్నాఁడే. వానికే రుగ్మతమైనఁ గలుగదుకదా?

అభయ:—రాజాధిరాజా! మేమీ కారణముచేతనే దర్బారులోనికి రాఁజాలమైతిమి. పాపము వీని యుదరమున నాకస్మికముగ గురుతరపీడజనించినది. పెక్కువిధములగు చికిత్సల నొనరించిన మీఁదట నిపుడు కొంత శాంతి గలుగుచున్నది.

సృష్టినారా:—(అధ్యక్షుని రుగ్మతావస్థను గని తన మనఃఖేదము ప్రకటించిన మీఁదట) ఆ నైమూరుని వృత్తాంత మేమైన మాయెనా?

అభయ:—లేదు. అతఁ డేమియు వివరింపఁడయ్యెను.
పుడు మనకుఁ బోవునదేమి? రెండుమూఁడు దినము
సమాచారమంతయుఁ దెలిసికొఁగలము. ఐనూరు
మాత్సర్యశీ లగుదురు.

తదనంతర మా భూపాలుఁ డచటినుండి యంతఃపురములోని
ను. కొంతసేపయిన పిదప నభయసింహుఁడు తన ఖజానానుండి వెడలి భూపాలుని చెంతకుఁ బోయిచేరెను. అతఁడు రెండుగంటలకాలమువఱకు భూపాలునితో సామాన్యవిషయములను బ్రసంగించుచు, నగరునందు గస్తుతిరిగివచ్చు నెపమున నచటినుండి బయలుదేరెను. ఒకజాము రేయి గతించిన పిదప నభయసింహుఁడు సృష్టినారాయణసింహమహీపాలుని సమక్షమున కేగి వానితో:—

"భూపాలాగ్రణీ! నేను శీఘ్రముగ మగుడివచ్చుటను గాంచి తమ కధికాశ్చర్యము జనింపకమానదు. నేనొక యావశ్యకమగు విషయమును నివేదించుటకై వేగమె మరలివచ్చితిని."

“అది యెట్టిది?”

“నన్ను వంచించి బంధించికొనిపోవుటకుఁ గొందఱైయారు లిట కరుదెంచియుండిన జాడ నాకుఁ దెల్లమయ్యెను. మీరును గడు జాగ్రత్తగలిగియుండుట మంచిది. నేనీరేయి వారిచేఁ జిక్కకఁ దప్పించుకొనఁగలిగితినేని, రేపటిదినమున నాప్రతాపము గొంతవారికిఁ జూపఁగలను.”


“అటులయిన నీరేయియంతయు నిచటనే కడపుట మంచిది గదా!”

“నేనొక భీరునిభంగి నిచట దాఁగియుండఁజాలను. భూపాలా! అట్టులెన్నటికిఁ గాఁజాలదు.”

“సెబాసు! నీధైర్యసాహసములు నిరుపమానములు. సరియే! యిరమ్ము. ఏమికానున్నదో కనఁగొనియెదము కదా!”

తదనంతరము వేషధారియగు దయానందుఁ (అభయసింహుఁడు) భూపాలునివలన ననుజ్ఞను బడసి నిలయాభిముఖుఁడయ్యెను. దయానందుని గృహమునకుఁ గాదు—తన స్కంధావారము వైపునకు. తెల్లవాఱిన పిదప దయానందుఁడు దర్బారులోని కరుదేరకుండుటచే విజయేంద్రసింహుని యైయారులు వానిని బంధించియుందురను శంక యా భూపాలుని హృదయమున జనించియుండెను.

తొమ్మిదవ ప్రకరణము.



అభయసింహుఁడటుల నాభూపాలునివలన వీడుకోలును బడసి తన స్కంధావారము వైపునకు వెడలుచు, “విజయేంద్రసింహమహీపాలుని యైయారులు తఖ్ఖానాయందుఁ జొచ్చిరను సందియము సృష్టివారా

తొమ్మిదవ ప్రకరణము.

యభయసింహునకుఁ గలుగకుండ దయానందు నెట్లుంగి యాతఖ్ఖానా వెడలించికొని పోవుదునా" యని యోజించుచు, స్కంధావారము బోయి చేరెను. మఱియు సకలవృత్తాంతములను విజయేంద్రసింహీపాలున కాద్యోపాంతముగ వివరించి తెలిపి, చారుల నటకుచి వారితో, "సాధ్యమగు విధంబున నేఁడు మృతినొందిన మనుశవమును సంపాదించికొనిరండు. ఆశవము సడలక నుబ్బకుండఁగ డవలయును. మీరట్టి శవమును గొనితెచ్చి మన స్కంధావారమునకుఁ గొలఁది దవ్వున దానినుంచి నాకాసమాచార మెఱింగింపుడని యాజ్ఞాపించెను.

ఆచారు లాశిబిరమును వీడి రెండుకోసుల దవ్వఱిగిన పిదప నొక నదీతీరమున దిక్కులేక నాఁడే మృతినొంది పడియుండిన యొక బిక్షుకుని శవమును గాంచి సంతసించుచు, వారలా శవమును సాయంకాల మగుసరికి దమ శిబిరము సమీపమునకుఁ గొనితెచ్చి యచట నొక తావున దానినునిచి, యాసమాచార మభయసింహున కెఱింగించిరి. తోడనే యభయసింహుఁడు రజితేంద్రసింహుని వెంటఁగొని, యాశవము సమీపమునకుఁబోయి తన కార్యాచరణమునకుఁ బ్రవృత్తుఁడయ్యెను.

అభయసింహుఁ డాశవమునకు సరిగా దయానందుని రూపమును దిద్ది రజితేంద్రసింహుని తోడ్పాటున * దానిని రోహిణీగడ తఖ్ఖానాలోనికిఁ గొనిపోయెను. మఱియు నాతఖ్ఖానా యధ్యక్షునకు (జ్యోతిష్కునకు) యాధీనపఱచి, దానివిషయముఁ జెప్ప సంగతులను

---

* శవములు తలుముగాఁ గొయ్యబాఱియుండుటచే మూటకట్టుకొని పోవుటకు సాధ్యముగాకుండును. తత్కారణంబున నిరుపాయుఁడై యభయరజితేంద్రసింహు లిరువురా శవమును మోసుకొనిపోయిరి.

బోధించి దయానందుని తన స్కంధావారమునకుఁ గొని

భయసింహుఁడు వెడలిన కొంతసేపటికి నూతనాధ్యక్షుఁడు నకు బంధించియున్న తీగెను బట్టి లాగెను. అప్పటికి రేయి టల కాలము గడచియుండెను. సృష్టినారాయణసింహుఁడు సామంతప్రవరులతోఁ గొలువుదీర్చి శత్రువుల నిర్జించు నుపా ల నాలోచించుచుండెను. హఠాత్తుగా నధ్యక్షుఁడు తీగెను లాగుట న గలిగిన ఘంటానినాదము నాలించి యాభూపాలుఁడు దద్దరిల్లెను. మ ఱియుఁ దక్షానాయందుఁ దనయావశ్యకమెద్దియో కలదని యతఁడు గ్రహించుకొనెను. సృష్టినారాయణసింహుఁడు వెంటనే చైతన్యాక్తై యొక సేవకుఁ జీరి, "తలారులను వెంటనే తోడ్కొనిర"మ్మని యాజ్ఞాపించెను. తలారులలో నగత్యగము గలిగినపుడెల్ల నాతక్షానాలోనికిఁ బోయివచ్చుచుండెడువారు కొందఱు కలరు. వారలు ప్రాణభీతివలనను, దమభూపాలునియెడ వారికిఁ గుదిరియుండిన భక్తివిశ్వాసములవలనను నాతక్షానాయందలి సమాచారమెవరుల కెన్నఁడు దెలుపకుందురు.

సృష్టినారాయణసింహమహీపాలుఁడు వెంటనే యొక గదిలోనికేగి దుస్తులను మార్చుకొనునంతలోఁ దలారులను వెంటఁగొని యాసేవకుఁ డచటికి వచ్చిచేరెను. అహంకారులు మిగుల దృఢకాయులును, బలాఢ్యులును, క్రూరచిత్తులునై యుండిరి. వారి నల్లని మీసములు మీఁదికి దిరిగి యుండెను. చెప్పులంగరేఖలను ధరించి శిరముల నల్లని వస్త్రములను బాగాలు చుట్టి పెద్దకత్తులను జేతధరించి భయంకరాకాలుగఁ జూపట్టుచుండిరి. సృష్టినారాయణసింహుఁడు వారిలో నలుగురు హంతకులను మాత్రము వెంటఁగొని మాయాలుమార్గమున నాతక్షానాలోనికేగెను. భూపాలుఁ డరుదెంచుటను గని యధ్యక్షుఁడు లేచి నిలచి యానరపాలుని సరకుమునకేగి కరములను బంధించుకొని,

భూపాలా! "నిరుపాయుఁడనై తమకు శ్రమ గలిగించినందుల కెంతయు వగచుచున్నా" ననెను. అంత నాభూపాలుఁడు వానితో.—

"సమాచార మేమి?"

"దయానందుఁడు బంధించి తెచ్చిన మైమూరుఁడు మృతినొందినాఁడు."

"(దద్దరిల్లి) ఏమి! అతఁడు మరణించెనా?"

"చిత్తము. అతఁడు గతించినాఁడు. వానికెంత గాఢతరమగు మచ్చుమందొసంగబడెనో యెవరెఱుంగుదురు. తుదకతఁడు ప్రాణములను గోల్పోయినాఁడు."

"మిక్కిలి యనర్థము సంభవించినది. నృసింహనారాయణసింహుఁడు నియమోల్లంఘన మొనరించి మైమూరుని జంపించెనని పగతుఱు దలంతురు. వారును నియమోల్లంఘన మొనరించి మచ్చుమందుకు మాఱుగ విషమును బ్రయోగించుచుండినవారి కంటె మన కధికహాని కలుగఁగలదు. మనలోఁ బెక్కుఱు మృత్యువాతఁ బడఁగలరు."

"నిరుపాయులము. మనమేమి సేయఁగలము! ఈప్రమాద మమాత్యశేఖరునివలనఁ దొడరియున్నది."

"(క్రోధావేశుఁడై) దయానందుఁడు బొత్తిగా నవివేకి. అతఁడు తన ప్రఖ్యాతికై యొక్క [?] మైమూరునిఁ బ్రకటించుకొని యున్నాఁడు. కానివో, విజయేంద్రసింహుని యొక యస్తమై యామఁడు [?] వానిని వంచించి యెటుల గొనిపోగలఁడు?

ఆభూపాలుని పలుకుల నాలించి, జ్యోతిష్కుఁడు తన మనస్సునందు నవ్వుకొనుచు దనలో "ఆహా! నిరుపమాన ధైర్యసాహసబలపరాక్రమోపేతుఁడవు నృసింహనారాయణసింహుని బుద్ధిహీనునిగ నొనరింపఁ గలిగితిని. అభయసింహా! నీశేముషీవిశేషము మిగుల సంస్తుతిసేయ [?]

ముగదా?" యని యనుకొనెను.

కృష్ణినారాయణసింహుండును దయానందుని శవమును బాగుగఁ బరిశీలించి, "కావలస! ఇప్పుడీ శవమును గొనిపోయి భూమియందుఁ బూడ్చివేయుఁ" డని యుపలాధుల కాజ్ఞాపించి దురంతవిస్మయసాగరమున మునుఁగుచు విజయేంద్రసింహుని మైయూరులు దీనికి బ్రతీకారముగ నెట్టి మహాపాపప్రవమును గలిగింతురో కదాయని చింతించుచు, నాభూపాలుఁ డచటనుండి యంతిపురములోనికి వెడలెను.

పదియవ ప్రకరణము.

వైశాఖీంరినియాఁదవమునకుఁ బిదప మూఁడవనాఁ డధ్యక్షుఁడు తన గద్దియపైఁ గూర్చుండి దినచర్యపుస్తకమును జదువుచుండెను. మఱియు నాత్మస్థానమునకుఁ జేరిన పూర్వవృత్తాంతములను జదివి యమితాశ్చర్యమును బొందుచుండెను. అంత నాకస్మికముగ వెనుకవైపు గదియందుఁ గొంతసవ్వడి వినిపించెను. అతఁ డధికాశ్చర్యనిమగ్నమానసుఁడగుచు లేచి నిలిచి యావైపునకుఁ బరికింపసాగెను. మఱల నాగదినుండి సవ్వడి వినవచ్చెను. ఇఁక జ్యోతిష్కుఁ డచట నిలువలేక వెంటనే యాగదికిఁ బోవు ద్వారమును దెఱచి లోనఁ బ్రవేశించెను. మఱియు నొకవ్యక్తి యాగదియొక్క రెండవ ద్వారమును దెఱచి పారిపోవుచుండుటను గనుఁగొనెను. ఆగది గాఢాంధకారబంధురమైయుండెను. మన జ్యోతిష్కుఁడావ్యక్తిని బట్టుదలంచి దట్టమగు కాఱుచీఁకటుల కిరవగు నాగదియందుఁ బఱుగిడ నారంభించెను. మార్గమధ్యమున నొకవస్తువు వానిపాదములకుఁ దగులుటచే గుభేలున గ్రింద

బడి వెంటనే తన్నుసంబాళించుకొనిలేచి "యీ పని యెవరిచేనై యుండును? ఇచట నీహత్యాకాండమును గావించినవా రెవరు" అని యుబ్బురపాటుతో తన మనంబున దలపోయుచు ముందునకు బరుగిడుచుండెను. మఱియు నిచటినుండి పాఱిపోవుచున్న వ్యక్తియే యీ దారుణహత్యను గావించి యుండెనని యాతఁడు నిశ్చయించుకొనెను.

ఆవ్యక్తి మున్ముందుగా నాసొరంగమునందు పాఱిపోవుచుండెను. దాని వెన్వెనుక యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు చేత గ్రైజాంపునుగొని పరుగిడుచుండెను. కాని యతఁడా వ్యక్తిని బట్టుకొనజాలఁడయ్యెను. హఠాత్తుగా నాసురంగపు ముఖద్వారమునొద్ద వెలుతురు కనిపించెను. ఇపుడా వ్యక్తి వెలుపలకు వెడలిపోయెనని జ్యోతిష్కుఁడు తలంచెను. యోగీంద్రనాథజ్యోతిష్కుఁడును క్షణకాలములో నాసురంగపు ముఖద్వారమునొద్దకుఁ బరుగిడిపోయి వెలుపలకుఁ జూడసాగెను. అంత వాని తొలిచూపు పండితజగన్నాథునిపైఁ బడెను. అచట నతఁడొక యువతిని బట్టుకొని నిలిపియుంచెను. అప్పటికింకను నొకగడియ పగలు కలదు.

జగన్నా:—అధ్యక్షమహాశయా! మీ యింట దొంగలు వచ్చిన సమాచారమే యెఱుంగకున్నారు!

యోగీంద్ర:—తెలియకుండిన నిచటకేల వచ్చియుంటిరి?

జగన్నా:—ఏమైననేమి? ఆదొంగను బట్టుకొని నిలిపియుంచితినా? నేనా సమయమున కిచటికిఁ జేరకుండిన దొంగ యెక్కడకో పాఱిపోయి యుండును.

యోగీంద్ర:—ఔను. నేనందులకు సంతసించెదను. ఈయువతి యెవరో మీ రెఱుంగుదురా? ఈమె నెచటనో కాంచియుండినటుల దోఁచుచున్నది.

జగన్నా:—చూచియుందురు! ఈమె నిప్పుడు దవాఖానాలోనికి దీసికొని

నడువుండు. పిదప యోజింపవగును. ఈమె తఖ్ఖానానుండి రిక్త హస్తములతో నేగుచుండుట నాకధికాశ్చర్యమును గలిగించుచున్నది.

యోగీంద్రః:—ఈయువతి వ్యర్థముగ వెడలుటలేదు. ఈమె తనహస్త ప్రావీణ్యమును జూపియున్నది. నేనీమె వెనుక బయిగిడి వచ్చుచుండ నాపాదమునకొక శవము తగిలినది: కాని, నేనీమెను బంధింపవలసియుంట నేనావిషయమును బాగుగఁబరిశీలించలేదు.

పండితజగన్నాథయోగీంద్రనాథు లిరువు రాయువతిని బంధించి తఖ్ఖానాలోనికి వెంటఁగొనిపోయిరి. మఱియు నచటి చావడియందు దుర్మతుని గద్దియకు వెనుకగా నొక స్తంభమున కాయువతిని బంధించి, వారిరువురు లాంతరుఁ జేతఁగొని జ్యోతిష్కుని పాదములకు తగిలిన శవము పడియున్న గదిలోనికి వెడలిరి.

యోగీంద్రః:—(లాంతరు వెలుతురునం దాశవమును బాగుగఁ బరికించి యాశ్చర్యముతో) ఇచటి కీమె యెటుల రాగలిగినది? (వసంతసేన నాసికారంధ్రములయొద్ద జేయునునిచి) ఇంక నూపిరి యాడుచున్నది. మృతినొందలేదు. ఇటు చూడుఁడు. ఈమె యుదరముపై నొక గాయము తగిలియున్నది. గాయమంత గాఢమైనదికాదు. బహుశః యీమె జీవింపవచ్చును.

జగన్నా:—(నాడిని బరీక్షించి) ఔను! బ్రతుకవచ్చును. మంచిది! ఆ గాయముపై పలాస్త్రిపట్టీనివైచి యీతఖ్ఖానాయందే యుండనిమ్ము. పిదపఁ జూడనగును. కొంచె మరకుగూడ నీమెకు ద్రావింపవలయును.

తదనంతరము పండితజగన్నాథుఁడు వసంతసేన గాయముపై పట్టీనివైచి కొంచె మరకామె నోటియందుఁ బోసెను. ఆతఖ్ఖానాను నిర్మించిన శిల్పకారుఁడు కొన్ని స్థానములయందు గాలియు వెలుతురును

బ్రివేశించునటులఁ దనబుద్ధి కుశలతవలన నిర్మించియుంచెను. పండిత జగన్నాథయోగీంద్రనాథు లిరువురును గవాక్షమార్గమున జల్లనిగాలి వీతెంచు నొక గదిలోనికి వసంతసేనను మెత్తుకొనిపోయి యందామెను బరుండపెట్టిరి. మఱియు వసంతసేనను గాయపఱచిన యువతిని స్తంభమునకు బంధించియుంచిన చావడిలోనికిఁబోయి చేరిరి. పండితజగన్నాథుఁడు నెమ్మదిగా యోగీంద్రనాథజ్యోతిష్కునితో, "నేఁడు కుమార నరేశసింహుఁ డిచటికి రాఁగలఁడు. తరువాత నేనిరువది యిరువది యైదుగురు మనుష్యులను వెంటఁబెట్టుకొని యిచటికి కరుదెంచెదను. ఇపుడు నేను వెడలుచున్నాను. అచట నింకను గొంతకార్యము దీరవలసియున్నది. నేనీ వృత్తాంతమును మీకెఱింగించుట కిటుల వెడలి వచ్చితిని. నేను వెడలిన పిదప సామదానభేదదండోపాయంబుల నాయువతి వృత్తాంతమును దెలిసికొనుఁడు! కాని, నన్నొక సంశయము మాత్రము వేధించుచున్నది.

జ్యోతిష్కుఁడు:—అదియెట్టిది?

జగన్నా:—ఈమె మనలను గుర్తించియున్నది. నృసింహనారాయణసింహుఁడొకవేళ యిచటి కరుదెంచిన వానితో నీయుధ్యక్షుఁడు విజయేంద్రసింహుని యైయాలుఁడని వదియుంపవచ్చును.

జ్యోతిష్కుఁడు:—ఔను. చెప్పినను జెప్పగలదు. ఇపుడుపాయాంతర మేమి?

జగన్నా:—భీతిలేదు! నాయొద్ద నొకవిధమగు మసాలా గలదు. (కక్షపాలనుండి యొకడబ్బాను వెడలించి జ్యోతిష్కున కొసంగి) దీనిని మీయొద్ద నుంచుకొనుఁడు. మఱియు మీకగత్యమని తోచినపుడు నీనిలోనుండి కొంతమందును దీసి యామె నాలుకకు బలాత్కారముగఁ బూయుఁడు. వెంటనే నాలుక మొద్దుబాఱి స్పష్టరూపమున నేమియుఁ బలుకఁ జాలకుండును. అపుడు నీ

యిష్టప్రకార మాభూపాలునకు బోధింపవచ్చును.

ఇవ్విధంబున బలికి పండితజగన్నాథుం డచటనుండి వెడలెను. తదనంతరము జ్యోతిషుం డాయువతిని సమీపించి యామె వృత్తాంత మును దెలిసికొనుటకుం బెక్కువిధంబుల ప్రయత్నించి చూచెనుగాని లాభమిసుమంతయుం గలుగదాయెను. వాని, కాప్రయత్నమందు గొంతకాలము వ్యర్థమయ్యెను. తుదకాయువతి యోగీంద్రనాథునితో "జోస్యులుగారు! నేను మిమ్ము బాగుగ నెఱింగియున్నాను. నేను వ సంతసేనను జంపితినని తలంపకుఁడు, ఆమెను గాయపఱచినవారు వేఱుకలరు. ఏమైననేమి? ఇపుడు వసంతసేనయు మీయాధీనమునుండి తప్పియున్నది.

జ్యోతిష్కుఁడు:—వసంతసేన మాచేతినుండి యెచటికిదాఁటి పోగలదు!

యువతి:—ఆమె యెచటికిం బోఁగలదో యచటికే యేగియున్నది.

మీరామెను దాఁచియుంచిన తావునకుఁబోయి చూచిన సర్వ మును దేటపడఁగలదు.

ఆయువతి పలుకుల నాలించి జ్యోతిష్కుఁడు మిక్కిలి కలఁత నొందుచు వసంతసేనను బంధించియుంచిన తావునకుఁ బోయి చూచె ను. ఆయువతి పలుకులు నిక్కవములాయెను. వసంతసేన యందుఁ జూపట్టదాయెను. జ్యోతిష్కుఁడు చేతియందొక లాంతరును దీసికొని యొకగంటకాలము దనుక నలువైపుల దిరిగి వెదకెను. కాని ఫలితము గలుగదాయెను. తుదకతఁడు నిరుపాయుఁడై మరల నాయువతిని సమీ పించి, "నీపలుకులు తథ్యములు. కాని యిపుడు నీప్రాణములను గొన కయే మిన్నకుండువాఁడను గాను. నిజవృత్తాంతములను దెలిపిన తప్పక నిన్ను విడుతు" ననెను.

యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు వేయువిధంబులఁ బ్రయత్నించి చె క్కుచెమర్చెను. కాని యాయువతి యిసుమంతయుఁ దెలుపదయ్యెను.

ఆసమయముననే లలితాచంద్రికళ లాతఖానాలోని కరుదెంచి యా యువతి యార్తనాదమును వినియుండిరి. ఆవృత్తాంత మీభాగమందలి మైదవ ప్రకరణమున వర్ణించియుంటిమి.

యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు కుమారిచంద్రికళను గుర్తించె ను. మఱియు నతఁడు జంద్రికళ నామముతోపాటు లలితపేరును బలికి యుండెను. జ్యోతిష్కుఁడు లలిత నెప్పటినుండి యెటులెఱుంగునో మ నకింకను దెలియదు. జ్యోతిష్కుఁ డిచట నధ్యక్షుని రూపముననున్న సమాచార మెఱుంగకుండుటచేఁ దమ నామము లెటు లాయధ్య క్షునకు దెల్లమయ్యెనని లలితాచంద్రికళ లిరువురు నాశ్చర్యచకితులైరి.

యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు లలితాచంద్రికళల నిరువురను దన సమీపమునకు బిలచి వారితోఁ గొంతసంభాషించుటకుఁ దలంచు చుండెను గాని, తరుణము చేజిక్కదయ్యెను. ఆసమయముననే ఘంట మ్రోగుచున్న శబ్దము వానికి వినిపించెను. దానివలన సృష్టినారాయ ణసింహునకు లలితాచంద్రికళ లీతఖానాలోని కేతెంచిన సమాచార ము తెలిసియుండుననియుఁ దత్కారణంబున భూపాలుఁ డిట కరుదెంచు చుండెననియు యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు సూక్ష్మముగ దెలిసికొన గలిగెను. ఇఁక తామసించుట యుచితముకాదనితలంచి, యాజ్యోతిష్కుఁ డు లలితాచంద్రికళలవైపునకుఁ గని, "ఆశ్చర్యము. ఒకయరగంటకాల ము చేజిక్కిన మిమ్మిరువురను నీతఖానాలోనుండి వెడలించుకొని పోయి యుందును. మీకారణముననే యింతటి మహాసంక్షోభముబుట్టియున్న" దని పలికెను. మఱియుఁ దోడ్తోడ స్తంభమునకు బంధించియున్న యువతి సమీపమునకేగి యాయువతి నాలుకపైబలాత్కారపూర్వకముగ నా మందునలఁది యెప్పటియటుల తనగద్దియపైఁ గూర్చుండెను. అంత సృష్టినారాయణసింహనరపాలుఁ డిరువురు దివిటీవాండ్రతోడను గొంద ఱు హంతకులతోడను నచటికివచ్చిచేరెను. మఱియు జ్యోతిష్కునివైపు

నతఁ బరికించి, "అధ్యక్షా! లలితాచంద్రికలు సీతఖ్ఖానాలోని కేతెంచి యున్నారు. నీవు వారిని జూచియుంటివా? యని ప్రశ్నించెను.

అధ్యక్షుఁడు:— (లేచినిలచి) మహారాజా! నేనంతదనుక వారిని గాంచి యుండలేను.

మహారాజు:— అటులయిన వారలెచటఁ గలరో వెదకి తీసికొనిరమ్ము. ఈయువతి యెవరు?

అధ్యక్షుఁడు:— భూపాలాగ్రణీ! ఈమె యెవరో నాఁటినుండి యురుదెంచెనో తెలియదు. నేనీమె సీతఖానాయందే కాంచి బంధించి యుంచితిని. ఎన్నివిధంబుల బ్రశ్నించి చూచిన నీమె తన వృత్తాంతమును దెలుపకున్నది.

మహారాజు:— మంచిది! లలితాచంద్రికలతోపాటు యీమెయు మహాశక్తికి బలి యొసంగఁబడును. కారణం బేమన, సీతఖ్ఖానాలోనికి బోయివచ్చుట కేర్పడియున్నవారు దక్క నితరు లెవరేనియు దీని గాంచినయెడల తక్షణమే వారి శిరములను ఖండింపవలెనని సీతఖ్ఖానా నియమములయందు వ్రాయఁబడియున్నది.

ఎల్లరు లలితాచంద్రికలను వెదకసాగిరి. యోగీంద్రనాథజ్యోతిష్కుఁడు "యిట్టి కుటిలసమయంబున నబలసుకుమారి సుమారిచంద్రికల ప్రాణసంరక్షణార్థమై కుమారకేసరిసింహుని నెయ్యారుల సహితమిచటికి జేర్పు" మని దీనదయాపరుండగు సర్వాండకోశాత్ముని తన మనంబున బెక్కుభంగుల వినుతింపసాగెను.

లలితాచంద్రికలు లిఖపురా సమీపమునందే కలరు. ఆఘాతకులు వారిరువురను బట్టుకొని మూటలుగగట్టి యచటఁ బడవైచిరి. తదనంతర మాభూపాలుఁడు స్తంభమునకు బంధింపఁబడియుండిన యువతిని సమీపించి, "నీపేరేమి? నీవెవరు" వని ప్రశ్నించెను. ఆమె నాలుకపై జ్యోతిష్కుఁడెట్టిదో యంత్రఁబడియుండుటచే నాలుక మోపికబోలె

యాభూపాలుని పరిస్థితియు బహువ్యాకులముగ జాలదయ్యెను. భూపాలుఁ డామె మాధ్యమునకుఁ గుపితుఁడై "స్తంభమునుండి విప్పి యీదురాత్మురాలినికూడ బంధింపు"ఁ డని యమఘాతకుల కాజ్ఞాపించెను. వారలామెను వెంటనే విప్పి బంధించిరి. తుదకా ముగ్గురు స్త్రీలోక ద్వారమార్గమున గాలురాళ్లతో నిర్మింపఁబడిన మానవమూదలి మహాశక్తి సమీపమునకుఁ గొనిపోఁబడిరి. ఆమహాశక్తివృత్తాంతమంతయు నీభాగమందలి నాల్గవప్రకరణమందు మేము వర్ణించియే యుంటిమి. ఆసమయముననే కుమారసింహుఁడు న్యాయాధిపతు రజతేంద్ర జితసింహులతో నచటికి వచ్చిచేరెను. మఱియు నొకయువతి (నాలుక పైమందు లేపనము జేయఁబడిన) దారుణముగ వధింపఁబడుటను గనులారఁగాంచియుండెను. తదనంతరము కుమారిచంద్రకళవంతు వచ్చినతోడనే కుమారకుఁ డాజి రజతేంద్రసింహులు సహించుకొనలేక సైనికుల నుద్దేశించి యాహంతకులఁ బట్టుకొనుటకు తలంచుచుండిరి. అంతె వెనుకనుండి కొందఱు మనుజులాకస్మికముగ నుఱికివచ్చి వారిని బంధింపఁజేసిరి.

పదునొకండవ ప్రకరణము.

ఇప్పుడు మాతభాశృంఖలములను ఖండించి మఱియొక వైపునకు మరలుచున్నాము. మఱియు మాపాఠకమహాశయులను పవిత్రస్థానమగు కాశీనగరమునకు వెంటఁగొని పోవుచున్నారము. మనోహర సాయంకాలసమయమునందు కలుషహారిణి గంగాభవానీతీరమున గూర్చుండియుండిన నవయువకునకు ఘనోగ్రసుందరా ! పైపునకు మీదృష్టిను బరివర్తింపఁ జేయుటకు ప్రబోధించుచున్నారము.

సూర్యభగవానుఁ డస్తాచలము సూచునకు పాగిపోయెను. ఆది

ఊ

నము కృష్ణపక్షములోనిది. క్రమముగ నలుదెసల ఘోరాంధకారము వ్యాపించుచుండెను. గంగాభవాని ప్రశాంతభావముతో నెమ్మది నెమ్మదిగాఁ బ్రవహించుచుండెను. నభోమండలమునఁ జిన్నచిన్న మేఘశకలములు తూర్పునుండి వెడలి పశ్చిమదిశయందుఁ గూడుకొనుచుండెను. గంగాతీరమునఁ బదునైదేండ్ల ప్రాయముగల నవయౌవనవతియగు సుందరాంగి చెక్కిటఁ జేయిచేర్చి యాప్రవాహజలము వైపునకుఁ బరికించుచు నేమియో యోచించుచు గూర్చుండి యుండెను. ఆమెను సర్వాంగసుందరి యనుట కెట్టిసందియమును లేదు. ఆమె దేహము చామనచాయగలది. అయినను, నామె సౌందర్యగరిమయందుఁగాని, నాగరికతయందుఁగాని, యెట్టిలోపములను మనము కనుగొనఁ జాలము. మాటిమాటికి నామె శిరమునెత్తి నలుదెసలఁ బరికించుచు మరలఁ జెక్కిటను జేయిఁజేర్చి యోజనానిమగ్నమానసయగుచుండెను.

ఆమెకుఁ గొంచె మెదుట గంగానది యందొక నౌక నిలచియుండెను. దానిపై నౌకాసంచారులగు మనుష్యులును గొంతప్రయాణపు సామగ్రియును మూఁడునాలు గాయుధములును గలవు.

కొంతసేపటికిఁ జీకటి దట్టముగ నావరించుటచే నాయువతి యచటినుండి లేచి నడచెను. తోడనే యిరువురు మనుష్యులు కరావలంబన మొసంగి యామె నాయోడపై నెక్కించిరి. ఆమె యానౌక మిద్దెపైఁ గూర్చుండి యెవరికొరకో ప్రతీక్షించుచుండినటులఁ జూపట్టుచుండెను. కొంతసేపటికి, నాసమయముననే చేతియందొక మూటను ప్రేలాడవైచుకొని యొక పురుషుఁ డచటికివచ్చి చేరెను. ఇరువురు మనుష్యులా యోడపైనుండి కరమొసఁగిరి. వారిలో నొకఁడు వానిచేతియందలి మూటను దీసికొని మిద్దెపైఁ జేర్చెను. రెండవవాఁడా యాగంతుకునకుఁ గరావలంబన మొసంగి దానిపైకి నెక్కించెను. అతఁడా మిద్దెపైకేగి యాయువతి చెంగట నిలచి, "యిపుడేమి యాజ్ఞ" యని

సంజ్ఞాపూర్వకముగ నామెను బ్రశ్నించెను. దానిం బ్రతి
నాయువతి యానౌకను తరంగిణీపారమునకుం గొ
పెను. ఆపురుషుండు నావికులం బిలిచి
గొనిపోవుండని యాజ్ఞాపించెను. అటుపిమ్మ
వుర సంజ్ఞాపూర్వకముగం గొంత స
చెమైన మన మెఱుంగంజాలము.
నని మాత్రము మనకు బోధపడు
కంజాలదు. చెవులతో నేమియు

తదనంతర మానౌకతీరమునుండి బ
యోందొడంగెను. నలుగురు నావికులు గడబి
పింప సాగిరి. ఆయువతి మిద్దెపయినుండి దిగి యానౌక
ను. ఆపురుషుండును దాను గొనితెచ్చిన మూటం గైకొని యా
వెంట నేగెను. ఆనౌకయందు రెండు గదులు కలవు. ఒకదా
తెల్లని పక్కపఱవబడి యుండెను. రెండవ గదియం దొక మ్రాతయుసు
బ్రయాణపు సామానులును గలవు. ఆయువతి సైగచే నాపురుషున
కేమియో తెలిపి పక్కపయిం గూర్చుండెను. ఆపురుషుండు వెంటనే
పలకయు బలపమును నామె యెదుట నునిచి తానుం గూర్చుండెను.
వారిరువురా పలకపయి బలపముతో లిఖించుచు సంభాషింపసాగిరి. వా
రి సంభాషణమందలి విషయము లీక్రిందను లిఖించుచున్నాము. ఆసం
భాషణమంతయు లిఖితపూర్వకముగ జరిగియుండెనని మా పాఠకమహాశ
యులు జ్ఞప్తియందిడెదరుగాక!

మొదట నాయువతి యాపురుషుండు గొనితెచ్చిన మూటనువిప్పి
దానియందేమి కలదో యని పరీక్షింపసాగెను. దానిలోనుండి యొక యి
త్తడి కలమదానును వెడలించి దానిని దెఱచెను. పిమ్మట దానియం
దలి కొన్ని జాబులను వెడలించి వానిని బరికించి మరల దానియందుంచి

…డు మూఁడు చేరుమాళ్లను గొన్ని పురాతన నాణ్యములను
…పెద్ద రేకుడబ్బాను దెఱచెను. దానియం దేదియో
…టి కలదు. అదియొక వస్త్రముతోఁ జుట్టబడి
…యా వస్త్రమును దొలఁగించి యాపదార్థమును

…పదార్థమో మన మెఱుంగఁజాలము.
…మా మొ యవస్థ వర్ణనాతీతమయ్యెను.
…తిగాత్రమై కొంచెము వెనుకకుఁ దొలఁ
…ఁతయు శ్వాసబంకువు వలన దోఁగినదయ్యెను.
…ము మ్లానమయ్యెను. నేత్రములు మూఁతలువడెను. ఆ
…వాఁడు సత్వరముగ నావస్త్రముతో నాపదార్థమును గప్పివైచి యాడబ్బను మాఁతవైచి దానినాయువతి సమ్ముఖమునుండి తొలఁగించెను. ఆసమయముననే యానౌకపైనుండి, "జైమినీప్రసాదమహాశయా!" యనుకేక యొకటి వెడలివచ్చెను.

ఆమాటను గొనితెచ్చిన పురుషుని నామము జైమినీప్రసాదు. అతఁడంత పొట్టియుఁ బొడగరియుఁగాక సామాన్యమగు కాయముగలవాఁడు. దేహచ్ఛాయ గౌరవర్ణము గలది. పైదంతములు కొంచెము మీఁదికి బొడుచుకొని యుబికియుండెను. ఆకేక నాలించినతోడనే యాతఁడు వెలుపల కరుదెంచెను. నావికులు గడబిడ వైచుట మానిరి. ముగ్గురు సిపాయిలు సర్వవిధంబుల సంసిద్ధులయి ద్వారము కడ నిలచియుండుట నతఁడు కనుఁగొనెను.

జైమినీ:—(ఒక సిపాయితో) సమాచారమేమి?

సిపాయి:—(తీరము వైపునకుఁ జేతితోఁ జూపుచు) తీరమునఁ బెక్కులు జనులు నిలచియుండినటుల దోఁచుచున్నది. మఱియు మన మేగుచుండిన దెసకే వారును బోవుచుండినటుల మేఘమాలికలనుండి

వెలువడుచుండిన హిమకరుని కాంతియం దప్పుడప్పుడు బొడ కట్టుచున్నారు.

జైమిని:—(నిదానించి చూచి) ఔను! నిక్కువము.

సిపాయి:—వారు మన శత్రువులేమో యెవరెఱుంగుదురు?

జైమిని:—కావచ్చును! నౌకను దీరమునకుఁ గొనిపోవలదనియుఁ బ్రవాహము వైపునకు విడచిపెట్టుమనియును మన నావికుల కాజ్ఞాపింపుఁడని పలికి యతండు మరల నాగదిలోని కేగెను.

అప్పటి కాయువతియుఁ గొంతస్వస్థతనొంది యారేవుడబ్బా వైపునకు గాఢదృష్టిఁ బరికించుచుండెను. అంత జైమినీప్రసాదా గదియందు బ్రవేశించుటఁగని యామెతో, "సమాచారమేమి" యని సంజ్ఞాపూర్వకముగఁ బ్రశ్నించెను.

అతఁ డామె ప్రశ్నకుఁ బ్రత్యుత్తరము నొక పలకపై "దీరమున నెక్కుడు జనులు చూపట్టుచున్నారు. వారు మన పగతులని శంక వొడముచున్న" దని బలపముతో వ్రాసి యామెకుఁ జూపించెను.

యువతి:—అటులయిన మన నౌకను బ్రవాహము వైపునకు విడువుము. ఎవ్వరేనియు జలమందు నీదులాడుచు మన నౌకను జేరవలంచుచుండిన వారిని తుపాకులతోఁ బేల్చివైచుటకు మన సిపాయిల కాజ్ఞాపింపుము.

"మంచి"దని పలికి జైమినీప్రసాదా గదినుండి వెడలి సిపాయిల కామె యాజ్ఞను దెలిపి మరల నాగదిలోని కేగెను. తదనంతర మా యువతి తన చెఱఁగునకు బంధించియుండిన తాళపుఁజెవినివిప్పి దానిని జైమినీప్రసాదున కొసంగి, "యారేవుడబ్బాను నామంచముతోడను బంధించిర" మ్మని సంజ్ఞ చేసెను.

పర్యంకము బలిచబడి యుండిన రెండవ గది యందుఁ గొన్ని సామానులును రెండుమూఁడు పెట్టెలును గలవు. జైమినీప్రసాదా గదిలో

నికి వెడలి యాతాళపుఁజెవితో నొకమందసమును దెఱచి దానియందా రేకుడబ్బానునిచి యెప్పటియటులఁదాళమునుబంధించివైచెను. మఱియు నాయువతి సమీపమున కేతెంచి తాళపుఁజెవి మరల నామె కొసంగెను. ఆసమయముననే వెలుపలనుండి తుపాకుధ్వని యొకటి వినిపించెను.

వెంటనే జైమినీపర్సాదు వెలుపల కేగి, "ఆధ్వనియేమి?" యని తన సిపాయిలనుఁ బ్రశ్నించెను.

ఒకసిపాయి:—చూడుఁడు. కొందఱు మనుష్యులు జలమందు నీదులాడుచు నిట కరుదెంచుచున్నారు.

రెం॥ సిపాయి:— కాని, వారిప్పుడు తుపాకుధ్వని నాలించి మగిడిపోవుచున్నారు.

జైమినీపర్సాదు మరల నాగదిలోని కేగెను. మఱియు నాసమాచారమంతయుఁ బలకపై లిఖించి యాయువతికి బోధించెను. ఆమెయు వెలుపల కరుదెంచి తీరమువైపునకుఁ జూడఁదొడంగెను. ఒకగంటల మవ్విధంబుననే కడచెను. ఇపుడు తీరమందుఁగల మనుష్యులుని జలమందు నీదులాడుచుండిన వారుగాని యెచట కేగియుండిరో కానబట్టుటలేదు. జైమినీపర్సాదుఁడు "లోనకరు"మ్మనిసంజ్ఞచేసి యామె మరల గదిలోని కేగెను. ఆమె వెనుక జైమినీపర్సాదును నాగదిలోనికిఁ బోయెను. పిదప నాయువతి జైమినీపర్సాదు గొనితెచ్చిన మూటయందేమున్నదో యని జూడసాగెను. దానియందు రెండుమూఁడమూల్యములగు పురుషవస్తువులు దక్క మఱియేమియు లేవు. ఆమూటను బంధించి యొకవైపున నుంచిన పిదప వారిరువురు నిటుల సంభాషింపఁ దొడంగిరి.

యువతి:—కలమదానునందుఁగల యుత్తరములు నీ కెటుల లభించినవి?

జైమినీ:—ఈకలమదానునందే కలవు.

యువతి:—దీని నెచటినుండి గొనితెచ్చితివి?

జైమినీ:—ఇది వాని పర్యంకముక్రింద బడియున్నది. ఇంట నెవరు
ను లేరు. నిశ్శబ్దముగ నున్నది. నేను తొట్రుపాటుతోఁ జేచి
క్కిన వానిని గొనితెచ్చితిని.

యువతి:—మంచిది! కానిమ్ము! మన కాగితపుడబ్బాతో మాత్రమే పని
గలదు. కలమదానుకూడ దొరికినది కావున నాయుత్తరము
లును మన కార్యమును గొంతసహాయకారిగ నుండగలవు.

తదుపరి వారిరువురుః గొంతసేపటివఱకు సంభాషించుచుండిరి. కాని, వాని నిట వివరించుట కేమియు నగత్యము గలుగదు. అప్పటి కొక జాముర్రాత్రి కడచియుండెను. అంత నాయువతిలేచి వెలుఁగుచున్న దివ్వెను జల్లార్చి తన పర్యంకముపైఁ బరుండెను. జైమినీప్రసాదు నొకవైపున జెక్కలపైఁ బరుండెను. ఆరేయి యంతయు నా నౌక నిశ్చింతతోఁ బ్రయాణమును సాగించెను. తదుపరి లిఖించుటకుఁ దగిన విశేషవృత్తాంతము లేమియుఁ దొడరియుండలేదు.

కొంతరేయి యుండగనే యాయువతి తన పర్యంకమునుండి లేచి గవాక్షములోనుండి వెలుపలకుఁ దొంగిచూచెను. ఆసమయమందున నాకసము మిగుల నిర్మలముగనుండెను. అమృతాంశునితోపాటు మిణుకుమిణుకుమనుచు గొన్ని తారకలుమాత్రముప్రకాశించుచుండెను ఆచంద్రికల ప్రకాశము గవాక్షముల మార్గమున నానౌకలోనికిఁ బ్రవేశించుచుండెను. అందు ముఖ్యముగ నావెన్నెల యాయువతి పరుండియుండిన పర్యంకముపై బాగుగఁ బడుచుండెను. ఆయువతి నెమ్మదిగా బర్యంకము డిగ్గి మంచమును చెంది జైమినీప్రసాదు దానియందుంచిన కాగితపుడబ్బాను వెదలించి మంచముపైఁ బెట్టెను. మఱియు నామంజూషమును బాధించి మఱియొక పెట్టెను దెఱచెను. దానినుండి యొకమైనపువత్తిని వెడలించి మరల నాపర్యంకముపైఁ గూర్చుండెను. పిదప నాకాగితపుడబ్బా మూఁతను బాగుగ బిగించి గాలిసోకిన జొరుటకు

శక్యముగానియటుల మూఁతచుట్టు మైనము నతికించెను. అటు పిమ్మట గవాక్షమునందుఁ గూర్చుండి తీరమువైపునకుఁ జరికించఁ దొడంగెను. ఇంతవరకు నావికులు నెమ్మదినెమ్మదిగా గడలవైపున యానౌకను నడపుచుండిరి. వారికిఁ గొంతవడలనట గలిగిన పిదప మఱి యిరువురను లేపి వారికి తమ పనినిచ్చి వారు విశ్రాంతి గైకొనుచుండిరి.

ప్రాతఃకాలమగుసరి కానౌక నదీతీరమునందుఁగల యొకజానపదమునకుఁబోయిచేరెను. మఱియు నానదీతీరముననే యొక పెద్దశివాలయముకలదు. ఆనదిలోనికి దిగి స్నానమాచరించుట కాతీరమందు సోపానములు నిర్మింపఁబడి యుండెను. ఆయువతి యాదేవళమును బాగుగ నిదానించి చూచి యానౌక దానికిఁ దిన్నగాఁ జేరిన పిదపఁ దాను మందసమునుండి వెడలించిన (అమృత పదార్థములగల) లేకుడబ్బా నల్లనల్లన నప్రవాహమందు జారవిడచెను. తదుపరి యామె యచటినుండి లేచి తన పర్యంకముపైఁ బరుండెను. ఈసమాచార మితరులెవరు నెఱుంగరు. కొంతసేపటికి కానౌక శివాలయమును వెనుకవైచి చాలదవ్వునకు వెడలిపోయెను.

క్రమముగఁ దెల్లవారి ప్రాగ్దిశయందు సహస్రకరుని యరుణరోచులు వ్యాపించుచుండెను. అప్పటి కానౌక నదీతీరమందలి యొక యడవిసమీపమునఁ బోయిచేరెను. ఆయువతి వెలుపలకు వెడలివచ్చి యానౌకను నదీతీరముననే నడపుట కానావికుల కాజ్ఞాపించెను. ఆతీరము కాశీనగరమునుండిన (ఏతీరమునుండి యోడను విప్పి వారు ప్రయాణమును సాగించిరో యాతీరము) వైపునకే కలదు.

ఓడ యానదీతీరము వెంటనే పోవఁదొడంగెను. ఆయువతి యాతీరమందలి వృక్షములను బాగుగ నిదానించి చూడసాగెను. ఆసాంద్రారణ్యము మిగుల మనోజ్ఞమైనది. ప్రాతఃకాలీన సుఖదసమయ

మందు వన్యమృగంబుల భీకరారవంబులవలన నాకాంతారముకోలాహ
ల సంజనితమై యుండెను. ఆవనమందలి పుష్పసౌరభము శీతల సమీ
రముతోఁగూడి నలువైపులకు వ్యాపించుచుండెను. ఆయువతి యొక గ
వాక్షమందుఁ గూర్చుండి యౌవనశోభను బరికించుచుండెను. అంత నా
కస్మికముగ నామె దృష్టి యేపదార్థముపైననో పడుటచే దటాలున
నచటినుండి లేచి వెలుపల కరుదెంచి నౌకను దీరమునకుఁ జేర్చుఁడని
సంజ్ఞాపూర్వకముగ నావికుల కాజ్ఞాపించెను.

ఓడ తీరమునకుఁ జేరినపిదప నామూఁగవనిక తన సిపాయిల కే
దియో సంజ్ఞచేసి జైమినీప్రసాదును వెంటఁగొని తీరమునకు దిగెను.

ఒకగంటకాల మామె యాయడవియందుఁ గడపి స్నానసం
ధ్యాది నిత్యకృత్యములను దీర్చుకొని మరల నాయోడపై నెక్కి కొంత
భుజించెను. తదనంతర మామె పురుషరూపమును దాల్చుకొనెను. ఎ
ర్రనిపాయ జామాయు మోకాళ్లక్రిందివఱకు వ్రేలుచుండిన చొక్కా
యియుఁ దొడిగెను. కటిప్రదేశమున నొక నడికట్టును బిగించి పెద్ద
తలపాగ శిరమునఁజుట్టి కేడెము తలవారియుఁగాక మందుపట్టించిన చే
తుపాకి నొకదానిని నడికట్టునందు బదిలపఱచి కొంత మందుగుండు
సామానుతో నాయోడనుండి తీరమునకు దిగుటకు సిద్ధపడెను.

జైమినీప్రసా దామె సన్నాహములను గాంచి దారికడ్డుగ నిలచి
"నీవెచటికి బ్రయాణమగుచుంటి" వని సంజ్ఞపూర్వముగ నామెను బ్ర
శ్నించెను. దానికిఁ బ్రత్యుత్తరముగ నామె పలకయు బలపమును గో
రెను. దానిపై లిఖించుచు నిరువురు సంభాషింపఁ దొడంగిరి.

యువతి:—నీవీ యోడపై నీస్వస్థానమునకు వెడలిపొమ్ము. నేను శీఘ్ర
ముగ నరుదెంచి నిన్ను గలసికొందును.

జైమినీ:—(మిక్కిలి సంభ్రమాకులచిత్తుఁడై) సుందరీమణీ! నిన్నొక
క్షణకాలమైనను విడువఁజాలను. నిన్ను బడయుటకై నేనెట్టి

భయంకర కష్టపరంపరలకుఁ బాల్పడితినో నీవు బాగుగ నెఱుంగుదువు. కేవలము ప్రేమబద్ధుండనై—గాఢమోహపరవశుండనై—నీయాజ్ఞను దాఁటఁజాలక నీచాతినీచకృత్యముల గావించుట యాపదను శంకింపనైతి.

యువతి:—నిక్కమవును. కాని, యీమూఁగదానితో నీజీవితము సుఖసంతోషపూర్వకముగ గడవఁజాలదు. నీయపూర్వ ప్రేమకుఁ బ్రతిఫలముగ నిన్నొక జమీందారునిగ నొనరించెదను. నీమది మెచ్చిన యువతీమణిని పెండ్లియాడి యామెనుగూడి సుఖోపభోగముల ననుభవింపుము.

జైమిని:— ఆశ్చర్యము! నేఁడిట్టి విధంబున నీతెఁగఱపుదువని యెన్నఁడు తలంపనైతిని. ఎంత విపరీతము! ఎంత దారుణము! నా నిస్స్వార్థప్రేమను గాంచియైనను దలంపకుంటివి. నాకు ధనధాన్యముల కెట్టి యభావమును లేదు. నేను కేవలము నీప్రేమపీయూషమును వాంఛించుచుంటిని. నీవు మూఁగదానవను చింత నాకిసుమంతయు లేదు. భవదీయసుచారుతర మోహనాకారము మదీయహృదయఫలకమున నాఁటియున్నది. నన్ను జేపట్టనిచో, భవదీయ చరణారవిందముల నాయసువులను బాసెదను. "రమాసుందరి" జైమినికిఁ గృతఘ్నతాప్రేమ గలదని ప్రజల నోట వినఁజాలను. వినలే నోపను.

రమాసుందరి:—(మూఁగదానివలె) నేనింకను నాకార్యముల నందుఁ గృతకృత్యురాలను గాలేదు. మానవుఁ డెప్పుడు నిశ్చింతుఁడగునో యప్పుడు వానికి వింతవినోద విహారాది సంతోషప్రసంగములయందు మనస్సు లగ్నమగును. నీవు మిగుల యోగ్యుఁడవు. నీప్రేమ యపూర్వమైనది. నిష్కళంకమైనది. అందిసుమంతయు సందియము లేదు.

జైమినీ:—కాంతారత్నమా! నీకార్యము నుండి నిశ్చింతురాలవగు దనుక నన్ను నీవెంట నుండనిమ్ము. నేను నీకార్యము లన్నిటి యందు దేహమనోధనంబుల దోడ్పడుచుందును.

రమాసుందరి:—సరియే! అటులనే కానిమ్ము. నౌకను దీసికొనిపొమ్మని నావికుల కాజ్ఞాపింపుము. మరియు దాని యందలి సామానులను భద్రముగ గాపాడవలెనని నా యాజ్ఞగ సిపాయుల కాజ్ఞాపింపుము. నిర్ణీత దినమున నీవు గొనితెచ్చిన రేకుడబ్బాయు నందుంగలదు.

ఇట్లు పలుకుల నాలించినంతనే జైమినీప్రసాదుఁడు సంతోషపారవశ్యుఁడగుచు వెంటనే బోయి నావికులకును సిపాయిలకును దగువిధంబున బోధించి, దేహమందు దుఃఖముల ఘటించుకొని యారమాసుందరి వెంట యోడనుండి క్రిందికి దిగెను. పిదప వారి యాజ్ఞప్రకారమా నావికులు యోడను మరలించి కాశ్మీరమునకు జలమార్గము ననుసరించి మగుడి పోవుచుండిరి.

జైమినీప్రసాదుని వెంటగొని రమాసుందరి యా యరణ్యమందుఁ బ్రవేశించెను. కొంత దవ్వేగిన పిదప వారొక చతుష్పథము నొద్దకుఁ బోయి చేరిరి. ఆమె యచట నిలిచి నలుదెసల బరికింపసాగెను. అంత నామె దృష్టి ఖండింపఁబడి యున్న యొక మ్రానుపయిఁ బడెను. దాని పత్రములు పండి రాలియుండెను. రమాసుందరి యావృక్షసమీపమున కేగి చేతితో నొక గురుతును వెదకుచుండినటుల నలుదెసల దృష్టిసారించి చూడఁ దొడగెను. ఆభూమి విస్తృ పల్లములుగల ఱాతిప్రదేశము. అచటికి దాదాపు పినుపదిమైన గజముల దవ్వున నొక ఱాతిగుట్టగలదు. దానిని గాంచవలెనని ఱాళ్ళ నచటికిఁ జేర్చి యెవరో గుట్టవైచి యుంచినటులఁ దోచుచుండెను. రమాసుందరి యచటికేగి విశ్రమించుటకుఁ గూర్చుండెను. ఆ ప్ర నా

మినీప్రసా దామె మనోభావమునఁ గుర్తించి, తన నడికట్టునందలి వస్త్రమును విప్పి, యొక ఱాతిపలకను దుడిచి దానిపై నావస్త్రమును బక్కపఱచెను. రమాసుందరి యాశిలాఫలకము సమీపమునకేగి యాపక్కపైఁ గూర్చుండెను. మఱియుఁ దన సమీపమున కరుదెంచి కూర్చుండుమని జైమినీప్రసాదునకు సైఁగచేసి తెలిపెను.

ఆయిరువురింకను విశ్రాంతిఁ గొనియుండగ, మార్గాయాససంజనితములగు స్వేదబిందువులింకను పశమించియుండవు. అంత నొక సవ్వారుఁడా యిరువురు కూర్చుండియుండిన వైపున కేతెంచుచుండుట చూపట్టెను. సమీపించిన మీఁదట, నాయుధములను ధరించి పురుషుని విధంబున నశ్వము నారోహించి యతివేగ నరుదెంచుచుండినదొక స్త్రీయని వారు తెలిసికొనఁ గలిగిరి. ఆమె రమాసుందరి సమీపమున కరుదెంచి నిలచి యామె వైపునకు భేదపూర్ణ దృష్టిఁ బరికించి పకాలున నవ్వెను. రమాసుందరియు నామె నవ్వుకుఁ బ్రత్యుత్తరముగ జిఱునగవు రేఖలు కెంపెదవులపై చెంగలింపఁ గ్రీకంటిచూపుల జైమినీప్రసాదు వైపునకుఁ జూపి సంజ్ఞచేసెను. ఆస్త్రీ రమాసుందరిని తన సమీపమునకుఁ బిలచి యామె తన్ను సమీపించిన పిదప గుఱ్ఱమును డిగ్గెను. మఱియు మొలనుండి యొక చిన్న సంచిని వెడలించి విప్పి దానిలోనుండి యొక యుత్తరము నొక కెంపుటుంగరమును వెడలించి వాని నామె చేతియందుంచెను.

ఆయుంగరమును గాంచినతోడనే రమాసుందరి యధికప్రమోదభరిత మానసయయ్యెను. సంతోషాతిశయంబున నామె ముఖసరోజము ప్రఫుల్లమయ్యెను. ఆమె సన్మాన పురస్సరముగ నాయుంగరము నొదలఁదాల్చి పిదప దన వ్రేలియందు ధరించెను. రమాసుందరి యాజాబును దన నడికట్టునందుఁ బదిలపఱచుకొని, దటాలున నాయశ్వముపై నధిరోహించి చూచుచుండగనే యాయుపవిమార్గమున

నాయశ్వమును బ్రోత్సహించుచు క్షణకాలములో నదృశ్యమయ్యెను.

జైమినీప్రసాదా వింత నవలోకించుచు మ్రానుపడియట్లనిల చియుండెను. కాని, యతఁడేమియుఁ బలుకఁజాలఁడయ్యెను. రమాసుందరి తాను వెడలునపుడు కన్నెత్తియైన వాని వైపునకుఁ గాంచలేదు. హఠాత్తుగా నరుదెంచి రమాసుందరిని తన గుఱ్ఱముపైఁ బంపివైచిన యాస్త్రీ యెవ్వతెయో జైమినీప్రసాదించుకైన నెఱుంగఁడు. తదుపరి యాస్త్రీ వాని సమీపమున కరుదెంచి నవ్వుచు, వానితో:—

"ఆయువతి నాగుఱ్ఱముపై నెక్కిపోవుటను గాంచి నీవిటులేల యుదాసీనుఁడ వగుచుంటివి? నీకు నామెకునుగల సంబంధబాంధవ్యము లెట్టివి?

"ఆమెతో నాకెట్టి బాంధవ్యమునులేదు. కాని యిపుడు కలుగ నున్నది. నీవరుదెంచి దానిని జెఱపివైచితివి."

"(నవ్వుచు) నీవామెను వివాహమాడుటకుఁ బ్రయత్నించుచుంటివా?"

"ఔను. కొలఁదికాలములో మావివాహము జరుగనైయున్నది. నేనామెకై యెట్టివెతలఁ బొల్పడియుంటినో యదినీవెఱుంగవు. నాపిత్రార్జితమగు విపులసంపదను ద్యజించి నేనామెను సేవించుటకు సంసిద్ధుఁడనై యుంటిని."

"ఎవరి సేవ?"

"ఇపుడు నీగుఱ్ఱముపై నెక్కిపోయిన యారమాసుందరి సేవ."

"(ఆశ్చర్యముతో) ఆమె పేరేమి? మరల వచియింపుము!"

"రమాసుందరి."

"(నవ్వుచు) మంచిది. నీవు నాసఖిని (ఆయువతిని) యెప్పటినుండి యెఱుంగుదువు?"

"(కొంచెము చీకాకుతో) నేనామెను పసితనమునుండియు నె

ఱుంగుదును. కాని, నిన్నెన్నఁడు గాంచియుండలేదు. ఆమె నీకు సఖి యెటులగాఁగలదు?"

"నీవు నన్నెఱుంగనపుడు నాసఖినిమాత్ర మెటులెఱుంగుదువు? నీవు వట్టి కల్లరివి. అవివేకుఁడవు. బుద్ధిహీనుఁడవు."

ఆస్త్రీ పలుకులు జైమినీప్రసాదు నున్మత్తునిగఁ జేసివైచెను. మఱియు నతఁడొక్కమాఱుగఁ గ్రోధావేశుఁడై కోశమునుండి ఖడ్గమును దూసి, "పాపాత్మురాలా! ఒడలుమండునట్టి మాటలను గట్టిపెట్టుము. నానేత్రములయందు ధూళినిజిలుకరించి వంచించుటకుఁ దలంచుచుంటివి కాఁబోలు! మీఁదుమిక్కిలి నేనవివేకుఁడననియు బుద్ధిహీనుఁడననియు నీ నోటికి వచ్చినటుల వదరుచుంటివి. చూడుము! నీశిరమిపుడే త్రుళ్లి క్రిందబడఁగలదు" అనెను.

"(నవ్వుచు) సెబాసు! ఏదియెటులుండినను నీధైర్యసాహసములను మెచ్చుకొనవలసియున్నది. (జైమినీప్రసాదు ముఖమునొద్దకుఁ జేయిఁబోనిచ్చి చిటికెలను వైచుచు) వీరాగ్రేసరా! కొంచెము శాంతింపుము. కోపము నడంచుకొమ్ము."

జైమినీప్రసాదిపుడెవ్విధంబునను మిన్నకుండఁ జాలఁడయ్యెను. "కానిమ్ము! నీచేఁతలకుఁ దగిన ఫలమనుభవింపు" మని పలికి తన చేతియందలి కరవాలము నామెపైఁ బ్రహరించెను. ఆస్త్రీ యతి విదగ్ధతతో నావ్రేటును దప్పించుకొని వాని చేగుత్తిని బట్టుకొని బలపూర్వకముగ ముందునకు లాగెను. ఆ పెనఁగులాటలో వాని చేతియందలి ఖడ్గముజాఱి భూమిపైఁ బడెను. జైమినీప్రసా దామె బలసాహసములను గని యాశ్చర్యచకితుఁడగుచు నామె మోమువంక నున్మాదుని వలెఁ బరికింపసాగెను. అంత నాస్త్రీ నవ్వుచు వానితో, "శూరాగ్రేసరా! నీవింతటి బలపరాక్రమములతోడనే నాసఖిని వివాహమాడ దలంచుచుంటివి కాఁబోలు. హామ్మ! హామ్మ! నపుంసకులనుగూడ నృత్యగీ

రములను నేర్పుకొమ్ము." అనెను.

ఇవ్విధంబున బలికి యాస్త్రీ యచటనుండి బయలుదేరి యాయా డవియందుఁ బశ్చిమ దిశగాఁ బోఁదొడంగెను. జైమినీప్రసాదున కింక ను గోప ముపశమిల్లలేదు. కొంతదవ్వున బడియుండిన తన యసిదమును దీసికొని కోశమందుఁ జొనిపి పండ్లు పటపటఁ గొఱుకుచు నాస్త్రీ వెనువెంటఁ బోఁదొడంగెను. ఆస్త్రీయు జైమినీప్రసాదు తన వెంట నేతెంచి దొంగతనముగాఁ దనపైఁ గరవాలమును బ్రయోగింపఁడుగదా యనుశంక వాలుఁజూపుల వెనుకవైపునకుఁ బరిగించుచు వెడలుచుండెను.

కొంతదవ్వుఱిగిన పిదప నాస్త్రీ యొక బావియొద్దకుఁ బోయిచేరెను. ఆబావికి నలువైపుల దట్టమగు పెద్దపెద్ద మ్రానులుండుటచే నచట శీతలచ్ఛాయ మెంతయు గలదు. అచట వీతెంచుచుండిన చల్లనిగాడ్పులువలన నతఁడు సుముఖుఁడయ్యెను. వాని మానసమును గలగించుచుండిన క్రోధవిచారావమానములును బ్రతీకారదీక్షయు క్షణకాలములోనంతరించెను. మఱియు నామెపీతావినిందిత మధురగానరసము వానిపైఁ దన ప్రభావమును బొందుపఱచెను. జైమినీప్రసా దామదవతి సమీపమునకుఁ బోయి కూర్చుండి యామె వంక తదేకదృష్టినిఁ జూడఁ దొడంగెను. ఆయువతి రెండు మూఁడు గీతములను బాడి మిన్నకుండెను. మఱియు జైమినీప్రసాదువంకఁ బరికించి వానితో:—

"నీవు నన్నేల వెంబడించుచుంటివి? నీదారినిపోయి నీపనులను జక్కనొత్తుకొనుము. వ్యర్థముగ గాలమును గడపుట యవివేకము కదా! ఇక రమాసుందరి నిన్నెన్నఁడు కలిసికొనఁ జాలదు. ఆమెయందలి యభిలాషను నీమానసమునుండి తొలఁగింపుము."

"నీవిటులేల వచియించుచుంటివి? రమాసుందరి యెచటికిఁ బోఁగలదు. ఆమె నాహస్తగతమున గలదు. విధిలేక నాయొద్దకు వచ్చితీరవలెను. ఆమె తన జీవితమందు మఱువఁజాలనట్టి యొ

కి పదార్థము నాచేఁ జిక్కియున్నది."

"(నవ్వి) నీవొక పిచ్చివాఁడవనుట కెట్టి సందియమును లేదు. నీపలుకుల నాలించుటవలన నగవు వచ్చుచున్నది. నీవామె నె ఱుంగుదువు. ఆమె నీకార్యముల నెఱుంగును. పోనిమ్ము! నాకు వానితో నిమిత్తమేమికలదు!"

ఇవ్విధంబున బలికి యాస్త్రీ బావిలోనికి వంగి, "కూపదేవీ! నా కు దప్పికయగుచున్నది! కొంచెము జలమును గొలింపుము" అని పలి కెను.

ఆమె పలుకుల నాలించి జైమినీప్రసాదు తనలో, "నీమత్తకా శిని యద్భుత చారిత్రగ దోఁచుచున్నది. తనకు జలమొసంగవలెనని యీబావిపై నధికారము జేయుచున్నది. మఱియు నన్నొక పిచ్చివా నినిగఁదలంచుచున్నది. కాని యీమెయే యున్మాదినియని పలుకవచ్చు ను. బాగు! నూయి యీమెకు జలమెటుల దొసగింపఁగలదు? ఏది యె టులుండినను నీమె మిక్కిలి సౌందర్యశాలిని. ఈయలివేణి కంఠము మి గుల మాధుర్యమైనది"యని యనుకొనుచు నాతఁడొక యద్భుత పదా ర్థమునుగాంచి చకితుఁడయ్యెను. మఱియుఁ దటాలున యచటినుండి లేచి మేనువడవడవడంక భయవిస్మయకాశ్చేక్షణంబుల నాబావి వైపునకుఁ జూడఁదొడంగెను.


ఆబావినుండి యొక హస్తము పైకి వెడలివచ్చెను. ఆకరమందు శీతలోదకముతో నిండియుండిన యొక రజితపాత్ర గలదు. దానిని గాంచియే జైమినీప్రసాదు భీతచేతస్కుఁడయ్యెను.

ఆహస్తము నూతినుండి పైకి వెడలినతోడనే యాస్త్రీ యాపా త్రనందుకొని జలమును గ్రోలి మరల దాని నాహస్తమునందుంచెను. పిదప నాచేయి నూతిలోనికి వెడలిపోయెను. ఆసరసిజానన మరలఁ బా డుదొడంగెను. ఆయద్భుత చర్యను గాంచి జైమినీప్రసాదు తనలో,

"కాదు. కాదు. ఈసుందరి యున్మాదినికాదు. నేన యున్మత్తుఁడను. కారణంబేమన, నేనింతదనుక నీమె యెవరో తెలిసికొనఁ జాలనైతిని. ఈమె తప్పక యొకానొక నాగకన్యకయో యప్సరాంగనయో, కావలయును. లేక యీమె గంధర్వయువతియైనను గావలయును. కావుననే, యీమె యంత బలదార్ఢ్యములను గలిగియున్నది. నాచేగుత్తి పట్టుకొని లాగినంత మాత్రముననే చేతినుండి ఖడ్గము జారి క్రిందబడినది. కాని, రమాసుందరికి నీమెతో నెట్టి పరిచయము గలదో తెలియకున్న" దని తలపోయ సాగెను.

ఆమచ్చెకంటి పాడుచుఁ బాడుచు నాకస్మికముగ లేచినిలచెను. మఱియుఁ బెద్దపెట్టున యఱచి యాబావియందు దుమికెను.

పండ్రెండవ ప్రకరణము.



ఆకూపమందు దుమికిన సుందరాంగి యద్భుతలీలలు జైమినీప్రసాదు నున్మత్తునిగఁ జేసివైచెను. సంక్షుభితమనస్కుఁడై యతఁడు నలుదెసల బరికింపసాగెను. భయాతిరేకంబున వానికొక యద్భుతస్థితి యొదవియుండెను. అతఁడచట నిలువఁజాలక త్వరితగమనంబున గంగానది వైపునకుఁ బోఁదొడంగెను. సాధ్యమగురీతి నానదీతీరమునకు బోయి తనయోడను గలుసుకొనుట కాతఁడు తలంచెను. కాని యట్టులుఁ గాఁజాలదయ్యెను. ఆయడవియందుఁ బెక్కు కాలిబాటలు కలవు. అతఁడా తొట్రుపాటునందు దారితప్పి మఱియొక మార్గము ననుసరించి పోఁదొడంగెను.

జైమినీప్రసాదు దాదాపొక మైలుదూరము వెడలియుండెను. అంత నతఁడధిక పిపాసాపీడితుఁడై జలాశయము కొఱకు వెదకసాగెను.

కాని వానికచట బావిగాని, సరోవరముగాని, నదిగాని, చూపట్టదయ్యెను. అతఁడా యడవియందుఁ గ్రుమ్మరుచుఁ గొంతదూరమున నొక పర్ణకుటీరమును గాంచెను. అది యొకానొక సాధుపుంగవుని కుటీరమై యుండునని తలంచి యతఁడధిక సంతసముతో నావైపునకు బయలుదేఱెను. కాని, సమీపమున కేగిన పిదప మోసపోయితినని యాతఁడు తెలిసికొనెను. అచటఁ గొన్ని వృక్షములు గలవు. వాని శాఖలొండొంటితోఁ బెనగొనియుండి దవ్వుననుండి కాంచువారి కదియొక కుటీరముగఁ దోపఁజేయుచుండెను. అయినను, నాస్థానము జైమినీప్రసాదున కొక యుత్తమస్థానమనియే తలంపవలెను. ఆవృక్షముల మధ్యనుండి యొక వెల్లువ నిర్మలవారిపూరితమై ప్రవహించుచుండెను. దాని కుభయతీరములయందు శీతలచ్ఛాయ నొసంగుచుండిన వృక్షశ్రేణులు కలవు. అవి యొకవిధముగ నాప్రవాహమును దమ చాయక్రింద నుంచుకొనియుండెను. జైమినీప్రసాదా వెల్లువను గాంచినంతనే యధిక ప్రమోదభరిత మానసుఁడగుచు నాప్రవాహములోని కేగి కరపదముఖ ప్రక్షాళన మొనరించుకొని కొంతజలమును గ్రోలి, విశ్రాంతిగొనుట కాతీరమున వృక్షముల ఛాయయందుఁ గూర్చుండెను.

కొంతసేపయిన పిదపఁ దాను గూర్చుండియుండిన వైపునకు నొక పదార్థమా ప్రవాహ జలమందు గొట్టుకొనివచ్చుచుండుట జైమినీప్రసాదు కనుగొనెను. అది తన సమీపమునకు వచ్చిన పిదప నదియొక వస్త్రమని యతఁడు తెలిసికొనెను. జైమినీప్రసా దాప్రవాహజలమందు దిగి యావస్త్రమును దీసి నిదానించి చూడసాగెను.

జైమినీప్రసా దధికాశ్చర్య నిమగ్నమానసుఁ డయ్యెను. రమాసుందరి మోడనుండి క్రిందకి దిగుసమయమున గటిప్రదేశంబున బంధించుకొనిన వస్త్రమిదియేయన శంక వానికి జనించెను. ఆమదవతి యతఁడు గాంచుచుండగనే యొకగుఱ్ఱముపై నధిరోహించి వెడలియు

న్నదికదా? అట్టి తరుణమున నది యామె వస్త్రమని వానికెట్టుల సంపూర్ణవిశ్వాసము గలుగగలదు? అయినను, నతఁడు కొన్నిమారులు తన కన్నుల నులుచుకొని యావస్త్రమును బరిశీలించెను. ఇపు డది రమాసుందరి వస్త్రమనియే యతఁడు నిశ్చయించుకొనక దప్పినది కాదు. రమాసుందరి గుఱ్ఱముపైనధిరోహించి వెడలునపు డచటనో యామె యీప్రవాహతీరమునకుఁ జేరియుండుననియు, నావస్త్ర మేప్రమాదవశముననో దీనియందుఁ బడియుండుననియు నతఁడు నిశ్చయించుకొని, యచటినుండి లేచి యామెను గలసికొను నభిలాషతో నాప్రవాహతీరముననే యావస్త్రము వెడలివచ్చిన వైపునకు బయలుదేరెను.

జైమినీప్రసా దాప్రవాహతీరమున వృక్షముల ఛాయయందు దాదాపొక క్రోసుదవ్వేఁగి యుండెను. అంతఁ గొంతదూరమున నొక మందిరపు ధవళవర్ణము వాని దృష్టిపథమునకుఁ జిక్కెను. ఆమందిరమున రమాసుందరితో సమావేశము గలుగఁగలదను మూఢవిశ్వాసముతో నతఁడు పెద్దపెద్ద యడుగులిడుచుఁ, గొంతవడి కామందిరము నొద్దకుఁబోయి చేరెను. ఆమందిర మాప్రవాహముపై వంతెన విధంబున నిర్మింపఁబడి యుండెను. ఆప్రవాహవైశాల్య మిరువదిగజముల మూరలుకంటె నధికముగనుండదు. దానికిరుపార్శ్వతీరములందలి స్తంభము లామందిరములోనికిఁ జేరియుండెను. ఆమందిరము క్రిందనుండియే యావెల్లువ ప్రవహించుచుండెను. ఆచిన్న మందిరము మిక్కిలి సొగసుగ నిర్మింపఁబడియుండెను. జైమినీప్రసాదు దానిని గాంచి మిగుల సంతుష్టాంతరంగుఁడగుచు దీని నొకానొక విలాసపురుషుఁడు నిర్మింపఁ జేసియుండుననె తలంచెను. ఆమందిరములోని కేగి దానియందెవరైనను నివసించుచుండిరో లేదో కనుగొనవలయునను కుతూహలము బాధించుటచే జైమినీప్రసా దాభవనము వైపునకుఁ బోయి చేరెను. అచటనుండి యాప్రవాహమును, నలువైపులగల యరణ్యపు శోభను జూచ

గఁ జూపట్టుచుండెను. దాని యడుగుమట్టము బాగుగ నెత్తుగలిగియుం డెను. పదునైదు మెట్లపై నెక్కిన పిదప వతఁడా మందిరద్వారముచెంతకుఁ బోయి చేరెను. ఆద్వారము తెఱవఁబడి యుండుటచే నిశ్చింత నతఁడా మందిరములోనికిఁ బ్రవేశించెను.

ఆమందిరమునకు నలువైపుల నాలుగుగదులును నాలుగు వసారాలును గలవు. వసారాలకు ముందు మొలమెత్తు యినుపకటకటాలు నిర్మింపఁబడియుండెను. ప్రతి వసారాకు రెండువైపుల గదులు కలవు. ఆమందిర మందెట్టి విధమైన యలంకారములునులేవు. కాని యది మిగులబరిశుభ్రముగనుండెను. జైమినీప్రసాదా ద్వారములోపలపాదమిడి నతోడనే మధ్యగదియందుఁ గూర్చుండియుండిన యొక సాధుపుంగవుని పై వానిదృష్టి పడెను. అతఁడొక మృగచర్మముపై నాసీనుఁడైయుండెను. వానివయస్సెనబది వత్సరములకుఁ బైపడియుండును. వాని శిరోజములు నెరసి దూదిపింజెలవలెఁ దెల్లగానుండెను. వాని శిరోజములు జడలుకట్టి దీర్ఘముగ నుండెను. గడ్డము నాభిప్రదేశమువఱకు వ్యాపించియుండెను. కటిప్రదేశమున మొలత్రాడునందుఁ గౌపీనముదక్క వాని దేహమందే యితరవస్త్రమునులేదు. వానిభుజముపై యజ్ఞోపవీతము వ్రేలుచుండెను. వానిప్రకాశమయంబగు ముఖమండలియందు మిదిమియుఁ దపోబలమును వ్యక్తమగుచుండెను. అతఁడు పద్మాసనమును వైచుకొని నేత్రములను బంధించి రెండు చేతులను తొడలపై నుంచుకొని సమాధియందుఁ గూర్చుండియుండెను. జైమినీప్రసాదు వాని సమీపమున కేగి చాలసేపటివఱకు నిలచియుండెను. కాని, యీవిషయము సాధుపుంగవునకుఁ గొంచెమైనను దెలియదు. జైమినీప్రసాదు శిరముపైకెత్తి నలుదెసల బరికింపసాగెను. ఆసాధుపుంగవునకు వెనుకతట్టు ననున్న గోడయందు వస్త్రములతోఁ గప్పఁబడిన రెండు పెద్దపెద్ద చిత్రపటములుదక్క నితరయేపదార్థమును వానికందుఁ జూపట్టవయ్యెను;

"ఈమందిరము చెట్టిసామాన్లు లేవుకదా? ఈసాధుపుంగవుని దినకృత్యము లెట్టుల గడచుచుండె" నని జైమినీప్రసాదు మిగుల యబ్బురపాటుతో, నాలోచింపసాగెను. ఈగదియుం దలంకరించుటకవసరముగఁ దలంచియుండిన యీచిత్రపటములు రెండును మొట్టివి? యను యోజనతో నతఁడు నలువైపులదిరిగి చూడఁదొడంగెను. జైమినీప్రసాదు ప్రతివసారాయందును గదియందును సంచరించి చూచెను. కాని యొక తృణలేశమయినను వానికచటఁ జూపట్టనయ్యెను. అందొక గదిద్వారము బంధింపఁబడియుండుటచే దానిలోనికి మాత్రమతఁడు ప్రవేశింపలేకపోయెను. ఆద్వారము వెలుపల గొళ్లెముగాని బీగముగాని చూపట్టుటలేదు. ఆకవాటము లెట్టుల బంధింపఁబడియుండెనో తెలియదు. జైమినీప్రసా దచటినుండి యొక వసారాలోనికరుదెంచి యామందిరము క్రిందనుండి ప్రవహించుచుండిన నదీతోయములవైపుఁ జూచుచుఁ జాలసేపటివఱకచట నిలచియుండెను.

మరల నతఁడా సాధుపుంగవుని సమీపమునకుఁ బోయి చేరెను. అతఁడింకను గన్నులను మూసికొనియుండుటను గనుగొని నిరుపాయుఁడై యతఁడెపుడు కన్నులను దెఱచునా యని యొకవైపుఁ గూర్చుండి ప్రతీక్షించుచుండెను. సరిగా సంధ్యాసమయమున నాబంధింపఁబడియుండిన గదినుండి శంఖానినాదము వెడలివచ్చెను. జైమినీప్రసాదున కారవము వినిపించినతోడనే యధికాశ్చర్యము జనించెను. మఱియు నాశంఖానినాదము మాసాధుపుంగవుని ధ్యానమునుగూడ భంగపఱచెను. అతఁడు కనులువిచ్చినతోడనే వానిదృష్టి జైమినీప్రసాదుపైఁ బ్రసరించెను.

సాధు.—(జైమినీప్రసాదుతో) నీవెవఁడవు? ఇచటికేల యరుదెంచితివి?

జైమినీ:—నేనొక పాంథుఁడను. దైవహతుఁడనై దారితప్పి యిటకు వచ్చి చేరితిని. ఇచట మీసందర్శన లాభమును బడసి నన్ను ధన్యాత్మునిగ దలంచుచుంటిని.

సాధు:—మా నవమాతృనిపై నెట్టివిశ్వాసము నుంపరాదు. మంచిది! నీనివాస మెయ్యది. జనసంచార విరహితమగు యీసాంద్రారణ్యములోనికి నీవెటుల రాగలిగితివి?

జైమినీ:—నేను కాశీనగర నివాసుఁడను. మాయింటి పొరుగున నుండొక పడుచువెంట నొక కార్యవశమున నీయరణ్యమునకువచ్చి చేరితిని. మా యిరువుర కీయరణ్యమందు వియోగము సంఘటించినది. మఱియు నిచటి విచిత్ర విషయములను గాంచుట వలన నాహృదయము మింకను బ్రకంపించుచున్నది.

సాధు:— మంచిది! నీచరిత్రము మిగుల దీర్ఘమైనదిగాఁ దోఁచుచున్నది. నాకిపుడు సావకాశము లేదు. కొంతసేపు తాళుము. నేనొక కార్యమును దీర్చుకొని వచ్చి పిదప నీతో సంభాషించెదను. కలఁతనొందఁ బనిలేదు. నేనొక గంటకాలములో మగుడ నేతెంచెదను.

ఇవ్విధంబున బలికి యాసాధుపుంగవుఁ డచటినుండి వెడలిపోయెను. కొంతసేపటికి గవాటముల బంధించిన శబ్దము వెడలి వచ్చుటచే, నేగది తలుపులు బంధించియుండుటఁ దాను కనుగొనియుండెనో దానిలోనికా సాధుపుంగవుఁడు వెడలియుండునని జైమినీప్రసాదుకు గట్టినమ్మకము తోఁచెను. నిరుపాయుఁడై యతఁడచటనే కూర్చుండియుండెను. మఱియు నా సాధుపుంగవుఁడొక గంటకాలముదనుక నిచట కేతెంచఁడు గదా! అంతదనుక నేనేమి సేయుచుండవలెనని యోజింపసాగెను. అంత వాని కాగోడకు దగిలియుండిన చిత్రపటములు జ్ఞప్తికి వచ్చుటచే, "సాధుమహాత్ముఁడును వెడలియున్నాఁడు. ఇచట నెవరును లేరుకదా? ఆపటములపైఁగల వస్త్రములఁదొలఁగించి యాచిత్తరువులెట్టివో కనుగొనవలెను. కాదుకాదు! ఒకవేళ నా సాధుపుంగవుఁ డరుదెంచిన వో యాతఁడు నాపై గుపితుఁడు కాఁగలఁడు. వస్త్రములతో మఱుఁగుపఱచియుంచిన

చిత్రపటముల నాజ్ఞలేనిదే నెవరును బరికింపరాదుకదా! అయిననేమి? ఆ మహాత్ముండొక గంటకాలములో నే తెంతునని కదా చెప్పిపోయెను. ఇంక భయమేమి కలదు? మంచిది. చూచెదనుగాక!"

ఇవ్విధంబున దలపోయుచు జైమినీప్రసా దాచిత్రపట-
ములకుం బోయిచేరెను. మఱియు నతండు భీతిల్లుచు
నొక చిత్రపటముపైం గప్పియుండిన వస్త్రము
ఆచిత్తరవునుగాంచినంతనే యతండు విస్మయభ
అయెను. వాని చేతియందలి వసనము జాఱిపోవ
మనస్కుండై వెనుకకుం దొలంగెను. మఱియుం
కూర్చుండెను. కాని రెండవ చిత్రపటముపైం గల వ
చి చూచుటకు వానికి సాహసము గలుగదయ్యెను.

జైమినీప్రసాదు గాంచిన చిత్రపటమునం దిరువురు స్త్రీలు నొక పురుషుండును జిత్రింపంబడియుండిరి. ఆయిరువురి స్త్రీలలో నొకతె రమాసుందరి. ఏస్త్రీ రమాసుందరికి తన వారువము నొసంగి రమాసుందరి జైమినీప్రసాదులకు వియోగమును గలిగించియుండెనో, మఱియు నతండు చూచుచుండగ నేమదవతి యొక బావియందు దుమికియుండెనో యామె రెండవ స్త్రీ. ఆచిత్తరువు నందలి భావమిది:—

"జైమినీప్రసాదు జనకుండు భూమిపైం బడియుండెను. రెండవ స్త్రీ వాని శిరమువైపున నిలచి కేశములను జేతికి మెలివైచి పట్టుకొని యుండెను. రమాసుందరి వాని ఱొమ్ముపై నధివసించి వాని కంఠమును దఱుగుటకు సంకించుచుండెను."

ఆచిత్తరువునుగాంచుటవలన జైమినీప్రసాదునకు వర్ణనాతీతమగు యద్భుతస్థితి యొదవెను. అతండు మిగుల సంక్షుభితమనస్కుండయ్యెను. గతపెక్కు విషయములు నేండు నూతనముగా జరిగినటుల వాని కన్నులకుం బొడకట్టసాగెను. జైమినీప్రసాదునకు తన జనకుని యామర

వస్థ జ్ఞప్తికలిగినమాత్రమునే నేత్రము లశ్రుపూరితములయ్యెను. తన
తలను శిరమును పైకెత్తి, "హా! దైవమా! నాతండ్రిని ఏకలే చంపి
...రా? కాదు కాదు! అటులెప్పటికిఁ దొడరియుండదు. కాని
...వస్త్రం దట్టి యీవస్త్రయేల ప్రకటింపఁ బడియున్నది? ఆరెండవ
...కావలయును. అదియు నాకు సంబంధించియుండును.
...ములు వ్రక్కలైపోవుచున్నవి. నేనిచట నిలువఁజాల"నని
...పలి వసారాలోని కేగి దురంత విచారముతో
...సాగెను.

...దస్తమించియుండెను. నలుదెసలు ఘోరాంధకార
...ము. ఆసు దినమంతయు జీకటి దట్టముగ వ్యాపించి
...ను. అచటఁ బ్రకాశమునుగలిగించునట్టి పరికరము లెవ్వియు లేవు.
ఏమి! సాధుమహాత్ముఁడీయంధకారమందే నివసించుచుండెనా? ఇట్టి
యపూర్వమైన సుందరభవనమునందొక సామాన్యపు దివ్వెయైనను
జాజ్వల్యమానముగ నెచట కనఁబడకపోయెను. మఱియు నామహాత్ముఁడు కూర్చుం
డిన మృగచర్మమునకు నొకచాఁపమైన నిచట జూపట్టుట లేదుకదా?
కారణమేమి? ఈమందిరమంతయు గారపూఁత పెట్టబడి పరిశుభ్రము
గా నుండుటయే తత్కారణము కావలయును.

ఇట్టివిధములగు వివిధాలోచనలయందు జైమినీప్రసాదుకు రెం
డుగంటలకాలము గడచిపోయెను. సాధుమహాత్ముఁడొక గంటకాలము
గడువుపెట్టి వెడలిపోయుండెనుకదా యని వానికి దటాలున జ్ఞప్తికివచ్చెను.
"అతఁడు తన స్థానమున కరుదెంచి యునట నన్నుగానక యేమి తలపో
యుచుండునో యెవరెఱుంగుదురు? వానిని సందర్శించి సంభాషించిన
గాని యిచటి వృత్తాంతములు తెలియఁజాలవు. అతఁడరుదెంచియుం
డెనో లేదో చూచెద"నని యోజించుచు జైమినీప్రసాదా సాధుపుం
గవుని మొదట సందర్శించిన గదిలోనికిఁ బోయెను. అచట నంధకార

ము దట్టముగ నెలకొనియుండెను. కొంత సేపటివఱకు తనకనులు బాగుగ విచ్చి బలిమిం జూచెను. కాని దారి యేమియు చూపట్టదయ్యెను. నిరుపాయుఁడనై యుండియు, "ఓ గురుమహాత్మా! మహాత్మా!" యని కేకలిడెను. ప్రత్యుత్తరము లేదు. పలుమఱు గురునామ ప్రార్థనలు పిలిచెను. కాని ఫలితము గలుగదయ్యెను. నుకరాని దారివెంట కానమునం దడవులాడుచు సాగుచు నక్కడి మృగవన్యమున కడకుఁ బోయిచేరెను. అచట నా మహాత్ముఁడు చూపట్టకుండుటచే నిరుపాయుఁడనై క్రిందనుండి జలము ప్రవహించుచుండిన వసారాకొనకుఁబోయి కూర్చుండెను.

ఒకగంటకాలము దనుక నాతఁడచటఁ గూర్చుండి పెక్కు విషయముల యోజించుచుండ దపరి నా సద్గురుఁ డిప్పటికి వచ్చియుండునేమో యని తలఁచి యచటనుండి లేచి మరల నాగది వైపునకు వెడలెను. ఆగదిద్వార మిప్పుడు బంధింపఁబడియుండుటను గాంచిన యోగినే యాతఁడు ప్రకంపితగాత్రుఁడై భయాతిరేకముచే దుఃఖించుచు వసారా యందలి తన స్థానమునకుఁబోయి కూర్చుండెను. ఈకార్యాచరణములయి దొరజాము రాత్రి గడచిపోయెను. నలువైపులఁగల యరణ్యము నుండి ఘాతుకమృగంబుల భీకరారవములు దిక్కుల పిక్కటిల్లునటులఁ జెలరేఁగుచుండెను. అభ్యాసి యతఁడా వసారానుండి క్రిందికి దిగుటకు సాహసింపఁ జాలకుండెను. మఱియు నా వసారాయందుండుటకును సమర్థుఁడు గాఁడయ్యెను. అతఁడు భయాతిరేకంబున దుఃఖించుచు నెటులనో తన స్థానమునుండి లేచి నెమ్మదిగా నొకగదిలోనికిఁ బోయి కవాటములను బంధించి యుండఁ జొచ్చెను. నైమిత్తికస్వప్న నేఁటి వఱలంతయు నపసానదాపు గనిపించునుగదా! మఱి మునిపుత్రుఁడను ఘర్జించుటకు వానికేమియు నభ్యంతరమ్మగు. అట్టి ప్రసాయీడి కల్పన యెటుల బట్టును? ఇంతియగాక నాపగలంతయు నతఁడభ్యాసకృత విషయములను గాంచియుండుటచే నవి యుండవనక నాని నేత్రముల యెదుటఁ

గట్టినట్టులఁ గోచరించుచుండెను.

అంత వానికి మిక్కిలి సమీపమున నిరువురు మనుష్యులు సంభాషించుచుండిన ధ్వని నాలించి యతఁడు చకితుఁడయ్యెను. అపు డర్ధరాత్రము గడచియుండెను. జైమినీప్రసా దావైపునకుఁ జెవులొగ్గి వారి సంభాషణమును గడుజాగరూకతతో నాలింపఁ దొడంగెను. వారి కంఠస్వరములనుబట్టి యచట సంభాషించుచుండిన వారిరువురు స్త్రీలని యతఁడు తెలిసికొనెను. అతఁ డీక్రిందను లిఖించిన విషయములను వినగలిగెను.

ఒకతె:—జైమినీప్రసాదు ప్రణయము నొక సామాన్య విషయముగ భావించియున్నాఁడు. దాని రహస్యమతఁ డేమెఱుంగును?

రెండవది:—తుదకతఁడు దానిఫలము ననుభవింపఁ గలఁడు.

ఒకతె:—అదిరనత్త్రన కేమితోచెనో కాని గృహసంపత్తులను వీడి యొక తపస్విని వెంబడించియున్నాఁడు.

రెండవది:—ఆవిషయము వానినే ప్రశ్నింపవలెను.

ఒకతె:—ఆసాధుమహాత్ముఁడు వానికి సందర్శన మొసంగుట కిచ్చగించుటలేదు. కారణమేమియో మన మూహింపఁజాలము.

రెండవది:—అది యెటులుండినను జైమినీప్రసాదు మిగులఁగుశాగ్రబుద్ధియనియుఁ జాతుర్యము గలవాఁడనియుఁ బలుకక తీరదు. అతఁడు చేఁబూనిన కార్యమును దప్పక జేసితీరును.

ఒకతె:—అయిననేమి? ఇప్పుడు వానిని మనరాణి విడిచిపుచ్చునను విశ్వాసము నాకులేదు. ఇప్పుడామె వాని రక్తమును గ్రోలి తన దప్పికను దీర్చుకొనుటకుఁ దలంచుచున్నది. కాని, యతఁడా యోగియొడలి రేకుడబ్బాను తన యాధీనమందుంచుకొనఁ గలిగిన వాని నెవరు నేమియుఁ జేయఁజాలరు.

రెండవది:—(నవ్వి) అటు లెన్నటికిఁ గాఁజాలదు.

ఒకతె:—పోనిమ్ము! ఆమాటలవలన మనకుఁ బ్రయోజనమేమి? ఆవి షయములను విమర్శించుటకుఁ బరిచారికలమగు మనయందే సామర్థ్యమేమి కలదు?

రెండవది:—ఏమి! బరిచారికలమైనమాత్రముననే బుద్ధియుఁ అంత కలుగునా?

ఒకతె:—మన కానిజవృత్తాంత మెటులఁ దెలియఁగలదు.

రెండవది:—నాకు బాగుగఁ దెలియును.

ఒకతె:—ఆసమాచార మెట్టిది?

రెండవది:—క్షణకాలములో జైమినీప్రసాదు బంధింపఁబడును. మన మిట్టి విషయములను బ్రసంగింపరాదు. పోనిమ్ము. మనకెందు లకు? ఇపుడు హరికుశుఁడు వచ్చుచుండును.

అటుపిమ్మట నీసంభాషణము జైమినీప్రసాదునకు వినిపించలేదు. అతఁ డాయువతుల ప్రసంగము నాలించి యధికముగ భీతిల్లుచు నచటి నుండి పారిపోవుటకు సంసిద్ధుఁడాయెను. నెమ్మదిగాఁ గవాటములను దెఱచి యాగదివెలుపలి కరుదెంచెను. నలుగడల నిశ్శబ్దత వ్యాపించి యుండెను. తానా మందిరమును వీడిపోయిన యడవియందు భల్లూక శార్దూలాది క్రూరమృగంబుల వాతఁబడుదునను భీతి వానికి గలిగియుం డెను. మఱియు నతఁడా యువతీమణుల సంభాషణ మాలించియుండు టచే నామందిరమున నిలచి తన్ను కాపాడుకొను యుపాయ మేమియు వానికిఁ దోఁచకుండెను. ఓడను జేరి దానియందలి రేవు ద్వారము మూసిన పడుచుకొను కోరిక వానిని వివశునిగ నొనరించియుండెను. సాధ్యమగు విధంబున నాయోడను జేరుటయే ముఖ్యావశ్యకమని యతఁడు తలంచు చుండెను.

జైమినీప్రసా దెటులనో ప్రాణములు నరచేత నిడుకొని యావ సాశాలోనుండి బయలుదేరి మెట్లసమీపమున కరుదెంచెను. మఱియు

క్రిందికి దిగిపోవుటకు యత్నించుచుండెను. అంత మరియొక ద్వారములో నుండి కొందఱు మనుష్యులు పరుగులెత్తుచు వచ్చి వానిని బంధించివైచిరి. మనుష్యులు బలాత్కారపూర్వకముగ వైమినీప్రసాదు నేత్రములపై గంతలు బంధించి, "నీవు దీనిగొనిపోవుచుండిన త్రోవనుబట్టి మిన్నక నేతెంచుము. కానిచో, పశ్చాత్తాపము నొందగల" వని నిరుపాయుఁడై వైమినీప్రసాదు మాఱుపలుకక వారివెంటఁ బోవలసియే వచ్చెను.

అన్ని యెడలను వివరణయుక్త మార్గశిక్షాముని వైమినీప్రసాదు నేత్రములపై వస్త్రము బంధింపఁబడియుండినను, దాను గొనిపోఁబడుచుండిన మార్గమును గుర్తింప నభిలాష నామార్గముపై ధ్యానముంచి వారివెంట నేగుచుండెను. ఒకటి రెండు గంటలకాలము దనుక వారలు విరామములేక నడచిపోవుచునే యుండిరి. ఎండుటాకుల మురమురచప్పుడులవలనను నేలమెత్తగ నుండుటవలనను, దామొక యరణ్యమందేగుచుండినటుల యతఁడు గ్రహించెను. తదనంతరము వారలొక ద్వారమును దాటవలసివచ్చెను. ఆ ద్వారమును దాటిన పిదప దామొక గట్టినేలపై నడచుచుండినటుల వైమినీప్రసాదు గ్రహించెను. అచట వారలు కొన్ని మెట్లు ... నైరృతు దిక్కునకు ... వచ్చెను. మరల తామొక మెత్తని నేలపై నడచుచుండుట నాతనికిఁ దెల్లమాయెను. ఒకకోసు ... ద్వారమును దాటి మెత్తని నేలపై నడవవలసివచ్చెను, ... చుండిన వైమినీప్రసాదు ముందటఁ దామెచటనుండి బయలుదేరిరో యచటికే వచ్చి చేరితిమనియు మార్గమును మఱుపించుటకు ... వారలు త్రిప్పుచుండిరనియు నూహించుకొనెను.

పిదప నచటనుండి కొంతదూరమేగిన పిదప స్వల్పకాలములోనే వారలు మెట్లపై నెక్కనారంభించిరి. ఇరువది యిరువదియైదు మెట్లను

దాఁటిన పిదప సమమట్టమగు భూమిపైఁ గొంతదూరము నడచి మరల మెట్లను దిగి యొక సమప్రదేశమునకుఁ బోయి చేరిరి. అచట నామనుష్యులా జైమినీప్రసాదు నేత్రములపయి బంధించియుంచిన వసనమును దొలఁగించి వైచిరి.

జైమినీప్రసాదు కన్నులను దెఱచి, తానొక విచిత్రస్థానమున నుంటఁగనుగొనెను. వానివెనుకవైపున నెత్తైన ప్రాకారమును గొన్ని సోపానములును గలవు. ఆస్థానమందు బాగుగఁ బ్రకాశము వ్యాపించి యుండెను. ఫలపత్రసంభరితములగు వృక్షశాఖలయందు వ్రేలుచుండిన కాచగోళములయందు మైనపువత్తులు వెలుఁగొందుచుండెను. మఱియు నాస్థానమందుఁ బెక్కుఱు జనులిటునటు సంచరించుచుఁ జూపట్టుచుండిరి. ఆసుందరారామమునకు మధ్యనొక విశాల మందిరము గలదు. జైమినీప్రసా దాస్థానమునకుఁ గొనిపోబడెను. అతఁ డాకసము వైపునకుఁ బరికించి యిప్పుడు వేకువ గావచ్చుచుండెనని తెలిసికొనెను.

జైమినీప్రసా దెంతటి ధైర్యస్థైర్య సమన్వితుఁ డయినను, నతఁ డాసమయమున మిగుల గలఁత నొందసాగెను. అన్నిటికంటె వాని తొట్రుపాటునకు విశేషకారణ మాతనిని నిరాయుధునిగఁ జేసియుంచుటయే! వైరిజనులు బాధింపవచ్చిన వారితోఁ బెనఁగొని తన్ను గాపాడుకొనుట కతఁడసమర్థుఁ డయ్యెను. మఱియుఁ గరపాదములు బంధింపబడకుండుటచే నేమిచేసియైన నచటనుండి పాఱిపోవ దలంపు వాని మానసమున నుదయించి యుండెను.

వెలుపలినుండియే యామందిరము మిగులఁ బ్రకాశమయంబుగనుండుట చూపట్టుచుండెను. ఆమందిరపు వెలుపలి వసారాలయందు గోడదివ్వెలు వెలుతురు నొసంగుచుండెను. పండ్రెండుగురు చోబుదారులు చేతులయందు వెండిబెత్తములను దాల్చి ద్వారముకడ నిలిచియుండిరి. జైమినీప్రసాదును బంధించి తెచ్చిన ఎనమండ్రుగురు

మనుష్యులు వాని నాద్వారపాలకుల యొద్ద నిలిపి, "మీరు వీనిని జాగ్రత్తగఁ జూచుచుండుఁడు. మేము దర్బారులోని కేగి యీసమాచారము మన సర్కారువారి కెఱింగించి వచ్చెద" మని పలుకుచు వార లామందిరములోనికి వెడలిరి. జైమినీప్రసా దొకగంటకాలము తనుక నచట నిలువవలసి వచ్చెను.

కొంతసేపటి కామనుష్యులు మరలివచ్చి జైమినీప్రసాదుతో "నీవిప్పుడీ మందిరములోనికి పొమ్ము! మామహారాణి సెలవైన" దని పలికిరి.

జైమినీ:—నే నెచటి కేగవలయునో, మార్గ మెయ్యదియో నే నెటులెఱుంగుదును?"

ఒకఁడు:—ఒకరి నడుగవలసిన పనిలేదు. ఈ మందిరమే తనలోని మార్గమును జూపును.

నిరుపాయుఁడై జైమినీప్రసా దామందిరద్వారమును దాఁటి యొక పెద్దవసారాయందుఁ జేరెను. మఱియు వెనుకకుఁ దిరిగి కాంచునంతఁ దానా మందిరములోనికిఁ బ్రవేశించిన ద్వారమిపుడు బంధింపఁబడియుండుటఁ దెలిసికొనెను. "అయ్యో! నే నిచట బంధింపఁ బడితిని. ఇఁక వెలుపలకు వెడలఁజాలను గాఁబోలు. ఈ కార్యాచరణములన్నియు నన్ను బంధించుటకే కావింపఁబడియుండె" నని జైమినీప్రసాదు తలంచుచుండఁ దటాలున వాని యెదుటి ద్వారమొకటి తెఱవఁబడెను. అచట మిగుల ప్రకాశమయంబుగ నుండెను. జైమినీప్రసాదు భయవిహ్వలుఁడగుచు నాద్వారము వెలుపల పాదమిడినతోడనే నవయౌవన ప్రతిభావిభాసితలగు యిరువురు సుందరీమణులపై వానిదృష్టి పడెను. వారిరువురు నమూల్యములగు వస్త్రాద్యలంకారములను ధరించియుండిరి. తోడనే యాసుందరీమణులు జైమినీప్రసాదుని కరములఁ జేరి యొకటిఁ బట్టుకొని ముందునకుఁ దీసికొనిపోయిరి.

జైమినీప్రసాదెంత భయవిహ్వలచిత్తుఁడై యుండినను యతఁడు తన మనస్సును స్వాధీనమందుంచుకొనుటకుఁ బెక్కువిధముల బ్రయత్నించియు విఫలమనోరథుఁ డయ్యెను. వాని హృదయము కంపించుచుండెను. నలుదెసలనుండి పెక్కుయోజలు వానిని ముట్టడించుచుండెను. అతఁ డొకప్పుడు తన జీవితముపై నిరాశఁజెందును. నే నెట్టి యపరాధమును గావించియుండనుగదా, భీతియేలయని యొకప్పుడు తలంచు. మఱియొకతఱి యేమి కానున్నదో జరుగకమానదు. నేనేల భీతిల్లవలెను! కానిమ్ము. నిన్నటి యద్భుతవిషయముల రహస్యమెఱుంగక యే నాప్రాణములకు స్థిమితము గలుగఁజాలదని తలపోయును.

ఆసుందరీమణు లిరువురు జైమినీప్రసాదును గొన్ని కక్ష్యాంతరములను దాటించుచుఁ, దుదకొకసభామండపములోనికిఁ దీసికొనిపోయిరి. దానియందొక విచిత్రసభ కూడియుండెను. ఆసభామండపము వివిధవర్ణ విరాజితములై యపూర్వచిత్ర విచిత్రాలంకార పరిశోభితములై రాజిల్లు చారుతర చంద్రకాంత శిలాఫలకములతో గప్పబడియుండెను. నేలయంతయు విలువగల రత్నకంబళముచే నాచ్ఛాదితమై యుండెను. మిద్దెపైనుండి వ్రేలుచుండిన రజతపాత్రలయందలి దివ్వెలు దీప్తివంతములగు కాంతులను వెదజల్లుచు సుగంధమును నలువైపులఁబర్వఁజేయుచుండెను. దర్బారునకు వలయు సామానులన్నియు నందుఁ గలవు. ఆసభామంటపమునకు మధ్యఁ దన దేదీప్యమానముచేఁ జూపఱనేత్రములకు మిఱుమిట్లు గొల్పుచుండిన నవరత్నఖచితస్వర్ణసింహాసనముపై యౌవనవతియగు బాలేందుముఖి యొకతె దక్షిణదేశపు దుస్తులనుదొడిగి యాపాదమస్తకము మణిమయ స్వర్ణభూషణముల నలంకరించుకొని కూర్చుండియుండెను. ఆమె సౌందర్య సంబంధ విషయములం దింతమాత్రము లిఖించుట సముచితముగఁ దలంచుచుంటిమి. జైమినీప్రసాదు తనజీవితమందట్టియపూర్వసౌందర్యశాలిని జూచి

యుండలేదు. ఆమె యీమర్త్యలోకమున నివసించునట్టి స్త్రీయని వానికి విశ్వాసము జనించుట కష్టతరమయ్యెను. ఆమెకుఁ గుడివైపున నొకస్వర్ణాసనమందలి మృగచర్మముపై, నొకసాధుపుంగవుఁ డాసీనుఁడై యుండెను. జైమినీప్రసాదు ప్రవాహామందిరమున గాంచియుండిన సాధుమహాత్ముఁడితఁడే. ఆసాధుమహాత్మునకుఁ బిదప గోళాకారముగ మణిమయంబులగు యిరువదిబంగరు కుర్చీలుకలవు. వానిపై రూపతారుణ్యాతిశయంబుల నొకరి కొకరు మించిన పూఁబోఁడులు దక్షిణదేశపు దుస్తులను మణిమయాలంకారములు, నలంకరించుకొని కేసరుల దలవారులన ధరించి కూర్చుండియుండిరి. ఆసింహాసనమునకు నెడమవైపున నొకచిన్న మణిమయసింహాసనముపైఁ నట్టివిధములగు వస్త్రాద్యలంకారములను కేసరము దలవారులను ధరించి రమాసుందరి కూర్చుండియుండెను. ఆమె ప్రక్కను మఱియొక చిన్నసింహాసనముపై నాఁడు రమాసుందరికిఁ దన యశ్వమునొసంగి, యామెకును జైమినీప్రసాదునకును వియోగము గలిగించిన సుందరకుమారి యధివసించియుండెను. తరువాత నిరువది మణిమయములగు కుర్చీలపై నిరువది సుందరీమణులు సింహాసనమునకుఁ గుడివైపున గూర్చుండియుండిన స్త్రీసంఘంబున గూర్చుండియుండిరి.

ఆనవరత్నఖచిత సింహాసనమున కెట్టయెదుట నిరువదిమంది స్త్రీలు పైడిబెత్తములను జేఁ ధరించి వినయముగదుర శిరములను వంచి రెండువరుసలుగ దీరి నిలువఁబడియుండిరి. వారా సింహాసనముపై నాసీనయై యుండిన మహారాజ్ఞి కనుసన్నల గార్యములఁ నిర్వహించుటకు సంసిద్ధులయి యుండిరి. జైమినీప్రసాదు వారి మధ్యకుఁ గొనిపోఁబడి నిలువబెట్టఁబడియుండెను.

ఆ యపూర్వానుభవ, తేజోరాశులగు యాసుందరీమణులను మణిమయసింహాసనములను గాంచినంతనే జైమినీప్రసాదు నేత్రములు మిరుమిట్లుగొనెను. అతఁ డధిక సంక్షుభితమనస్కుఁడై నలువైపు

టికి గాని తేబడితివను విషయము నేను వేఱుగ జెప్పనగత్యము లేదు. ఇపుడు నీకెట్టిదియో శిక్ష విధింపఁబడును."

"ఔను. నేనా విషయ మెఱుంగుదును గాని, నేను నిజముగ రాజద్రోహినిగాను! నేనెట్టి యపరాధము నొనరించి యుండలేదు."

"అనృతము లాడుచుంటివి. సాధుమహాత్ముని మందిరమున వసనముతోఁ గప్పియుంచిన చిత్రపటముపై వస్త్రముఁ దొలఁగించి నీవు చూచియుండలేదా? అదియే నీనేరము. అట్టివిధమన వస్త్రాచ్ఛాదితములగు పటముల నాజ్ఞలేనిదే చూడరాదని నీవెఱుంగవా?"

"(కొంచెము యోజించి) ఔను. అయ్యది నా నేరమే!"

"అట్టి నేరమును గావించినవారి శిరము ఖండింపవలెనని యిచటి శాసనము."

"అటులయిన దీనిని నిరంకుశ ప్రభుత్వమని యే పలుకవలెను."

"ఏది యెటులుండినను నీవిపుడు మృత్యువాతఁబడకుండ తప్పిపోఁజాలవు."

"నేను మరణమునకు భీతిల్లువాఁడను గాను. మఱియు నైనాటు ప్రశ్నలకుఁ బ్రత్యుత్తరం బొసంగిన సంతోషపూర్వకముగ మరణించుటకు సమ్మతించెదను."

"అటులయిన, నీవొక ప్రశ్నకు మాత్రమే ప్రత్యుత్తరమును బడయఁ గలవు. ఒకప్రశ్నకంటె నధికముగ నడుగఁగూడదు. నీవేమి ప్రశ్నింపఁ దలంచుచుంటివో పృచ్ఛింపుము."

"(కొంతసేపు యోజించి) కానిమ్ము! (రమాసుందరి వైపునకు సంజ్ఞచేసి) ఈమె యిచటికేల యరుదెంచెను? మఱియు నీమెకిచట నింతటి గౌరవాదికములు లభించుటకు హేతువేమ్మి?"

"అవి రెండు ప్రశ్నలయినవి. వానిలో నొక ప్రశ్నకు మాత్రమే
ప్రత్యుత్తర మొసంగుచుంటిని. ఆమె మాయామహారాణికి చెలుల
లు. అందువలన నామెకెంత గౌరవాధికములు గలిగియున్నవి."
"నీవు నిజము వక్కాణించుచుంటివని నాకెట్లు విశ్వాసము గ
లుగగలదు?"
"నాపలుకులు యదార్థము లని శపథపూర్వకముగ బలుకుచుం
టిని. ఇకనీవు నాపలుకులను విశ్వసించుటయు మానుటయు నీ
యిచ్ఛపై నాధారపడియున్నది."
"అగుచో, నేను మరణించుటకు గోరెద."
"(నవ్వి) నీవు కోరుకుండినను, నిను ప్రాణములతో విడుచువా
రెవరు?"
"ఏల విడువకుందురు? నేను మరణించుటకు సమ్మతించినగాని,
నన్ను మీరు చంపజాలరు."
"నీవపరిమిత ధైర్యపరాక్రమ సంపన్నుఁడవనియు, దృఢసంక
ల్పచిత్తుఁడవనియు, జేబూనిస కార్యమును నిర్విఘ్నముగఁ గొన
సాగించు సమర్థుఁడవనియు మేమెఱుంగుదుము. కాని నీమాట
లిట సాగిరావు. నీవొక విషయము నంగీకరింతువే నీప్రా
ణములు సంరక్షింపఁ బడును. మఱియు నీవు కోరిన పసద
నమును బడయఁగలవు."
"ఆవిషయ మెట్టిది?"
"నీహస్తగతమందుఁ జిక్కియుండిన కుమారమహేంద్ర నరేశసిం
హుల ప్రాణములను మాయామహారాణి కరతలమం దిడుటయే."
"(క్రోధావేశుఁడై కన్నెఱ్ఱజేసి) దురాత్మురాలా! జాగ్రత్త!
మరల నిట్టి వచనములను నోట వెడలింపకుము. ఇట్టి సౌంద
ర్యసంపన్నులగు యొక యువతీసంఘము కుమారమహేంద్ర

నరేశసింహులయొక్క వైరభావము గలిగియుందురని నేనెన్నఁడుఁ దలంచియుండలేదు. మిముబోలు వేలకొలఁది సుందరాంగనల నువారిపై దిగఁద్రొక్కుపెట్టెదను. మీరు జంత్రకారుని చేతి కీలుబొమ్మలని యిపుడు తెలిసికొనఁ గలిగితిని. నన్ను చంపుటకుఁ గాని బాధించుటకుఁ గాని మీలో నెవరును సమర్థులుగారు.”

ఆపడఁతి మొగము క్రోధోద్రేకమున జేవురించెను. మఱియు నచటి స్త్రీబృందము జైమినీప్రసాద దర్పమునుగని క్రోధావేశలై కంపింపసాగిరి. కాని మహారాణి వదనసరోజమునందు క్రోధచిహ్న మింతుకైనను బొడకట్టలేదు.

యువతి:—(ఖడ్గమును దూసి) తప్పక నీవిపుడు దండింపఁబడుదువు. ఇరువది నిరువది పురుషుల బలపరాక్రమము (కుర్చీలమీఁదఁ గూర్చుండియుండిన సుందరీమణుల వైపునకుఁ జూపుచు) లోకరోకరియందును నాయందును గలవు. నీకరపాదములు శృంఖలాబద్ధములుగాక విడిగానున్నవనియు మమ్ము నీవేమి చేయఁ జాలుదువనియుఁ దలంపకుము. ఏమి! నీచేతియందలి కరవాలమును సునాయాసముగఁ గ్రిందఁ గూలఁద్రోసిన విషయ మప్పుడే మఱచితివా?”

జైమినీ:—మీయందఱకట్టి సామర్థ్యము గలిగియుండినఁ గుమారమ పొందిన నరేశసింహుల ప్రాణములను నన్నేల యాచింపవలెను? మీరు స్వయముగ వారి శిరముల నేల ఖండింపఁ జాలకుంటిరి?

యువతి:—ఒకానొక విశేషకారణమునకై మాచేతులార నాకార్యము గావింపఁ జాలము. మేమే యాకార్యము గావింపవలసియుండిన నన్నొకతోఁకను బట్టుదుము. కావున నిన్ను యాచించుచుంటిమి. ఇపుడైన మాపలుకులకు సమ్మతించి వారి ప్రాణములను మహారాజ్ఞి

కాధీనపఱుపుము. కానిచో, నీప్రాణములకు గొనకయే మి
న్నకుండువారము గాము."

జైమినీ:—(రమాసుందరి వైపునకుఁ జూపి) మీమహారాజ్ఞికిఁజెలియల
ని తెలుపఁబడిన యీసుందరాంగి ప్రాణములు నాహస్తగతము
న గలవు. కొంచెమావిషయము నైనను యోజించుకొనుఁడు.

ఇప్పలుకుల నాలించిన తోడనే రమాసుందరి తన స్థానమునుం
డి లేచి వానితో, "నీవు గొనితెచ్చిన కేశకబ్బా నాయొద్దయుండు
విడచివచ్చితినని తలంపవలదు. నేను దాని నాగంగానదియందుఁ బాఱ
వైచితిని. మఱియు నిపుడు దానినిటకుఁ దెప్పించుకొనియుంటిని. (చేతి
తోఁజూపుచు) అదిగో చూడుము. ఆకేశకబ్బా యీమూల మిద్దెనుండి
వ్రేలాడుచున్నది" అనెను.

జైమినీప్రసాదు డావైపునకుఁ దిరిగి యది మిద్దెనుండి వ్రేలాడు
చుండుటను గనుగొనెను. అంత నతఁ డొక్కమాఱుగ విషాదానలసం
తప్త హృదయుఁడగుచు, మోము వెలవెలబాఱ ప్రకంపితగాత్రుఁడై
యొక క్షణమును విడిచి మూర్ఛాగతుఁడై భూమిపైఁ గూలెను.

ఒకయరగడియకాలము ఒనుక జైమినీప్రసాదు మూర్ఛావస్థ
యందు మునిఁగియుండి పిదపఁ దేఁకువనొందెను. కాని, లేచి నిలుచు
టకు వానికి సామర్థ్యము గలుగదయ్యెను. మఱియుఁ దన ప్రాణముల
యెడ నిరాశనొందినటుల దీనాననుఁడై కూర్చుండియుండెను. ఇంతద
నుక నాయువతియు నిశిత కరవాలమును జేతధరించి వాని సమీపము
న నిలచియుండెను. అంతఁ జటాలున జైమినీప్రసాదున కెట్టిమో జ్ఞప్తి
కివచ్చుటచే వానిస్థితియందుఁ గొంతఁ మార్పు బొడకట్టెను. వలసపోయి
న బలధైర్యసాహసములు మరల వాని దేహమందుఁ బ్రవేశించెను.
"నేను వ్యర్థముగ యీపులపాటు నొందుచుంటి" నని పలుకుచు నతఁడు
లేచి మరల నాయువతితో నిటుల సంభాషింపఁ దొడంగెను:—

జైమిని:—కాదుకాదు! నేను మరణింపఁ జాలను."

యువతి:—ఇపుడు నిన్ను మృత్యువాతనుండి తప్పించు వారెవరు?

జైమిని:—(రమాసుందరి వైపునకుఁ గాంచి) ఒకపురుషుని రక్తముతో లిఖింపఁ బడియుండిన పుస్తకముగల గదితాళము. ... ..."

ఇప్పలుకుల నాలించినంతనే రమాసుందరి చకితయయ్యెను. మోము వైవర్ణ్యము నొందెను శిరము గిరగిరఁ దిరుగసాగెను. "అహో! నావలన గురుతరప్రమాదము తొడరియున్నది. ఘోరవిపత్తు ఘటిల్లనున్నది. ఆతాళపుఁజెవి యీచటనే చేజారిపోయినది. ఓరీ! హతకుఁడా! నీకు నాశనమగుగాక! నన్ను బలాత్కారపూర్వకముగ — నా — చే — యి — "

అట్టి దుస్థితి రమాసుందరికే కలుగలేదు. అచట నుపస్థితలయి సుందరీమణుల ముఖసరోజములు మ్లానములయ్యెను. ఎల్లరు వస్కలై జైమినీప్రసాదు వైపున కనిమిషాలనదృష్టిఁ జూడఁ "తన యోజన సరియైనదనియుఁ, దన ప్రాణములకెట్టి ముగఁజాలదనియు జైమినీప్రసాదునకిపుడు సంపూర్ణవిశ్వాసము అతఁడు కొంతసేపయిన పిదప మరల నాయువతితో.— కమును బూర్తిగఁ జదివినైచితిని. నేనొక మిత్రు నీకార్య కుసహాయునిగ నొనరించుకొనియుంటిని. నేను మూఁడు దిన వానిని గలిసికొననియెడల యతఁడేదియో యొకకార్యమును చును.

జైమినీప్రసాదు వచియించిన యీపలుకులవలన, నెల్లరకుఁ గ టు వృద్ధినొందెను. ఆమహారాజ్ఞి యుద్విగ్నచిత్తయై నేత్రముల నశ్రుజలము నింపుచు, జీవితముపై నిరాశనొందినటుల దీనాననయై త నుఁ గుడివైపున గూర్చుండియుండిన సాధుపుంగవుని వైపునకుఁ బరికిం ను. ఆసాధుమహాత్ముఁడు సంజ్ఞాపూర్వకముగ నామహారాజ్ఞికి ధై

ర్యముఁ గొలిపి జైమినీప్రసాదు వైపున కుపలక్షించుచు వానితో:—

"సెబాసు! బిడ్డా! మంచిపని చేసితివి. నేను నీయెడల బ్రసన్న చిత్తుఁడనైతిని. నినబోలు చతురమతిని శిష్యునిగ నొనరించుకొనుటకు బ్రయత్నించుచుంటి" నని పలుకుచు నాసాధుపుంగవుఁడు తన స్థానము నుండి లేచెను. మఱియు జైమినీప్రసాదు సమీపమునకుఁ బోయి వాని చేగుత్తిని బట్టికొని యొకవైపునకుఁ దీసికొనిపోయెను. జైమినీప్రసాదు మణిబంధమును బట్టికొనిన సాధుమహాత్ముని హస్తము లోహమువలె గఠినతరముగ నుండెను. దానినుండి తనహస్తమును గొంచెము సడలించుకొనుటకుగాని విడిపించుకొనుటకుగాని సాధ్యము గాకుండుటచే వానికి మిక్కిలి బాధకరముగ నుండెను. ఆసమయమున బాగుగఁ దెల్లవాఱియుండెను. దినకరుని సంధ్యారాగమా పూఁదోఁటయందలి పాదపాగ్రములకు వన్నెఁ గూర్చుచుండెను. అటు లాసాధుపు జైమినీప్రసాదును వెంటఁగొని యొకగదియొద్దకుబోయి చేరె; కవాటములొక బీగమువలన బంధింపఁబడియుండెను. సాధుపుం డు రెండవ చేతిలో తనమొలనుండి యొకతాళపుఁజెవిని వెడలి నితో నాకవాటములను దెఱచి యాగదిలోనికి జైమినీప్రసాదును మరల నాద్వారము నెప్పటియటుల బంధించివైచెను.

అప్పటికి బాగుగఁ దెల్లవాఱియుండినను నాగదియంతయు ఘాంధకారమయమైయుండెను. వెలుపలనుండి సూర్యరశ్మి ప్రటకు దానియందెచట నొక రంధ్రమైనను లేదు. ఆగదియెంతముగలదో తెలిసికొనుటకైనను జైమినీప్రసాదునకు సాధ్యము గాను. ఆగదియందలి నేలయంతయు శిలామయంబయి మిగులఁ జనుండెను. ఆశీతలమువలన జైమినీప్రసాదు కరపాదములు ప్రపీడితములై స్వాధీనము దప్పిపోవుచుండెను. ఒకగంటకాలము గడచిన మీఁదట గ్రమముగ నాగదియందలి చీకటితొలఁగిపోవుచు నలువైపుల గోడలు

చూపట్టసాగెను. మఱియు నాగోడలనుండి యొకవిధమగు ప్రకాశము వెడలుచు నది క్రమక్రమముగ వృద్ధినొందసాగెను. తుదకా వెలుతురు దేదీప్యమానముగఁ బ్రకాశించుచుండుటచే నాగదియంతయుఁ బట్టపగ లువలె బ్రకాశవంతమయ్యెను. ఆగదియందలి ప్రతివస్తువు స్పష్టరూపమున జూపట్టఁ దొడంగెను.

ఆగదియంత పెద్దదికాదు. దానియందలి నాలుగు మూలలయం దు నెముకలగుట్టలు కలవు. నలువైపుల గోడలయందు నిలువెత్తుపై నొక మనుష్యుని శిరముబట్టునంతటి నాలుగురంధ్రములుగలవు. జైమినీ ప్రసాదు నిలచియుండిన తావున కెదుటి గోడయందలి రంధ్రమందు దేవదార్థమో నిగనిగ మెఱయుచుఁ జూపట్టసాగెను. బాగుగఁ బరిశీలించిన మీఁదటఁ గొంతసేపటికవి రెండు నేత్రములనియు నారంధ్రములోనుండి

గో పరికించుచుండిరనియు నతఁడు తెలిసికొనఁ గలిగెను,

కాఱుచీఁకటుల కిరవగు నాగది క్రమముగఁ బట్టపగలు శమయంబగుటఁ గని జైమినీప్రసాదధికాశ్చర్యచకితుఁడ యిల్లసాగెను. కారణమేమన, నానేత్రములే గాక భయ జాలికట్టి మఱికొన్ని యద్భుతవిషయము లు నాతఁ

నేల శిలామయంబనియుఁ జల్లగనుండెననియు మీ ఁటిని. క్రమక్రమముగ నాభూమి వేడియెఁ దొ నీప్రసాదు దేహమునుఁ దాపము పుట్టించుండెను. టముగ మండుచుండుటచే నతఁడు సహింపఁజాలక దిటు నటు సంచరింపసాగెను. కాని యతఁడెచటికిఁ బోయినను ని కెదురుగా దోఁచక నారంధ్రమందు మెఱయుచున్న నేత్రముల నెఁ గాంచెను. ఇపుడా రంధ్రమునుండి యొకచేయి కొనఁబడి జైమినీప్రసాదు వైపునకుఁ బెరుగుచు వచ్చుచుండెను. అకటా

ఆవృద్ధుఁడుపడిన పాట్లనుగాంచి భయపరికంపితగాత్రుఁడై యాహస్తమున కుఁ జిక్కకుండు తలంపుతో నతఁడొకమూల దాగియుండెను. కాని యాహస్తము తనంతనే వృద్ధిఁబొందుచుఁ బోయి తుదకు వాని చేగుత్తెను గట్టిగఁ బట్టుకొనెను. వైవినీప్రసాదు మణిబంధమును దృఢపూర్వకముగఁ బట్టుకొనిన యాకరమెట్టిదో మనకుఁ దెలియదు. ఆకరము వాని దేహమునకు సోకినంతమాత్రముననే యొకవిధముగ వికారము జనించి యది వ్యాపింపసాగెను. ఆతఁ డేవిధమునను దన్నాహస్తము నుండి తప్పించుకొనలేకఁబోయెను. దేహము జలదరించుచుండ—భయాతిరేకంబున హృదయము తడతడ కొట్టుకొనుచుండ —దన్ను సంబాళించుకొనలేక యతఁడు మూర్ఛాగతుఁడై భూమిపైఁ గూలెను. తదనంతర మెంతసేపటికి మూర్ఛ తొలఁగి కన్నులువిచ్చి చూచెనో యపుడు తాను, [illegible] వాట మొడ్డనుండి దిగిన గంగానదీతీరమ నందుంటఁ గనుఁగొనెను. వానిప్రక్క మిగులముగ్గిన అనఁటిగెల గలదు. అప్పటికి పగలెంతయో లేదు. దినకరుఁడు అస్తాచలము వైపున కేఁగుచుండెను.

పదమూఁడవ ప్రకరణము

ఏస్థానమునుండి వైవినీప్రసాదు కొనిపోఁబడి నటుఁ జెప్పఁబడెనో యాస్థానమందలి మహారాజ్ఞి సభ మరల మేము ప్రవేశించుచుంటిమి.

వైవినీప్రసాదు నాగవియందుఁ ద్రోసి యాసాధుపుంగవుఁడు మహారాజ్ఞి దర్బారు గాని కేఁగక మఱియొక వైపునకు బయలుదే రొక వంటశాలలోనికిఁ బోయి చేరెను. అచటఁ గొందఱు వ

ష్యులు కూడి యేమియో సేయుచుండిరి. వారా సాధుమహాత్ముని గాంచినంతనే సంభ్రమచిత్తులై లేచి భక్తిభావమొప్పఁ జేతులను గట్టుకొని నిలచిరి. సాధుపుంగవుఁడు వారి దెసఁ బరికించి, "నేనా జైమినీప్రసాదు నాగదియందుఁ జేర్చివచ్చితిని. అతఁ డసమాన ప్రజ్ఞానిధియగు మైమఱుఁడు. మనము వానినేమియుఁ జేయఁగాలము. మంచిది! అతఁ డేస్థానమున యోడనుండి దిగినవాఁడో యానదీతీరమునకు వానిని జేర్చిరండు. మఱియు నతఁడు భుజించుట కేదియో యొక పదార్థముకూడ నచట నుంపవలె" నని యాజ్ఞాపించెను.

తదనంతర మాసాధుపుంగవుఁ డచటనుండి తిన్నఁగా మహారాజ్ఞి సమీపమునకుఁ బోయిచేరెను. ఈసమయమునందున నామహారాజ్ఞి దర్బారు వెనుకటివిధమున లేదు. ఇపుడా సింహాసనములు గాని కుర్చీలు గాని యచట లేవు. ఆ యువతీజన సమూహమును లేదు. నేలపై నొక రత్నకంబళము పఱవఁబడియుండెను. దానిపై నామహారాజ్ఞియు, రమాసుందరియుఁ దన యశ్వము నొసంగి రమాసుందరి జైమినీప్రసాదుల వియోగమును గలిగించిన సుందరీమణియుఁ గూర్చుండి సంభాషించుచుండిరి. సాధుపుంగవుఁ డాస్థానమునకుఁ జేరి వారితోఁ, "జైమినీప్రసా దింటికి సూర్యుఁడనియు నైయాంరశేఖరుఁడనియుఁ దలంచి యుండవలెను. అతఁడు మిగుల సాధువనియు, సహజముగ మన కార్యములు సాధింపఁగలవనియు జగపతి నాతోఁ జెప్పియుండెను. ప్రస్తుతమున నతని యుపకారము గావింపవలసివచ్చెను.

రమాసుందరీ జైమినీప్రసాదులకు వియోగమును గలిగించిన సుందరాంగియే జగపతియని మాపాఠకమహాశయులు జ్ఞప్తికిఁ దెచ్చుకొనియెదరుగాక! జగపతియను నామమువలన నల్పబుద్ధులగు కొందఱు పాఠకులు చకితులగుట యొకవింత కాదు. మఱియు నా స్త్రీకి జగపతియను పురుషనామమెట్లు గలిగెనని యోజించుచుందురు. మఱి

యు నది యోజింపఁ దగిన విషయమే! ఆవిషయ రహస్యమంతయు రాఁబోవు సందర్భములయందు మీరలు తెలిసికొనగలరు.

జగవతి:—మంచిది. గతజల సేతుబంధనమేల? మనమిపుడు జైమినీప్రసాదు హస్తగతమున జిక్కియుండుట నిక్కువమైనది. మనమెట్టులేనియు వాని హస్తగతమునుండి వెలుపలఁ బడుటకుఁ దగిన యుక్తిని యోజింపవలెను.

సాధు:—మీరలీ యలజడియందుఁ జిక్కువలదని మీకు మరల హితోపదేశము జేయుచుంటిని. కుమారమహేంద్రనరేశసింహులు మిగుల బ్రతాపవంతులు. వారిని మన చేక్కించుకొని వారి దాయభాగమును మన వశపరచుకొనుట కష్టతరము. సహజకార్యముగాదు. మొదటి యుద్ధమునందే మీరెటుల మోసపోయితిరో చూడుఁడు. పరమేశ్వరుఁడటు లోసరింప కుండుఁగాక! జైమినీప్రసా దొకవేళ మరణించిన, లేక వాని నెవ్వరేనియు వధియించిన, నాపుస్తకము వాని యాధీనమందే యుండి యాజాడ మీకుఁ దెలియకుండును. దాన మీకు తప్పక యపోపతనము సంభవింపకమానదు. మీప్రాణము లెవ్విధంబునను రక్షింపఁబడవు.

రమాసుందరి:—నిక్కువము. మేము తప్పక హీనస్థితియందుఁ జూపఁబడుదుము.

సాధు:—నేను మీకార్యాచరణములకు విముఖుఁడనై యుందును. కాని ఏమి చేయుదును? నిరుపాయుఁడను, నన్ను మహారాష్ట్ర వంచిఁచి నావలన బ్రతినగైకొనియున్నది. నేను మీకు యుక్తాయుక్తములను బోధించుటదక్క మీకార్యములయందుఁ దోడ్పడఁజాలను.

మహారాష్ట్ర:—(సాధుపుంగవుని దెసఁ బరికించి) మఱియొకమాఱు ప్రి

యత్నించి చూచెదము. కార్యసాఫల్యము గలుగనిచో మీ యిష్టప్రకారము గావించెదము.

సాధు:—అదిమీయిష్టము! నేనావిషయమున నేమియుఁ జెప్పఁజాలను.

మహారాజ్ఞి:—(జగపతిరమాసుందరుల వైపునకుఁ గని) ఈకార్య నిర్వహణమునకు మీకిరువురుదక్క యెవ్వరును సమర్థులుకారు

జగపతి:—నాప్రాణములంబుల దత్కార్యసాధనమునకై ప్రయత్నించెదను.

రమాసుం:—మీయాజ్ఞ నౌదలఁ దాల్చెదను.

మహారాజ్ఞి:—ఇఁక మీరు వెడలి యేకాంతప్రదేశమున దద్యత్నమునకై మెలఁగుచుండుఁడు.

రమాసుం:—మా కార్యములను విభజించి తెల్పుట మంచిది.

మహారాజ్ఞి:—(జగపతి వైపునకుఁ గాంచి) వైమినీప్రసాదు హస్తగతమునఁ జిక్కియున్న పుస్తకమును గొనితెచ్చుట నీకార్యము. (రమాసుందరి వైపునకుఁ గని) కుమారి వసంతకళను వంచించి గొనితెచ్చుట నీపని.

సాధు:—కాని, మీరు మఱిరెండువిషయములను జ్ఞాపకముంచవలసియున్నది. కానిచో, వ్యర్థముగ మీ ప్రాణములను గోల్పోయెదరు.

ఇరువురు:—అవి యేవి?

సాధు:—ఒకటి, కుమారసురేంద్రసేనసింహులపైఁ జేయిచేసుకొనకుండుట! రెండవది, వైమినీప్రసాదునకు మీయిద్దఱిజాడ తెలియకుండుట! అట్లుకానిచో, నతఁడు మీప్రాణములను గొనకయే విడువకుండఁడు. మఱియు కానిచో మీరేమియుఁ జేయఁజాలరు. (రమాసుందరి చెవిఁగని) నీకుం దాతఁ డాదరభావమును గలిగియుండునని తలంచెదను. వాని కిపుడు నిజవృ

త్తాంతము తెలిసియున్నది. మిమ్ములను సమూలముగ నశింపఁ జేయుట కతఁడు తప్పక ప్రయత్నించును.

మహారాజ్ఞి:— నిక్కువము! అందిసుమంతయు సందియములేదు. కాని, జగపతిరమాసుందరు లిరువురు మిగుల జాకచక్యముఁ గలవారు. తమ్ము నిరంతరము మఱుగుపఱచుకొనియే సంచరించుచుందురు! (జగపతి రమాసుందరుల వైపునకుఁ గాంచి) మంచిది! మీరిఁక బోవచ్చును! భగవదేచ్ఛ యెటులున్నదో కనుగొనవలసి యున్నది!

ఇరువురు:— భీతిల్లఁ బనిలేదు. మేము మాకార్యములయం దప్రమత్తులమై మెలంగుచుందుము.

తదనంతర మాసభ ముగింపఁబడెను.

పదునాల్గవ ప్రకరణము.

రోహిణీగడ త్శ్మానాయుండలి యామహాశక్తి సమక్షమునకు బలిమొనంగఁ గొనిపోఁబడిన కుమారీచంద్రికయొక్కయుఁ గుమారనరేశాజితరజితేంద్రసింహులయొక్కయు వృత్తాంతములను మనము దెలిసికొనవలసియున్నది. కావున మనము రోహిణీగడమునకు బోవుదము. నడువుఁడు.

అవ్విధంబున నాఘాతకులు కుమారనరేశాజితరజితేంద్రసింహుల నాకస్మికము బంధించి వారిని నృష్టినారాయణసింహమహీపాలు సమక్షమునకు గొనిపోయిరి. మఱియు వార లాభూపాలున కాముఖ్వారి పరిచయము నొసంగిరి. వారి వృత్తాంతము నాలించినంతనే నృష్టినారాయణసింహుఁడు భయముఖక్రోధవిస్మయాక్రాంతుఁడగుచు, "వీర

లితఖ్ఖానాలోని కెటుల రాఁగలిగి" రని యోజింపసాగెను. కుమారిచంద్రికయు నచటనే కలదుగదా? కుమారనరేశసింహుఁడు మున్నగు వారి నామములను వినుటతోడనే యామె మిక్కిలి తల్లడిల్లుచు, "అకటా! ఇపుడు వీరిప్రాణము లెటుల సంరక్షింపఁబడును? ఓపుండరీకాక్షా! మధుసూదనా! వీరినెటుల కాపాడెదవో యాభారము నీయది. నాప్రాణములెట్టి దుస్థితియందు వెడలినను సమ్మతింతును గాని, పరోపకారపరాయణులగు వీరి మరణమును గన్నులారఁ జూడఁజాలను. ఆపద్బాంధవా! రక్షింపుము! రక్షింపు" మని దీనదయాపరుండగు నప్పరంధాముని తన మనంబున బెక్కుభంగుల వినుతింపసాగెను.

ఈసమయంబునఁ గుమారనరేశసింహుఁడు మున్నగువారికిఁ దోడ్పడుట కాతఖ్ఖానాయందెవరును లేరని యచటనుండిన వారలందఱకు దెలిసిన విషయమే. కాని, యోగీంద్రనాథజ్యోతిష్కుఁ డచట నధ్యక్షుని రూపమున నుండుట మాపాతక మహాశయులకుఁ దెలియని విషయము కాదు. అయిన నతఁ డొంటరిగ వారి కెటులఁ దోడ్పడఁగలఁడు? వానివలన నేమి కాఁగలదు? అతఁడా దినచర్యపుస్తకమును జదివియుండుటవలన నాతఖ్ఖానానిబంధనలనుబట్టి కుమారనరేశసింహుఁడు మున్నగు వారలు తప్పక దోరింపఁబడుదురని వానికి దెలిసియుండెను. అతఁడు దురంతవిచారసాగరమున మునింగి పరితపించుచుండ వాని నెమ్మనంబున కొక విషయము జ్ఞప్తికివచ్చుటచే వానికిఁ గొంత ధైర్యము చేకూరెను. కారణంబేమన, పండితజగన్నాథుఁడు వానితో, "నేఁడు కుమారనరేశసింహుఁ డైయారుగురు వెంట నిచటి కేతెంచునని యుఁ దదుపరి తాను గొంతపరివారముతో నచటికివచ్చి చేరుదునని యుఁ జెప్పియుండెనుగదా!" కానిమ్ము! నేని మహారాజును సంభాషణమున నెంపి కొంతకాలవిలంబనము జేసినచో, పండితజగన్నాథుఁడు మున్నగు వారిచటికివచ్చి చేరఁగలరు. తదుపరి యాపుండరీకాక్షుఁడే గల" డని తలంచి జ్యోతి

ష్కుఁడా భూపాలుని సమ్ముఖమునకుఁ బోయి వానితో:—

అధ్యక్షుఁడు:—భూపాలాగ్రణీ! కుమారనరేశసింహుఁడు తనంతట దా
ను మాచేఁ జిక్కుటవలన నాకధికసంతసము గలుగుచున్నది.

మహారాజు:—(ఆపాదమస్తక మధ్యక్షుని బాగుగఁ బరికించి) నీపలుకు
ల నాలించుటవలన నాకధికాశ్చర్యము జనించుచున్నది! నేఁడు
నీబుద్ధి స్వాధీనస్థానమై వెడలియుండలేదా?

అధ్యక్షుఁడు:—(తొట్రుపడుచుఁ గరములను జోడించి) మహారాజా!
అటులేల పలుకుచుంటిరి?

మహారాజు:—(కోపముతో) ఏమనుచుంటివి? నరేశసింహుఁడు తనం
తటఁ దాను వచ్చి యిచట బంధింపఁబడుటవలన నీకేల సంతస
ము గలుగుచుండెనో తెలుపుత దాని నెఱింగింపుము!

అధ్యక్షుఁడు:—నరేశసింహుఁడు మనవలన బంధింపఁబడిన సమాచార
ము నాలించి విజయేంద్రసింహుఁడు నిరుపాయుఁడై మీపుత్త్రుఁ
డు ప్రతాపనారాయణసింహుని మేము విడిచిపెట్టెదము. మీ
రును నరేశసింహుని విడువుఁడని వార్త నంపునని.

మహారాజు:—కావుననే, నీబుద్ధి స్వాధీనము వెడలియుండవలె
ను. లేదా, నీవు వేషధారివగు అధ్యక్షుఁడవు కావలయును.

అధ్యక్షుఁడు:—(కంపించుచు) జగన్నాథా! నేనేస్థానా నిబంధనలకు వ్యతి
రేకముగఁ బలుకుచుంటినని మీరిటుల వచించియుందురు.

మహారాజు:—ఔను! ఇప్పుడు దారికి వచ్చితివి. వారలీస్థానాయం
డుఁ జొచ్చుటవలన నాకమితాశ్చర్యము జనించుచున్నది. ఇపు
డీరోహిణీగడము విధ్వంస మయ్యెననియే తలంపవలెను. నేనె
వ్విధముగ నీస్థానా నిబంధనల నుల్లంఘింపఁ జాలను. త
త్కారణంబున నరేశసింహుఁడు మాస్నేహవారిని ఖండింపక దీర
దు మాటికము నంపునను మన నగరకానన్యము సంభవించుట

నిజము. నరేశసింహుఁడు తొలుత నెయ్యిచటి కరుదెంచియుండలే దు. వాని సైనికులు మొదట నీరక్షణార్థముగఁ బ్రవేశించి యిచటి విషయములన్నిటిని తెలిసికొని వెడలియుండురు. కావుననే కొన్నిదినములనుండి యిచటఁ దొడఁగుచుండిన ప్రతి విషయము నద్భుతముతోఁ గూడియుండుచున్నది. ఇదియును గాక, నీవిపుడు వచియించియుండిన మాటలనుబట్టి నీపైనను నాకు సందేహము గలుగుచున్నది. నీవు వేషధారివగు అధ్యక్షుఁడవు గాకుండిన, నరేశసింహుఁడిట్టివిధంబున నిచటి కరుదెంచుటవలన నీకధిక మనఃఖేదము గలుగవలయునే కాని సంతస మెన్నఁ డలవడియుండదు. మఱియు నియమానుసరణి నరేశసింహుఁడు ఖండింపఁబడుననియు, వానికి మాఱుగఁ బ్రతాపనారాయణసింహుఁడు చంపఁబడుననియు నీవు తలంచి యుందువు. ఇదియునుగాక విజయేంద్రసింహుని సైనికులు దమ నియమములకు జలాంజలి యొసంగి మద్యపానమునకు మాఱుగ విషమునుబ్రయోగింతురనియుఁ గొలఁదిదినములలో రోహిణీగడము నిర్మూలము కాఁగలదనియుఁ దలంపుచుండవచ్చు నీకధిక మనోవ్యథ జనించియుండును. అట్లుఁ గాక నీవు నాశనమును బ్రకటించియుంటివి."

సృష్టినారాయణసింహుని పలుకుల నాలించినంతనే జ్యోతిష్కుని నయనేంద్రియములు తెఱవఁబడెను. అతఁడు తన ప్రమాదమును పత్తించి మిగులఁ బశ్చాత్తాపము నొందుచు శిరమును వంచి యోజింప సాగెను. అంత సృష్టినారాయణసింహుఁడు తన పరిజనులఁ జీరి, "యీ కపటచిత్తుని కృత్రిమాధ్యక్షుని వేగమె బంధింపుఁ" డని యాజ్ఞాపించెను. మఱియు నితఁడు నిజముగ మన యధ్యక్షుఁడో లేక వేషధారియో బాగుగఁ బరిశీలింపుఁ" డనెను.

కుంరకాలము లో కారలా యధ్యక్షునిబట్టి విఱచికట్టి క్రిందఁబడ వైచిరి. తదనంతరము సృష్టినారాయణసింహుఁ డిరువురు సేవకులఁ బిలిచి, "వెంటనే వేఁడినీళ్ళు గొనితెం" డని యాజ్ఞాపించెను. "అచట నీళ్ళను గాచువారెవ్వరు స్వాధీనముగ లేదనియు, వైతఖ్ఖానాయందలి జలము నిరంతరము వేఁడిగనుండును గావున నాజలమును గొనితెచ్చుట యుచిత" మనియు నాసేవకు లాభూపాలునితో విన్నవించిరి. వారి పలుకల నాలించి సృష్టినారాయణసింహుఁడు "ఔనౌను. నేను మఱచితిని. మీరు వెంటనే వైతఖ్ఖానాలోని కేగి కొంత యుష్ణజలమును గొనిరం" డని వారితోఁ బలికెను.

ఇరువురు పరిచారకులు వేఁడినీళ్ళను గొనితెచ్చుట కొఱకై వైపున కుఁ బరుగిడిరి. కాని వెంటనే మగుడివచ్చి, "మహారాజా! తఖ్ఖానాపైకి వెడలు మార్గము బంధింపఁబడియున్న" దని నివేదించిరి.

మహారాజు:— ఏమి! ఏమాశ్చర్యము! ఆద్వారమెటుల బంధింపఁబడియున్నది?

ఒకఁడు:— ప్రభూ! అది మాకెటులఁ దెలియఁగలదు?

మహారాజు:— కాదు కాదు! అటులెన్నటికిఁ గాఁజాలదు. (తాళపుఁజెవిని జూపుచు) ఇదిగో! దాని తాళపుఁజెవి నాయొద్దనేయున్నది. ఈచెవి లేనిదే యా ద్వారము నెవరును బంధింపఁజాలరు.

రెండవవాఁడు:— మహారాజా! ఆవిషయమెట్టిదో మేము విన్నవింపఁజాలము. ఏలినవారు స్వయముగఁ జిత్తగించుట శ్రేయము.

సృష్టినారాయణసింహుఁ డచటినుండి లేచి తఖ్ఖానాపైకి వెడలు ద్వారము నొద్దకేగి యది బంధింపఁబడియుండుటఁ గనుగొని యధికాశ్చర్య నిమగ్నమానసుఁ డయ్యెను. మఱియుఁ దనయొద్దనుండిన తాళపుఁజెవిని వెడలించి యాద్వారమును దెఱచుటకుఁ బ్రయత్నించెను. కాని యటులఁ గాదయ్యెను. నేఁటిదనుక నతఁ డా తాళపుఁజెవి తోడనే యా

తక్షానాయందలి ద్వారము లన్నింటిని దెఱచుచు బంధించుచుండెను. కాని నేఁడేలనో యది నిరుపయోగ మయ్యెను. ఇట్టివిధంబులగు యద్భుతవిషయములు పుట్టఁగలవని సృష్టినారాయణసింహుఁడు కలనేని యు నెన్నఁడు దలంచి యుండఁడు. నేఁడిట్టు లాకస్మికము గలిగిన తాఱుమాఱులఁగని యతఁ డాశ్చర్యచకితుఁడగుచు మఱి యొక ద్వారము నొద్దకుఁ బోయి దానిని దెఱచుటకుఁ బ్రయత్నించెను గాని, ఫలితము గలుగదాయెను. ఇప్పుడు వానికి జనించిన దుఃఖమునకు మేరలేదు, సృష్టినారాయణసింహుఁడు కన్నుల నీరు నింపుచు, "అయ్యో! ఇప్పటి తక్షానాకను మాఱుచు నాయుపరిమాణము చెప్పిపోయినట్టులఁ దోఁచుచున్న" దని పరితపింపఁ దొడంగెను.

సృష్టినారాయణసింహుఁడు సంశయభీత మనంబుతోఁ నలువైపులకు గుఱ్ఱములును, సన్న్యాసునివలె మారి మాటి కావాళ్ళప్రదేశముతో నా ద్వారములను దెఱచుటకుఁ బ్రయత్నించుచు విఫలమనోరథుఁడగుచుండెను.

అంత నచటి మంటపమందలి భయంకరశిలావిగ్రహపు నోటి నుండి యొకవిధంబగు ధ్వని వెడలివచ్చుట వానికి వినఁబడెను. సృష్టినారాయణసింహుఁడును వాని పరిజనులు నాహాకారవము విని భయపడుచుంచి మిక్కిలి భీతిల్లుచు నావిగ్రహము వైపునకుఁ జూడసాగిరి. అనవపాలుడు దొలుతఁ గొంతభీతిల్లెను గాని, పిదప ధైర్యము దెచ్చుకొని యావిగ్రహము సమీపమునకుఁ బోయి దాని నోటియొద్ద చెవి యొగ్గి బాగుగ వినసాగెను.

కొంతసేపటివఱకు క్షణమైనను మౌనమై యుండెను. తదనంతర మాశిలావిగ్రహపు నోటినుండి, "హాహా! నీ యొద్దనుండిన తాళపుఁజెవి పదిహేనవ నెంబరు గదిద్వారమును మాత్రము తెఱవఁ గలదు. నీవు వ్యర్థముగ నేల శ్రమనొందెదవు! సత్యమునుసుత

ఘనముగ చంద్రికళను దానియందు బంధింపుము. కానిచో, మీప్రాణములకు ముప్పు వాటిల్లక మాన" దని కొంత స్పష్టముగ వినిపించెను.

ఈనూతనాద్భుత విషయమును గాంచియు, వినియు, భూపాలుని హృదయము భయాతిరేకంబున దడతడ కొట్టుకొన సాగెను, "బాపురే! ఈవిగ్రహ మెటుల మాట్లాడుచున్నది? నేఁటిదనుక మన మెన్నఁడొకమాటయైన నీవిగ్రహమునోటినుండి వెడలుట వినియుండలేముకదా! ఈమహాశక్తియం దెట్టి ప్రభావమో యుండుటచేతనే కాఁబోలు, పెద్దలీ మహాశక్తికి బలదానమొసంగు నియమము నేర్పఱచియుంచి"రని తలంచెను. కాని యాభూపాలున కట్టి క్షుద్రవిషయములందు విశ్వాసము లేనివాఁడగుటచే నట్టి యాలోచనయం దధికకాలము గడుపకఁ దన యొద్దనుండిన తాళపుఁజెవితో నాపండ్రెండవ నెంబరు గదిద్వారములను దెఱచి కుమారీచంద్రికళనందు బంధించివైచెను.

సృష్టినారాయణసింహుఁ డింక నీకార్యమునుండి తీరికగనియుండఁడు. అంతఁ బెక్కురు మనుష్యులను వెంటఁగొని పండితజగన్నాథుఁ డాతక్షణమే లోనికి వచ్చిచేరెను. మఱియు నరేశాజితరజితేంద్రసింహులు వివశులయియుండుటను గని వెంటనే వారి బంధనములను సడలించివైచెను. వాని కార్యాచరణములఁ గని సృష్టినారాయణసింహుని పరిజనులు కోపఘూర్ణితమానసులై వారిపైఁబడి తెగువతోఁ బోరనారంభించిరి. కుమారనరేశాజితరజితేంద్రసింహులును దమ కైదువులను దూసి యాపోరాటమందుఁ గదిసిరి. వారిమొనట నిలచి పోరునట్టి మేటిమగఁ డెవ్వఁడు గలఁడు? సృష్టినారాయణసింహుని పరిజనుల నిర్జించుటకు మన వైయూరులే యధికము. కొందఱు మృతినొందిరి. కొందఱు గాయముల నొందిరి. సృష్టినారాయణసింహుఁడు బంధింపఁబడెను. విజయేంద్రసింహుని పరిజనులలో నెవ్వరు మృతినొందలేదు. ఈకార్యములనుండి తీరిక గనిన పిదపఁ గుమారనరేశసింహుఁడు మున్నగు

[illegible]ంద్రికను వెదకసాగిరి.

ఆ[illegible]ఖానాయందుఁ దాఁగియుండిన [illegible] [illegible]లన్ని [illegible]గఁ వినియుండిరి. లలితాజ్యోతిష్క [illegible] వృత్తాంతము తయుఁ గుమారన రేశాజి [illegible] రజితేంద్రసింహునకుఁ దెలిపి కుమారిచంద్రికళ పాడెల్లిండవ తరగతిగది [illegible] [illegible] [illegible] [illegible] నుడివిరి.

పండితజగన్నాథుఁడు [illegible] [illegible] [illegible] [illegible] తాళపుఁజెవిం దీసికొని పాఠ్యాంశ [illegible] [illegible] [illegible] గాని, దానియందుఁ గుమారిచంద్రికళ [illegible] [illegible]. [illegible] దుఁజొచ్చెనో లేక, నాగరిక [illegible] [illegible]. ఈగది నుండి కుమారిచంద్రికళ [illegible] [illegible] [illegible] తులగుచుండిరి. ఆగ[illegible] [illegible] [illegible] గాంచి రజితేంద్రసింహుఁడు [illegible] [illegible] [illegible] [illegible] దీదిగువను లిఖించిన [illegible] [illegible].

గీ॥ జగపతి జగతిఁ బ్రబల [illegible]
ప్రబల కార్యంబులను [illegible],
మహిళమైనెపుడు [illegible]
లోకము[illegible] [illegible]॥

ఈపద్యమందలి భావ[illegible] [illegible] [illegible]. కాని, యిచట కుమారిచంద్రికళ [illegible] [illegible] [illegible] ని శ్చయించుకొ[illegible]. లలిత యీపద్యము [illegible] [illegible] [illegible] నవ్వెను. తక్కిన వారలామెతో, “[illegible] [illegible]” యని ప్ర శ్నింప నేమియుఁ బ్రత్యుత్తర [illegible]. [illegible], [illegible] రులామె నేల [illegible] [illegible] [illegible] యా మెను నిర్బంధించుటచే [illegible] “[illegible]! [illegible] విశేషకారణమేదియులేదు. నేను [illegible] [illegible] [illegible] ని

చటినుండి విడిపించితిని. (ఆమెను విడిపించుటకు తానె
గావించియుండెనో వాటినన్నింటిని జెప్పిన మీఁదట) తత్కారణ
మేంద్రసింహమహీపాలుని వలన నేనెంతయో పారితోషికమును
య జాలుదునను యాశతోనుంటిని. కాని,నాప్రయత్నమంతయు నిష్ప
లమయ్యెను. నాయాశయడుగంటెను. నేను కాంచుచుండగనే కుమారి
చంద్రికళ యీగదియందుఁ బంధింపఁబడినది. మీరీ గదిని తెఱచుట
వలన నేనామెను జూడగలుగుదునుగదాయని తలంచితిని. ఆమె తనంత
టఁ దాను నేగానిన పరిశ్రమయంతయు నామహారాజుతోఁ జెప్పియుం
డును. కాని, ప్రయోజనమేమి? ఆహా! భగవంతునిలీల మిగులవిచిత్ర
మైనది? అతఁ డెపుఁడేమి కావించునో యెవరికిని దెలియదుగదా! య
...యాలీలామానుషవిగ్రహుని చర్య...లను దలంచుటవలన నాకునగవు
వచ్చిన" దని తెలిపెను.

లలిత పలుకు లెల్లరకు విశ్వాసమును గొల్పియుండవచ్చును గా
ని,మన మైయారుల మానసములకు మాత్రము దృప్తిని గలిగింపఁ జా
లవయ్యెను. వారలు లలితతో నెటులఁ బ్రవర్తింతురో మనము చూడ
వలసియున్నది.

"ఇఁక మన మీస్థానాలో నిలచుట యుచితముకాదు. ఇచటఁ
గుమారిచంద్రికళజాడ చూపట్టునను విశ్వాసము నాకిసుమంతయును లే
దు. మఱియు నీతస్థానాయందలి యస్పృతవిషయముల కిచటి భూపాలుఁ
డే సంతోషితమనస్కుఁడగుచుండ నిఁక మన గణుతియేమికలదు? మన
కు సాధ్యమగునంత శీఘ్రముగ నిచటినుండి వెడలుటయే శ్రేయోదా
యక" మని పండితజగన్నాథుఁడు తన యనుచరులకు బోధించెను.

అచట మృతినొందినవారల నాతస్థానాయందే పూడ్పించి, సృ
ష్టినారాయణసింహుని వాని పరిజనులలో హతశేషులగు నొకరిద్దరను,
నపరాధుల విధంబున తమ వెంటఁగొనిరి. యోగీంద్రనాథజ్యోతిష్కుఁ

డాత్ఖానా తాళపుఁజేగుత్తెను బదిలపఱచుకొని దినచర్యపుస్తకమును
జేతఁ గొని యందఱివెంట నాతఖ్ఖానానుండి బయలుదేరెను. ఈమూ
ఱు వారలా తఖ్ఖానానుండి వెడలునపుడు యోగీంద్రనాథజ్యోతిష్కుఁ
డు లోని కితరులెవరుఁ బ్రవేశింపకుండ దానియుందలి ద్వారములన్నిం
టిని బంధించుచుఁ బోయెను.

ఆతఖ్ఖానానుండి యెల్లరు వెలుపలకు వెడలినపిదప లలిత కుమా
రనరేశసింహునితో, "రాకుమారా! నాపరిశ్రమయంతయు విఫలమగు
టవలన మిక్కిలి వెతనొందుచుంటిని. ఇపుడు కుమారిచంద్రికను గలిసి
కొను నాశయు నంతరించినది. నేను నామెవలెనే నిదు
ధింపఁబడియుంటిని. ఇఁక నాకు సెలవొసంగుఁ
డలిపోయెద" నని విన్నవించుకొనెను.

నరేశ:—నీనివాస మెయ్యది?

లలిత:—మధురానగరము.

రజితేం:—లలితచారిత్రము మిగుల దీర్ఘమైనదిగను మనము
చు నదిగను దోఁచుచున్నది. ఈమెను మన మహారాజు చెంత
కు గొనిపోవుట యావశ్యకము.

వం. జగన్నా:—ఆవశ్యమటులనే గావింపవలెను. కానినో, మహారాజు
మనపై గోపింపకమానఁడు.

ఐయూరుల మనోగతాభిప్రాయమును గుర్తించి లలిత యచటి
నుండి వెడలిపోవుటకుఁ గుమారనరేశసింహుఁ డనుజ్ఞనొసంగఁడయ్యెను.
నిరుపాయయై లలితయువారి వెంటఁబోవలసియేవచ్చెను. కుమారనరేశసిం
హుఁడు మున్నగు వారలెట్టి నియంత్రణయుఁ బరిశ్రమయు లేకయే విజ
యేంద్రసింహమహీపాలుని స్కంధావారమునకుఁ బోయిచేరిరి. లలిత
సన్మానపూర్వకముగ నొక డేరాయందుంచఁబడెను.

పదునైదవ ప్రకరణము.



మఱునటి దినము న స్థానమునందున విజయేంద్రసింహమహీ పాలుడు తన పట్టపురాణియగు-దొరసభచేర్చి రోహిణీగడమును గూర్చి సంభాషింపసాగెను. దానిప్రక్కనున్న అభయసింహుడును పండిత జగన్నాథదేవుడు ప్రధానులును గమరాకనరసింహుడును వాని స మీపమున గూర్చుండియుండిరి. వారు తమకు దెలిసియుండిన రోహి ణీగడ తత్త్వజ్ఞానవృత్తాంతములు నా భూపాలునకు వివరించి తెలిపిరి. తదనం తరము విజయేంద్రసింహమహారాజు అభయసింహునితో నిట్లు సంభా

...షించెను... మన మిప్పుడెట్టి యేర్పాటులను ...యున్నది?

...ప్రధానులిప్పుడు చెప్పినట్లు ... బాధింపఁబడియుం డిరో యట్టి దేశము నీ రాజ్యములో విజయమును బడసితిమి. ఈ రాజ్యమునకు మీరలే యధీశ్వరులు. ఇఁక నే విషయమునందును మనకెట్టి లోటును గలిగించు జాలరు. కాని, సృష్టినారాయ ణసింహుని తాలూకు సామంతులు ప్రతిఘటింపవలయునను విషయ మును మాత్రము జ్ఞాపకముంచుకొనవలసియున్నది.

విజయే:—సరియే! కుమారిచంద్రికా విషయమునను దగు ప్రయత్న మును గావింపవలసియున్నది.

అభయు:—ఔను! ఈ రెండు సామంతకులు విషయములే. కుమారి చంద్రికా విషయమున నేనేమియుఁ దెలుపఁజాలను. ఇఁక సృష్టినారాయణసింహుని విషయమున నాయభిప్రాయము తా లుగనే వ్యక్తపఱచుచుంటిని.

విజయే:—అతఁడు నిన్నటి దినము సభయందు మన కొలువుగా స్వీకరిం

చు నెడల మన మీరోహిణీగడముపైఁ గప్పముదు నిర్ణయించి
వానిని విడిచిపెట్టుటయే యుచితముగఁ దలంచుచుంటిని.

అభయ:-విన్నవించుకొనియుంటిని కదా! నాయభిప్రాయము కూడనదియే

రజితేం:—పిదప నతఁడు కృతఘ్నుఁడై మన శాసనము నుల్లంఘించునే
మో యెవ రెఱుంగుదురు?

అభయ:—నాకుఁ దెలిసియున్నంతవఱ కతఁడు విశ్వాసపాత్రుఁడనియు
సత్యసంధుఁడనియు నమ్ముచున్నాను. భగవంతుఁ డటులొన
రింప కుండుఁగాక! మధ్యగ నొకవేళ వాని మానసము మాఱిన
ను మనము దానిని సరకుసేయ నగత్యములేదు.

విజయేం:—సరియే! కానిమ్ము! (అజితసింహుని వైపునకుఁ బరికించి) సృ
ష్టినారాయణసింహు నిటకుఁ గొనితెమ్ము. కాని, శృంఖలాబ
ద్ధునిగ మాత్రము వానిని నాయెదుటికి గొనిరా
“చిత్త” మని పలికి అజితసింహుఁడు స
గొనితెచ్చుట కచటినుండి వెడలెను. మఱిం
వానిని వెంటఁగొని యచటికి వచ్చిచేరెను.
మాన్యవిషయములను సంభాషించుచుండిరి. సృష్టి
డు వినమ్రభావముతో విజయేంద్రసింహమహీపాలునకు
ములను జోడించి వాని సమ్ముఖమున నిలచెను.

విజయేం:—భూపాలా! ఇపుడు మీయభిప్రాయమేమి?

సృష్టినా:—నాకు వేఱేమియభిప్రాయమును లేదు. నాజీవితకాలమంత
యు మిమ్ముఁ గొల్చుచుండుటయే!

విజయేం:—తరువాత మీనీతియం దెట్టిమార్పు గలుగదుకదా?

సృష్టినా:—మిముంబోలు ప్రతాపశాలురగు భూపాలునియెడ వంచన
బుద్ధిగలవాఁ డతి దుర్మార్గుఁడనియే తలంపవలెను. మిమ్ము
నిందించు విశ్వాసము గలిగియున్న వాని నవివేకి యనవలెను.

మీ నైనికులలో నొకరొకరు పదునైదు రాజ్యములను విధ్వంస
ము చేయఁగలరనుట కావంతయు సందియము లేదు. ఈరోహి
ణీగడమున్న మహాద్భుతమైనదని నాకు సంపూర్ణవిశ్వాసము గలిగి
యుండెడిది. కాని నా యావిశ్వాసము భ్రమారూపమని యి
ప్పుడు తెలిసికొనఁగలిగితిని. మీ రెట్టి ప్రబలరాజ్యమునైనను
యుద్ధము నొనరింపకయే స్వాధీనము జేసికొనగలరు. మీ
నైనికులు రోహిణీగడమున్గవంటి జొచ్చి యేయేకార్య
ముల నొనర్చిరియో యెటుల తఖానాయందుఁ బ్రవేశిం
పఁగలిగిరో నాబుద్ధికేమియుఁ దట్టుటలేదు. కొన్నివందల
వత్సరములనుండి యీతఖానా రహస్యములు మంత్రములవలె
మిక్కిలి గోప్యముగ నుంచబడుచున్నవి. నిజమును యోజింప
...వాస్తవస్థితి తెలియదనియే భావింపవలసియున్న
...తరమైన తఖానాను సహితము స్వాధీనము జేసి
...గుల ప్రజ్ఞావిశేష మెంతకొనియాడినను దీ
...కు మీపై నధిక దయాకటాక్షము గలదు.
...ంభావమునుట తన చేతులతోఁ దన గొంతుక
...చుకొనుటయే యగుచున్నది.

సృష్టినారాయణసింహుని పలుకుల నాలించి విజయేంద్రసింహ
మహారాజు దరహాసవదనుఁడై వాని వైపునకుఁ జూడసాగెను. సృష్టినా
రాయణసింహుఁడు వచియించియుండిన మాటలయందు వాని సత్యసం
ధత వెల్లడియగుచుండెను.

విజయేంద్రసింహమహారాజు మిగులసంతుష్టాంతరంగుఁడై సృష్టి
నారాయణసింహుని తనసమీపమున గూర్చుండఁబెట్టుకొని వానితో:-
"సృష్టినారాయణసింహా! మేము మిమ్ము విడచుచున్నాము. మ
ఱియు రోహిణీగడసింహాసనముపై మిమ్ము మాకు సామంతునిగాఁ

నధిష్ఠించుచున్నాము. మీరు మాకు నిరంతరము లోఁబడి కప్పమును గట్టుచుండవలెను.

"భూపాలాగ్రణీ! నన్ను మీయాజ్ఞాధీనునిగఁ దలంచుకొని యున్నాను. ఇఁక రోహిణీగడ సింహాసన విషయ మొకటి కలదు. నేనాసింహాసనము నధిష్ఠించుటకుఁ గోరను. మీరు వేఱొకనిని మీసామంతునిగ జేసికొనుఁడు. నాకు మాత్రము మిమ్ము గొల్చుచు మీ కొలువునందుండుట కనుమతి నొసంగుఁడు."

"రోహిణీగడమును బరిపాలించుటకు మీకంటె సమర్థు లెవ్వరును నాదృష్టికి గోచరించుటలేదు."

"(కరములను జోడించి) రాజాధిరాజా! నన్ను క్షమింపుఁడు. ఈరాజ్యభారమును నాశిరమున మోపకుఁడు."

ఒక యరగంటకాల మట్లు వాదప్రతివాదములు జరిగినమీఁదట విజయేంద్రసింహమహారాజు స్వయముగ నృసింహనారాయణసింహుని రోహిణీగడ సింహాసనాధిష్ఠునిగఁ జేయఁ దలంచుచుండెను. నృసింహనారాయణసింహుఁడు దానిని నిరాకరించుచుండెను. తుద కతఁడు నిరుపాయుఁడై విజయేంద్రసింహమహీపాలుని యాజ్ఞను మన్నింపవలసియే వచ్చెను. తదనంతరము నృసింహనారాయణసింహుఁడు విజయేంద్రసింహమహీపాలునితో, "రాజకంఠీరవా! మీరొక సంవత్సరమువఱకు నీరోహిణీగడమందు నిలచి మాకు యుక్తమార్గముల నేర్పవలయును" నని మిక్కిలి వేఁడుకొనెను. అతనియందలి యుత్సాహ విశేషములను గాంచు కుతూహలము గలిగియుండిన వాఁడగుటచే విజయేంద్రసింహమహారాజు నెట్టకేలకు వాని ప్రార్థనము స్వీకరించెను.

నృసింహనారాయణసింహుఁడు బద్ధహస్తుఁడై యాఘనభూపాలుని దెసఁ గాంచి, "మహాశయా! మీరును మారాజ్యక్షేమమునకు లోఁబడిన

మైయారులును రోహిణీగడమందుఁ బ్రవేశించి కావించిన యద్భుత చర్యలను వినఁగోరుచుంటిని. దయాన్వితహృదయుఁడవై యావృత్తాంతమంతయు నాద్యోపాంతముగ వివరించి తెలుపుము. నాబుద్ధి యింకను గలఁత నొందుచునే యున్న” దని పలికెను.

అభయసింహుఁడు తా నొనరించియుండిన సకలకార్యములను సాంగోపాంగముగ జెప్పి సృష్టినారాయణసింహునకు వినిపించెను. తన యమాత్యుఁడగు దయానందుని యద్భుతచారిత్రమును విని యతఁడు కడుపుపగులునట్టుల నవ్వుచు, దయానందుఁడు మిక్కిలి యవివేకి యని తలఁచెను.

తదనంతరము దయానందు నటకు రావించి వానిని సృష్టినారాయణసింహునకు యాధీనపఱచిరి. మఱియు సృష్టినారాయణసింహుని యనుఁగు పుత్త్రుఁడు ప్రతాపనారాయణసింహునిఁగూడఁ గొనితెచ్చుటకుఁ గొందఱు భటులు కుమారిగడమునకుఁ బుత్తెంపఁబడిరి.

సకలకార్యములనుండి తీరిక గనిన పిదప లలిత విషయమును సంభాషింపసాగిరి.

అభయ:—(సృష్టినారాయణసింహునితో) భూపాలా! లలిత యెవరు?
ఆమె మీకొలువునం దెప్పటినుండి కలదు?

సృష్టినా:—మహాశయా! నేను లలితను బాగుగ నెఱుఁగను. ఒకమాసమునకుఁ బూర్వమై నాలు దినముల యంతరమున లలితా మనోరమ లను నిరువురు యువతులు నాసముఖమున కరుదెంచిరి. వారి వర్తనమును దుస్తులను గాంచుటవలన వారలొకానొక గౌరవకుటుంబమునకుఁ జెందియుందురని నాకుఁ దోఁచినది. నేను ప్రశ్నించినమీఁదట వారిరువురును దా మొక గౌరవకుటుంబమునకుఁ జెందినవారమనియు, దమ కష్టదినములు మూఁడునాల్గు మాసము లిచట ఁదలదాఁచుకొన నెంచితిమనియు వచి

యుంచియుండిరి. వారిపై జాలిపొడముటచే నేను వారిని సన్మా నపూర్వకముగ మాయింట నుంచితిని. వారి విషయమున నింతకంటె నధికమేమియు నాకుఁ దెలియదు.

అభయ:—తప్పక వారి చారిత్రము దేదియో గురుతర రహస్యము యుండవలెను. వారిరువురు సామాన్య పనివారలుగ నాకుఁ దోఁచుట లేదు.

జ్యోతిష్కుఁడు:—నేనొక యద్భుతసమాచార మెఱింగింపవలసి యున్నది.

అభయ:—ఆవిషయ మెట్టిది?

జ్యోతిష్కుఁడు:—ఒకరాత్రి చంద్రికలో విహరించుచు నా పరిజ్ఞానాసక్తిచే నేగాం చినపుడు నేను వారిరువురను వారి నామములతోఁ బిలిచియుం టిననియుఁ, దమనామములు నాకెట్టుల దెల్లమయ్యెనా యని వారలు చకితులై యుండిరనియు, త్రిజ్ఞానాన్వితులమగుటను గ్రహించు తఱి మీకు వివరించియుంటిని.

అభయ:—ఔనౌను! నాకు జ్ఞప్తికి వచ్చినది. ఆరీతిను మీరెట్లు గు ర్తింపగలిగితిరని మిమ్ము ప్రశ్నింపవలెనని యుంటిని.

జ్యోతిష్కుఁడు:—చాలును! నేనిప్పుడా యద్భుతవిషయమును వివరింప చుంటిని. సావధానచిత్తులై వినుండు.

అభయ:—మంచిది. శీఘ్రముగ వచింపుఁడు!

జ్యోతిష్కుఁడు:— నేనొకనాఁడు రోజాంగణముననున్న యొక తోఁటలో నా ర్చుండియుండ నామానసమున కేమియుఁ దోఁచకయుండుటచే, నాస్థానమునుండి లేచి యొకొకగదిఁ జెఱిచి చూడఁబోదొంగి తిని. నాచేఁ జిక్కియుండిన తాళపుఁజెవుల గుత్తి యందొక పెద్ద చెవికలదు. దానివలన నాజ్ఞానాలయమునందలి యన్ని ద్వారము లు తెఱువఁబడును. మిగత తాళపుఁజెవులు వేఱు కుపయోగప డునో యవి యెటువంటివో యాశ్చర్య యుంతదనుక నాకుఁ దెలి

యుడు.

అభయ:—మంచిది! తరువాత నేమి జరిగెను?

జ్యోతిష్కుఁడు:—ఆగదులన్నియు నంధకారమయంబుగ నుండెను. నా వెంట దివ్వెను గొనిపోయి యెంతదనుక జూడఁగలను? నేనొక గదియందు గోడపై మెఱయుచున్న యొక వస్తువును గాంచితిని. ఆగది యంధకారబంధురముగనున్నను నామెఱయుచున్న దొక చిత్తరువని నేను గ్రహింపఁ గలిగితిని. చీఁకటియందుఁ గూడ బాగుగఁ జూపట్టు నొకానొక రంగువలన నాచిత్తరువు చిత్రింపఁ బడియున్నది. దానియందలి ముక్కు, చెవులు, యింతయేల! శిరోజములు సహితము స్పష్టరూపముగఁ జూపట్టుచుండెను. ఆచిత్తరువుక్రింద "లలిత" యని పెద్ద యక్షరములతో వ్రాయఁబడియుండెను. నేను చాలసేపటివఱకు విస్మయాక్రాంతచిత్తుఁడనగుచు నాచిత్తరువు వైపునకుఁ బరికించుచుంటిని. తదనంతర మచటినుండి నాస్థానమునకుఁ బోయి కూర్చుంటిని. కొంతసేపటికి కుమారిచంద్రికవెంట లలితనుగాంచినతోడనే యాప్రతిబింబ మీమెదేయని నిశ్చయించుకొంటిని. ఆచిత్తరువు నాకక్ష్యానాయందుఁ జూచియుండుటచే లలిత యిచట నివసించునదియేయని తలంచియుంటిని కాని, యిపుడు సృష్టినారాయణసింహభూపాలునివలన నామె సమాచారము నాలించి యబ్బురపడుచుంటిని. లలిత యిచట నివసించునది కానిచో నామె ప్రతిబింబ మీకక్ష్యానాయందేల చూపట్టుచుండెనో యది దురూహ్యము.

సృష్టినా:—ఆశ్చర్యము! నేనింతదనుక నాచిత్తరువును జూచియుండలేదు.

విజయేంద్ర:—ఇవియేమాయె. మనమాకక్ష్యానాను సావకాశముతోఁ బరిశీలించునపుడింకను బెక్కుయద్భుతవిషయములందుఁ జూపట్టగలవు

స్పష్టినా:—అట్టి యవకాశము శీఘ్రముగ మనకు లభించునటుల నావ రాత్పరుఁ డనుగ్రహించుగాక! ఇఁక మనము రోహిణీగడము నకు శీఘ్రముగఁ బోయి చేరవలెను.

విజయేం:—(అభయసింహుని దెసఁగాంచి) కుమారమహేంద్రసింహు ని విషయమున నెట్టి యేర్పాటులు కావింపఁబడుచున్నవి?

అభయ:—మహారాజా! నే నావిషయమున నిశ్చింతగ నుండలేదు. చారులను నలువైపులఁ బుత్తెంచియుంటిని. నేనింతదనుక నీరో హిణీగడ కార్యములయందే చిక్కియుంటినిక దా? నేనిప్పుడు స్వ ముగ వానిజాడ నరయనేగెదను. కొంతకొంత జాడ యుఁ దెలి యుచున్నది.

విజయేం:—అదియెట్టిదో వచియింపుము!

అభయ:—నే నావృత్తాంతమును రేపటి దినమున వివరించెదను. నేటి కి తాళుఁడు.

విజయేంద్రసింహమహారాజునకుఁ దన పుత్రు లిరువురియందు దధి క వాత్సల్యముగలదు. కుమారమహేంద్రసింహుఁ డదృశ్యుఁడయిన విచారము వానిని మిక్కుటముగ బాధించుచుండెను. కాని యతఁడు తన మనోభావ మొరులకు వెల్లడించక దాఁచియుంచు నేర్పుకాఁడు! మఱియుఁ గాలగతిని దలంచువాఁడు. ఏ కార్యము నభయసిం హుఁడు తనయసమ్మతినిబ్రకటించునో యాప్రసంగము నభయసింహుఁ డు మరల నెత్తుదనుక, సాధారణముగ నాతఁడావిషయమున నేమియుఁ బలుకకుండును. తత్కారణంబున నతఁ డభయసింహునితోఁ గుమార మహేంద్రసింహుని విషయమున నేమియుఁ బ్రశ్నింపఁడయ్యెను.

మఱునాఁడు స్పష్టినారాయణసింహభూపాలుఁడు సేనానమేత ముగ విజయేంద్రసింహమహారాజును రోహిణీగడమార్గములోనికి వెంట గొనిపోయెను. మఱియుఁ గుమారనరేశసింహుని నామమున వాని విజ

యమును ఘనోత్సాహముఁ జేసెను. అన్నదానాదిమహోత్సవములు నెఱపదగిన సమయమై యుండినను గుమారమహేంద్రసింహుని యందలి జ్ఞప్తి వారలెట్టి యుత్సవములను గావింపరైరి.

నృసింహనారాయణసింహుని సన్మానప్రవర్తనములవలన విజయేంద్రసింహమహీపాలకుఁడును వాని పరిజనులును మిగులఁ బ్రసన్నచిత్తుల యయుండిరి. మఱునాఁడు దివాణఖానా యందొక చిన్న సభఁదీర్చి, "మనమిప్పుడేమి సేయవలయు"నని పర్యాలోచింపసాగిరి. ఆసభయందు విజయేంద్రసింహమహారాజును గుమారసేనాభయమోహనసింహులును జగదీశనగర్నాథయోగీంద్రనాథులును నృసింహనారాయణసింహ దయానందులును గూడియుండిరి. మఱియు వీరలేకాక మొగముపైన కాటుగను ధరించిన యొక మనుష్యుఁడును గలఁడు. వాని నభయసింహుఁ డాసభాంతరమునకుఁ గొనితెచ్చియుండెను. మఱియు నాతను మన్యుఁడు జామీనుమీఁద నాసభలోనికిఁ జేర్పఁబడెను.

విజయేం:—(అభయసింహుని జూచి పలికిరి) నీవెంట నరుదెంచిన యీసామాన్య మనుష్యుని యెదుట మన రహస్యవిషయములను సంభాషింపనగునా?

అభయ:—ఆఁ! ఆఁ!! ఎట్టి యనుమానించుటకును లేదు. మనము యథేచ్ఛగ సంభాషించుకొనవచ్చును.

విజయేం:—ఇప్పుడు మన కార్యములందలి ముఖ్యవిషయములను దెలుపుచుంటి నాలింపుఁడు. మనము కుమారిచంద్రికను జాడనరయుటొకటి! రెండవది, పెక్కువిషయముల నెఱుంగుటకును యోజించుటకును యోగ్యులగు యీతజ్ఞానాయందలి యద్భుత విషయములను దెలిసికొని విమర్శించుట! మూఁడవది, యున్మత్తునివలె ముందుగఁ గుమారమహేంద్రసింహుని జాడగనిపెట్టుట! (అభయసింహుని దెసఁగాంచి) కుమారమహేంద్రసిం

హుని జాడ కొలఁదిగ దెలియుచున్నదని నుడివితివికదా?

అభయ:—చిత్తము! నేనటులనే పలికియుంటిని. మఱియు నా సవిస్తర వృత్తాంతమంతయు మీకిపుడు తెల్లము కాఁగలదు. కాని యన్నిటికంటె ముందుగ రెండుమూఁడు విషయము (సృష్టినారాయణసింహుని వైపునకు సంకేతించి) శ్రీభూపాలుని ప్రశ్నించుటకుఁ దలంచుచుంటిని. తదుపరి మన మా విషయమున సంభాషింపనగును.

విజయేం:—మంచిది! అటులనే కానిమ్ము.

సృష్టినా:—ప్రశ్నింపుఁడు! ప్రశ్నింపుఁడు!!

అభయ:—మీకొలువునందు * దిలేరుసింహుఁడను మైయాయుఁ డొకఁడు గలఁడా?

సృష్టి:—ఔను! కలఁడు. అతఁడు మిగుల విశ్వాసపాత్రుఁడు! ఆర్జవయుక్తుఁడు. ఐయారితనమునందు నిరుపమానుఁడు. మఱియు దయానందకల్యాణసింహు లిరువురును వాని శిష్యులు. అతఁ డిచటనుండి పాఱిపోవుటవలన నామానసమున కధిక విచారము జనించినది. ఆశ్చర్యము! నేఁటికి మూఁడు దినములకుఁ బూర్వ మొక చింతగలదు. నేఁడు వేఱొక చింత గలిగియున్నది. దైవమాయ నెఱుంగ శక్యము కాదుగదా!

అభయ:—మీవచనములు నాకేమియు బోధపడుటలేదు. మీకుఁ గలిగియుండిన చింతలెవ్వి? ఆశ్చర్యమునకుఁ గారణమేమి?

సృష్టినా:—మొదట దిలేరుసింహుఁడు పాఱిపోవుటవలన గలిగిన చింత క్రోధవిస్మయములతోఁ గూడియున్నది. నేఁ డతఁడిచట లేకుండుటవలన గలిగిన చింత, యందాశ్చర్యము మాత్రమే కూడియున్నది. కారణంబేమన, నతఁడిచటనుండిన యిపుడు సంతోషపూర్వకముగ మీకార్యములందుఁ దోడ్పడును గదా యని.

* దిలేరుసింహుఁడు మాదవికి పితృవ్యుఁడు. వాని వృత్తాంతము మీభాగమందలి నాల్గవ ప్రకరణమునందు వివరించియుంటిమి.

అభయ:— [illegible] కలుగుటకుఁగారణమేమి? అతఁడేల పా
[illegible].

ఋషినా:— [illegible] చంద్రికను బలాత్కారపూర్వకముగ బట్టిం
చి [illegible] నాతో, "మీరట్టికార్యమును గావించు
ట [illegible] గాదు. [illegible] శాంత యశోవిశాలుఁడగు
విజయేంద్రసింహ[illegible]లునితో వైరమును గలిగించుకొనుట
యగుచున్నది. ఆ[illegible]గ వాని క్షేత్రపుత్రుఁడు మహేంద్రసిం
హుని [illegible]చున్నది. [illegible] వెంటనే యామెను విజయేం
ద్రసింహ[illegible] బుత్తెంచుట శ్రేయమని నాకు
[illegible]. వాని హితవాక్యములు నాచె
[illegible] గోపోద్దీపితమానసుఁడనై వానిని
[illegible]. నాకును రణవిజయసింహు (చంద్రికకు
మాతామహుఁడు) నకు శత్రుత్వము కలదు. దిలేరుసింహుఁడు
నా[illegible] గణేశసింహుఁడు రణవిజ
య[illegible] గలదు. గణేశసింహుని కూతురు
[illegible].

అభయ:— [illegible]. [illegible] నామెను బాగుగ నెఱింగియు
న్నాము.

ఋషినా:— [illegible] అగ[illegible] మరణించి నేఁటికి జాలకాల
[illegible]. [illegible] రణవిజయసింహునకును నాకును మనో
వైమనస్య[illegible]. తత్కారణంబునఁ గుమారిచంద్రి
కను బట్టి[illegible]ంచి నా[illegible]నకు వివాహమును గావింపఁ
దలంచు[illegible] దిలేరుసింహు[illegible] మిక్కిలి చెడుగాఁదోఁచెను
వానిహైఁగల [illegible] నామానసమునుండి తొలఁగి
పోయినవి. [illegible] కూతురు మాధవి వాని

తోడ్పాటున కుమారీచంద్రరేఖ నిచటికిం దెచ్చి వివాహముచేసికొని పోవునను చింత నాకుం గలుగుటచే నేను వానిని బంధించుటకుం గృతనిశ్చయుండనైతిని. అతండు నాయనుంగుల [illegible] గుర్తెఱింగి యెచటికిం బారిపోయెనో తెలియదు.

అభయ:—ఇపుడు మీయభిప్రాయ మేమి? అతండు దోషియనియా? నిర్దోషియనియా?

సృష్టినా:—కాదు కాదు అతండు దోషరహితుండని నమ్ముచున్నాను. నా ప్రమాదమును దలంచి యుబ్బుకొనుచున్నాను. పశ్చాత్తాపము నొందుచుంటిని. నాకిప్పుడు భాగ్యవశమున వానిం జూపిన నా ప్రమాదమును వానికి దెలిపి నాయపరాధము క్షమింపుమని [illegible] దును.

అభయ:—నాకిట్టిమేనియుం [illegible] వాని జూపగ గొనగలను.

సృష్టినా:—మీరు కోరిన పారితోషికము [illegible] మఱియు మీ యుపకారభరము [illegible].

అభయ:—నేను దిలేరుసింహుని నాడ గనిపెట్టి [illegible] మాటనే వానిని మామహారాజు వారియొద్ద [illegible]. నేను వానిని నాయనుచరునిగం జేసికొనం గోరుచుంటిని. ఇదియే మీరు నాకొసంగ వలసిన పారితోషికము.

సృష్టినా:—నేను స్వయముగ నిజముగ [illegible] కోరియుండ నేను వేఱుగ ననంగ నేమున్నది? నేను సంతోషపూర్వకముగ వానికి సమ్మతి నొసంగుచుంటిని. మీయొద్దనే యుంచు వానిని జేర్చుకొనుడు.

తదనంతర మభయసింహుండు [illegible] ధరించి తనపత్రికను గూర్చుండబెట్టుకొని [illegible] అతండు

తన మోముపైనుండి వకాబును దొలగించి క్రిందఁబడవైచెను. మఱి యు సృష్టినారాయణసింహుని చరణములపై వ్రాలి, "భూపాలాగ్రణీ! నాతప్పులను సైరింపుఁ"డని వానినిఁ బ్రార్థించెను. ఆభూపాలుఁడు వా నిని గుర్తించి సంతోషపూర్వకముగ లేవనెత్తి ప్రీతితో కౌగలించుకొనె ను. మఱియు వానితో, "కానుకాదు. ఆనేరమంతయు నాయదియే. నీయందనుమాత్ర దోషమైనను లేదు. తదర్థమై నేను మిగుల లజ్జిం చుచుంటి" ననెను.

దిలేరుసింహుఁ డచటనుండి వెడలి యభయసింహుని సమీప మునకుఁ బోయి కూర్చుండెను. అభయసింహుఁడు వానితో, "దిలేరు సింహా! వింటివికదా! ఇపుడు నీవు విజయేంద్రసింహ మహారాజు పరిజను లలోని వాఁడవైతివి" అనెను.

దిలేరు:—ఔను. నేనవశ్యము మీవాఁడను. మీరు మామహారాజు వలన ననుజ్ఞబడసియే యుంటిరికదా! ఇఁక నాటంక మేమికలదు?

విజయేంద్రసింహమహీపాలుఁ డాశ్చర్యనిమగ్నమానసుఁడగుచు యీసంభాషణమంతయు నాలించుచుండెను. తదనంతర మతఁ డభయ సింహుని దెసఁగాంచి, "దిలేరుసింహు నీవెచటఁ గలసికొంటివని" ప్ర శ్నించెను.

అభయ:—ఇతఁడు నన్ను గలసికొని తనవృత్తాంతమంతయు నాకుఁ దె లిపియుండెను. మఱియు నితఁడు ముఖ్యముగ మనకొక మ హోపకారమును గావించియుండెను.

విజయేం:—అది యెట్టిది?

అభయ:— ఇతఁడు మన కుమార మహేంద్రసింహుని జాడ గని పెట్టి యుండుటయేకాక వాని సంరక్షణార్థమై తన యనుచరుల నెక్కుండ్రను నియమించియుంచెను. మఱియుఁ గుమారమ హేంద్రసింహున కెట్టివిధంబగు కష్టము గలుగఁ జాలదనియు

నిశ్చయము నిశ్చయముగఁ జెప్పుచున్నాను.

విజయేం:—(అత్యంత సంతోషముతో దిలేరుసింహుని వైపునకుఁ గాంచి) నాయకుఁడు ప్రస్తుతఁ డిప్పుఁడిచట నెక్కడనుండఁ గలఁడా?

దిలేరు:—భూపాలాగ్రణీ! నే నాస్తమానవగ్రామము మంత్రిశేఖరుఁడ భయసింహునకుఁ దెలిపియుంటిని. వానివలన మీరు వినఁగలరు. మీరా విషయమును జరిపించుకొనుటకు వినియోగింపఁగలరు. నేనిచటికి కార్యవశమున వచ్చియుంటినో యది తీరినది. ఇప్పుడు నేనిచట కాలము వృథాపుచ్చుట చక్కనిది కాదు. ఇఁక నాకు సెలవొసంగుఁడు. కారణంబేమన, నేను శీఘ్రముగఁ గుమార మోహనసింహుని చెంతకుఁ బోయి చేరుటకుఁ దలంచుచుంటిని. నా వెంట నొక నమ్మకుని బంపుచుండుఁడు. మా కార్యము అతిత్వరితముగ నెరవేఱఁగలదు.

విజయేం:—(సంతసముతో) మంచిది! నీ యిష్టమువచ్చిన వానిని వెంటఁ గొనిపోవచ్చును.

దిలేరు:—అటులయిన, మోహనసింహుని నా వెంటఁ బంపుఁడు.

విజయేం:—నీవు సంతోషపూర్వకముగ వానిని గొనిపోవచ్చును. (మోహనసింహుని జూచి) నీవు సన్నద్ధుఁడవు గమ్ము.

మోహన:—మహారాజా! నేను నిరంతరము మీ యాజ్ఞలను సంపూర్ణముగ నమ్మెద. (దిలేరుసింహుని వైపునకుఁ గాంచి) నడువుఁడు. మనము వీరిని విడిచిపోవుదము.

దిలేరుసింహుఁడు మోహనసింహుని వెంటఁగొని యచటినుండి బయలుదేరెను. ఇచట విజయేంద్రసింహమహారాజు మున్నగువారలు తమ కర్తవ్యమును గూర్చి యోచింపసాగిరి. ఒకగంట కాలము వఱకు వారలు సంభాషించిన పిదప, ఇఁక నేమియుఁ బ్రశ్నింప నగత్యములేదు. మనము వేయివిధంబులఁ బ్రయత్నించినను నామె తన

జవృత్తాంత మెన్నటికిఁ దెలుపను. కావున నామె యెచటికిఁ బారిపోకుం డగ మహాజాగ్రత్తతోఁ గాయుచుండవలెననియు,తత్స్థానమునందు సంచరించి నిప్పితి సంతయుఁ జక్కఁగ నరయవలయు ననియు వారలు నిశ్చయిం చుకొనిరి.

పదునాఱవ ప్రకరణము.

మేమిపుడు మనోరమవృత్తాంతమును లిఖించుట యావశ్యకము గఁదలంచు చుంటిమి. మాపాఠకమహాశయులు నామె సమాచారము లను దెలిసికొనుటకు నుత్కంఠితులై యుందురు. మన మామనోరమను రోహిణీగడదుర్గమునందుఁ గుమారిచంద్రికళ నివసించుచుండెడి మందిరో ద్యానమునందు విడచియుంటిమి. కుమారి చంద్రికళ యెవ్విధంబునను లలితకుఁ జిక్కరాదను యోజనయం దామనోరమ నిరంతరము దగిలి యుండుచుండెను.

లలిత కుమారిచంద్రికళను వెంటఁగొని మిద్దెపైనుండి కన్నపుదారిని యావిచిత్ర మందిరములోనికి దిగిన తోడనే యాసమాచారము మనో రమ యెఱింగి యావృత్తాంతమును మహలునందెల్లెడల వ్యాపింపజేసె ను. మఱియుఁ దా నిపుడేమి సేయవలయునాయని యోచింపసాగెను. లలితాచంద్రికళ లామందిరము లోనికి దిగిన పిదప "పట్టుఁడు, బంధిం పుఁడు. పోనీయకుఁ" డని యఱచుచుఁ గొందఱు మనుష్యు లాకన్న పుదారిని లలితాచంద్రికళలు పోయిన మందిరములోనికి దిగిరని మే మొక ప్రకరణమందు లిఖించి యుంటిమి.

మనోరమయు నొకచిన్న మూటను దన నడుమునకు బిగించికట్టి యాసాహసపుత్రుల వెంటఁ దాను నామందిరములోని కరిగెను. ఆ కలవరపా

టునందుననను సందడియందున నామె యామందిరము లోనికిదిగిన సమా చార మెవ రెఱుంగరు. ఆగదియంతయుఁ గాఢాంధకారబంధురమైయుండె ను. మనోరమ వెంటనే రెండవగదిలోనికిఁ బోయి ద్వారమును బంధించు కొనెను. తత్కారణంబున దానిలోనికి దిగిన మనుష్యులు ముందున కేగుటకు మార్గము లభింపక నిరుపాయులై వచ్చిన దారిని మఱల పోవలసి వచ్చెను. మఱియు వారలాభూపాలున కాసమాచార మెఱిం గించిరి. మనోరమమాత్ర మామందిరమునుండి మఱలక యచ్చట నొక మూల దాఁగియుండెను.

ఆమందిరమందు మూఁడు ద్వారములు కలవనియు, దానియెదుట నిరంతరము పెక్కుమంది స్త్రీలు కావలి కాయుచుందురో యది వెలుపలికేగు ద్వారమనియు, రెండవద్వారము దెఱవఁబడి యుండెననియు, మూఁడవ ద్వారమును దెఱచి లలిత చంద్రికలను వెంటఁ గొనిపోయెననియు, ము న్నొక ప్రకరణమందు లిఖించి యుంటిమి.

ఆ రెండవ ద్వారము లోపల నొక వసారాగది కలదు. ఆ వసా రాగది ద్వారమువఱకు నా మనుష్యులు లలితాచంద్రికలను వెద కుచువచ్చి ముందునకేగు మార్గము లభింపకుండుటచే మఱలిపోయి యుండిరి. వారలామందిరమునుండి వెలుపలకు వెడలినపిదప మనోరమ తన నడుమునకు బంధించి యుంచిన మూటనువిప్పి దానినుండి సామా నులను వెడలించి యొక మైనపు వత్తిని వెలిఁగించెను. మఱియు నా ప్రకాశమం దాగదియందలి నలువైపులఁ బరికింప సాగెను.

ఆ వసారాగది నలువైపుల గోడల వలన నావరింపఁబడి యుం డెను. ఆ గోడలపై మిక్కిలి భయావహములగు పెక్కు చిత్రములు చిత్రింపఁబడి యుండెను. కాని మనోరమ వానిపై నించుకేనియు దృష్టి నిడదయ్యెను. ఆగదికి మధ్య జానెడు జానెడు యెత్తుగల పసు నొకండు రేకు డబ్బాలోకగోళాకారముగల యాసనముపైనుంచఁబడి

యుండెను.

ప్రతి డబ్బాపైన మనిషి పుఱ్ఱె లొక్కొక్కటిగ నుంచఁబడి యుండెను. మనోరమ యాడబ్బాలవంక నిదానించి చూడఁదొడంగెను. ఒక డబ్బాపైన మాత్రము సగముపుఱ్ఱె కలదు. అందొక కపాలముక్రింద డబ్బా లేక యాసనముపైఁ బడియుండెను. లెక్కించువానివలె నాపుఱ్ఱె క్రింద డబ్బా లేకుండుటను గాంచి మనోరమ యధికాశ్చర్యమును జెందుచుండెను. మఱియు సగము పుఱ్ఱెయుండిన డబ్బామొదలుకొని యా డబ్బాలను లెక్కింపసాగెను. మఱియు నేకవ పుఱ్ఱెక్రింద డబ్బా లేకుండుట నెఱింగి, "అహహా! దీనిక్రింది డబ్బాను లలితయే తీసుకొనిపోయి యుండును. తాళపుఁజెవి యుండిన డబ్బా యదియే కదా? ఈ విషయ మామెకెట్లు తెలిసెనో" యని యభిప్రాయమునుగ నామెనోట వెడలి వచ్చెను.

మనోరమ మరల నా డబ్బాలను లెక్కింపఁ దొడంగెను. విఱిగి యుండిన పుఱ్ఱెయున్న దానిమొదలుకొని యిరువదిరెండవ డబ్బాను లెక్కించి దానిపైఁ గలపుఱ్ఱెను గ్రిందనుంచి యా డబ్బాను దీసికొనెను. మఱియు దానిని బాగుగ నిదానించి యా డబ్బాను బలప్రార్శ్వకముగ భూమిపై మోదెను. తోడనే యది నాలుగు ముక్కలుగ నట్టేయున్నట్టుల నాలుగు తునకలయ్యెను. దానినుండి యొక తాళపుఁజెవి వెడలి భూమిపైఁబడెను. దానిని గాంచిన తోడనే మనోరమకు సగము ప్రాణము వచ్చెను. మఱియు నామె ప్రమోదాశ్చర్యములతో "మంచిది కానిమ్ము! లలిత నెట్టుల చతురాలనుగ నొనరింతునో చూచెదను" మని తనలోఁ దాననుకొనెను.

తదనంతరము మనోరమ యా తాళపుఁజెవిని జేతఁగొని కార్యావలంబమునకు గడంగెను. ఆ గది గోడయందొక యులమారు కలదు. మనోరమ దానిని యా తాళపుఁజెవితోఁ దెఱచి చూచెను. దానియందుండి క్రిందికిఁ బోవు నొక మెట్లు నిర్మింపఁబడి యుండెను.

ఆమె నిశ్చింతగ నా తంతియలపైనుండి క్రిందికి దిగి యొకగదియందుఁ బ్రవేశించెను. దానియందొక సింహాసనముపై నొకమూరెడు పొడవును సంతకంటె గొంచెము తక్కువ వెడల్పును గల యొక తామ్ర మంజూషము గలదు. మనోరమ దానిని పైకెత్తి బాగుగఁ బరికించుచు దానిపైఁ గొన్ని యక్షరములు చెక్కఁబడియుండుటఁ గనుగొనెను. ఒక విధమగు తైలముతో బూయఁబడియుండుటచే నవి తుప్పుపట్టక నిగనిగ మెఱయుచుండెను.

ఆమె దానిపైఁగల యక్షరములను జదువలేక [illegible] దనతో దానిఁ గొనుచు నలువైపులఁ బరికింప సాగెను. ఆ గదియందు రెండు ద్వారములు గలవు. ఒకటి గోడయందును రెండవ ద్వారము భూమి యందును గలవు. ఆమె మొదట గోడయందుగల ద్వారమునఁ బ్రవేశించెను. దానియందుఁ బైభాగమునకు వెడలుటకై కొన్ని సోపానములు నిర్మింపఁబడియుండెను. మనోరమ నిర్భయముగ నామెట్లపైనుండి పైకి వెడలిపోయెను. అచ్చట నొక చిన్నగది గలదు. దాని గోడలు నలుబదైదు గుజ మనుష్యులకంటె నధికముగఁ [illegible]. ఆగదిగోడల యందు నలువైపులఁ జిన్నచిన్న రంధ్రములనేకములు గలవు. ఆమె వెలుఁగొందుచుండిన మైనపువత్తిని జల్లార్చి యందొక రంధ్రమునకు నేత్రమును జేర్చి చూడసాగెను. మందిరమునందొక సింహాసనముపైఁ గూర్చుండి యుండిన భయంకర శక్తిస్వరూపమును గని యా స్థానము తయు నామె నిలుచుండియున్న స్థానమునకు [illegible] నుండుటయు. ఆమహాశక్తి విగ్రహాంతరమునందు నొక ప్రకాశమానమగు [illegible] ప్రకాశించుచుండెను. కొంతసేపటికి మనోరమ యచట [illegible] స్థానాధ్యక్షుని, లలితా చక్రికవలను [illegible] చెను. మఱియు నామె యొకయువతి యామహాశక్తికి బలియొసంగఁబడుటయుఁ గుమారవర్మ [illegible]

డుటయుఁ గనుఁగొనెను. ఇదియునుగాక కుమారచంద్రికళన రేశసింహుల యేయే వృత్తాంతముల మేము పైన లిఖించి యుంటిమో వాని నన్నింటి నామె పరికించి యుండెను. తదనంతరము మనోరమ యచటనుండి క్రిందికి దిగి యందలి ద్వారమును తన యొద్దనుండిన తాళపుఁ జెవితోఁ దెఱచి యేమార్గమున నాభూపాలుఁ డాతఖ్ఖానా లోనికివచ్చి పోవుచుండెనో యా మార్గము లోనికిఁ బోయి చేరెను. మఱియు నామార్గమందుఁగల ద్వారములన్నింటిని తన యొద్దనుండిన తాళపుఁజెవితో బంధించి వైచెను. ఆద్వారములకుఁ దాళములేగాక గొళ్లెములునుగలవు. వానినికూడ నామె తగిలించుచుండెను. ఈకార్యములనుండి తీరిక గనిన పిదప నచటనుండి యాభయంకరమూర్తియు సృష్టినారాయణసింహుఁడు మున్నగువారలు చూపట్టుచుండిరో యా స్థానమునకు మరలఁ బోయి చేరెను. మఱియు ద్వారములు బంధింపఁ బడి యుండుటచే సృష్టినారాయణసింహునకుఁ గలుగుచుండినకలవరపాటు నామె కన్నులారఁ గాంచియుండెను.

ఆమె తరుణమును గనిపెట్టి యచటనుండి క్రిందికిదిగి యాభయంకరమూర్తికి క్రిందనుండిన తఖ్ఖానాలోనికిఁబోయిచేరెను. ఆమెయే కొంత సేపటివఱకు నేదియో వదరుచు, "భూపాలా! నీయొద్దనుండిన తాళపుజెవి పండ్రెండవ తరగతిగది ద్వారమును మాత్రమే తెఱవఁగలదు, మున్నగు మాటలను పలికి సృష్టినారాయణసింహుఁడు మొదలగు వారినిఁ జకితులనుగ నొనరించియుండెను. తదనంతర మాభూపాలుఁడు తాను వచియించిన విధంబునఁ గుమారిచంద్రికళను బండ్రెండవ తరగతిగదియందుఁ బంధించునో లేదో చూడవలయునని యచటనుండి మరలఁ బైకిఁబోయి యారంధ్రములలోనుండి చూడఁదొడంగెను. మఱియుఁ గుమారిచంద్రికళ యాగదియందు బంధింపఁబడుటను గాంచి వెంటనే యామె తఖ్ఖానాలోనికి దిగిపోయెను. అచటనుండియే యాగది యను

గుత్తునుండి యొక సురంగము వెడలియుండెను. దానిమిద్దె బాగు గఁ గ్రిందికి నిర్మింపఁబడియుండుటచే నామె యాసురంగమందుఁ గూర్చుండి నెమ్మదిగాఁ బ్రాకవలసివచ్చెను. కుమారిచంద్రికళ బంధింపఁ బడియుండిన గదికిసమీపమునే మిద్దెకులోపలివైపున నొకచక్రము గలదు. మనోరమ యాచక్రమును బట్టుకొని గిరగిర ద్రిప్పుటచే నాగది యడుగుత్తున నుండిన యొక ఱాతిపలక యొకవైపునకుఁ దొలఁగిపోయెను. మనోరమ తనఁపైటి చెఱఁగుతోఁ దన ముఖమును ముసుఁగుపఱచుకొని కుమారిచంద్రికళ సమీపమునకుఁ బోయి నిలచెను.

పాపమా చంద్రికళ వివత్సరంపరలవలన విభ్రాంతమనస్కయై యుండెనుగదా? చేతనొక మైనపువత్తిని గొని యాకస్మికముగా తన సమీపమునకు మనోరమ యరుదెంచుటను గాంచి యామె మిగుల సంక్షుభితమనస్కయయ్యెను. ఏభూతపిశాచమో తన్ను బాధించుట కరుదెంచి యుండునని తలంచి యామె భయాతిరేకంబున గెవ్వున యఱచి మూర్ఛాగతయయ్యెను.

మనోరమ వెంటనే తన మొలనుండి యొక యరకుసీసాను వెడలించి, యామెకు వాసన జూపించి గాఢమూర్ఛను గలిగించెను. అటు పిమ్మటఁ దనమూటనుండి సామానుల వెడలించి యొక కాగితముపై "జగపతి జగతిఁ బ్రజల వంచనముచేసి" యను పద్యమును వ్రాసి యందుఁ బడవైచెను. మఱియుఁ దన నడికట్టునుండి యొక దుప్పటిని వెడలించి దానియందుఁ గుమారిచంద్రికళను మూటగట్టి క్రిందకుదించి మరల నాచక్రమును దిప్పి యామార్గమును బంధించివైచెను.

ఆసురంగ మాగదిక్రిందనే యంతమొందకఁ జాలదూరము వఱకు వెడలియుండెను. ముందునకుఁ బోయినకొలఁది దానిమిద్దెయెత్తు వెడల్పులు పెరుగుచుఁ బాగుగ నిలచి నడచుట కనువుగలుగుచుండెను. కుమారిచంద్రికళను బంధించిన మూటనుగొని మనోరమ యాసురంగ

మార్గమున బోవుచుండెను. దాదాపునూరడుగుల దవ్వువెడలిన పిదప నామెయొకద్వారమును దాటి వెలసివచ్చెను. మనోరమ యాద్వారమును తనయొద్దనుండిన తాళపుచెవితోడనే తెఱచెను. పిదప నాద్వారమును దాటి వారల నాసురంగమునుండి బయలుదేరెను. ఒకయరగడియకాలము నడచిన పిదప నాసురంగమంతమయ్యెను. మఱియుఁ దానొక కొండగుహయొక్క ముఖద్వారమున నుండుటఁ గనుగొనెను.

మనోరమ యచట నిలచి నలువైపులగలయఁగని గట్టిగా సీలవైచెను. కొంతసేపటికి నల్దెసలనుండి యైదుగురు మనుష్యులచటికివచ్చి చేరిరి. వారిలో నొకఁడు ముందునకు వచ్చి, “ఎవరు? జగపతిగారా” యనెను.

మనోరమ:— ఔను! కేశవా! మీరిచటఁ జాలదినములనుండి కష్టముల నొందియుందురు.

కేశవ:— మీరొకొన్ని దినంబులనుండి ప్రాణసంకటమగు కార్యమందుఁ జిక్కియుండిరి. మేము విడిసైదానమందుఁ గలము. మావిషయమును వేఱుగ మీరు యోజింపనవసరములేదు.

మనోరమ:— ఆముసలిని దీసికొనుఁడు. చంద్రకళ చేజిక్కియున్నది. మీరలీతనిఁ గొని సాధ్యమగు శీఘ్రముగ నిచటినుండి పారిపొండు.

తదనంతరము వారలాముసలి చంద్రకళ మూర్ఛాగతయై పడియుండిన [illegible]గొని యచటినుండి బయలుదేరిరి.

ఇప్పుడు [illegible] జగపతి హస్తగతమున జిక్కియుండెనని మాపాఠకమహాశయులు గ్రహించియుందురు. ఏజగపతి? రమాసుందరి వైమినీపుత్రులకు వివాహములు సంఘటింపఁ జేసిన సుందరాంగి! మహారాష్ట్ర దస్యుసంఘము రమాసుందరి సింహాసనమునకుఁ బ్రక్క యాసనముపైఁ గూర్చుండియుండిన సుందరాంగి! జైమినీపుత్రసాదు

నను నీప్రాణములను గొనకయే మిన్నకుండఁ జాలమని భీతిఁగొల్పిన జగపతియే!

మేమిరాదిగువను లిఖించుచుండిన విషయములను జదివి మా పాఠకమహాశయులు చకితులగుటయే కాక విస్మయాక్రాంత చిత్తులగుదురు. దానితోపాటు, దేనికారణమున జైమినీప్రసాదు తన ప్రాణములను గాపాడుకొనగలిగెనో యావాక్యము (ఒక మనుజుని రక్తముతో లిఖింపఁబడిన పుస్తకము) గూడ వారికి జ్ఞప్తికి రాఁగలదు.

మనోరమ నిజముగ జగపతియొక్క నెపల రమాసుందరియు లలిత కావలయునని మా పాఠకమహాశయులు తప్పక తలంచియుందురు. కారణమేమన, జగపతిరమాసుందరు లిరువురు నొక మనుజుని రక్తమువలన వ్రాయఁబడియుండిన పుస్తకముయొక్క రహస్యము నెఱింగియుండిరి. రోహిణీగడమునందు జగపతి (మనోరమ) యెప్పుడు లలిత యెదుట నాపుస్తకము పేరెత్తెనో యపుడామె మిక్కిలి భీతిల్లియుఁ గంపించియుండెను. తత్కారణంబున లలిత రమాసుందరియని జగపతి తప్పక తెలిసికొనియుండును. అటులయిన నామె రమాసుందరికి తన పరిచయమేల కలిగింపకుండవలెను? ఈ హేతువుఁబట్టి లలిత రమాసుందరి కాదనియు శంకపొడముట సహజము. కాని, తత్సమయమందు జగపతి లిఖించిన పద్యమును విని లలితయేల హసింపవలెను? మున్నగు విషయములను యోజించుటవలన మా పాఠకమహాశయులు సంక్షుభితమనస్కులు కాకమానరు. కానిండు! ఏమిసేయఁగలము! నిరుపాయులము.

పదునేడవ ప్రకరణము.

మఱునాటి దినము రెండుజాములు దాఁటిన పిదపఁ గుమారిచం

ద్రికళకు మూర్ఛ దొలఁగిపోయెను. ఆమె కన్నులను దెఱచి తానొక సాంద్రారణ్యమం దొకవృక్షతలమున భూమిపైఁ బడియుండుటఁ దెలిసికొనెను. మఱియుఁ దనసమీపమున మనోరమ కొందఱు మనుష్యులతో నిలచియుండుటయు నామె కనుగొనెను. పాపమాచంద్రికళ కొన్నిదినములనుండి పెక్కుయాపదలయందుఁ జిక్కియున్నది. ఏముహూర్తమున యిలువెడలియుండెనో కాని, నేఁటిదనుక నామెమానసమున నొకక్షణకాలమైనను సంతసములేదు. అట్టియదృష్ట మామె నుదుట నావిధాత లిఖించియుండినటులఁ దోఁచుటలేదు. ఒక యాపదనుండి విముక్తినొందిన మఱియొక యాపదయందు వెంటనే చిక్కుచుండెను. కుమారిచంద్రికళ మూర్ఛావస్థనుండి చైతన్యమునొంది మనోరమను దన కట్టెదుట గాంచినతోడనే యామెయే తన్ను వంచించి యిటకుఁ గొనితెచ్చెనను విశ్వాస మామెకుఁగలిగెను. మనోరమవలనఁ దనకెట్టి మేలేనియు గలుగఁగలదనునాశ యామెకు లేదు. గతరాత్రిగడచిన విషయములన్నింటిని స్వప్నము విధంబున నామె జ్ఞప్తికిఁ దెచ్చుకొనుచుండెను. మఱియు నిపుడామె తనతో నెటులఁ బ్రవర్తించునో దానినిగూడ నామె నిశ్చయించుకొనలేకుండెను. ఆమె కొంతసేపటివఱకుఁ దన కష్టములను దలపోయుచు దురంతదుఃఖపారావారంబున మునింగి, తనకు వేగమె మృత్యువును బ్రసాదింపుమని యప్పుండరీకాక్షుని తన మనంబునఁ బ్రార్థింపసాగెను. అంత జగపతి యామెతో, "చంద్రికళా! నీవు కలఁతనొందఁ బనిలేదు. నీకెట్టి చెఱుపును గలుగఁజాల" దని పలుకుటచే యపుడామెకుఁ గొంత దిటవు చేకూరెను.

చంద్రికళ:—(దుఃఖముతో) నీవేమి పలుకుచుంటివో నాకుఁ దెలియుటలేదు. నాకింతకంటెఁ జెఱుపేమి కలుగఁగలదు?

జగపతి:—నీప్రాణములకెట్టి భీతియుఁ గలుగదు. నీవు మిగుల విశ్రాంతితో నొకతావున నుంచబడుదువు.

చంద్రికళ:—ఏమి! నాకచట కుమారమహేంద్రసింహుని సందర్శన లాభమబ్బునా?

జగపతి:—ఔను! నీవు కోరినయెడల.

చంద్రికళ:—(తుళ్లిపడి) ఏమి! ఏమంటివి? నేను కోరినయెడలనా?

జగపతి:—ఔను.

చంద్రికళ:—ఎటుల?

జగపతి:—నేను చెప్పినప్రకార మొకయుత్తరము గుమారమహేంద్ర సింహునిపేర వ్రాసి దానిని నాకొసంగిన.

చంద్రికళ:—దానియందేమి లిఖించవలసియుండును?

జగపతి:—అధికమేమియు వ్రాయనవసరములేదు! మీరు నన్ను నిష్కళంకమనంబుతోఁ బ్రేమించుచుండిన మాటుపలుకక వెంటనే యీమనుష్యుని వెంట నాయొద్దకు విచ్చేయవలయును. మఱియు నితఁడు కోరినదాని నొసంగవలెను. కానిచో, నన్ను గలసికొను యాశను విడువవలెనని.

చంద్రికళ:—(కొంతసేపు యోజించి) నీయభిప్రాయము నేనెఱింగితిని. కాదు. అటులెన్నటికిఁ గాఁజాలదు! నేనట్టి విధంబుగ లేఖను వ్రాసి నామనోనాథుని కుమారమహేంద్రసింహుని యాపదలయందుఁ జిక్కఁజేయఁజాలను.

జగపతి:—అటులయిన, నీకిపుడు విముక్తిలాభము గలుగనేరదు.

చంద్రికళ:—ఏమైనను గానిమ్ము!

జగపతి:—ఇంతియేకాక, నీవు ప్రాణములనుగూడ గోల్పోయెదవు.

చంద్రికల:—కానిమ్ము! అనవమోహనాకారుని—యకళంకచారిత్రుని—మన్మనోనాథుని—కుమారమహేంద్రసింహుని నామమున నాప్రాణము లర్పించుటకు సంసిద్ధురాలనైయుంటిని.

ఇప్పలుకుల నాలించినంతనే జగపతి కధికక్రోధావేశము జనిం

చెను. మఱియుఁ గన్నులెఱ్ఱజేయుచుఁ, దన యనుచరుల వంకఁ బరికించి, "నేనిపు డీమెను విడువఁజాలను. వెంటనే యీమె కరపాదములను బంధించి కృపాణమును నాకొసంగుఁ" డనెను. తోడనే యామె యనుచరులు నిర్దయస్వాంతులై సుకుమారి చంద్రికళ కరపాదములను బంధించివైచిరి. జగపతి నిశితకరవాలమును జేతధరించి యామె శిరమును ఖండించుటకు నుంకించుచుండెను. అంత నొకసఖి యామెతో, "మన మీమె నిటులఁ జంపుటవలన బ్రయోజనమేమి? వెంటనే మృతి నొందఁగలదు. మీయాజ్ఞ నుల్లంఘించుట వలన గలుగు ఫలితమామె కెటులఁ దెలియఁగలదు! మేము క్షణకాలములో శుష్కకాష్ఠములను గొనితెచ్చి చితిని బేర్చెదము. ఈమెను దానిపైనుంచి నిప్పంటించినతగులఁబడిభస్మమైపోవును. ఈమె యాయగ్నిజ్వాలలయందుఁ దగులఁబడుచు వారిమాట వినవైతిని కదా యని పశ్చాత్తాపము నొందఁగలదు.

ఆయాలోచనకు జగపతి సమ్మతించి యటులఁగావింపుఁడని తన యనుచరుల కాజ్ఞాపించెను. అదురితాత్ములు క్షణకాలములో కట్టెలను గొనితెచ్చి యచట నొకచితిని బేర్చిరి. తదనంతరము పాదములు బంధింపఁబడియుండిన పాపమా నిస్సహాయ కుమారిచంద్రికళ నాచితిపైఁ గూర్చుండఁ బెట్టిరి. జగపతి సఖులలో నొకతె తన కక్షపాలనుండి సామానులను వెడలించి యొకచిన్నకాగడానుజుట్టి దానిని వెలిఁగించెను జగపతి యాకాగడాను దీసికొని యాపాదసమీపమునకేగుచుండెను. దానినిఁ గని కుమారిచంద్రికళ పెద్దయెలుంగుతో, "ఓయగ్నిదేవతా! నన్ను వేగమె భస్మము సేయుము. నీప్రఖరజ్వాలలు నాప్రియుని వియోగానలార్చులకంటె నధికతీవ్రమైనవికావని నేను బాగుగ నెఱుంగుదును. నాప్రియుఁడు కుమార మహేంద్రసింహుని ప్రేమయందు నేను సంతోషపూర్వకముగఁ బ్రాణములర్పించిన సమాచారము మాత్రము నీవు సాక్ష్యమొసంగవలసియున్నది. మనోభవా! మహేం

ద్రసింహా! నీవు నావిషయమున దుఃఖింపవలదు. నన్ను బూర్తిగ మ
రచిపొమ్మ"ని పలికెను.

"హా! హృదయవిదారకములగు కుమారిచంద్రికళ పలుకు లా
దుష్టుల పాషాణహృదయములను గరఁగింపఁ జాలవయ్యెను. తుదకా
దుష్టురాలు—నిర్దయస్వాంత మనోరమ—కాముకాము, జగపతి యా
చితియందు నిప్పంటించెను.

ప దు నె ని మి ద వ ప్ర క ర ణ ము.

పాపమా కుమారిచంద్రికళ నెపుడా చితిపైఁ గూర్చుండఁబెట్టి
యాదుష్టజగపతి నిప్పంటించెనో యాసమయంబుననే యాయడవి
యందచటచట దాఁగియుండిన పెక్కు జనులు నిశితకరవాలముల
ను జేతధరించి, "కొట్టుఁడు. బంధింపుఁ" డనియఱచుచు వచ్చి వారి
పైఁ బడిరి. వార్లలన్నిటికంటె ముందుగఁ గుమారిచంద్రికళ నాచితిపై
నుండి క్రిందికి లాగి తదుపరి జగపతి మున్నగువారిని ముట్టడించి పోర
నారంభించిరి.

అట్టి ప్రాణసంకట సమయంబున నెవ్వరో యరుదెంచి తన ప్రా
ణముల సంరక్షించుటవలనఁ గుమారిచంద్రికళకుఁ గడుసంతస మలవడి
యుండుననియుఁ, గుమారమహేంద్రసింహుని గలిసికొను విశ్వాస
మామెకుఁ గలిగియుండుననియు మాపాఠకమహాశయులు తలంచుచుం
దురు. కాని, తన్నా యాపదనుండి తొలగించుట కరుదెంచిన యామ
నుష్యులను గాంచినతోడనే కుమారిచంద్రికళ భయవిహ్వలచిత్తయై
గోలుగోలున దురపిల్లసాగెను. ఆమెహృదయసంతాపము మొదటికం
టె నిపుడినుమడించెను. ఆమె యాగనమువంక బరికించుచు, "పర

మేశ్వరా! నేనీ చితియందు భస్మమై చల్లగా వైకుంఠధామమునకుఁ జేరు దుననను విశ్వాసముతోనుంటిని. కారణం బేమన, నీయగ్నిజ్వాలలు నా ప్రియుని వియోగానలార్చులకంటె దీవ్రతరమైనవి కావు. కాని, యకటా! యీదురాత్ము లరుదెంచి నన్నొక సలసలకాఁగుచుండిన తైలపాత్రియందుఁ బడఁద్రోసిరి. ఓమృత్యుదేవతా! నీవెచట గలవు? అసలు నీవు కలవో లేవో యను సందేహమే నాకుఁగలదు" దని విలపింపసాగెను.

అట్టి తరుణమున నరుదెంచి కుమారిచంద్రికళ నాచితినుండి వెడలించినవాఁడు వసంతసేన మంత్రియగు విజయదత్తుఁడు. వానిచంమవు నందుఁజిక్కి కుమారిచంద్రికళ రాజమందిరమందు దురంతదుఃఖము ననుభవించియుండెను. మఱియు నెవరి నామము కొన్ని దినములవఱకు యీ త్రాంగనయని వ్యవహరింపఁ బడెనో యామదాలస తోడ్పాటున నచటినుండి విడుదలనొందియుండెను. కుమారిచంద్రికళ మృత్యువును తెక్క సేయునదికాదు. మఱియు నావిజయదత్తుని గాంచుటకంటె మృత్యువెన్నిమడుంగులో శ్రేష్ఠతరముగ నామె తలంచుచుండెను. తత్కారణంబునఁ దన ప్రాణములు రక్షింపఁబడుటవలన నామెకు దుఃఖము జనించుచుండెనేకాని యావంతయు సంతసము గలుగదయ్యెను.

విజయదత్తుఁడును వాని యనుచరులును గుమారిచంద్రికళను మృత్యువాతనుండి తొలఁగించిరి. కాని జగపతి యనుచరులకును వారికిని ఘోరసంగ్రామము ప్రారంభమయ్యెను. జగపతి తరుణమును గని పెట్టి యచటనుండి పలాయనమై యాసాంప్రారణ్యమందు దట్టమగు నొక పొదయందు దాఁగి తన ప్రాణములను గాపాడుకొనెను. ఆమె యనుచరులలో నొకఁడును మిగులక నందఱు యమసదనమునకు వెడలియుండిరి. విజయదత్తుఁడుమాత్రి మొకరిద్దరు యనుచరులతో మృత్యుముఖమునఁ బడకఁ దప్పియుండెను. ఆసంకీర్ణహృదయుఁడు దురంతవి

చారమున గుర్రింగి దురపిల్లుచుండిన కుమారిచంద్రికళ నెత్తుకొని యొక వైపునకు దారిపట్టెను.

విజయేంద్రసింహమహీపాలుని యోధులు విజయదత్తుని రాజమందిరమునకు బంధించి కుమారిగడమునకుఁ బుత్తెంచియుండిరి కదా! ఆతఁడిచటికేల యరుదెంచెనని మాపాఠకమహాశయులాశ్చర్యచకితులు గాకమానరు. తత్కారణంబున మేమా విజయదత్తుని కొలఁది వృత్తాంత మిచట లిఖించుట సముచితముగఁ దలంచుచుంటిమి.

విజయేంద్రసింహమహీపాలుని యోధులు మంత్రివిజయదత్తుని బంధించి యిరువది యాశ్వికుల కావలియందుఁ గుమారిగడమునకుఁ బుత్తెంచియుండిరి. మఱియు నచటి సకల వృత్తాంతము లొకలేఖయందు లిఖించి దానిని వారివెంట నామహీపాలునకుఁ బంపియుండిరి. విజయదత్తున కరదండవైచి యొకగుఱ్ఱముపైఁ గూర్చుండఁబెట్టి వాని పాదములను రజ్జువులతో నాగుఱ్ఱపుజీనునకు బంధించియుంచిరి. మఱియు నాగుఱ్ఱపు కళియమునకు రెండువైపుల రెండు పొడుగుపగ్గములను బంధించి యిరువురాశ్వికు లాపగ్గములను బట్టుకొని ప్రయాణమును సాగించుచుండిరి. మూఁడవనాఁటి వారలెప్పుడు సేననదికి రెండు కోసుల దవ్వునకుఁ బోయి చేరిరో, యప్పుడు వారిపై బందిపోటు పడిరి. యాబదిమంది దస్యులు నలుదెసలనుండి వచ్చి వారిని చుట్టుముట్టిరి. జగడము ప్రారంభమైన యొక గంటకాలములో విజయేంద్రసింహమహీపాలుని యాశ్వికులందఱు నాదొంగలవలన హతులొనర్పఁబడిరి. ఒకఁడైన సమాచారమును దెల్పుటకొఱకైనను మృత్యువాతనుండి తప్పియుండలేదు. ఆబందికాండ్రందఱు విజయదత్తుని యనుచరులగుటచే వానికి వెంటనే విముక్తిలాభముగలిగెను. మఱియు విజయగడమునందు విజయదత్తునకు విరుద్ధముగ జరించువారిని జంపుచు గృహములను గొల్లగొనుచుండిన దుండగీండ్రు వీరలే. చాలదినములవఱకు నాదస్యులవృత్తాంతము విజ

యేంద్రసింహమహారాజునకుగాని వానిపరిజనులకుగాని తెలియదయ్యెను. విజయదత్తుఁడు పదచ్యుతుఁడయి యుండినను, నతఁడొక సాధారణమనుష్యునివలె సంచరించుచుండినను, నతఁడు తనతోడి దొంగలయందు ధనవంతుఁడుగఁ బరిగణింపఁబడుచుండెను. వానియొద్దదౌర్జన్యార్జితమగు యధికధనముగలదు. మఱియు నాధనమంతయు రాజమందిరమునుండికొంత దూరమున నేపర్వతమందలిగుహాయందు దాఁచియుంచఁబడెనో యాసమాచారము పదిపదునైదుగురుదక్క నితరులెవరెఱుంగరు. ఆధనమును దనయాధీనము జేసికొనుటలో విజయదత్తుఁడెంతమాత్రమునాలసింపలేదు. అతఁడాధనమును దనహస్తగతము జేసికొని తోడివారలఁగూడి గ్రామములపైఁబడి కొల్లలుకొట్టుచు నలువైపులసంచరించుచుండెను. మఱియు విజయేంద్రసింహమహారాజు వైపుననుండి యెప్పుడెయేకార్యములునెరపఁబడుచుండెనో వానిజాడయు నిరంతరమతఁడు తెలిసికొనుచుండెను.

కొన్నిదినములు గతించినపిదప నతఁడుతరుణమెఱింగి కోహాంకోగడమునకు నలువైపులసంచరింపఁదొడంగెను. ఏవిధమునగుమారిచంద్రికళ వానిచేఁజిక్కెనో యావృత్తాంతమంతయు మేముపైనలిఖించియుంటిమి.

విజయదత్తుఁడటు లాచంద్రికళ నెత్తుకొని తత్సమీపపర్వతముపైకిదీసికొనిపోయెను. ఆపర్వతమందుఁబెక్కుశిలములును గందరములునుగలవు. దురంతదుఃఖమున గొట్టువడిమూర్ఛావస్థయందు మునింగియుండిన కుమారిచంద్రికళ నతఁడా పర్వతమందలి యొకగుహాయందుఁబరుండబెట్టి తాను వెలుపలకు వెడలిపోయెను.

ఒకజాము రేయి గడచిన పిదప నామె చైతన్యమునొంది తానొక యద్భుతస్థితియందుఁ జిక్కియుండుటఁ దెలిసికొనెను. క్రిందిమీఁదుల నలువైపుల శిలామయంబుగ నుండుట బరికించి తానొక కొండగుహయందుంటినని యామె తెలిసికొనెను. ఆగుహాయందొక వైపున నొక

దివ్వె వెలుఁగొందుచుండెను. శిరీషపుష్పసదృశ కోమలాంగియగు కుమారిచంద్రికళ యవస్థ యాసమయమున మిగుల వర్ణనాతీతముగ నుండెను. విజయదత్తుని జ్ఞప్తివలన గడియగడియ కామెకు రోమాంచము జనించుచుండెను. ఆమె ప్రకంపిత హృదయమందొక విధమగు వేదన పుట్టుచుండెను. విజయదత్తుఁ డచటి కరుదెంచిన తనకెట్టి దుస్థితి సంభవించునోయను యోజన యామె హృదయమును గలంచివైచుచుండెను. కొన్నిగంటలకాలములో నధిక ప్రయత్నము మీఁద నామె తన మానసమునకుఁ గొంత దిటవుఁ దెచ్చుకొని, యిపుడేమి సేయవలయునని యోజింపఁ దొడఁగెను. విజయదత్తుఁడు మరలఁ దన చెంత కరుదెంచిన యామె తనశిరమును శిలలపై మోఁదుకొని ప్రాణములను బాయుటకు నిశ్చయించుకొనియుండెను. కాని, శిలలపై శిరమును మోఁదుకొనిన మాత్రముననే ప్రాణములు వెడలిపోఁజాలవనియు, నెవ్విధంబుననేని యాగుహనుండి వెలుపలకు వెడలి యాపర్వతశిఖరమునుండి క్రిందికి దుమికిన, తన కాసంకటములనుండి విముక్తి లాభము గలుగఁగలదనియు మరల నామె తలంచెను.

కుమారిచంద్రికళ తన స్థానమునుండి లేచి యాదివ్వెను జల్లార్పుటకుఁ దలంచుచుండెను. అంత నెవరియడుగుల సవ్వడియో యామెకు వినిపించుటచే భీతచేతస్కయై యామె యావైపునకుఁ జూడఁదొడంగెను తటాలున విజయదత్తుని పాపస్వరూప మామె దృష్టిపథమునకుఁ జిక్కుటచే నామెహృదయము ప్రకంపించెను. రక్తనాళములయందుఁ బాదరసము నింపినటుల యామెకు ఘోరవేదన గలుగుచుండెను. ఆమె యెవ్విధంబునను దన్ను సంబాళించుకొనలేక భూమిపైఁగూర్చుండి విలపింపసాగెను. క్రూరచిత్తుఁడగు విజయదత్తుఁ డెదుట నిలచి యామెతో:—

"తలోధరీ! నీవు నన్ను బాగుగ వంచించియుంటివి. మఱియు నాపుత్రికను నాకును వియోగమును సంఘటింపఁ జేసితివి.

నాభార్యయెడల విజయేంద్రసింహుఁ డెటుల వర్తించియుండెనో యామె యెట్టిదుస్థితియందుఁ జిక్కియుండెనో యింతదనుక నాకుఁ దెలియదు. ఈచెట్టలన్నింటికి నీవేకదా కారణభూతురాలవు.”

“ఓయీ! నీవు నన్ను బాధించి సుఖింపఁజాలవని మరలఁ దెలుపుచుంటిని.”

“బాలేందుముఖీ! ఇపుడు నిన్ను బడసి ప్రమోదభరితమానసుఁడనైతిని. నా జన్మముసాఫల్యమొందినటులఁ దలంచుచుంటిని. నాకీప్రపంచముతోఁ బనియేమి? తరువాత నేమి తోఁడరునో చూడనగును. ఇపుడు నాయభిలాషకెట్టి యంతరాయమును గలుగఁ జాలదుకదా!”

“ఓరీ దుర్మతీ! నన్ను నీవు విడిచిన విజయేంద్రసింహమహారాజుతోఁ జెప్పి నీయపరాధములను క్షమింపఁ జేయుదునని ప్రతిన జేయుచుంటిని. ఇంతియేకాక నీజీవనోపాధికై తగు యేర్పాటులను జేయించెదను. కానిచో, క్షత్రియాం విడుకొనుము! నీ భార్యయు ... ...”

“చాలుఁజాలును! నీవు చెప్పబోవునది నేనెఱింగితిని. నాభార్యకెట్టిస్థితి యొదవినను రొదవుగాక! నాకావిషయమున యించుకేనియుఁ జింతలేదు. నాకు విజయేంద్రసింహుని భీతియుఁగలుగదు. నాకీప్రపంచమందు నీవుదక్క నితర మేమియుఁజూపట్టుట లేదు. నిన్నుబడయుటకై నేనెట్టివెతలఁ బాల్పడియుంటినో చూడుము. మఱియు నెట్టికష్టములనైన ననుభవించుటకును సంసిద్ధముగనుంటిని. ఇప్పటికైనను నీకు నాపై జాలిపొడముట లేదుకదా? నీవునన్నుఁజేబట్టిన నాప్రాణములకంటె నిన్నధికముగఁ బ్రేమించుచుందునని శపథపూర్వకముగఁ బలుకుచుంటిని.”


"ఓరీ! పాపాత్ముఁడా! ఇట్టి దురితంపు పలుకులను నీనోట వెడ లింపకుము."

"కానిమ్ము! ఏమిత్రోడరినను నేను భీతిల్లువాఁడనుగాను. నిన్ను మాత్రము విడువఁజాలను."

"నాప్రాణములు తొలఁగినను దొలఁగుగాక, దుర్మతీ! నీగాలి యైనను నాదేహమునకు సోఁకనీయను."

"మంచిది! నీవెటుల తప్పించుకొనిపోయెదవో పరికించెదనుగాక!

యని పలుకుచు నాదుష్ట విజయదత్తుఁడు కుమారిచంద్రకళను బట్టుటకై ముందునకేగెను. కుమారిచంద్రకళ మిగుల తొట్రుపాటుతో లేచినిలచి కొంతదూరమునకుఁ దొలఁగిపోయెను. మఱియుఁ గొంతసేపటివఱకు నాయిరుకటమగు స్థానమందిటునటుఁ దొలఁగుచుఁ దనను గాపాడుకొనుచుండెను గాని, ఎంతవఱకు? పురుషునిముందు స్త్రీ యేమిసేయఁగలదు? విజయదత్తుఁడు క్రోధావేశుఁడై యామెను బట్టుకొని భూమిపైఁ బడవైచెను.



పంచోత్తమదశ ప్రకరణము.

కుమారమహేంద్రసింహుని మనమెచట విడచియుంటిమో యావిషయమింకను మాపాఠకమహాశయులు విస్మృతిఁ జెందియుండరు. మంచిది! ఆయద్భుత సరోవరమందిరమునఁ గుమారమహేంద్రసింహుఁ డిరువురు స్త్రీలనుగాంచి యాశ్చర్యచకితుఁడయ్యెనని మేము పైనలిఖించియుంటిమి. ఆయిరువురు స్త్రీలను రాజమందిరమునఁ బర్వతరమ్యస్థావమందలి వసంతసేన పరిచారికగణమందుఁ జూచియుండుటచే నాతఁడు వారిని గుర్తింపఁగలిగెను. కాని, వారి నామములను మాత్రమత డెఱుంగఁడు.

వారలిచటికేల యరుదెంచిరి? ఈగృహాధికారిణియగు సుందరాంగియు వారివెనుకఁ జూపట్టుచున్నదే! ఈసుందరాంగికిని వసంతసేనకు నెట్టిసంబంధముగలదు? ఈవిషయములను దెలిసికొనుటకు కుమారమహేంద్రసింహుఁడు మిగుల వ్యథనొందుచుండెను. ఇంతదనుక మనకా సుందరాంగి నామము తెలియదు. ఇఁక నామె కేదియోయొక కల్పితనామమునుంచుట మిక్కిలి యవసరముగఁ దలంచుచున్నాము. మృగాంకవతియను నామము చెడ్డదైనది కాదుగదా!

కుమారమహేంద్రసింహుఁ డాయిరువురు స్త్రీలను గాంచి యాశ్చర్యచకితుఁడై వారివైపునకుఁ గాంచుచుండ వారిరువురి వెనుకనుండి మృగాంకవతి పరుగులిడుచువచ్చి కొంతదవ్వున నుండగనే, "రాకుమారా! మీరీ దురాత్మురాండ్ర కెట్టివచనము నొసంగరాదు. వీరు తమ ప్రాణములను గాపాడుకొనుటకై మీచెంత కేతెంచియున్నారని కేక లిడి చెప్పెను.

మహేంద్ర:—సమాచారమేమి? వీరలెవరు?

మృగాంక:—(దానిని సమీపించి) వీరిరువురు వసంతసేన పరిచారికలు. మీప్రాణముల గొనుటకై యరుదెంచి నాపరిజనులవలన బంధింపఁబడియుండిరి.

మహేంద్ర:—నీపరిజను లెచటఁ గలరు? నేనీమందిరమందు నిన్నుదక్క నితరు లెవరిని జూచియుండలేదు!

మృగాంక:—మీరు కొంచెము వెలుపలకు వెడలిచూడుఁడు. నాసిపాయి లచటఁ గలరు. వారలే వీరిరువురను బంధించికొని తెచ్చిరి

మహేంద్ర:— వీరు బంధింపఁబడియుండిరి, కరపాదములు శృంఖలాబద్ధములు గాకుండుటకుఁ గతంబేమి?

మృగాంక:—ఆవిషయమున నెట్టిభీతియులేదు. వీరలు నాకెట్టి కీడును గలిగింపఁజాలరు.

మహేంద్ర:—(ఆపరిచారికలిరువురి వైపునకుఁగాంచి) మీరేమి కోరుచుంటిరి?

ఒకతె:—(మృంగాంకవతి వైపునకు సంకేతించి) ఈమె పలుకులు తథ్యములు. మీరు వీరపురుషులు కావున మాయపరాధములను మన్నించెదరని విశ్వసించుచున్నాము.

కుమారమహేంద్రసింహుఁ డావచనముల నాలించి యోజనానిమగ్నమానసుఁడయ్యెను. ఆయిరువురి స్త్రీలువచియించినవలుకుల యెడల ను మృగాంకవతి వచనములపైనను వానికి విశ్వాసము జనింపలేదు. వీరలు నన్ను వంచించుట కేదియో యుక్తినిపన్నుచున్నారని యొకయరగడియవఱకు యోచించిన పిదప నతఁ డామందిరము వెలుపల కరుదెంచి నలుదెసలఁ జూడఁ దొడంగెను. మఱియు నాసరోవరము వెలుపల దాదాపిరువదియైదుగురు సిపాయిలు నిలచి పరస్పర మేదియో సంభాషించుచుండుటయు, గడియగడియ కాసరోవర మందిరము వైపునకుఁ బరికించుచుండుటయు నతఁడు కనుగొనెను. తదుపరి కుమారమహేంద్రసింహుఁ డచటినుండి యామందిరములోని కేగి మృగాంకవతి వైపునకు బరికించి యామెతో:—

"సరియే! నీయిచ్చవొప్పున గావింపుము. నేనీవిషయమున నేమియుఁ బలుకఁజాలను."

"కావించుట కేమున్నది? వీరిరువురి శిరములు ఖండింపఁబడును"

"నీయిష్టము! నేను కొంచె మీసరోవరము వెలుపలకు వెడలఁ గోరుచుంటిని."

"ఎందులకు?"

"ఈసమయము మిగుల మనోహరముగ నున్నది. నేను కొంత తడవు విడిమైదానమందలి చల్లనిగాలిని సేవించుటకుఁ దలంచుచుంటిని. మఱియు నేనధికోహించి యరుదెంచిన వారువమెక్కి

స్థితియుం బుండినదియు గమనించి వచ్చెదను.

“మీరీ సౌధోపరిభాగమందలి మిద్దెపై వినిర్మలవాయువు లభించగలదు! మీరాగ్రహము విషయమున జింతింపఁ బనిలేదు. ప్రాతఃకాలమున వెడలి చూడనగును.”

కుమారమహేంద్రసింహుఁ డేమి తలంచి మిన్నకుండెనో మన మెఱుఁగఁజాలము. మృగాంకవతి యాస్త్రీలిరువుర చేతులను బట్టుకొని గద్దెపుడు వారి సెకటికిఁ దీసికొనిపోయెనో యావిషయము కుమారమహేంద్రసింహుఁ డెఱుఁగఁడు. మఱియు నతఁడు దానిని దెలిసికొనుటకును బ్రయత్నింపలేదు.

మృగాంకవతి తన ప్రాణములను గాపాడియున్నను నామె యాకార్యమును స్నేహపూర్వకమున నొనరించి యుండలేదనియు మఱియేమియు తరోద్దేశ్యముతోడనో కావించియుండుననియుఁ గుమారమహేంద్రసింహుని విశ్వాసము. కారణాంతరమున, వాని కామందిరమందలి పుష్పపాత్రిక్రింద లభించియుండినజాబును చదువుటవలన నామె తన్ను వంచింపఁ దలంచుచుండెననియుఁ గుమారీచంద్రికకేట్టికీడేనియుఁ గలిగింపఁ దలపోయుచుండెననియు నతఁడు నిశ్చయించుకొనెను. కుమారమహేంద్రసింహుఁ డామెపై మరులు నొనరియుండెననుట కెట్టి సందియమును లేదు. తన ప్రాణసంరక్షణోపకారమునకు బదులామె కేదియో ప్రత్యుపకృతి నొనరించుట కతఁడు దలంచుచుండెను. కాని యాజాబును గాంచినప్పటి నుండియు వాని యభిప్రాయము పరివర్తనము నొందియుండెను.

కుమారమహేంద్రసింహుఁ డామృగాంకవతి యెడల జాగరూకుఁడై యుండుటవలన నతఁ డచటినుండి పారిపోవుటకుఁ దలంచిన యటులఁ జేయఁ జాలఁడుగాని, యచటివృత్తాంతములను దెలిసికొనుటకుఁ గుతూహలాయత్తచిత్తుఁడై యుండుటచే నతఁ డాకార్యమందు వేగిరింపఁడయ్యెను. మృగాంకవతి కుమారమహేంద్రసింహుని హృదయభావముల

నేమెఱుంగుదును? నేను వానికి ప్రాణప్రదాన మొసరించి యుంటినికదా! అతఁడు నాపైఁ గృతజ్ఞత గలిగియుండునని యూహించి తలంచుచుంటిని.

కుమారసింహుని యొక్క వస్త్రములు తక్క సమయమున నుపయోగించుకొనుటకు దాఁచఁదగిన పదార్థ మెద్దియు లేదు.

కొంచెము పగలుండగనే కుమారసింహుఁడా సౌధోపరిభాగపు మిద్దెపైకిఁ బోయిచేరెను. అచటినుండి నలుదెసలఁగల యురణ్యాపర్వతమైదానంబులు బాగుగఁ జూపట్టుచుండెను. ఆస్థానము మిక్కిలి మనోరంజకమైనదిగ వానికిఁ దోఁచుటచే, భగవదేచ్ఛ గలిగి యుండిన నన్నికార్యములనుండి తీరికఁగనిన పిదపఁ గుమారిచంద్రికఁ గూడి యామందిరమునఁ గొన్నిదినములు నివసింపవలయునని యతఁడు తలంచుచుండెను. కొంతసేపటివఱకుఁ బ్రకృతిశోభలను గాంచి యతఁడు తన మానసమున కామోదమును గూర్చుకొనుచుండెను. దినకరుఁడస్తమించిన పిదప మృగాంకవతియు నచటికి వచ్చి చేరెను. మఱియుఁ గుమారసింహుని సమీపమున నిలచి వానితో సంభాషింపఁ దొడంగెను:—

"రాకుమారా! ఈప్రకృతిశోభ యెంత మనోహరముగ నున్నదో కనుగొంటిరా?"

"నిజము. కాని యది నామానసమునకు కామోదమును గలిగింపఁ జాలకున్నది."

"ఎందువలన?"

"పెక్కు యోజనాశయములు నామానసమున గలిబిలిచేసి బాధించుచున్నవి. మఱియు నిచటికే తెంచి నిన్ను గలిసికొనుట వలన నవి మఱియు వృద్ధినొందుచున్నవి."

"ఇచట కరుదెంచిన పిదప మీరేచింత వృద్ధినొందినది?"

"నీనిజవృత్తాంతము నాకుఁ దెలియకున్నను నేనా విషయముల వి

వరింపఁజాలను. నీవెవరవో—నీనివాన మెయ్యదియో, నిర్మా నుష్యమగు యరణ్యమందలి యీసరోవరమందిరమున నీవొంటి గ నివసించుటకు గతంబెద్దియో నేను దెలిసికొనవలసియున్నది."

"రాకుమారా! నేను మీతోఁ బెక్కువిషయములనుగూర్చి సం భాషింపవలసియున్నది. మీరు నానిజవృత్తాంత మెఱుంగకుం డుటచే మీమానసమున ననేక శంకలుదయించుటయు సహజ ము. ఒకప్పుడు నన్ను మీహితురాలుగను మఱియొకతఱి పగ తురాలుగను భావించుచుందురు. అందు ముఖ్యముగ నన్ను మీపగతురాలుగ భావించుటకే పెక్కు యాధారములు చేఁ జిక్కుచుండును. నన్నెఱింగియుండిన వారలు నేను ఘోరపిశా చిననియు, హంతకురాలననియు సాధారణముగఁ దలంచుచుందు రు. మఱియు దానియందు వారిదోష మెద్దియును లేదు. వార లుగాని యిరువురు ముప్పురైయారుగురుగాని నాప్రసంగము మీ యెదుట వెడలించియుందురని నేనిపుడీసంభాషణమును మీస మక్షమున వెడలించియుంటిని."

"లేదు. నీప్రసంగ మెవరివలనను నేను వినియుండలేదు."

"సరియే! అట్టితఱుణము చిక్కియుండక పోవచ్చును. సారాంశ మేమన, నాయంతట నేను నావృత్తాంతమేమియు మీకు వివ రించుట కిచ్చగింపను. నావిషయమై యెవరెట్టి యభిప్రాయ మును స్థిరపఱచుకొనఁ జాలరు. మఱియు ... ... "

అంత మెట్లపైనుండి యెవ్వరో పైకి వెడలివచ్చుచుండిన యడు గుల చప్పుడులు వారికి వినుపించుటచే నామె తన ప్రసంగమును నిలి పివైచెను. తదనంతరము కుమారరమణుఁడు సంభ్రమించి యామెతో:—

"మానినీమణీ! ఈమందిరమున నీవొంటిగ నివసించుచుంటివా?"

"కాదు. ఇంకను గొందఱు కలరు. కాని మీరిట కేతెంచిన

తరుణమున వారలిచట లేకుండిరి."

అంత ముప్వురు పరిచారికలామిద్దెపైకి వెడలివచ్చుచుండుట వారికిఁ జూపట్టెను. వారిలో నొకతె చేతియందుఁ జిన్నరత్నకంబళము ను, రెండవదాని హస్తమందు దివ్వెయు, మూఁడవదాని కరమందు జాలవల్లికయుఁ గలవు. వార లారత్నకంబళము నచటఁ బఱచి దివ్వె యు జాలవల్లికయు నచటనునిచి కరములను బంధించుకొని వారిసమ్ము ఖమున వినయముగదురు నిలచియుండిరి. మృగాంకవతి కోరికపై మహేంద్రసింహుఁ డారత్నకంబళముపై నాసీనుఁడయ్యెను. మృగాంకవతియు వాని సమీపమున గూర్చుండెను. అట్టిసమయంబున నాకస్మికముగ నాపరిచారి కలచటికే తెంచుటచేఁ గుమారమహేంద్రసింహునకు మిక్కిలి చెడుగా దోఁచెను. కారణంబేమన, నతఁడు మిగుల నాతురతముతో నామె సం భాషణము నాలించుచుండెను. అపుడు వాని మానసమున శోకవిధము గు యద్భుతస్థితి యొదవియుండెను. కుమారమహేంద్రసింహుఁ డాకు రంగనయనను గాంచి, "మంచిది! నీసంభాషణము గట్టిపెట్టకుము. వ చియింపు" మనెను. అంత మృగాంకవతి తన పరిచారికల వైపునకుఁ బరికించి వారితో, "మీరు వెడలి శీఘ్రముగ భోజనప్రయత్నములను గావింపుఁ" డనెను. కుమారమహేంద్రసింహుఁడు మృగాంకవతితో:—

"ఇపుడింకను భోజనమునకై తొందరయేమి?"

"కానిండు! వారలు తమకార్యములను దీర్చియుంచెదరు. మీ కిష్టము గలిగినపుడే భుజింపవచ్చును."

"మంచిది. తరువాత?"

"(జాలవల్లికనుండి తములపాకులను దీసి). వీనిని సేవింపుఁడు."

కుమారమహేంద్రసింహుఁ డానాగవల్లీదళములను జేతియందుం చుకొని యామెతో, "మంచిది! తరువాయి విషయములను వివరింపు" మనెను.

"మీరు తాంబూలచర్వణ మొనరింపుఁడు. భీతిల్లవలదు. వాని యందు మచ్చుమందు కలియలేదు. మీరటులఁ దలంచుట కియ్యది సమయముకాదు.

మహేంద్ర:—(నవ్వి) నీవు నాకెట్టి మహోపకార మొనరించియుం డినను; నేను నీయెడల సంశయాకులచిత్తుఁడనై యుంటిననుట కెట్టిసందియమును లేదు. మఱియు నీప్రసంగవైఖరి యొకవిచి త్రరీతిగ నున్నది. (తాంబూలమును నైచుకొనుచు) అలివేణీ! నాప్రాణములను గాపాడినట్టి నీవు చేతులార నాకు విషము నొసంగెదవని నేనెటులఁ దలంపఁగలను?

మృగాంక:—(హసించుచు) రాకుమారా! మీకు నాపై సందేహము గలిగియుండుటొక యాశ్చర్యవిషయముగాదు. మీకు నాపైఁ గలిగియుండిన యాశంకను వృద్ధిపఱచుట కింతకుఁ బూర్వము మీరు పరికించియుండిన వసంతసేన పరిచారికలే చాలుదురు. కాని, మీరటుల శంకింపఁబనిలేదు. నేను మీకెట్టి హానియుఁ దలంచుదానను గానని సంపూర్ణవిశ్వాసమును గలిగియుండుఁడు నావిషయమున మీతోఁ బలువురు పలువిధంబులఁ బలికియుం దురు. అందు మీమైమూరులలోఁ గొందఱు నానిజవృత్తాంత మెఱుంగకుండుటచే నాకుఁ బగతులు కానున్నారు. నేను నిరం తరము మీశుభమును గోరుదానననని శపథపూర్వకముగఁ బలు కుటకంటె నెవ్విధంబున మీకు విశ్వాసమును గలిగింపఁ జాలు దును? మఱియు నాపై నీమె కింతటి శుభచింత గలిగియుండు టకుఁ గతంబేమి? ఎట్టి ప్రయోజనమును గోరకయే యొకరి కొకరు తోడ్పడరనుట లోకవిదితమేకదా? యని మీరు తలం పవచ్చును. మంచిది! నేనీ ప్రపంచమునుండి వెలియైనదానను గాదుకదా? మీపై నానేకకు యాశలు గలవు. వానిని నా

నోట వ్యక్తీకరింపఁ జాలును. మీకిపుడు నాతో వత్సరముల వెంబడి పని కలుగఁగలదు. మఱియు మీవలన నొక ఘనకార్యము నిర్వహింపఁ బడవలసియున్నది. ఇపుడు రోహిణీగడదుర్గమందు బంధీకృతమైయుండిన కుమారిచంద్రికళను మీరు విడిపించి యన్ని కార్యములనుండి తీరికనొందిన పిదప నాకోరికయు నెఱవేఱఁగలదు. అపుడు మిమ్ము రక్షింపవలసిన దానిని వేఁడుకొనియెదను. మీసైయారులే నాకుఁ బగతులు కాఁగలరను విషయమును మాత్రము విస్మృతిఁజెందవలదు. ఎట్టకేలకు వారు నిరుపాయులై నాసహాయము రక్షింపకఁ దీరదు. నేను నిన్నటి మొన్నటినుండి మీకార్యములయందుఁదోడ్పడుట లేదు. కొన్ని మాసములనుండి నేను మీకార్యములను దీర్చుచుంటిని. తత్కారణంబున నాకనేకులు విరోధులగుచుండిరి. నేను వారికి భీతిల్లియే నిరపాయ స్థానమగు యీసరోవరమందిరమందు దాఁగియుండుచుంటిని. కారణంబేమన, నెవ్వరైనను నా యిష్టములేనిదే యీ సరోవరము లోపల పావమిశజాలరు. నేనిచట నొంటిగ నివసించుచుంటినని మీరు తలంచియుందురు. కాని, నేనేకాకినిగాను. ఈదైన్యావస్థయందుఁ గూడఁ బరిచారికలు, భటులు, సైమూరు లఁవఱుఁ గలసి నాకొలువునం దేబదిమంది కలరు.

మహేంద్ర:—ఇపుడు వారలెచట గలరు?

మృగాంక:—వారిలోఁ జాలమందిని మీరిచటఁ గూర్చుండియుండియే చూడఁగలరు. తక్కినవారలు కార్యార్థులై వెడలియుండిరి. నేను మీశుభమును గోరుదాన నగుటచేఁ గుమారిచంద్రికళ యోగక్షేమముల నరయు బాధ్యతయు నాపైఁ గలదు. తత్కారణమున నాసైయారి గొనికొ రోహిణీగడమున నివసించుచు

నామె వృత్తాంతములను నాకుఁ దెలియఁ జేయుచున్నది. ఆమె యీమధ్యనే నాకొకజాబు వ్రాసియున్నది. (మొలనుండి కాగితమును వెడలించి దానిని కుమారమహేంద్రసింహుని చేతి యందిడి) మీరు తొలుత దీనిని చదువుఁడు. పిదప సకల వృత్తాంతములను వివరించి తెలిపెదను.

కుమారమహేంద్రసింహుఁ డంతకుఁ బూర్వమే నాలేఖను పుస్తకపుఁ గింద నుండి వెడలించి చదివియుండెను. తా నా యుత్తరము దొంగతనముగఁ జదివియుండిన సమాచార మామెకుఁ దెలుపుట సమంజసము కాదని తలంచి యాలేఁడాలేఖ యప్పుడే తన చేతికివచ్చినటులఁ గడుశ్రద్ధతోఁ జదువ నారంభించెను. మృగాంకవతి తన కాలేఖ నొసంగుటవలన వాని మానసమున నెలకొనియుండిన శంక నివారణమై యామె తనకుఁ బగతురాలు కాదనియు హితైషిణియనియు వానికి గట్టినమ్మకము గలిగెను. కాని, "ఈమె యెవరు? ఈమె యైయారులు రోహణీగడమునందుఁ బ్రవేశించి యేయే కార్యాచరణములను గావించియుండి" రను విషయములను దెలిసికొనుటకు వాని కధిక యుత్కంఠ జనింపసాగెను. పాఠకమహాశయులారా! మీరా లేఖయందలి వృత్తాంతములను విస్మృతి జెందియుండిన జ్ఞప్తికి తెచ్చుకొనుఁడు. లేదా వానిని మరల నొకమారు చదువుఁడు. కారణంబేమన, నాజాబునందలి ప్రతివిషయమును మహేంద్రసింహుఁడు మృగాంకవతిని ప్రశ్నింపఁ దలంచుచున్నాఁడు.

మహేంద్ర:—సరసిజాననా! నీవు నాకొనరించియుండిన మహోపకారము వర్ణనాతీతము. కాని, నన్నిపుడు శంశయమందుఁ జిక్కఁజేయుక నాప్రశ్నలకు సదుత్తరం బొసంగి నాయారాటను నుపశమింపఁ జేయుదువని నమ్ముచున్నాను.

మృగాంక:—మీరు నాపై నెట్టి సంశయము నొందవలదని మొద

టనే తెలిపియుంటిని. మీరు శ్రీమయని తలంపఁబడుండిన నేనీ శే యియంతయు తెలుసుకొనఁ గలిగియుండి మీప్రశ్నలకు సదుత్తర బొసంగుటకు సంసిద్ధురాలనై యుంటిని.

మహేంద్ర:—ఇందువదనా! నీపలుకులు నాకధిక ప్రమోదమును గలిగించుచున్నవి. ఈలేఖను లిఖించిన మీమైత్రేయారి నీరద, రోహిణీగడమునం దేరీతి నున్నదో తొలుత నెఱుంగింపుము. బహుశః యామె తన రూపమును మార్చుకొని, యచటి పరిచారికలఁ గూడి యాభూపాలుని గొల్చుచుండునని నాతలంపు.

మృగాంక:—కాదుకాదు. ఆమె యచట నెవరిని గొలుచుటలేదు కాని, తన జాడ యెవరికిఁ దెలియకుండ నామర్గమందు దాఁగి యుండి సమస్త వృత్తాంతములను దెలిసికొనుచున్నది."

మహేంద్ర:—ఈలేఖయందుఁ "జంద్రికశ ప్రియుఁడుకూడ నిచటఁగల" డని వ్రాసియున్నదికదా? ఆసమాచారమేమి?

మృగాంక:—వసంతసేన మంత్రియగు విజయదత్తు నుద్దేశించి యావిషయమును వ్రాసియున్నది. అతఁడు కుమారిచంద్రికపై మరులు గొనియుండెను.

మహేంద్ర:—కాదుకాదు. అంతయుఁ గల్ల! వానిని మాపరిజనులు బంధించి కుమారిగడమునకుఁ బుత్తెంచియుండిరి.

మృగాంక:—మీతలంపు మిథ్య. అతఁడు కుమారిగడమునకుఁ జేరలేదు. అతఁ డేమాయోపాయంబున దన ప్రాణములను గాపాడుకొనియుండెనో తెలియఁ జాలము. వాని వృత్తాంతమును మీరు స్కంధావారమునకుఁ జేరినపిదపఁగాని కుమారిగడమున కెవరినైన బుత్తెంచికాని తెలిసికొనఁ గలరు.

మహేం:—అటులయిన విజయదత్తుఁడు రోహిణీగడమునందుఁ బ్రవేశించియుండెనా?

మృగాంక:—కావుననే నీరద యటుల లిఖించియున్నది.

మహేంద్రి:—మంచిది! లలితామనోరమ లిరువు రెవరు?

మృగాంక:—వారిరువుర మనకుఁ బగతురాండ్రు. వారిని సామాన్యవని తలుగఁ దలంపరాదు.

మహేంద్రి:—దీనియందుఁ జంద్రికళ ప్రియుని విషయమున, వానికిఁ జంద్రికళపై నధికానురాగము గలదని లిఖించి యున్నదికదా? ఆవిషయమెట్టిది?

మృగాంక:—అది యింకను నాకుఁ దెలియదు.

మహేంద్రి:—నీవీ ప్రత్యుత్తరమును సందేహించుచుఁ బలికియుంటివి.

మృగాంక:—(హసించి) మీరు చింతింపవలదు. కుమారిచంద్రికళ దేహమనోధనంబుల మాకర్పితమైయున్నది. ఆమె నితరు లెవరును బరిణయము జేసికొనఁ జాలరు.

మహేంద్రి:—సరియే. ఆవిషయమంతయుఁ గ్రమముగఁ దెల్లము కాఁగలదు. కాని, దీనియందు, "జంద్రికళ పూర్తిగ మోసగింపఁబడిన" దని వ్రాయఁబడియున్నది. ఆసమాచారమేమి?

మృగాంక:—ఆవిషయమును నాకుఁ దెలియదు. నీరద యొద్దనుండి రెండుమూఁడు దినములలో లేఖయేదైన నరుదెంచిన సర్వము దెల్లము కాఁగలదు. దీనియందలి పెక్కుసంగతులు గూఢభావములతోఁ గూడియున్నవి. వాని నిజవృత్తాంతము లెట్టివో నాకింకను సుబోధముగాలేదు.

మహేంద్రి:—మంచిది. ఇఁక నీనిజవృత్తాంతమును, రోహిణీగడమగ్గ మందుఁ గుమారిచంద్రికళతో నివసించుచుండిన లలితామనోరమల వృత్తాంతములను దెలియఁగోరుచుంటిని. వచియింపుము.

మృగాంక:—నేను సకల వృత్తాంతములను దేటతెల్లముగ వివరించుట యేకాక మఱియొక రహస్యవిషయమునుగూడ విశదీకరించె

దను. మీరా సమాచారముల నాలించుటవలన సభిక సంతో షచిత్తులు కాఁగలరు. కాని, నాలుగైదు దినములు వఱకుఁ దాళిమి గలిగియుండవలెను. ఈగడువులోపల నీరదయు రోహ ణిగడమునుండి మగుడిరాఁగలదు. లేదా, నేనుస్వయముగ నా మె నిచటికిఁ బిలువనంపెదను.

మహేంద్ర:—నేనారహస్యములన్నింటి నెఱుంగుటకు మిగులఁ గుతూ హలాయత్తచిత్తుఁడనై యుంటిని. నీవు వచియింప దలంచిన విషయముల నిప్పుడే వచియింపుము.

మృగాంక:—మీరేల వేగిరించెదరు? నాలుగైదు దినములు గడువుపె ట్టుట మీలాభమును దలంచియే కాని మిమ్మిచట నిలపియుంచు తలంపుతో కాదు. నన్ను మీశత్రురాలనని భావింపకుండిన మీరిచటఁ గొన్నిదినములు గడుపుఁడు. పరిచారిక విధంబున నేను మీపరిచర్యలను గావించుటకు సంసిద్ధురాలనైయుంటిని. మీకునాపై విశ్వాసముజనింపకుండిన మీస్కంధావారమునకు వెడలిపొండు. నాలుగైదు దినములలో నేను స్వయముగ మి మ్ము గలసికొని సకలవృత్తాంతముల నెఱింగించెదను.

మహేంద్ర:—ఔను. నేను మొదట నీవిషయమునఁ బలువిధములగు యోజనలయందుఁ జిక్కియుండుటయు, నాకునీయందు విశ్వాస ములేకుండుటయు నిక్కువము. కాని, యిప్పుడట్టి చింతయేమియు లేదు. నీవు నాశుభమును గోరుదానవగుట కెట్టి సందేహ మునులేదు. నామానసమున నెలకొనియుండిన సంశయము లన్నియు దీరువరకు నేనిచటనే గడపెదను.

మృగాంక:—మహాభాగ్యము. (నవ్వుచు) ఈలోపున మీరైయెయూరు లరుదెంచి నన్ను బంధించుకొనిపోయిన నాశ్చర్యమేమియుఁ గలుగదు?

— —

మహేంద్ర:—కానిమ్ము. చూచెదముగదా!

ఇరువదియావ ప్రకరణము.

కుమారమహేంద్రసింహుఁడు కొన్నిదినములవఱకు మృగాంకవతి యింట నతిథిగనుండెను. ఆమెయు నతుల వినయాభిమానములుట్టిపడ వాని నధికముగ సన్మానించుచుండెను. ఆమె పరిచారికలును గుమారమహేంద్రసింహునకుఁ బ్రాణమనంబులఁ బరిచర్యలను గావించుచుండిరి.

ఒకనాఁడు సంధ్యాసమయమున గుమారమహేంద్రసింహ మృగాంకవతు లిరువురు సౌధోపరిభాగమున జంద్రసాలయం దధివసించి సంభాషింపఁ దొడంగిరి.

మహేంద్ర:—మృగాంకవతీ! నీకెట్టి యొడ్డంకియుఁ గలుగకుండిన యీ మందిరవృత్తాంతములను గొంత వివరింపుము. ఈ సౌధమునకు నాలుగు కోణములయందుఁగల ప్రతిమలపై దృష్టి ప్రసరించునపుడెల్ల నాకమితాశ్చర్యము జనించుచుండును.

మృగాంక:—నిశ్చయము. అందు సందేహమేమియుఁ గలుగదు. ఈ హర్మ్యరాజ మొకవిధమైన చిన్నతిలస్మము. ఇది యిపుడునా యాధీనమందుఁ గలదు. దీని వృత్తాంతము నేను వివరింపక యే కొన్ని దినములలో మీకుఁ దెల్లము కాఁగలదు.

మహేంద్ర:—ఆవసంతసేన పరిచారిక లిరువురి యెడల నెటులఁ బ్రవర్తించియుంటివి?

మృగాంక:—వారిరువురను జెఱయందు బంధించియుంచితిని.

మహేంద్ర:—వసంతసేన వృత్తాంత మేదేనియు దెల్లమయ్యెనా?

మృగాంక:—ఆమె రోహిణీగడమునందు మీాశిబిరముచుట్టు సంచరించుచుండుటఁ గొన్నిమాఱులు మాపరిజనులు కనుఁగొనియుండిరి. నేనెంత దవ్వు యోజించి చూచినను, మీాసహోదరు లిరువురిపైనను గుమారిచంద్రకళమీాఁదను నామెకుఁ గలిగియుండిన పగను సాధించుకొన దలంచుచుండినటులఁ దోఁచుచున్నది.

మహేంద్ర:—ఇంతవఱకు రోహిణీగడ సమాచారములుగాని, స్కంధావార వృత్తాంతములుగాని తెలియవయ్యెను.

మృగాంక:—ఆశ్చర్యము! నాపరిజను లేకార్యమందుఁ జిక్కియుండిరో కాని, వారిలో నొక్కరైనను మగుడిరాకుండుటయేకాక, వారి సమాచారమైనను నాకుఁ దెలియుపఱచరైరి. (మైదానము వైపునకుఁ గాంచి తుల్లిపడి) ఆమైదానము వైపునకుఁ గాంచుఁడు ఇరువురు మనుష్యులొక బరువును మోసికొని యీావైపునకే యరుదెంచుచుండిరి. ఇపుడేదియో నూతనసమాచారము తెలియునటులఁ దోఁచుచున్నది. బహుశః వారిరువురు నాపరిజనులలోని వారనుట కెట్టియభ్యంతరమును గలుగదు.

మహేంద్ర:—(మైదానము వైపునకుఁ బరికించి) నిక్కువము. వారలీవైపునకే యరుదెంచుచుండిరి. ఆమూటయం దెవరో యొక మనుష్యుఁ డుండవలెను.

మృగాంక:—నిజమును యోజించితిరి. (హసించుచు) అటుకానిచో, నాపరిజనులు ధనధాన్యములను దొంగిలించి తెచ్చెదరనుకొంటిరా? (కొంచెముసేపు యీావైపునకు నిదానించి చూచి) ఆమూటయందు తప్పక వసంతసేన యుండుననని తలంచెదను.

కొంతసేపటివఱకు వారేమియు సంభాషింపకఁ దదేకదృష్టి నా మైదానము వైపునకుఁ బరికించుచుండిరి. ఆయిరువురా మందిర సమీాపమునకే తెంచినపిదప మృగాంకవతి కుమారమహేంద్రసింహునితో:—

"రాకుమారా! నాకనుజ్ఞనిడిన నేను వెడలి వారినిటకుం దోడ్కొని వచ్చెదను."

నీవు వెడలకయే వారలిచటికి రాజాలరా?"

"ఎన్నటికి రాజాలరు. నేను స్వయముగ నావను గొనిపోయి నగాని వారిచట కరుదేరలేరు. వారలే యుననేల? ఎవరు నిటకు రాజాలరు."

"అటులయిన నీమందిరములోనికి వచ్చిపోవు ప్రతివాని విషయమున నీవు శ్రమపడవలసియే యున్నది. నీవొకమా రెవ్వని నైన నావపై నెక్కించి తోడ్కొని వచ్చిన నతం డామార్గమును దెలిసికొనగలుగునని నేను దలంచుచుంటిని."

"కాదు కాదు! అటులయిన నేనీ మందిరమున నిశ్చింతతో నెటుల నివసింపఁగలను? మీరు కొంచెము నావెంట క్రిందికి విచ్చేయుఁడు. అప్పుడు మీకా యుదంతమంతయుఁ జూపింతును."

కుమారమహేంద్రసింహుఁ డత్యానందంబుతోఁ దన స్థానమునుండి లేచి మృగాంకవతివెంట క్రిందికి వెడలెను. మృగాంకవతి వానిని స్నానాగారములోనికిఁ దీసుకొనిపోయెను. కుమారమహేంద్రసింహుండు దానికుందే స్నానసంధ్యాదికృత్యముల నిర్వర్తించుకొనియుండెను. మంచిది! ఆస్నానాగారమందలి గోడలో నొక యలమారు గలదు. మృగాంకవతి యాయలమారును దెఱచెను. దానియందు పొడుగైన వెండిగుబ్బాలకఱ్ఱ నితర వస్తువులేమియును లేవు. మృగాంకవతి కుమారమహేంద్రసింహునితో:—

"రాకుమారా! ఈసరోవరమందు నలుదెసల నుక్కుచిక్కులు వ్యాపించియుండెనని మొదటనే తెలిపియుంటినికదా?"

"ఔను. కాని, నీవు నావను దీసికొనిపోవు మార్గమందు మాత్రమా చిక్కులు లేకుండునని నాతలంపు."

"కాదు కాదు. అటులఁ దలంపవలదు. ఆమార్గమందును జాలములు కలవు. వానిని యీమందిర ద్వారమని తలంపవలెను. ఇటుచూడుఁడు. దాని తాళమును దెఱచుచుంటిని. (ఆవెండి గుబ్బను బట్టుకొని కొన్నిమాఱులుత్రిప్పి) ఇపుడు నావను గొనిపోవు మార్గమందలి చిక్కములు తొలఁగి ద్వారమువలె దెఱవఁబడియున్నది. ఇపుడు నేనేకాదు. ఆమార్గము నెఱింగినవారు నావపైనెక్కి నిశ్చింతతోఁ దీరమునకుఁ బోయి రాఁగలరు. మరల నీగుబ్బను వెనుక వైపునకుఁ ద్రిప్పిన మరల నామార్గమా జాలములవలన బంధింపఁబడును. అపుడు నావ యేవిధంబున నిచటికి వచ్చి పోఁజాలదు."

"(నవ్వి) ఇది మిక్కిలి యాశ్చర్య విషయము."

తదనంతరము మృగాంకవతి నావపైనెక్కి తీరమునకు వెడలెను మఱియు నాయిరువురుమనుష్యులను మూటసమేత మా నావపైనెక్కించుకొని మందిరములోనికిఁ దోడ్కొనివచ్చెను. మఱియు నామందిరములోనికరుదెంచు సరోవరమార్గమును మరలనైన లిఖించియున్న విధంబున బంధించివైచెను. ఆసమయమున నచటఁగొందఱు పరిచారికలును గలరు. వారలు మృగాంకవతి సంజ్ఞవలన జంద్రశాలయందుఁ బ్రకాశమునకుఁ దగు యేర్పాటులను గావించియుంచిరి. తదనంతరము వారలెల్లరు నాసౌధోపరిభాగమునకు వెడలిరి. కుమారమహేంద్రసింహుని సమీపమున మృగాంకవతియు రత్నకంబళముపై నాసీనయయ్యెను. ఆమనుష్యు లిరువురు నామూటను దమ ముందిడుకొని కూర్చుండిరి. ఆ చంద్రశాల యంతయుఁ జక్కని చలువరాళ్ళతో నిర్మింపఁబడి యుండుటచే మిగులఁ బరిశుభ్రముగ నుండెను. దానిపైఁ గూర్చుండుటకుఁ జిత్రాసనము మున్నగునవేమియు నావశ్యకము గలుగవు.

మృగాంక:—రాకుమారా! నేను మీరిరువురను వసంతసేనను బంధించి

కొని తెచ్చుటకుఁ బుత్రెంచియుంటిని. వీరలు తమ కార్యమును నిర్వహించుకొని యీరుడెంచి నటులఁ దోఁచుచున్నది. ఈమూటయందు వసంతసేననే కొనితెచ్చియుందురు. (ఆమనుష్యు లిరువుర వైపునకుఁ గాంచి) ఈమూటయందువ సంతసేన కలదా, లేక నితరుల నెవర్నైనను బంధించి తెచ్చియుంటిరా?

ఒకఁడు:—వసంతసేననే బంధించి తెచ్చితిమి.

మృగాంక:—ఆమూటను విప్పుము. నేను కొంచె మామె రూపమును బరికించెదను.

ఆమనుష్యు లిరువు రామూటను విప్పిరి. మృగాంకవతి మహేంద్రసింహు లధికాభిలాషతో వసంతసేన రూపమును గాంచిరి. అంత వసంతసేన చకితయై "ఏమి! ఈమె యెటుల గాయపడినది?" యని యామనుష్యులను బ్రశ్నించెను.

ఒకఁడు:—చిత్రము. ఈమె జీవించునను నమ్మకము లేదు. గాఢముగు గాయము తగిలియున్నది.

మహేంద్ర:—ఈమె నెవరు గాయపఱచిరి?

ఒకఁడు:—రోహిణీగడ తిలస్మత్ఖానాయందొక యువతి యీమెను గాయపఱచెను.

మహేంద్ర:—(మృగాంకవతి వైపునకుఁ గాంచి) రోహిణీగడమందొక తిలస్మత్ఖానాయుఁ గలదా?

మృగాంక:—ఔను. ఆసమాచార కొలఁదిమందికి మాత్రమే తెలియును. రోహిణీగఢాధీశుఁడగు సృష్టినారాయణసింహుఁడుకూడ దానిసంపూర్ణస్థితి నెఱుంగఁడనియే నాయభిప్రాయము. అచటి వృత్తాంతములుకూడ మిక్కిలి విచిత్రమైనవి. సమయము తటస్థించినపుడు నేనా వృత్తాంతమంతయు సవిస్తరముగ వివరించి మీకుఁ దెలిపెదను.

ఒకఁడు:—కాని, యిపుడాతఖానాస్థితి కొంత మాఱియున్నది.

మృగాంక:—ఎందువలన?

ఒకఁడు:—(మహేంద్రసింహుని సంకేతించి) వీరిద్దియయూరు లాతఖానాను స్వాధీనము జేసికొనియున్నారు. తఖానామే యననేల? రోహిణీగడము సైతము యాధీనము జేసికొనినటులనే తలంప వచ్చును.

మృగాంక:—(మహేంద్రసింహుని దెసఁ బరికించి) రాకుమారా! మన ము శుభవర్తమానమునే వినగలిగితిమి.

మహేంద్ర:—నాకధికానందము గలుగుచున్నది. భగవంతుని కృపా విశేషమున శీఘ్రముగ నీరవయు నిట కరుదెంచిరేఁ జంద్రకళ వృత్తాంతమును దెలియఁగలను. (వసంతసేన వైపునకు గాఢ దృష్టినిగుడించి చకితుఁడై) ఇదియేమి? వసంతసేన దక్షిణ మణి బంధము ఖండింపఁబడి యున్నది!

మృగాంక:—(హసించి) ఏమి! మీరింతదనుక నాసమాచార మెఱుం గరా?

మహేంద్ర:—లేదు. నేను కొంచెమైన నెఱుఁగను.

మృగాంక:—ఆసంపూర్ణవృత్తాంతము నాకుమఁ దెలియదు. కాని, విజ యగడమందీమెకును విజయదత్తుని కూఁతురు మదాలసకును బోరు సంభవించెననియు, నాజగడమందీమె తన మణిబంధము ను గోల్పోయియుండెననియు వినియుంటిని. మఱియు నాపోరా టము మీరు నివసించుచుండిన మందిరమందే జరిగియుండెనని యు నాలించియుంటిని. ఆకయ్యమందు మాధవియుఁ గలదఁట

మృగాంకవతి వచనముల నాలించినంతనే కుమారమహేంద్ర సింహునకుఁ దాను రుజావస్థయందుండిన తరుణమున విజయగడమహ లునందు రాత్రికాలంబున దనకుఁ జూపట్టిన విషయములును, తుట్ట

తుదకొక గడియం దొరకకవము నొకానొకసుందరాంగి మణిబంధము పడియుండుటయు జ్ఞప్తికివచ్చెను.

మహేంద్ర:—ఔను. నాకిపుడు స్మృతికి వచ్చినది. ఆవిషయములు మిగుల విచిత్రములైనవి. వాని జాడ యింతవరకుఁ దెలియ దయ్యెను.

మృగాంక:—ఆసమాచార మెట్టిదో వ్యక్తీకరింపుఁడు! నేనుకూడ నాలించెదను!

కుమారమహేంద్రసింహుఁడు తాను గనివినియుండిన విషయము లన్నింటిని సాంగోపాంగముగఁ జెప్పి వినిపించెను.

మృగాంక:—మాధవునితో సమావేశము గలిగిన నింకను గొన్ని రహస్యములు మనకు దెలియఁగలవు (అచటఁ గూర్చుండియుండిన మనుష్యు లిరువురి నైనగఁ గాంచి) మొదట వసంతసేన నిచట నుండి కొనిపోయి పరిచారికల యాధీనపఱచి యీమెను జెఱసాలయం దుంచుకొనియు, మూర్ఛను బారఁదోలి చికిత్సలను గావింపవలయుననియుఁ జెప్పిరంట. తదనంతరము మీవలన నచటి వృత్తాంతములన్నింటి నాలింపవలయును. సెబాసు! మీరు మిగుల బ్రశంసనీయముగ మీకార్యమును జక్కబెట్టితిరి. నేనధిక సంతుష్టాంతరంగనైతిని.

"చిత్త" మని పలికి యామనుష్యు లిరువురు వసంతసేనను జేతులలోని కెత్తుకొని క్రిందికి దిగిపోయిరి. ఇచట మృగాంకవతి మహేంద్రసింహు లిరువురు సంభాషించుచుండిరి.

మృగాంక:—(దరహాసముతో) రాజకుమారా! ఇపుడు మీమనోవాంఛితము సఫలమగుచున్నది. ఈసంతోష సమాచారముతో లుత నాయూలపమునకు మీకుఁ జెప్పమాయెను. కావున నందఱి కంటె నాకధిక పారితోషికము లభింపవలసియున్నది.

మహేంద్ర:—తప్పక యటులనే! నీదృష్టి కింపుగలిగించు వస్తువేదియు నా యొద్దను లేదు. మంచిది! దానికి బదులుగ నేను స్వయముగ నీకర్పితుండ నగుచుంటిని.

మృగాంక:—వహ్వా! ఏమి! యీచతురత!

మహేంద్ర:—అదియేమి?

మృగాంక:—మీకు మీదేహముపై నధికారమేమున్నది? అది కుమారీచంద్రకళ సొత్తైయున్నదికదా?

కుమారమహేంద్రసింహుఁడు నిరుత్తరుఁడై నగి యూరకుండెను. మృగాంకవతి నిరుపమాన సౌందర్యశాలిని. ఆమె ప్రవర్తనము పరోపకారచింత వైదుష్యము [illegible] గుణములు వానిని దమభటులుగ నొనరించుకొనియుండెను. ఆమె ప్రియమనోహరోక్తుల నాలించి కుమారమహేంద్రసింహుఁడు మిగుల బ్రసన్నచిత్తుండగుచు నామెను దన మానసంబున మిగుల [illegible]ంచెను.

మహేంద్ర:—మృగాంకవతీ! నేను నిన్నొక విషయమును బ్రశ్నింప దలంచుచుంటిని. నీ [illegible] పలుకక భగవంతుని ప్రీత్యర్థము దానికి సదుత్తర మొసంగుము.

మృగాంక:—మంచిది. ప్రశ్నింపుఁడు. నేఁడు [illegible] విధముగఁ జూపట్టుచున్నది!

మహేంద్ర:—నిజము వక్కాణించెదనని ప్రతిన చేసినగాని ప్రశ్నించను. వ్యర్థముగ నోటికేల శ్రమ కలిగింపవలెను.

మృగాంక:—మీసౌకుమార్యము స్త్రీల నతిశయించుచున్నది. కొలఁదిగ మాటలాడిన మాత్రముననే నోరు నొచ్చును. నాలుక యలసిపోవును. ఆయాసము గలుగును. కానిండు. ప్రశ్నింపుఁడు. మీప్రశ్నకు సదుత్తర మొసంగెదనని ప్రతిన జేయుచున్నాను. మఱియుఁ గావలసియున్న పత్రము సహితము లిఖిం

చి యొసంగెదను.

మహేంద్ర:—విద్రుమోష్ఠి! సదుత్తర మొసంగెదనని ప్రతిన జేసియుంటివికదా! మంచిది! ఇపుడు వచియింపుము! నీతలిదండ్రు లెవరు? నీచర్యలను గాంచుటవలన నీవు స్వతంత్రురాలవలెఁ జూపట్టుచుంటివి. మఱియు నీవు కుమారీదశయం దుంటివో వివాహితవో నెఱింగింపుము.

మృగాంక:—మీప్రశ్న ప్రత్యుత్తరం బొసఁగఁదగినదికాదు (నవ్వుచు) కాని, ఏమి సేయుదువు? ప్రతినజేసి మిన్నకుండుటయు భావ్యముగాదు. నేను నిజముగ స్వతంత్రురాలను. కుమారీదశయందే యుంటిని. కాని, శీఘ్రకాలములోనే నావివాహము గానున్నది.

మహేంద్ర:—ఎపుడు? ఎచట?

మృగాంక:—ఇది రెండవప్రశ్న. దీనికి నిజమైన ప్రత్యుత్తర మొసంగెదనని నేను ప్రతినజేసి యుండలేదు. తత్కారణంబున నీప్రశ్నకు బ్రత్యుత్తరమును బడయఁజాలరు.

మహేంద్ర:—ప్రత్యుత్తర మొసంగిన నీకుఁ బోవున దేమి?

మృగాంక:—ఔను! పోఁగలదు.

కుమారమహేంద్రసింహుఁ డాపలుకుల నాలించి మిన్నకుండెను. మఱియుఁ దద్విషయమున చలమూనుటయు సమంజసముకాదని యతఁడు తలంచెను. కాని, "శీఘ్రకాలములోనే వివాహము గానున్న" దను వచనము నాలించుటవలన వానికి గొంత చింత గలిగెను. చింత యేల కలుగవలెను? దాన వానికేమి హానికలదు? ఏమి! వానికి మఱియొండు యభిప్రాయముగలదా? కాదుకాదు. ఆమెను దానే పరిణయ మాడవలెనను గోరికలేదు. అతఁడు నిష్కళంక మనంబున కుమారీచంద్రికళను ప్రేమించియుండెను. కాని, మృగాంకవతియం దొప్పు

చుండిన సౌందర్యాతిశయమేకాక, నామె పరోపకారచింతయు వా నిని తనవశము జేసికొనియుండెను. ఇపు డాతని కామెపైఁ బెక్కుయా శలు కలవు. ఇదియునుగాకఁ దనకామె యొనరించియుండిన మహోపకృతికిఁ బ్రత్యుపకార మొనరించి తద్భారమును దన శిరమునుండి తొలఁగించుకొనఁ దలంచుచుండెను. సరియే. ఏమి కానున్నదో కాంచెదముగదా! మొదట మృగాంకవతి వృత్తాంతమును దెలిసికొనవలసి యున్నది.

వసంతసేనను బంధించి తెచ్చిన మనుష్యు లిరువురు మరలఁ జందనశాలలోని కరుదెంచి కరములను జోడించి వారి యెదుటఁ గూర్చుండిరి. అంత మృగాంకవతి వారలఁగని, "యిఁక మీవృత్తాంతములను వివరింపుఁ" డనెను.

ఆమనుష్యు లిరువురిలో నొక డిట్టిధంబునఁ జెప్పఁదొడంగెను.

"మేము తమ యాజ్ఞానుసరణి యిచటినుండి బయలుదేరి వసంతసేనను వెదక నారంభించితిమి. కాని, యామెజాడ రాజమందిరమందుఁగాని విజయగడమునందుఁగాని చూపట్టదయ్యెను. మేము నిరుపాయులమై యచటినుండి మరలి రోహిణీగడమార్గ సమీపమునకే తెంచితిమి. మేమా రోహిణీగడ పర్వతముపైనెక్కి నలుగడల సంచరించుచు నెచట నేమి జరుగుచున్నదో యాజాడఁ గనిపెట్టుచుంటిమి. ఒకనాఁడు మేమిరువురము రోహిణీగడ పర్వతమందు సంచరించుచుండ దటాలున నొక కందరముఖద్వారము నొద్దకుఁబోయి చేరితిమి. అచటఁ గొందఱు మనుష్యులు మెల్లమెల్లగా సంభాషించుచుండిన యలికిడి మాకువినిపించుటచే మేమువారి సంభాషణము నాలించుఁ గుతూహలముతో వారి మాటలు మాకు బాగుగ వినిపించునటుల దత్సమీపమునగల యొక పొదయందు దాఁగియుంటిమి. వారు కొంతమంది కలరని మాయూహవలన దెలిసికొంటిమి. వారివెంట నొకస్త్రీయుఁ

గలదు. వారిటుల సంభాషింప దొడంగిరి:—

ఒకఁడు:—మనమిచట నెంతదనుక మార్గమును బ్రతీక్షించుచుండవలె నో తెలియదు.

రెండవ:—మన మిచటఁ జాలదినములవఱకు వేచియుండ నవసరము లేదు. శీఘ్రముగ మన కార్యమైనను నెఱవేఱఁగలదు. లేదా రిక్తహస్తంబుల మనము మగుడిపోవలసి వచ్చును.

మూఁడవ:—నాకు నటులనే తోఁచుచున్నది. సోదరులారా! ఏది వెటులుండినను, విజయేంద్రసింహమహీపాలుని యెయూరు లీతఖానాయందుఁ బ్రవేశించి యుండుట నిశ్చయము.. కారణంబేమన, మొదట నీతఖానాలోని కొకఁడైన వచ్చిపోవుచుండుట చూపట్టదయ్యెను. మనము నిన్నటి దినమున నాసమాధి మందిరమునొద్ద గాంచియుండినవాఁడు తప్పక యెయూరుఁడై యుండవలెను.

నాల్గవ:—మంచిది. ఇఁకమూఁడు నాలుగు దినములలో నందయుఁ దేలఁగలదు కదా?

స్త్రీ:—మీకార్య మెప్పుడు తీరినను నాకార్యము నేఁడే సఫలము కాఁగలదు. నేను వసంతసేనాశశాంకవతుల నొప్పుగ వంచించి యుంటిని. నేఁడు వారిరువురను సమాధిమందిరమార్గమున తఖానాలోనికిఁ గొనిపోయి యేచీఁకటి గదియందో వారిని దుఃఖముట్టించెదను.

ఒకఁడు:—నీవు శీఘ్రముగ నచటి కేగుము. బహుశః వసంతసేనా శశాంకవతు లచటి కిపుడు చేరియుందురు.

స్త్రీ:—ఇంకను సమయము కాదు.

ఒకఁడు:—ఒక గడియముందుగఁబోవుటయే మంచిదికదా!

ఈసంభాషణను నాలించి నేను వారిని గుర్తింపఁ గలిగితిని.

వారలు మాధవుఁడు మున్నగు జగపతిగారి సిపాయిలు. ఆస్త్రీ చమేల.

అంత మృగాంకవతి వారిమాటల కడ్డువచ్చి "వారలు కూర్చుండియుండిన కందరముఖద్వారమునొద్ద ఓఁడుమార్గము లేమైనను గలవా" యని వానిని ప్రశ్నించెను. దానికిఁ బ్రత్యుత్తరముగ వారిరువురు, "ఔనౌను! రెండు ఓఁడుమార్గములు మాత్రము కలవు. కాని చాల దూరమువఱకు మరల ఓఁడుమార్గములు జూపట్టవు.

మృగాంక:— మంచిది. ఇపుడు నేను గ్రహించితిని. ఆబిలముఖద్వారము నాతఖ్ఖానానుండి వెడలుటకొక మార్గమైయుండును. బహుశః జగపతి తన పరిజనులతో, "నేను చంద్రికళను దీసికొని యీమార్గముననే యరుదెంచెదను. మీర లిచట సంసిద్ధముగా నుండుఁ" డని యాజ్ఞాపించియుండును. అందువలననే వారలచట వేచియుందురు.

ఒకఁడు:—అటులనే కావచ్చును.

మహేంద్ర:—జగపతి యెవరు?

మృగాంక:—మీరామె నెఱుంగరు. కొంచెముసేపు తాళుఁడు. వీరి సంభాషణము నాలించిన పిదప వివరించెదను. (ఆమనుష్యులిరువురి వైపునకుఁ గాంచి) సరియే! తరువాత నేమి జరిగెను?

అతఁడు మరల నివ్విధంబున జెప్పఁదొడంగెను.

కొంతసేపటికి చమేలా యచటినుండి లేచి యొకవైపునకు దారి పట్టెను. మేమిరువురము నామె వెన్నంటి పోఁదొడంగితిమి. మఱియుఁ జెల్లవాఱుసరికి తఖ్ఖానాలోనికేగి సమాధిమందిరము నొద్దకుఁబోయి చేరితిమి. మేమిరువురము కొంతదవ్వున నొక మఱుఁగుతావున దాఁగియుండి యామె చర్యలను బరికించుచుంటిమి. ఆసమయముననే వసంతసేనా శశాంకవతు లిరువురు నచటికి వచ్చిచేరిరి. వారు ముగ్వురుఁ గొంతసేపటివఱకు నేమియో సంభాషించుకొనిరి. మేము దవ్వుననుం

డుటచే మాకువారి సంభాషణము కొంచెమైననువినిపించదయ్యెను. తుద కామువ్వురు నాసమాధిమార్గమున తఖ్ఖానాయందుఁ బ్రవేశించిరి. ఎంతకాలము వేచియున్నను వారు మరల వెలుపల కరుదేరరైరి. వారు వెలుపలకు వెడలి వచ్చుదనుక నచటనుండి కదలఁగూడదని మేమిరువురము నిశ్చయించుకొనియుంటిమి. బాగుగఁ తెల్లవారుటయేకాక గంమముగ రెండుజాములకుఁబైగా బ్రొద్దెక్కియుండెను. తుదకు మేము విసుకుజెంది యాతఖ్ఖానాలోనికేగుతలంపుతో సమాధిమందిరమునొద్దకుఁ బోయితిమి. అచటికిఁ జేరిన పిదప (రెండవవాని వైపునకుఁజూపి) నామిత్రుఁడు నాతో, "మనమీ పగలంతయుఁ గలఁతనొందుచునే యుంటిమికదా! సాయంకాలమైన పిదప మన మీతఖ్ఖానాయందుఁ బ్రవేశించుటమంచి"దని పలికెను. నేననయ్యదియే సముచితముదలంచితిని. మేమచటినుండి మగుడిపోవుటకుఁదలంచుచుండ దటాలున నాతఖ్ఖానాద్వారమును దెఱచుకొని చమేలా వెలుపలకు వెడలివచ్చెను. ఆమెయు మమ్ములను గాంచెనుగాని, యచటనిలచి మాతోఁ గొంతసంభాషించుట కామెకు సాహసము గలుగదయ్యెను. ఆమె మిగులఁ గలఁతనొందుచుండినటులఁ జూపట్టుచుండెను. నెత్తుట దోఁగియుండిన యొకకైదువామె కరమందుఁ గలదు. ఆమె వెనుక నెవరైన నాతఖ్ఖానానుండి యరుదెంచుచుందురని తలంచుటచే మేమామెను నిలుపుట భావ్యము గాదని తలంచి మిన్నకుంటిమి. తదనంతరము మేమొక సమాధిమందిరము చాటున దాఁగియుండి తఖ్ఖానాద్వారమగు సమాధిమందిరము వైపునకుఁ బరికించుచుంటిమి. చమేలాయు మేము కాంచుచుండగనే యచటినుండి పారిపోయెను. కొంతసేపటివఱకు నాస్థానమున నిస్తబ్ధత వ్యాపించియుండెను.

తదనంతరము కొంతదవ్వుననుండి విజయేంద్రసింహమహీపాలునిసైయారుఁడు పండితజగన్నాథుఁ డరుదెంచుచుండుట మాకుఁ జూపట్టెను.

దాత్ఖానాద్వారము చెంతకు జేసరికి తఖ్ఖానాలోనుండి దబాలున శశాంకవతి వెడలివచ్చెను. పండితజగన్నాథుఁడామెను బంధించియుంచె అటుపిమ్మట నొకవృద్ధుఁ డాతఖ్ఖానాలోనుండి వెడలివచ్చి పండితజగన్నాథునితో సంభాషింపఁ దొడంగెను. మామ వారి సంభాషణయందలి కొన్నికొన్ని మాటలు మాత్రము వినుచుండెను. వారి సంభాషణమువలన, తఖ్ఖానాయందొక హత్యజరిగి యుండినటుల మామకుఁదోచెను. పండితజగన్నాథుఁడును నావృద్ధుఁడును శశాంకవతియే యాహత్యాకాండమును గావించి యుండెనని నిశ్చయించుకొనిరి. కాని రక్తసిక్తమగు కరవాలమును జేతఁగొనియుండిన చమేలీజాను మేము గాంచియుండుటచేఁ దఖ్ఖానాయందు హత్యజరిగియుండిన నది చమేలీవలన జరిగియుండునవియు శశాంకవతి నిరపరాధిని యనియు మామ విశ్వసించెను.

తదనంతరము పండితజగన్నాథుఁడు నావృద్ధుఁడును శశాంకవతిని వెంటఁగొని మరల నాతఖ్ఖానాలోనికి వెడలిరి. మేమచట నిలుచుటవలన బ్రయోజనములేదని తలంచి కొంతసేపయినపిదప మేమిరువురము నాతఖ్ఖానాయందుఁ బ్రవేశించితిమి. మేమా తఖ్ఖానాయందలి యాబదిగదులయందుఁ గుమ్మరుచు నెచట నేమి జరుగుచుండునో యని చూడఁ దొడంగితిమి. కొంతసేపటికిఁ బండితజగన్నాథుఁ డాతఖ్ఖానాలోనుండి వెలుపలకు వెడలిపోవుటయు, శశాంకవతి యొకస్తంభమునకు బంధింపఁబడియుండుటయుఁ గనుగొంటిమి. మేమందు సంచరించుచు నొక గదియందుఁ బడియుండిన వసంతసేనను గాంచి యధిక ప్రమోదభరితమానసులమైతిమి. పిదప మేమిరువురమామెను చేతులయందునెత్తుకొని నెమ్మదిగా యానమాధి మందిరద్వారమును దెఱచుకొని వెలుపలకు వెడలివచ్చితిమి. తరువాత నాతఖ్ఖానాయందేమి తొందరయుండెనో

మాకుఁ దెలియదు. *

మృగాంక:—అచటి నియమానుసారము శశాంకవతి బలి యొసఁగ బడియుండును.

ఒకఁడు:—ఏమిజరుగునో, యావిషయము మాకుఁ దెలియదు.

అంతఁ గ్రిందనుండి యొకపరిచారిక పరుగులిడుచు వచ్చి కరములను జోడించుకొని మృగాంకవతితో:—"నీరద యచటదెంచి సరోవరమున నిలచియున్న" దని విన్నవించెను.

ఆసమాచారము నాలించి మృగాంకవతి మిగుల సంతోషచిత్తయయ్యెను. ఇఁకఁ గుమారమహేంద్రసింహుని యాతురము జెప్ప నవసరము లేదు. కారణంబేమన, నతఁడు నీరదవలన రోహిణీగడ వృత్తాంతములను జంద్రికళ సమాచారమును వినదలంచియుండెను. అటుపిమ్మట మృగాంకవతి నిజవృత్తాంతమును వానికిఁ దెలియనై యుండెను.

మృగాంక:—(మహేంద్రసింహుని దెసఁ బరికించి) నేనీ యిరువుర నిటకుఁ దోడ్కొని వచ్చిన తీరుననే నీరదనుగూడ దీసికొని రావలయును.

మహేంద్ర:—మంచిది. నడువుము. నీరదను వెంటనే తోడ్కొనిరమ్ము. నేనును నీవెంట నేతెంచెదను.

మృగాంక:—మీరేల శ్రమగొనియెదరు? కూర్చుండియుండుఁడు. నే నిపుడే యామె నిటకుఁ దోడ్కొని వచ్చెదను. (ఆయిరువురు మనుష్యుల వైపునకుఁ గాంచి) ఇఁక నడువుఁడు. మిమ్మిరువురను దీరమునకుఁ జేర్చెదను.

---

* తక్షానాయందలి మహాశక్తి యెదుట బలియొసంగఁబడిన యువతి వసంతసేన యైయూరియగు శశాంకవతియనియు, క్షతగాత్రియై పడియుండిన వసంతసేనను గొనిపోయిన వారలు మృగాంకవతి సేవకులిరువురనియు మాపాఠకమహాశయులు తెలిసికొని యుందురు.

నిరుపాయుఁడై కుమారమహేంద్రసింహుఁ డచటనే కూర్చుండి యుండెను. ఆమనుష్యు లిరువురను వెంటఁ గొని మృగాంకవతి యచటి నుండి వెడలిపోయెను. మఱియుఁ గొంత సేపటి కామె నీరదను వెంటఁదో ని కుమారమహేంద్రసింహుని సమీపమునకు వచ్చిచేరెను. వా గ్రాంచిన తోడనే నీరద చకితయై:—

నీ:—(మృగాంకవతితో) ఏమి! కుమారమహేంద్రసింహు లిచట విరాజమానులై యుండిరా?

మృగాం:—ఔను. కొన్నిదినములనుండి యిచటనే యుండుచుండిరి. మఱియు రోహిణీగడ యుదంతములను, కుమారిచంద్రకళ సమాచారమును, లలితామనోరమల నిజవృత్తాంతములను నీవల న నాలించుటకుఁ గుతూహలాయత్తచిత్తులై నీరాకఁబ్రతీక్షించు చు దద్దరిల్లుచుండిరి. మంచిది. ఇటురమ్ము. నాసమీపమున గూర్చుండి నీసమాచారముల నెఱింగింపుము.

నీరద:—(మిగుల తొట్రుపాటుతో) ఆశ్చర్యము! నేనిపు డిచట నొక క్షణకాలమైనను గూర్చుండఁ జాలను. మఱియు నేసమాచార మును వివరింపఁజాలను. ఈసమయము మిక్కిలి యమూల్యమై నది. కుమారమహేంద్రసింహుల నిచటఁగాంచుటవలన నాకు మిక్కిలి సంతసము గలుగుచున్నది. (మహేంద్రసింహుని దెసఁ బరికించి) రాకుమారా! త్వరపడుఁడు. త్వరపడుఁడు. ఆలసింప వలదు. పాపమా నిస్సహాయ సుకుమారి చంద్రకళ యనిక యాపదయందుఁ జిక్కియున్నది. మీరామె ప్రాణములను గా పాడదలంచుచుండిన నన్నేమియుఁబ్రశ్నింపక వెంటనే నావెంట విచ్చేయుఁడు. సాధ్యమగునెడల మార్గమం దావృత్తాంతమునం తయు వివరించిచెప్పెదను. జాగుసేయకుఁడు. (మృగాంకవతి దె సలఁ బరికించి) మీరును గొంతమూశ్వికులను వెంటఁగొని నను

వుఁడు. వారు యుద్ధపరికరములతో సుసజ్జితులై రావల

మృగాంక:—అటులనే కాఁగలదు.

మహేంద్ర:—(లేచినిలచి) నేను సంసిద్ధముగ నుంటిని.

మృగాంకవతీ నీరదామహేంద్రసింహులు ముప్వురా
భాగమునుండి క్రిందికి దిగిపోయిరి. నీరద వచియించియుండిన
న సర్వము నాయత్తపఱచబడెను.

ప్రాతఃకాలమయ్యెను. బాలభానుని యరుణకిరణజా
నలుగడల వ్యాపించుచుండెను. ఆహా! ఆమేరు బాహుబలప
మోపేతుఁడును రణవ్యాపార పారంగతుఁడునగు మన కుమారమ
ద్రసింహుఁ డుత్తమాశ్వముపై నధిరోహించి యామైదానము వైశ
టులఁ బరుగెత్తిపోవుచుండెనో పరికింపుఁడు. వాని కటిప్రదేశమున
ధింపఁ బడియుండిన మణిమయదీర్ఘకరవాలపుకోశ మాయుశ్వవే
నకు మెచ్చుకొని, సెబాసు! సెబాసు!! యనుచు నెగిరెగిరి యా
శ్వపు టుదరమున దట్టుచుండునో యనునటుల భావము దయింపఁజే
చున్నది. చూడుఁడు!

కుమారమహేంద్రసింహునకు మున్ముందు నీరద యశ్వారోహయై
పోవుచుండెను. వాని వెనుక నరేబియాదేశపు నమ్ముపై నధిరోహించి కు
మారమహేంద్రసింహుని గలుసుకొని యభిలాష దన వారవ మతి
వేగముగఁ బర్వెత్తించుచు మృగాంకవతి వెడలుచుండెను. ఆమె వెను
క నధిక బలపరాక్రమసమన్వితులును యుద్ధకుశలునగు పెక్కుసవ్వా
రులు దమ గుఱ్ఱములనుఁ బర్వెత్తించుచు నేగుచుండిరి. ఆయడవియం
దలి మైదానమందు నెలకొనియుండిన నిస్తబ్ధత నాగుఱ్ఱముల గిట్టల చ
ప్పుడులవలన భంగమొందుచుండెను.

ఇది

ఐదవ భాగము.



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA116B165
పుస్తకం పేరు	మాయామయి 05
తారీఖు	26/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	205
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	117,118
తయారు చేసినది	Rohith
పేజీలు విడదీసినది	Sowmya
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	PRATHYUSHA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	